ఆవిష్కరణలు.. పాలన వ్యవస్థలో ఏఐ

ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర

- జనవరి 28న ప్రారంభమైన నాగోబా జాతర సందర్భంగా అభిషేకానికి అవసరమయ్యే గంగాజలం (గోదావరి నదీజలం) కోసం మెస్రం వంశీయులు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నుంచి మహాపాదయాత్ర చేపట్టారు.
- మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు మీదుగా ప్రవహించే గోదావరి నది నుంచి వీరు గంగాజలం సేకరించి, రానుపోను 215 కి.మీ మేర కాలినడకన ప్రయాణిస్తారు.
- మెస్రం వంశీయుల కులదైవం
- ఈ నాగోబా (శేషనారాయణమూర్తి) జాతర రాష్ట్ర గిరిజన పండుగగా గుర్తింపు పొందింది. సమ్మక్క సారలమ్మ గిరిజన జాతర తర్వాత దేశంలో రెండో అతి పెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి పొందింది.
- సర్ప జాతిని పూజించడమే ఈ పండుగ ప్రత్యేకత.
- మెస్రం వంశీయులు యేటా పుష్య మాసంలో నెలవంక చూసి ఆరాధ్య దైవాన్ని దర్శించుకున్నాక, ఢకడ ఎడ్లబండి (నాగోబా ప్రచార రథం)తో 7 గ్రామాల్లో జాతర ప్రచారం నిర్వహిస్తారు. మొత్తం 10 రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది.

లెబనాన్ అధ్యక్షుడిగా జోసెఫ్ ఔన్

- లెబనాన్ నూతన అధ్యక్షుడిగా ఆ దేశ సైనిక కమాండర్ జోసెఫ్ ఔన్ ఎన్నికయ్యారు.
- ఇజ్రాయెల్-హెజ్‌బొల్లా మధ్య 14 నెలల ఘర్షణకు ముగింపు పలుకుతూ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని వారాల్లో ఈ పదవి భర్తీ అయింది.
- లెబనాన్ సార్వభౌమాధికార దేశం. రాజధాని: బీరుట్
- ఉత్తర, తూర్పు సరిహద్దులో సిరియా, దక్షిణ సరిహద్దులో ఇజ్రాయెల్ ఉన్నాయి.
- మధ్యధరా సముద్రతీరంలో అరేబియన్ దేశాల మధ్య ఉంది.

ద యూఎన్ వరల్డ్ ఎకనమిక్ సిచ్యువేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ 2025

- భారత ఆర్థిక వ్యవస్థ 2025లో 6.6% వృద్ధిని నమోదు చేయొచ్చని ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన 'ద యూఎన్ వరల్డ్ ఎకనామిక్ సిచ్యువేషన్ అండ్ ప్రాస్పెక్ట్స్ (ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు) 2025' నివేదిక అంచనా వేసింది. దీనికి బలమైన పైవేటు వినియోగం, పెట్టుబడులు ఇందుకు మద్దతుగా నిలవవచ్చని పేర్కొంది.

నివేదికలోని ముఖ్యాంశాలు

- దక్షిణాసియా 2025లో 5.7%, 2026లో 6% చొప్పున వృద్ధిని నమోదు చేయొచ్చు. భారతదేశ బలమైన పనితీరుకు తోడు భూటాన్, నేపాల్, శ్రీలంక వంటి ఇతర దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఇందుకు దోహదం చేయొచ్చు.
- 2024లో భారత ఆర్థిక వ్యవస్థ 6.8% వృద్ధి నమోదు చేయగా.. 2025లో 6.6%, 2026లో 6.8% రాణించగలదు. మౌలికరంగ వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం చేస్తున్న మూలధన వ్యయాల ప్రభావం రానున్న సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థపై ఎన్నో రెట్లు ఉంటుందని అంచనా వేసింది.
- సేవలు, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కొన్ని రకాల వస్తు ఎగుమతుల్లో బలమైన వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలుస్తుందని తెలిపింది.
- సరఫరా వైపు చూస్తే తయారీ, సేవల రంగాల వృద్ధి కూడా 2025, 2026లో చెదోడుగా నిలవగలదు.
- 2024లో సానుకూల వర్షాల వల్ల 2025లో వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుందని పేర్కొంది.
- భారత్‌లో భారీ స్థాయి మౌలిక ప్రాజెక్టులు, ఫిజికల్, డిజిటల్ అనుసంధానత, సోషల్ ఇన్‌ఫ్రాపై ప్రభుత్వం చేస్తున్న వ్యయాలు 2025 లోనూ బలంగా కొనసాగుతాయని అంచనా వేసింది.
- భారత్‌లో వినియోగదారు ధరల ద్రవ్యోల్బణం 2024లో 4.8 శాతంగా నమోదు కావొచ్చు. 2025లో ఇది 4.3 శాతానికి పరిమితం కావొచ్చు. ఆర్‌బీఐ నిర్దేశిత లక్ష్యమైన 2-6 శాతం మధ్యే ఉంటుందని అంచనా.

కరెంట్ అఫైర్స్

- పట్టణ ప్రాంత నిరుద్యోగం 2023లో 6.7 శాతంగా ఉంటే, 2024లో 6.6 శాతంగా ఉన్నట్టు వెల్లడించింది. ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యం మెరుగుపడినట్టు తెలిపింది.
- 2025లో అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి 2.8 శాతంగా.. ఆ తర్వాతి ఏడాది 2.9 శాతంగా నమోదు కావొచ్చు. 2023లో నమోదైన 2.8%, 2024కు అంచనా అయిన 2.8 శాతంతో పోలిస్తే పెద్దగా మార్పులేవట్లే. చైనాలో 2024లో 4.9%, 2025లో 4.8% వృద్ధి నమోదు కావచ్చు.

ఏఐ యాక్షన్ సమ్మిట్ 2025కి హాజరు కానున్న ప్రధాని



- ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఫ్రాన్స్‌లో జరగనున్న ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) యాక్షన్ సమ్మిట్-2025 కి ప్రధాని మోదీ హాజరు కానున్నారు.
- ఈ శిఖరాగ్ర సమావేశంలో తప్పుడు సమాచారం, సాంకేతిక దుర్వినియోగంతో సహా ప్రధాన AI అంశాలపై చర్చించనున్నారు.
- ఈ సమ్మిట్ కృత్రిమ మేధ పై ప్రజల ఆసక్తి, నమ్మకం, భవిష్యత్తులో కృత్రిమ మేధతో ఉద్యోగాలు, సమాజం, సంస్కృతి పై ప్రభావం, ఆవిష్కరణలు, ప్రపంచవ్యాప్తంగా పాలనవ్యవస్థలో AI పాత్ర వంటి అంశాల పై దృష్టి సారించనుంది.
- ఈ నేపథ్యంలో భారత్-ఫ్రాన్స్ మధ్య 10 బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందాలు జరగనున్నాయి. ఇందులో 26 రాఫెల్ M ఫైటర్ జెట్‌లు, మూడు అదనపు స్కార్పీన్ కేటగిరీ సంప్రదాయ జలాంతర్గాములు ఉన్నాయి. వీటితోపాటు ఇరుదేశాల మధ్య మరికొన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది.

76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు

- గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో హాజరయ్యారు.
- 73 ఏళ్ల మాజీ ఆర్మీ జనరల్ సుబియాంతో 2024, అక్టోబరులో ఇండోనేసియా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.
- ఈ పర్యటనలో ఆయన ఇరుదేశాల సంబంధాలపై ప్రధాని మోదీతో చర్చలు జరిపారు.
- 1950 నుంచి భారత్ మిత్ర దేశాల నేతలను గణతంత్ర వేడుకలకు ఆహ్వానించడం సంప్రదాయంగా వస్తుంది. 1952, 53, 66ల్లో విదేశీ అతిథులు లేకుండా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు.
- 2007లో పుతిన్ (రష్యా), 2008లో నికోలస్ సర్కోజీ (ఫ్రాన్స్), 2015లో బరాక్ ఒబామా (అమెరికా), 2016లో ఫ్రాన్సోయిస్ హోలన్ (ఫ్రాన్స్), 2018లో ఆసియాన్ దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవానికి ఆహ్వానించారు. 2021, 2022లో కొవిడ్ వల్ల ముఖ్య అతిథులుగా ఎవరు రాలేదు.
- 2023లో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా అల్ సిసి , 2024లో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

హిమ్ కవచ్

- 20 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి మైనస్ 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వరకు అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా బహుళ పొరల దుస్తులను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) అభివృద్ధి చేసింది. వీటిని హిమ్ కవచ్ దుస్తుల వ్యవస్థ (HimKavach clothing system) గా పిలుస్తున్నారు.
- మంచుతో కప్పిన హిమాలయ పర్వత శ్రేణిలో పహారా కాస్తున్న భారత సైన్యం ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఎక్స్‌ట్రీమ్ కోల్డ్ వెదర్ క్లోతింగ్ సిస్టం (ECWCS) మూడు పొరల దుస్తుల కంటే హిమ్ కవచ్ దుస్తుల వ్యవస్థ (HimKavach clothing system) ఎంతో మేలు చేస్తుంది.
- తాజాగా ఈ హిమ్ కవచ్ దుస్తుల ప్రయోగ పరీక్షలు విజయవంతంగా డీఆర్డీవో పూర్తి చేసింది.

జడ్ మోడ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని

- జమ్మూకశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలో జడ్ మోడ్ టన్నెల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. సరిహద్దు ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు సహాయపడుతుంది.
- జమ్మూకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్ లో పాకిస్థాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా.. భారత్ యుద్ధం చేసింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతా బలగాలపై దాడులకు తెగబడ్డారు. కార్గిల్ ఉగ్రవాదుల హస్తగతమైతే.. శ్రీనగర్-లేహ్ మధ్య రాకపోకలు నిలిచేవి. ఈ సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా వెళ్లొచ్చు.

ప్రత్యేకతలు

- 8,500 అడుగుల ఎత్తులో రూ.2,400 కోట్లతో, 6.5 కి. మీ పొడవుతో ఈ సొరంగాన్ని శ్రీనగర్-లేహ్ హైవేపై నిర్మించారు.
- అత్యంత శీతలమైన లడఖ్‌ను అన్ని సీజన్లలో సందర్శించేందుకు ఉపయోగపడనుంది.
- ఈ సొరంగం రవాణా వ్యవస్థతో పాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకంగా మారనుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌జీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

హైదరాబాద్‌లో ఫ్యాకల్టీ పోస్టులు..

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఖాళీగా ఉన్న కింది ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 40
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మ్యాథ్స్ అండ్ స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఫిలాసఫీ, ఉర్దూ, హిస్టరీ, మెడికల్ సైన్సెస్, ఎకనామిక్స్ తదితరాలు
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 20
- వెబ్‌సైట్: https://uohyd.ac.in

క్రెడిట్ అనలిస్టులు...

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 20
- పోస్టులు: కన్సల్టెంట్ క్రెడిట్ అనలిస్ట్
- అర్హతలు: సీఏ, డిగ్రీ ఉత్తీర్ణత
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 4
- వెబ్‌సైట్: https://www.sidbi.in

అసిస్టెంట్ పోస్టులు...

ప్రభుత్వ రంగ సంస్థ సెమీ కండక్టర్ ల్యాబొరేటరీలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 25
- పోస్టులు: అసిస్టెంట్ (అడ్మినిస్ట్రేటివ్ సపోర్ట్ స్టాఫ్)
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఫిబ్రవరి 26
- వెబ్‌సైట్: https://www.scl.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

గ్రూప్స్ ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

ఏ ఉపగ్రహ ప్రయోగ వాహనంలో స్పేడెక్స్ మిషన్ నిర్వహించారు?

1. జాతీయ పండుగల సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడానికి రాష్ట్రపర్వ్ వెబ్‌సైట్, యాప్‌ను ఏ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టింది?
   1) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్
   2) మినిస్ట్రీ ఆఫ్ కల్చర్
   3) మినిస్ట్రీ ఆఫ్ టూరిజం
   4) మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్
2. భారత్‌లో ఏటా వీర్‌బాల్ దివస్ గా ఏ రోజును పాటిస్తారు?
   1) డిసెంబర్ 24 2) డిసెంబర్ 25
   3) డిసెంబర్ 26 4) డిసెంబర్ 27
3. జనరల్ మైయా సందు ఇటీవల ఏ దేశ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు?
   1) ఫిన్లాండ్ 2) మాల్దోవా
   3) స్వీడన్ 4) నార్వే
4. వీక్షిత్ పంచాయత్ కర్మయోగి కార్యక్రమం ఏ ప్రచారంలో భాగం?
   1) డిజిటల్ ఇండియా
   2) ప్రశాసన్ గావ్ కి ఓర్
   3) భారత్ నిర్మాణ్
   4) ఆజాదీ కా అమృత్ మహోత్సవ్
5. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్-2024 ఏ మంత్రిత్వ శాఖ ద్వారా స్థాపించబడింది?
   1) మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్
   2) మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ
   3) మినిస్ట్రీ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్
   4) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్
6. యూఎస్ జాతీయ పక్షిగా అధికాలికంగా గుర్తించినది ఏది?
   1) Bald Eagle
   2) American Robin
   3) Peregrine Falcon
   4) Golden Eagle
7. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్వామి వివేకానంద సహకారి బ్యాంక్ నియామిత్ పై ఎన్ని రూపాయలు పెనాల్టీని విధించింది?
   1) రూ. 700 లక్షలు
   2) రూ. 600 లక్షలు
   3) రూ. లక్ష 4) రూ. 2 లక్షలు
8. దోహాలో డిసెంబర్‌లో జరిగిన ఆసియా జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో మహిళల జూనియర్ 87 కేజీల విభాగంలో మొత్తం 225 కిలోల బరువును ఎత్తి క్లీన్ అండ్ జెర్క్, స్నాచ్ ప్రదర్శనల కోసం అదనపు పతకాలను సాధించి రజత పతకాన్ని సాధించిన భారత వెయిట్ లిఫ్టర్ ఎవరు?
   1) మీరాబాయి చాను
   2) సాయ్‌కోమ్ బింద్యారాణి
   3) సనమచ చాను
   4) మార్టినా దేవి

సమాధానాలు			
1. 1	2. 3	3. 2	4. 2
5. 3	6. 1	7. 3	8. 4

1. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని అటల్ యువ మహాకుంభ్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
   1) కర్ణాటక 2) ఉత్తరప్రదేశ్
   3) నాగాలాండ్ 4) మధ్యప్రదేశ్
2. 45వ ప్రగతి సమావేశం ఎవరి అధ్వర్యంలో జరిగింది?
   1) గజేంద్రసింగ్ షెకావత్
   2) నరేంద్ర మోదీ
   3) జితేందర్ సింగ్ 4) జైశంకర్
3. నేషనల్-ఈ-గవర్నెన్స్ డివిజన్, ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం దేశ ఏ రంగంలో డిజిటల్ పరివర్తనను నడపడమే లక్ష్యంగా పెట్టుకుంది?
   1) వ్యవసాయం
   2) మౌలిక సదుపాయాలు
   3) సముద్రయానం
   4) సేవలు
4. సుజుకి మోటార్స్ ఏ దేశ ఆధారిత సంస్థ?
   1) సింగపూర్ 2) చైనా
   3) ఇండియా 4) జపాన్
5. ఉత్తరప్రదేశ్‌లోని ఏ నగరంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు?
   1) లక్నో 2) వారణాసి
   3) కాన్పూర్ 4) గోరక్‌పూర్
6. పార్కర్ సోలార్ ప్రోబ్ ఏ అంతరిక్ష సంస్థతో సంబంధం కలిగి ఉంది?
   1) జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ
   2) నేషనల్ ఏరోనాటిక్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్
   3) యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ
   4) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్
7. ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఫ్లాగ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కాన్క్లేవ్‌ను ఏ నగరం నిర్వహిస్తుంది?
   1) న్యూఢిల్లీ 2) హైదరాబాద్
   3) చెన్నై 4) ముంబయి
9. ఓషన్ అనాక్సిక్ ఈవెంట్ 1ఎ ఏ కాలంలో జరిగింది?
   1) జురాసిక్ 2) ట్రియాసిక్
   3) పెర్మియన్ 4) సెటాషియస్
10. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏ విమానం కజకిస్థాన్‌లోని అక్టౌ నగరానికి సమీపంలో కూలిపోయింది?
    1) ఎంబ్రాసెర్ 190 జెట్
    2) బోయింగ్ 737
    3) ఎయిర్‌బస్ ఎ380
    4) మార్టిన్ ఎఫ్35
11. డబ్ల్యూహెచ్‌వో ప్రకటించిన విధంగా ఇటీవల ఏ దేశం మార్బర్గ్ వైరస్ వ్యాప్తి ముగింపును ప్రకటించింది?
    1) ఉగాండ 2) రువాండ
    3) నైజీరియా 4) కెన్యా
12. బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలో అతిపెద్ద ఆనకట్ట నిర్మాణానికి ఇటీవల ఏ దేశం ఆమోదం తెలిపింది?
    1) ఇండియా 2) బంగ్లాదేశ్
    3) చైనా 4) నేపాల్
13. గుజరాత్‌లోని గిఫ్ట్‌సిటీలో ఏ దేశంలోని విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నాయి?
    1) యూఎస్ఏ 2) యూకే
    3) కెనడా 4) చైనా
14. నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కాన్‌స్టిట్యూయెంట్ బోర్డు ఎవరిని నూతన చైర్మన్‌గా నియమించింది?
    1) డా. సందీప్ షా
    2) సుచరిత సింగ్
    3) సంజయ్ మూర్తి
    4) వీ రామకృష్ణన్

సమాధానాలు			
1. 2	2. 2	3. 3	4. 4
5. 1	6. 2	7. 2	8. 1
9. 4	10.1	11. 2	12. 3
13. 2	14.1		

1. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఇండోనేషియాకు చెందిన ఇరోన్ సుకందర్‌ను ఓడించి ఎఫ్ఐడీఈ మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నది. ఈ చాంపియన్‌షిప్ ఏ నగరంలో జరిగింది?
   1) ఫ్లోరిడా 2) న్యూయార్క్
   3) బెర్లిన్ 4) పారిస్
2. గంటకు 450 కి.మీ వేగాన్ని అందుకోగల క్రూయిజ్ పేరుతో తదుపరి తరం హైస్పీడ్ రైలును ఏ దేశం ఆవిష్కరించింది?
   1) జపాన్ 2) చైనా
   3) దక్షిణకొరియా 4) శ్రీలంక
3. ఇటీవల ఏ ఉపగ్రహ ప్రయోగ వాహనంలో ఇస్రో స్పేడెక్స్ మిషన్ నిర్వహించారు?
   1) పీఎస్ఎల్వీ సీ 60
   2) పీఎస్ఎల్వీ సీ 59
   3) ఐవీఎం 3 4) ఫాల్కొనా
4. మన్ కీ బాత్ ఏ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికను హైలైట్ చేశారు?
   1) 100 2) 116
   3) 117 4) 120
5. విద్యుదీకరణ, మౌలిక సదుపాయాల నిర్వహణ కోసం ఐఆర్‌సీవోఎన్‌తో ఏ రైల్వే జోన్ భాగస్వామ్యం చేసుకుంది?
   1) దక్షిణ రైల్వే 2) తూర్పు రైల్వే
   3) ఉత్తర రైల్వే
   4) ఈశాన్య సరిహద్దు రైల్వే
6. ఆసియా యూత్ అండ్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్ 2024లో భారత్ ఎన్ని పతకాలు సాధించింది?
   1) 30 2) 33 3) 42 4) 25
7. 86వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్ 2024లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) మిథున్ మంజునాథ్
   2) ఎం. ధ్రు 3) దేవికా సింగ్
   4) ప్రణయ్ ఎంఎస్
8. 67వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
   1) గురుప్రీత్ సింగ్ 2) శివమ్ శుక్లా
   3) విజయ్‌వీర సిన్హా 4) జీతు రాయ్
9. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభించిన ఆరోగ్య ఉత్పత్తి పేరు?
   1) ICICI pru health
   2) ICICI pru women care
   3) ICICI pru protection
   4) ICICI pru wish
10. కంపెనీ ఆర్థిక నివేదికలను తప్పుగా చూపించినందుకు జై ప్రకాశ్ పవర్ వెంచర్స్ పై ఏ నియంత్రణ సంస్థ మొత్తం రూ.54 లక్షల జరిమానా విధించింది?
    1) సెబీ 2) ఆర్బీఐ
    3) ఐఆర్‌డీఏఐ 4) సీసీఐ
11. అంతర్జాతీయ అంటువ్యాధి సంసిద్ధత దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    1) డిసెంబర్ 25 2) డిసెంబర్ 27
    3) డిసెంబర్ 28 4) డిసెంబర్ 15
12. 2024, డిసెంబర్ 26న సునామీ జ్ఞాపకార్థం 20వ వార్షికోత్సవం తమిళనాడులోని ఏ తీరప్రాంత జిల్లాల్లో నిర్వహించారు?
    1) చెన్నై, కాంచీపురం, కడలూర్
    2) నాగపట్నం, మైలాదుతురాయ్, కరైకల్
    3) తంజావూరు, వెళ్లూరు, విల్లుపురం
    4) మధురై, రామనాథపురం, తిరునల్వేలి
13. సూర్యకిరణ్ అనేది భారత్, ఏ దేశం మధ్య సంయుక్త సైనిక వ్యాయామం?
    1) మయన్మార్ 2) నేపాల్
    3) థాయ్‌ల్యాండ్ 4) వియత్నాం
14. ఇటీవల వార్తల్లో కనిపించిన గ్రీన్ క్రాబ్ ఏ ప్రాంతానికి చెందినది?
    1) అట్లాంటిక్ మహాసముద్రం, బాల్టిక్ సముద్రం
    2) ఇరాన్ అండ్ కువైట్
    3) ఎర్ర సముద్రం 4) అంటార్కిటికా
15. పురావస్తు శాస్త్రవేత్తలు ఏ హరప్పా ప్రదేశంలో ఐదువేల సంవత్సరాల నాటి నీటి నిర్వహణ వ్యవస్థను కనుగొన్నారు?
    1) లోథాల్ 2) కాలిబంగన్
    3) రాఖీగర్హి 4) రోపార్
16. ఏ భారత నావికాదళ నౌక మారిషస్‌లో హైడ్రోగ్రాఫిక్ సర్వే నిర్వహించింది?
    1) ఐఎన్ఎస్ శార్దుల్
    2) ఐఎన్ఎస్ సర్వేక్షణ
    3) ఐఎన్ఎస్ విక్రాంత్
    4) ఐఎన్ఎస్ కాందేరి
17. దేశంలోఏ విమానాశ్రయం ఉత్తమ దేశీయ విమానాశ్రయం బిరుదును పొందింది?
    1) ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
    2) ఛత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
    3) మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
    4) కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు

సమాధానాలు			
1.2	2. 2	3.1	4.3
5.4	6. 2	7.2	8.3
9.4	10.1	11.2	12.2
13.2	14.2	15.3	16.2
17.3			

1. మోరిగావ్‌లోని పోబిటోరా వన్యప్రాణుల అభయారణ్యం సమీపంలో ఏ రాష్ట్రం యాంటీ డిప్రిడేషన్ స్క్వాడ్‌లను ప్రవేశపెట్టింది?
   1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
   3) మణిపూర్ 4) అసోం
2. వరల్డ్ అడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ 2025కు ఏ దేశం హోస్ట్ చేస్తుంది?
   1) ఫ్రాన్స్ 2) ఇండియా
   3) చైనా 4) రష్యా
3. 2024, డిసెంబర్‌లో నోరోవైరస్ వ్యాప్తిని ఏ దేశం నివేదించింది?
   1) ఫ్రాన్స్ 2) యునైటెడ్ స్టేట్స్
   3) చైనా 4) రష్యా
4. ఏడు ఖండాల్లో ఎత్తయిన శిఖరాలను అధిరోహించిన అతిపిన్న వయస్కురాలు ఎవరు?
   1) ప్రగతి బిస్ట్ 2) కావ్య కార్తికేయన్
   3) సనయా గుప్తా 4) కీర్తి రావత్
5. ఎథికల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ఆర్బీఐ కమిటీ చైర్మన్ ఎవరు?
   1) రఘురాం రాజన్ 2) ఉర్జిత్ పటేల్
   3) పుష్పక్ భట్టాచార్య
   4) నందన్ నీలేకని
6. డీబీఎస్ బ్యాంక్ ఇండియా సీఈఓగా ఎవరు నియమితులయ్యారు?
   1) రఘురాం రాజన్ 2) ఉర్జిత్ పటేల్
   3) భట్టాచార్య 4) రజత్ వర్మ
7. సోలార్ అగ్రికల్చర్ ఫీడర్ 2.0ను ఏ రాష్ట్రం ప్రారంభించింది?
   1) మహారాష్ట్ర 2) బీహార్
   3) కర్ణాటక 4) తమిళనాడు
8. భారత సైన్యం లడఖ్‌లోని ఏ సరస్సు దగ్గర శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు?
   1) పాంగాంగ్ 2) ఇందిరా
   3) పులికాట్ 4) సాంబార్

సమాధానాలు			
1. 4	2. 2	3. 2	4. 2
5. 3	6. 4	7. 1	8. 1

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

సిక్కుల పదవ, చివరి గురువు.. గురు గోవింద్ సింగ్

ప్రాంతీయ రాజ్యాలు

సిక్కులు

గురునానక్ (1469-1539)

సిక్కు మతస్థాపకుడు గురునానక్. ఇతడు 1469లో పంజాబ్‌లోని తల్వండి అనే గ్రామంలో జన్మించాడు. మొదటి సిక్కు గురువైన గురునానక్ సర్వ మత సమానత్వాన్ని, సహన భావాన్ని బోధించాడు. ఇతడి శిష్యులను 'నానక్ పంత' అంటారు. కొంత కాలం తర్వాత వీరినే సిక్కులుగా పిలిచారు. దేవుడు ఒక్కడేనని, కర్మ సిద్ధాంతాన్ని నమ్మాలని నానక్ బోధించాడు.

గురు అంగద్ (1539-1552)

గురు అంగద్ 1539లో నానక్ వారసుడిగా గురువయ్యాడు. ఇతడు మొగల్ చక్రవర్తి హుమాయూన్‌కు సమకాలీకుడు. అంగద్ 'గురుముఖి' లిపిని కనిపెట్టాడు. భాయిబాల సహాయంతో నానక్ జీవిత చరిత్రను రచించాడు.

గురు అమర్‌దాస్ (1552-1574)

ఇతడు 78 ఏళ్ల వయస్సులో సిక్కు గురువు అయ్యాడు. సతీ సహగమనాన్ని నిరసించాడు.

గురు రామ్‌దాస్ (1574-81)

ఇతడు గురు అమర్‌దాస్ అల్లుడు. గురు రామ్‌దాస్ మొగల్ చక్రవర్తి అక్బర్‌కు సమకాలీకుడు. అక్బర్ పంజాబ్‌లోని అమృత్‌సర్ ప్రాంతాన్ని ఇతడికి బహుకరించగా అక్కడే 1577లో స్వర్ణ దేవాలయ నిర్మాణానికి పునాది వేశాడు. ఒక సరస్సును తవ్వించాడు. ఇతడి కాలం నుంచే గురువు కావడం వారసత్వ హక్కుగా మారింది.

గురు అర్జున్ దేవ్ (1581-1606)

ఇతడు సిక్కుల అయిదో గురువు. ప్రాచీన హిందూ, ముస్లింల రచనల్లోని ముఖ్య సిద్ధాంతాలు సేకరించి 'ఆదిగ్రంథ్'ను సంకలనం చేశాడు. ఇది సిక్కుల పవిత్ర గ్రంథం. స్వర్ణ దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేశాడు.

'వైశాఖి' అనే పండుగను ప్రవేశపెట్టి ప్రజల సంపాదనలో పదో వంతు వసూలు చేసేవాడు. జహంగీర్ కుమారుడైన ఖుస్రో తండ్రికి ఎదురు తిరిగాడు. అర్జున్ దేవ్ ఖుస్రోకు ఆశ్రయం కల్పించాడు. ఫలితంగా జహంగీర్ చక్రవర్తి అర్జున్ దేవ్‌పై దేశద్రోహ నేరం మోపి అతణ్ని ఉరితీయించాడు. ఈ ఘటనతో అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న సిక్కులు సైనికులుగా మారారు.

గురు హర గోవింద్ (1606-44)

ఇతడు గురు అర్జున్ దేవ్ వారసుడు. రక్షక దళాన్ని చిన్న సైన్యంగా మార్చాడు. సైనిక శిక్షణ ఇప్పించాడు.'అఖల్ తక్త్'ను స్థాపించాడు.'లోహఘర్' (అమృత్‌సర్) కోటను నిర్మించాడు. ఇతడికి 'సచ్చాబాద్షా' అనే బిరుదు ఉంది. హర గోవింద్ సింగ్ 'సంగ్రామ్' యుద్ధంలో షాజహాన్ సైన్యాన్ని ఓడించాడు. ఇతడి తర్వాత గురువైన గురు హర రాయ్ (1644-61)శాంత స్వభావుడు.హర రాయ్ తర్వాత గురు హర కృష్ణ (1661-64) గురువయ్యాడు.

గురు తేజ్ బహద్దూర్ (1664-1675)

తేజ్ బహదూర్ కశ్మీర్‌లోని ఆనందపూర్‌లో స్థిర పడ్డాడు. ఇతడు ఔరంగజేబ్ అసహన మత విధానాన్ని వ్యతిరేకించాడు. దీంతో ఔరంగజేబ్ తేజ్ బహదూర్‌ను చిత్రవధ చేసి చంపించాడు.

గురు గోవింద్ సింగ్ (1675-1708)

ఇతడు పదో గురువు, చివరి వాడు. ఇతడు సిక్కులను రాజకీయ, సైనిక సమాజంగా రూపొందించాడు. దీన్నే ఖల్సా సమాజం అంటారు. సిక్కులు ఖడ్గంతో చిలికిన నీటిని తాగి 'సింగులు' (సింహాలు)గా బిరుదు వహించారు. ఖల్సా ప్రకారం సిక్కులు కేశ (పొడవు వెంట్రుకలు), కంఘ్రూ (దువ్వెన), కృపాణ్ (ఖడ్గం), కచ్చా (పొట్టి లాగు), కర్ద (చిన్న చాకు)ను ధరించేవారు. ఇతడి కుమారులందరూ ఆనందపూర్ యుద్ధంలో మరణించారు. గోవింద్ సింగ్‌ను నాందేడ్‌లో ఒక అఫ్గాన్ సైనికుడు కత్తితో పొడిచి చంపాడు. అయిదు గురు సిక్కులు ఎక్కడ కూడితే అక్కడే నేనుంటాను అని గురు గోవింద్ సింగ్ తన శిష్యులకు చివరి సందేశం ఇచ్చాడు.

1708 తర్వాత సిక్కుల చరిత్ర

బందా బహదూర్ (1708-16)

ఇతడు సిక్కుల నాయకుడయ్యాడు. సిక్కుల స్వాతంత్ర్యం కోసం మొగలులతో పోరాటం చేశాడు. సయ్యద్ సోదరులు బందా బహదూర్‌ను బంధించి హత్య చేశారు. సిక్కులు స్థాపించిన రాజ్యాలను ఖల్సా రాజ్యాలంటారు. 1773 నాటికి 12 ఖల్సా రాజ్యాలుండేవి. సుకేర్ చకియా వీటిలో ఒక రాజ్యం. చరత్ సింగ్ దీని స్థాపకుడు. అతని కుమారుడు రంజిత్ సింగ్. ఈయన 1780 నాటికి సుకేర్ చకియా పాలకుడయ్యాడు.

రంజిత్ సింగ్ (1792-1839)

ఇతడికి పంజాబ్ సింహం అనే బిరుదు ఉంది. 1799లో లాహోర్‌ను ఆక్రమించి సట్లేజ్ నదికి పశ్చిమంగా ఉన్న ఖల్సా రాజ్యాలను స్వాధీనం

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ

చేసుకున్నాడు. 1801లో మహారాజా అనే బిరుదు ధరించాడు. ఇతడు సిక్కు సామ్రాజ్య నిర్మాత. బ్రిటిష్ వారితో సఖ్యతతో మెలిగాడు. 1809లో గవర్నర్ జనరల్ మింటోతో సంధి చేసుకున్నాడు. రైతుల నుంచి 40 శాతం శిస్తు వసూలు చేసేవాడు. రంజిత్ సింగ్ వారసులు అసమర్థులైనందువల్ల మొదటి ఆంగ్లో సిక్కు యుద్ధం (1845-46), రెండో ఆంగ్లో సిక్కు యుద్ధం (1848-49)లో బ్రిటిషర్లు సిక్కులను జయించారు. దీంతో పంజాబ్ బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనమైంది.

మరాఠాలు

శివాజీ

శివాజీ 1627లో జన్మించాడు. ఇతడి తల్లి జిజియా బాయి. శివాజీ దాదాజీ కొండదేవ్ సంరక్షణలో పెరిగాడు. ఇతడి గురువు రామదాస్. రాయ్‌గఢ్ వద్ద దుర్గాన్ని నిర్మించి తన కార్యకలాపాలకు కేంద్రం చేసుకున్నాడు. శివాజీని చంపి లేదా బంధించి తీసుకురమ్మని 1659లో బీజాపూర్ సుల్తాన్ తన సేనాని అఫ్జల్ ఖాన్‌ను ఆదేశించాడు. శివాజీ భాఘ్ నఖ్ (పులిగోళ్లు) ఉపయోగించి అఫ్జల్‌ఖాన్‌ను హతమార్చాడు. 1665లో ఔరంగజేబ్ మీర్జా జయసింగ్‌ను శివాజీపై యుద్ధానికి పంపాడు. జయసింగ్ పురంధర్‌ను ముట్టడించాడు. శివాజీ 23 దుర్గాలను మొగలులకు ఇచ్చి 12 దుర్గాలను తన వద్ద ఉంచుకునేలా సంధి చేసుకున్నాడు. 1666లో శివాజీ తన కుమారుడైన శంభాజీతో కలిసి ఆగ్రాలో ఔరంగజేబ్‌ను సందర్శించాడు. కానీ ఔరంగజేబ్ శివాజీతో అమర్యాదగా ప్రవర్తించి అతణ్ని గృహ నిర్బంధం చేశాడు. శివాజీ మిఠాయిల గంపలో దాక్కొని తప్పించుకున్నాడు. తర్వాత దక్కన్ చేరి మొగలులకు ఇచ్చిన కోటలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. రాయ్‌గఢ్‌ను రాజధానిగా చేసుకున్న శివాజీ 1674లో పట్టాభిషిక్తుడయ్యాడు. శివాజీ 'ఛత్రపతి' బిరుదు వహించాడు. ఇతడి రాజ్యానికి స్వరాజ్యమని పేరు. శివాజీ రాజ్యాన్ని రెండు భాగాలుగా విభజించాడు. అతడి ప్రత్యక్ష పాలనలో ఉన్న ప్రాంతానికి స్వరాజ్యమని, దాని చుట్టూ ఉన్న ప్రాంతానికి మొగలాయ్ అని పేరు. ఈ ప్రాంతాల నుంచి చౌత్, సర్దేశ్‌ముఖి అనే పన్నులు వసూలు చేశాడు. కేంద్ర ప్రభుత్వంలో అష్టప్రధాన్ అనే మంత్రి పరిషత్ ఉండేది. రాజు వారికి నేరుగా జీతాలను చెల్లించేవాడు. పంటలో నాలుగో వంతు భూమి శిస్తుగా వసూలు చేసేవారు. సైన్యాన్ని వ్యవస్థీకరించారు. పది మంది ఉన్న దళానికి అధిపతి 'నాయక' నుంచి వేయి మంది ఉన్న దళానికి అధిపతి 'హజరీ' వరకు అనేక భాగాలుగా సైన్యాన్ని విభజించారు. శివాజీ, అతడి వారసులు గెరిల్లా యుద్ధంలో ప్రావీణ్యం పొందారు.

పీష్వాలు

బాలాజీ విశ్వనాథ్ (1713-20)

సాహు కాలంలో బాలాజీ విశ్వనాథ్ ప్రధాన మంత్రి లేదా పీష్వా. సాహుకు వారసులు లేకపోవడం వల్ల అతడి మరణానంతరం మరాఠా సామ్రాజ్యం పీష్వాల పరమైంది. పీష్వా వంశ స్థాపకుడు బాలాజీ విశ్వనాథ్. ఇతణ్ని మహారాష్ట్ర జాతీయ స్థాపకుడిగా అభివర్ణిస్తారు. బాలాజీ విశ్వనాథ్ పీష్వా పదవిని వంశ పారంపర్యం చేశాడు. పుణేను రాజధానిగా చేసుకున్నాడు.

మొదటి బాజీరావు (1720-1740)

ఇతడు పీష్వాలందరిలోకెల్లా సమర్థుడు. హిందూ పద్ పద్ షాహి లేదా అఖిల భారత సామ్రాజ్యం నిర్మించాలనేది ఇతడి ఆశయం. లక్ష్య సాధనలో కొంత మేర సఫలీకృతుడయ్యాడని చెప్పవచ్చు. ఇతడి కాలంలో పన్నులు వసూలు చేసే సర్దార్లు బలవంతులై స్వతంత్రం ప్రకటించుకున్నారు. నాగ్‌పూర్‌లో రఘోజీ భోంస్లే, బరోడాలో షిల్లాజీ గైక్వాడ్, ఇండోర్‌లో మల్హర్‌రావ్ హోల్కార్, గ్వాలియర్‌లో రోబోజీ సింధియా స్వతంత్ర రాజ్యాలు స్థాపించారు. వీరందర్నీ మహారాష్ట్ర కూటమిగా చేర్చిన ఘనత మొదటి బాజీరావుదే.

బాలాజీ బాజీరావు (1740-1761)

ఇతడు మొదటి బాజీరావు కుమారుడు. బాలాజీ బాజీరావు కాలంలో మరాఠాల అధికారం, వైభవం ఉచ్ఛ స్థితికి చేరింది. 1757లో మరాఠాలు అహ్మద్ షా అబ్దాలీ ప్రతినిధి నుంచి ఢిల్లీని స్వాధీనం చేసుకున్నారు. రఘోబా పీష్వా తమ్ముడు పంజాబ్‌ను జయించి అటక్ కోటపై మరాఠా జెండా ఎగురవేశాడు. ఇదే సమయంలో అఫ్గానిస్తాన్ రాజైన అహమ్మద్ షా అబ్దాలీ 1761లో పానిపట్ వద్ద మరాఠాలను ఓడించాడు. దీన్నే 'మూడో పానిపట్' యుద్ధం అంటారు. ఈ యుద్ధంలో అబ్దాలీకి రెండో షా ఆలం, ఔద్ నవాబు సహకరించారు. గెరిల్లా పోరాటం చేయకపోవడం వల్లే మరాఠాలు ఈ యుద్ధంలో ఓడారు.

హైదరాబాద్ రాజ్యం

నిజాం-ఉల్-ముల్క్ అసఫ్‌జా 1724లో హైదరాబాద్ రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు 1722-24 మధ్య మొగల్ సామ్రాజ్యానికి వజీర్‌గా పనిచేశాడు. హిందువుల పట్ల సహన భావం ప్రదర్శించాడు. పూరన్ చంద్ అనే హిందువు ఆయన వద్ద దివాన్‌గా పనిచేయడమే దీనికి ఉదాహరణగా పేర్కొనవచ్చు. నిజాం-ఉల్-ముల్క్ 1748లో మరణించాడు. తర్వాత వరుసగా.. అతడి రెండో కుమారుడైన నాజర్ జంగ్, నిజాం మనవడైన ముజఫర్ జంగ్, నిజాం మూడో కుమారుడైన సలాబత్ జంగ్ అధికారంలోకి వచ్చారు. వీరి తర్వాత రెండో నిజాంగా లేదా రెండో అసఫ్‌జాగా నిజాం అలీ రాజ్యపాలన చేపట్టాడు. ఇతడు 1763లో ఉత్తర సర్కార్ జిల్లాలను, 1788లో గుంటూరును, 1802లో దత్త జిల్లాలను బ్రిటిషర్లకు ఇచ్చేశాడు. నిజాం అలీ తర్వాత సికిందర్ ఝా మూడో నిజాంగా రాజ్యానికొచ్చాడు. ఇతడు లష్కర్ (సికింద్రాబాద్)ను నిర్మించాడు. నసీరుద్దీన్ నాలుగో నిజాం, అఫ్జల్ ఉద్దౌలా అయిదో నిజాం. ఇతడి కాలంలో హైదరాబాద్ రాజ్యంలో సిపాయిల తిరుగుబాటు జరిగింది. ఇతడి ప్రధాని సాలార్‌జంగ్-1 గొప్పవాడు. సాలార్‌జంగ్ అసలు పేరు తురాబ్ అలీఖాన్. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ అఫ్జల్‌గంజ్‌లో స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, కాచిగూడలో రైల్వేస్టేషన్, నిజాం కళాశాల (1887), మహబూబ్ ఆలియా కళాశాలను నిర్మించాడు. చివరి నిజాంగా మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1911లో పాలనా పగ్గాలు చేపట్టాడు.

బెంగాల్

మురీద్ కులీఖాన్ 1700 నుంచి బెంగాల్ దివాన్‌గా పనిచేసి స్వతంత్రంగా వ్యవహరించాడు. ఇతడు 1717లో మరణించాడు. అలీ వర్దీఖాన్ 1741లో స్వతంత్రం ప్రకటించుకున్నాడు. ఇతడి రాజధాని ముర్షిదాబాద్. 1756లో సిరాజ్ ఉద్దౌలా సింహాసనాన్ని అధిష్ఠించాడు. 1757లో ఆంగ్లేయులు రాబర్ట్ క్లైవ్ నేతృత్వంలో బెంగాల్ నవాబైన సిరాజ్ ఉద్దౌలాను ప్లాసీ యుద్ధంలో ఓడించారు. ఆంగ్లేయులు జయించిన మొదటి రాష్ట్రం బెంగాల్.

ఔద్

సాదత్ ఖాన్ 1724లో ఔద్‌ను స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాడు. 1764లో ఔద్ నవాబైన ఘజాద్దౌలా మొగల్ చక్రవర్తి రెండో షా ఆలం, బెంగాల్ నవాబ్ మీర్ ఖాసీంతో ఒక కూటమిని ఏర్పాటు చేశాడు. వీరు ఆంగ్లేయుల నుంచి బెంగాల్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. 1764లో జరిగిన యుద్ధానికి బక్సార్ యుద్ధమని పేరు. కూటమిపై విజయం సాధించిన ఆంగ్లేయులు, బెంగాల్, బిహార్, ఒరిస్సాలపై దివానీ హక్కు పొందారు. ఈ యుద్ధం వల్ల ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో స్వతంత్ర రాజకీయాధికారం పొందింది. ఘజాద్దౌలా తర్వాత అసఫ్ ఉద్దౌలా ఔద్ రాజ్యానికి నవాబు అయ్యాడు.

మైసూర్

1766లో మైసూర్ రాజు మరణించగానే హైదర్ అలీ సింహాసనం ఆక్రమించి సుల్తాన్ అయ్యాడు. 1776లో మొదటి ఆంగ్లేయ-మహారాష్ట్ర యుద్ధంలో హైదర్‌అలీ, నిజాం నవాబు కలిసి ఆంగ్లేయులపై పోరాడారు. ఈ యుద్ధంలో ఏ పక్షానికి విజయం లభించలేదు. 20 ఏళ్లపాటు శాంతి వర్ధిల్లింది. వారన్ హేస్టింగ్స్ నిజాం నవాబుకు గుంటూరు జిల్లాను లంచంగా ఇచ్చి అతణ్ని బ్రిటిష్ వ్యతిరేక కూటమి నుంచి వేరు చేశాడు. 1781-82లో జరిగిన రెండో మైసూర్ యుద్ధంలో ఐర్‌కూట్ నాయకత్వంలోని బ్రిటిష్ సేనలు పోర్టోనొవో వద్ద హైదర్‌అలీని ఓడించాయి. 1782లో హైదర్‌అలీ మరణించాడు. అతడి కుమారుడైన టిప్పు సుల్తాన్ అధికారాన్ని చేపట్టాక 1784లో శాంతి ఒప్పందం జరిగింది. గవర్నర్ జనరల్ లార్డ్ కారన్ వాలిస్ మహారాష్ట్రులు, నిజాం నవాబు, తిరువాన్కూరు, కూర్గ్ రాజులను తన వైపు తిప్పుకొని కూటమిని ఏర్పాటు చేశాడు. యుద్ధంలో టిప్పు సుల్తాన్‌ను ఓడించి అతడి రాజ్యంలోని సగ భాగాన్ని స్వదేశీ రాజులకు ఇచ్చేశాడు. దీన్నే మూడో ఆంగ్లో-మైసూర్ యుద్ధం (1790-92) అంటారు. 1799లో జరిగిన నాలుగో ఆంగ్లో-మైసూర్ యుద్ధంలో బ్రిటిష్ సైన్యం టిప్పును ఓడించింది. శ్రీ రంగ పట్నాన్ని రక్షించుకునే ప్రయత్నంలో టిప్పు సుల్తాన్ 1799 మే 4న వీర మరణం పొందాడు.

రాజనీతి శాస్త్ర పితామహుడు ఎవరు?

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పంచశీల సూత్రం కానిది?
1) రాజ్యాల సమగ్రతను, సార్వభౌమాధికారాన్ని పరస్పరం గౌరవించడం
2) రాజ్యాల పరస్పర దురాక్రమణకు పాల్పడకుండా ఉండటం
3) ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం
4) ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండటం

2. అలీనోద్యమ మొదటి శిఖరాగ్ర సమావేశం 1961లో యుగోస్లేవియాలోని బెల్‌గ్రేడ్‌లో జరిగితే, 2015లో 17వ శిఖరాగ్ర సమావేశాన్ని ఎక్కడ నిర్వహించారు?
1) కౌలాలంపూర్ (మలేషియా)
2) హవానా (క్యూబా)
3) టెహ్రాన్ (ఇరాన్)
4) కార్‌కాస్ (వెనిజులా)

3. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శుల్లో రెండు పర్యాయాలు పనిచేసిన వారెవరు?
1) ట్రిగ్వేలీ (నార్వే)
2) యుథాంట్ (బర్మా)
3) డాగ్‌హోమర్ జోల్డ్ (స్వీడన్)
4) బుట్రోస్ బుట్రోస్ ఘలీ (ఈజిప్ట్)

4. కింది వాటిలో యూఎన్‌వో ప్రత్యేక ఏజెన్సీల్లో జెనీవాలో ప్రధాన కార్యాలయం లేని సంస్థ ఏది?
1) అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్)
2) అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో)
3) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో)
4) ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంవో)

5. కింది వాటిలో బ్రిక్స్‌లో సభ్యత్వం లేని దేశం ఏది?
1) దక్షిణాఫ్రికా 2) బ్రెజిల్
3) భారత్ 4) భూటాన్

6. CTBTను విస్తరించండి?
1) Common Treatment for Bad Terrorists
2) Comprehensive Nuclear Test Ban Treaty
3) Conclusive Test Ban Treaty
4) Community Test Base Treatment

7. వివిధ సమావేశాలకు అధ్యక్షత వహించే వారికి సంబంధించి కింది వాటిని జతపరచండి.
జాబితా -I
i) ఉపరాష్ట్రపతి ii) ప్రధానమంత్రి
iii) స్పీకర్
iv) శాసన మండలి చైర్మన్
జాబితా -II
a) కేబినెట్ సమావేశం
b) పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశం
c) రాజ్యసభ సమావేశం
d) విధాన పరిషత్ సమావేశం
1) i-c, ii-a, iii-b, iv-d
2) i-c, ii-a, iii-d, iv-b
3) i-b, ii-a, iii-c, iv-d
4) i-a, ii-c, iii-b, iv-d

8. 'మున్సిపల్ వ్యవస్థకు కళ్లు, చెవులు, చేతులు' అని వేటిని పేర్కొంటారు?
1) మున్సిపల్ కమిషనర్లు
2) ఆర్థిక వనరులు
3) పన్నులు, ప్రణాళికలు
4) స్థాయి సంఘాలు

9. కలకత్తా, మద్రాస్, బొంబాయి హైకోర్టులను ఏ చట్టం ద్వారా ఏర్పాటు చేశారు?
1) రెగ్యులేటింగ్ చట్టం -1773
2) చార్టర్ చట్టం - 1833
3) కౌన్సిల్ చట్టం - 1861
4) భారత ప్రభుత్వ చట్టం - 1858

10. కింది వారిలో ముసాయిదా కమిటీలో సభ్యుడు కాని వారెవరు?
1) బి. కృష్ణమాచారి 2) ఎన్. మాధవరావు
3) కె.ఎం. మున్షీ 4) రాజేంద్రప్రసాద్

11. 'రాజనీతి శాస్త్ర పితామహుడి'గా ఎవరిని పేర్కొంటారు?
1) సోక్రటీస్ 2) అరిస్టాటిల్
3) ప్లేటో 4) మాకియవెల్లి

12. భారత రాజ్యాంగ రూపకల్పనకు పట్టిన కాలం?
1) 36 నెలల 18 రోజులు
2) 34 నెలల 18 రోజులు
3) 35 నెలల 18 రోజులు
4) 37 నెలల 18 రోజులు

13. రాజ్యాంగ పరిషత్ చిహ్నం?
1) సింహం 2) ఐరావతం
3) మేషం 4) వరాహం

14. భారత రాజ్యాంగాన్ని రూపొందించినప్పుడు, అందులో ఎన్ని ఆర్టికల్స్, షెడ్యూళ్లు, భాగాలు ఉన్నాయి?
1) 395 ఆర్టికల్స్, 6 షెడ్యూళ్లు, 12 భాగాలు
2) 395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్లు, 21 భాగాలు
3) 395 ఆర్టికల్స్, 12 షెడ్యూళ్లు, 8 భాగాలు
4) 395 ఆర్టికల్స్, 8 షెడ్యూళ్లు, 22 భాగాలు

15. జతపరచండి.
కేసులు
i) బెరుబారి ii) కేశవానంద భారతి
iii) గోలక్ నాథ్ iv) మినర్వా మిల్స్
సంవత్సరాలు
a) 1967 b) 1980
c) 1960 d) 1973
1) i-c, ii-a, iii-b, iv-d
2) i-b, ii-c, iii-a, iv-d
3) i-b, ii-a, iii-c, iv-d
4) i-c, ii-d, iii-a, iv-b

16. కింది వారిలో రాజ్యాంగ పరిషత్ సలహాదారుడిగా ఎవరు వ్యవహరించారు?
1) బెనగల్ రామారావు
2) బెనగల్ నర్సింగ రావు
3) బెనగల్ నరేంద్ర 4) ఎవరూ కాదు

17. జతపరచండి.
వ్యక్తులు
i) గ్రాన్‌విల్లె ఆస్టిన్ ii) హెచ్.వి. కామత్
iii) ఎం.వి. పైలీ iv) కె.సి. వేర్
భారత రాజ్యాంగంపై వ్యాఖ్యానం
a) న్యాయవాదుల స్వర్గం
b) అందమైన అతుకుల బొంత
c) ఐరావతం d) అర్ధ సమాఖ్య
1) i-c, ii-a, iii-b, iv-d
2) i-b, ii-c, iii-a, iv-d
3) i-b, ii-a, iii-c, iv-d
4) i-a, ii-c, iii-b, iv-d

18. లోక్‌సభ స్పీకర్‌కు సంబంధించి కింది వాటిలో సరైన అంశం ఏది?
ఎ) రాజ్యాంగ నిర్మాతలు స్పీకర్ పదవిని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు
బి) స్పీకర్‌గా ఎన్నికైన వ్యక్తికి లోక్‌సభలో సభ్యత్వం ఉండాలి
సి) లోక్‌సభ రద్దు అయినప్పటికీ స్పీకర్ పదవి రద్దుకాదు
డి) స్పీకర్ పదవి గురించి 90 - 99 అధికరణల్లో పేర్కొన్నారు
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) బి, సి, డి

19. కింది వ్యాఖ్యల్లో సరైనవి ఏవి?
ఎ) పార్లమెంటరీ ప్రభుత్వాన్ని 'బాధ్యతాయుత ప్రభుత్వం' అని కూడా పిలుస్తారు
బి) అధ్యక్షతరహా ప్రభుత్వానికి మరోపేరు 'ఏక సభ్య కార్య నిర్వాహక ప్రభుత్వం'
సి) పునరాయనం అనేది పరోక్ష ప్రజాస్వామ్య సాధనం
డి) రాజ్యాంగం అంటే ప్రభుత్వ రూపం - స్టీఫెన్ లీకాక్
1) బి, సి 2) ఎ, సి
3) బి, డి 4) ఎ, బి, డి

20. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాని పదవి చేపట్టిన నాలుగో వ్యక్తి
2) ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేసి ప్రధాని అయిన రెండో వ్యక్తి
3) గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారు
4) పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు

21. కింది వాటిని జతపరచండి.
జాబితా -I
i) మొరార్జీ దేశాయ్
ii) పీవీ నరసింహారావు
iii) దేవెగౌడ iv) లాల్ బహదూర్ శాస్త్రి
జాబితా -II
a) రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాని పదవి చేపట్టిన వారు
b) మొదటి కాంగ్రెసేతర ప్రధాని
c) తాష్కెంట్ ఒప్పందంపై సంతకం చేసిన ప్రధాని
d) తొలి తెలుగు ప్రధాని
1) i-b, ii-d, iii-a, iv-c
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-c, ii-d, iii-b, iv-a

22. కింది వారిలో అలీన విధాన (నామ్) రూపకల్పనలో ప్రమేయం లేని వారెవరు?
1) మార్షల్ టిటో (యుగోస్లేవియా)
2) సుకర్ణో (ఇండోనేషియా)
3) సిరిమావో బండారు నాయకే (శ్రీలంక)
4) జవహర్ లాల్ నెహ్రూ (భారత్)

23. భారత రాష్ట్రపతులు - వారి ప్రత్యేకతలను జతపరచండి.
జాబితా -I
i) హిదయతుల్లా ii) వి.వి. గిరి
iii) జాకీర్ హుస్సేన్
iv) నీలం సంజీవరెడ్డి
జాబితా -II
a) భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేసి రాష్ట్రపతి పదవి చేపట్టిన వారు
b) తాత్కాలిక రాష్ట్రపతిగా పనిచేసిన తొలి వ్యక్తి
c) తొలి ముస్లిం రాష్ట్రపతి
d) ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి
1) i-b, ii-d, iii-a, iv-c
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-a, iii-d, iv-b
4) i-a, ii-b, iii-c, iv-d

24. ఏ సభలోని సభాపతి ఆ సభలో సభ్యుడిగా ఉండరు?
1) విధానసభ 2) రాజ్యసభ
3) లోక్‌సభ 4) పైవేవీకాదు

25. ఉపరాష్ట్రపతిని తొలగించే అధికారం ఎవరికి ఉంది?
1) పార్లమెంట్ 2) రాష్ట్రపతి
3) ప్రధానమంత్రి 4) సుప్రీంకోర్టు

26. భారత ఉపరాష్ట్రపతులకు సంబంధించి కింది వాటిలో సరైంది?
ఎ) ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే తీర్మానాన్ని మొదట రాజ్యసభలో మాత్రమే ప్రవేశపెట్టాలి
బి) ఉపరాష్ట్రపతి పదవిని అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించారు
సి) సర్వేపల్లి రాధాకృష్ణన్, మహమ్మద్ హమీద్ అన్సారీ రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతులుగా విధులు నిర్వర్తించారు
డి) ఉపరాష్ట్రపతి తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పిస్తారు
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

27. రాజ్యసభ అధ్యక్షుడికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) ఓటు వేసే హక్కు ఉండదు
2) ఇతర సభ్యుల మాదిరిగా ఒక ఓటు ఉంటుంది
3) సమానంగా ఓట్లు వచ్చిన సందర్భంలో మాత్రమే ఓటు ఉంటుంది
4) సవరణ బిల్లుల విషయంలో మాత్రమే ఓటు ఉంటుంది

28. భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు సంబంధించి కింది వాటిలో సరైంది?
ఎ) ఉత్తర్‌ప్రదేశ్ నుంచి రాష్ట్రపతి అయిన తొలి వ్యక్తి
బి) భారతీయ జనతా పార్టీ నుంచి రాష్ట్రపతి అయిన తొలి వ్యక్తి
సి) దేశంలో రెండో దళిత రాష్ట్రపతి
డి) వ్యక్తుల పరంగా 14, ఎన్నికల పరంగా 15వ రాష్ట్రపతి
1) బి మాత్రమే 2) సి మాత్రమే
3) ఎ, సి 4) ఎ, బి, సి, డి

29. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) రాష్ట్రపతి తన రాజీనామాను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సమర్పిస్తారు
బి) రాష్ట్రపతి తన రాజీనామాను ఉపరాష్ట్రపతికి సమర్పిస్తారు
సి) రాష్ట్రపతిని పార్లమెంట్ మహాభియోగ తీర్మానం ద్వారా తొలగిస్తుంది
డి) ప్రధానమంత్రిని రాష్ట్రపతి తొలగిస్తారు
1) బి, సి 2) ఎ, సి
3) బి, డి 4) బి, సి, డి

30. అలీన దేశాల ఏడో శిఖరాగ్ర సమావేశం 1983లో భారత్‌లోని ఏ నగరంలో నిర్వహించారు?
1) బెంగళూరు 2) ఢిల్లీ
3) హైదరాబాద్ 4) ముంబై

31. రాజ్యం అనే పదం కింది వాటిలో ఏ భాష పదంతో సంబంధం కలిగి ఉంది?
1) లాటిన్ 2) గ్రీక్
3) ట్యూటానిక్ 4) జర్మన్

32. అవినీతి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
1) 1985 2) 1988
3) 1990 4) 1919

33. సమష్టి కుటుంబాల నిర్వహణ బాధ్యతలను ఎవరు చేపడతారు?
1) పెద్ద కుమారుడు 2) పెద్ద కుమార్తె
3) తల్లి 4) కుటుంబ పెద్ద

34. 'నాగరికతకు ఊయల లాంటిది' అని దేన్ని పేర్కొంటారు?
1) ప్రభుత్వం 2) సమాజం
3) కుటుంబం 4) సంస్కృతి

35. పబ్లిక్ ఆస్తికి ఉదాహరణ?
1) విద్యుచ్ఛక్తి 2) సముద్ర నీరు
3) వార్తా పత్రిక 4) జనరేటర్

36. 'మానవుడికి సుఖప్రదమైన, గౌరవప్రదమైన జీవనాన్ని ప్రసాదించడమే లక్ష్యంగా కలిగిన కుటుంబాలు, గ్రామాల సముదాయమే రాజ్యం' అని రాజ్యాన్ని నిర్వచించినవారు?
1) బ్లంట్ షీ 2) గార్నర్
3) బీన్ బోడిన్ 4) అరిస్టాటిల్

37. సైమన్ కమిషన్ ముఖ్య ఉద్దేశం?
ఎ) 1919 చట్టం ద్వారా ప్రవేశపెట్టిన సంస్కరణ

నీటిలో తేలే మంచు కరిగితే, నీటిమట్టం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
భౌతిక శాస్త్రం

ద్రవ పదార్థాలు

పీడనం (PRESSURE)

ప్రమాణ వైశాల్యంపై ప్రయోగించే బలాన్ని పీడనం అంటారు.

పీడనం $P = \frac{F}{A}$

ప్రమాణాలు:

1. డైన్ / సెం.మీ.^{2}
2. న్యూటన్ / మీ^{2}
3. 1 పాస్కల్
4. BAR
5. TORR

- ఒక ప్రవాహిని వల్ల (ద్రవాలు, వాయువులు) కలిగే పీడనం P = hdg
  - h → ప్రవాహి ఎత్తు
  - d → ప్రవాహి సాంద్రత
  - g → భూమి గురుత్వ త్వరణం
- ఒక వస్తువుతో కలిగించే పీడనం, దాని వైశాల్యాని(అడ్డుకోత వైశాల్యం)కి విలోమానుపాతంలో ఉంటుంది.

$$P \propto \frac{1}{A}$$

కాబట్టి వస్తువుల అడ్డుకోత వైశాల్యం తగ్గితే వాటి వల్ల కలిగే పీడనం పెరుగుతుంది.

ఉదాహరణ:

- కత్తి, కత్తెరల అంచులను నునుపుగా తయారు చేయడం వల్ల వాటి వల్ల కలిగే పీడనం పెరుగుతుంది.
- సూది, దబ్బనం, గడ్డపార, మేకు, మొదలైన వాటి అడ్డుకోత వైశాల్యాలను తగ్గించడం వల్ల వీటి వలన కలిగే పీడనం ఎక్కువగా ఉంటుంది.
- మానవుడు నేల మీద నిలుచున్నప్పుడు అధిక పీడనాన్ని కలుగజేస్తాడు.
- వెడల్పైన పాత్రలో ఉండే ద్రవాన్ని పొడవైన, తక్కువ వ్యాసం ఉన్న పాత్రలో పోసినప్పుడు ద్రవస్తంభ పొడవు పెరగడంతో ఆ ద్రవం వల్ల కలిగే పీడనం కూడా పెరుగుతుంది.
- సమాన ఘనపరిమాణం ఉన్న మూడు భిన్న పాత్రల్లో వరసగా పాదరసం (Hg), నీరు (H_2O), ఆల్కహాల్ నింపారు. వీటిలో పాదరస సాంద్రత, నీటిసాంద్రత కంటే ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటి సాంద్రతలు ఆల్కహాల్ సాంద్రత కంటే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి పాదరసం వల్ల కలిగే పీడనం ఎక్కువగా, నీటి పీడనం తక్కువగా, ఆల్కహాల్ పీడనం కనిష్ఠంగా ఉంటాయి.

భారమితి

ఒక ప్రదేశంలో ఉండే వాతావరణ పీడనాన్ని కొలవడానికి భారమితిని ఉపయోగిస్తారు. దీన్ని టారిసెల్లీ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.

పనిచేసే విధానం:

భారమితి ఎత్తు 100 సెం.మీ., వ్యాసం 1 సెం.మీ. దీనిలో పాదరసాన్ని ఉపయోగిస్తారు.

- సాధారణ వాతావరణ పీడనం పాదరస మట్టం 76 సెం.మీ. లేదా 760 మి.మీ.

ఫలితాలు:

- ఒక ప్రదేశంలో భారమితిలోని పాదరస స్తంభం పొడవు అకస్మాత్తుగా తగ్గితే రాబోయే తుపాన్‌ను, క్రమక్రమంగా తగ్గితే రాబోయే వర్షాన్ని సూచిస్తుంది.
- భారమితిలో తగ్గిన పాదరస మట్టం క్రమక్రమంగా పెరిగితే అక్కడ మారిన వాతావరణ పరిస్థితులు తిరిగి సాధారణ స్థాయికి చేరుకుంటున్నాయని అర్థం.
- భారమితి ఎత్తు, దానిలో ఉపయోగించే ద్రవ సాంద్రతకు విలోమానుపాతంలో ఉంటుంది.

P = hdg

$$\frac{P}{d} = hg \quad \therefore h \propto \frac{1}{d}$$

- ద్రవ సాంద్రత తగ్గితే భారమితిలోని ద్రవ మట్టం పెరుగుతుంది.

నోట్: ఇంక్ ఫిల్లర్స్, గాలిపంపులు, స్ట్రాలు వాతావరణ పీడనాన్ని అనుసరించి పనిచేస్తాయి.

1. పర్వతాలు ఎక్కినప్పుడు ముక్కు నుంచి రక్తం కారడం, వాంతులు కావడానికి ప్రధాన కారణం.. వాతావరణ పీడనం కంటే రక్తపీడనం ఎక్కువగా ఉండటం.
2. విమానాల్లో ప్రయాణించేటప్పుడు బాల్‌పెన్‌లోని ఇంక్ బయటకి రావడానికి కారణం- వాతావరణ పీడనం కంటే పెన్నులోని పీడనం ఎక్కువగా ఉండటం.

నోట్:

1. పాదరసం సాంద్రత ఎక్కువగా ఉండటం వల్ల దానితో పనిచేసే భారమితి ఎత్తు 1 మీ. ఉంటుంది.
2. నీటితో పనిచేసే భారమితి ఎత్తు నీటి సాంద్రతను బట్టి 10 మీ. నుంచి 11 మీ. ఉంటుంది. ఆల్కహాల్‌తో పనిచేసే భారమితి ఎత్తు 13.6 మీటర్లు.
3. ప్రయోగశాలలో ఉపయోగించే ఫోర్టీన్ (FORTINE) భారమితి ఎత్తు 80 సెం.మీ., దీనిలో పాదరసం వాడతారు.
4. అన్నార్ద్ర భారమితిలో ఉండే వివిధ పరికరాలన్నీ ఘన స్థితిలో మాత్రమే ఉంటాయి.

స్నిగ్ధత వివరణ

- సమాన ద్రవ్యరాశులు ఉన్న పక్షి ఈక, ఒక రాయిని ఒకే ఎత్తు నుంచి జారవిడిచినప్పుడు, ఆ రాయి వాతావరణంలోని స్నిగ్ధతా బలాలను తొందరగా అధిగమించడం వల్ల ఈక కంటే ముందుగా భూమిని చేరుతుంది. ఒకవేళ ఈ రెండు వస్తువులను ఒకే ఎత్తునుంచి ఒకేసారి శూన్యంలో జారవిడిచినప్పుడు అవి రెండూ ఒకేసారి భూమిని చేరుతాయి. కారణం.. శూన్యంలో ఎలాంటి స్నిగ్ధతా బలాలు ఉండవు.
- అన్ని ద్రవ పదార్థాల కంటే గ్రీజు స్నిగ్ధత స్థానం ఎక్కువగా ఉంటుంది. తేనె స్నిగ్ధత కూడా ఎక్కువగా ఉంటుంది.

నోట్ :

1. స్నిగ్ధత.. పీడనంపై ఆధారపడుతుంది.
2. ఉష్ణోగ్రత పెరిగితే వాయువుల స్నిగ్ధత పెరుగుతుంది.
3. ఉష్ణోగ్రత పెరిగితే ద్రవాల స్నిగ్ధత తగ్గుతుంది.
4. గాలిలో ఉన్న స్నిగ్ధతా బలాల కంటే నీటిలోని స్నిగ్ధతా బలాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఒక వస్తువు భారం గాలిలో కంటే నీటిలో తక్కువగా ఉంటుంది.

స్నిగ్ధత మారడానికి కారణాలు

- ద్రవ పదార్థాలను వేడి చేసినప్పుడు ద్రవాణువుల మధ్య ఉండే సంసంజన బలాలు బలహీనపడి స్నిగ్ధత తగ్గిపోతుంది.
- వాయువులను వేడిచేసినప్పుడు వాటి అనుచలనం పెరిగి అవి పరస్పరం ఒకదానికి మరొకటి దగ్గరగా రావడంతో స్నిగ్ధత బలం పెరుగుతుంది.

బాయిల్ నియమం

స్థిరమైన ఉష్ణోగ్రత వద్ద నియమిత ద్రవ్యరాశి ఉన్న వాయువు ఘనపరిమాణం, దానిపై ప్రయోగించిన పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది.

$$V \propto \frac{1}{P}$$

ఉదాహరణ:

1. నీటి అడుగు భాగంలో ఉండే గాలి బుడగ ఉపరితలం పైకి చేరినప్పుడు గాలిపై నీటి వల్ల కలిగే పీడనం ఉండదు. కాబట్టి గాలి బుడగపై పనిచేస్తున్న పీడనం తగ్గడం వల్ల దాని ఘనపరిమాణం పెరుగుతుంది.
2. భూమి ఉపరితలం నుంచి పైకి వెళ్లే బెలూన్‌పై ఉండే వాతావరణ పీడనం తగ్గడం వల్ల ఆ బెలూన్ పరిమాణం పెరుగుతుంది.
3. చంద్రుడిపై ఎలాంటి వాతావరణం లేదు. కాబట్టి అక్కడ బెలూన్ పైకి ఎగరదు.

పాస్కల్ నియమం

ఒక ప్రవాహినిపై కలిగించే పీడనం అన్ని వైపులా సమానంగా విభజితమవుతుంది.

అనువర్తనాలు:

1. బట్టలు, కాగితాలను అదిమి పట్టడానికి ఉపయోగించే 'బ్రామాప్రెస్' సాధనం పాస్కల్ నియమం ఆధారంగా పనిచేస్తుంది.
2. వ్యవసాయ రంగంలో ఉపయోగించే స్ప్రేయర్ ఈ నియమం ఆధారంగా పనిచేస్తుంది. ఈ సాధనాన్ని ఉపయోగించి క్రిమిసంహారక మందులను పిచికారీ చేస్తారు.
3. హైడ్రాలిక్ బ్రేకులు, హైడ్రాలిక్ పంపులు, హైడ్రాలిక్ క్రేన్లు, టిప్పర్లు, సాధనాలు, ఎయిర్ బ్రేక్‌లు పాస్కల్ నియమం ఆధారంగానే పనిచేస్తాయి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. జతపరచండి.

i. బలం	1. పాయిజ్
ii. ప్రభోదనం	2. పాస్కల్
iii. స్నిగ్ధత	3. న్యూటన్
iv. పీడనం	4. న్యూటన్ - సెకన్

	i	ii	iii	iv
ఎ)	1	2	3	4
బి)	3	4	1	2
సి)	2	1	4	3
డి)	4	3	2	1

2. తలతన్యత అనువర్తనం.

1. వేడి ఆహారం చల్లని ఆహారం కంటే రుచిగా ఉండడం
2. వర్షం చినుకులు, సబ్బు బుడగ, పాదరస బిందువులు గోళాకారంలో ఉండడం
3. రంగులు, ల్యూబ్రికెంట్ సులభంగా విస్తరించడానికి అవసరం
4. నిలకడగా ఉన్న నీటిపై దోమలు స్వేచ్ఛగా చలించడం

ఎ) 2, 4 బి) 2 మాత్రమే
సి) 2, 3, 4 డి) అన్నీ

3. సమాన ద్రవ్యరాశి ఉన్న ఒక ఆస్ట్రిచ్ పక్షి ఈక, 100 గ్రాముల రాయిని భూమికి 200 మీటర్ల ఎత్తు నుంచి ఒకేసారి జారవిడిచినప్పుడు వాతావరణ పొరలోని స్నిగ్ధతా బలాల వల్ల అవి....

ఎ) రెండూ ఒకేసారి భూమిని చేరుతాయి
బి) రాయి ముందుగా భూమి చేరుతుంది
సి) పక్షి ఈక ముందుగా చేరుతుంది
డి) రెండూ స్నిగ్ధతా బలాల వల్ల భూమిని చేరవు

4. సమాన ద్రవ్యరాశి ఉన్న ఒక ఆస్ట్రిచ్ పక్షి ఈకను 100 గ్రా. రాయిని 200 మీ. ఎత్తునుంచి ఒకేసారి శూన్యంలో జారవిడిచినప్పుడు...

ఎ) రెండూ ఒకేసారి భూమిని చేరుతాయి
బి) రాయి ముందుగా చేరుతుంది
సి) పక్షి ఈక ముందుగా చేరుతుంది
డి) రెండూ స్నిగ్ధతా బలాల వల్ల భూమిని చేరవు

5. కింది వాటిలో సరైనది.

1. ద్రవాల తలతన్యత ఉష్ణోగ్రతకు విలోమానుపాతంలో ఉంటుంది.
2. సందిగ్ధ ఉష్ణోగ్రత వద్ద ప్రతి ద్రవం తలన్యత శూన్యం.

ఎ) 1 సరైనది, 2 తప్పు
బి) 1 తప్పు, 2 సరైనది
సి) రెండూ సరికావు
డి) రెండూ సరైనవే

6. నిలకడగా ఉన్న నీటిపై కిరోసిన్‌ను వెదజల్లినప్పుడు దీనిలో మార్పు జరిగి దోమల గుడ్లు, లార్వాలు మునుగుతాయి.

ఎ) నీటి తలతన్యత తగ్గడం
బి) నీటి తలతన్యత పెరగడం
సి) నీటి స్నిగ్ధత పెరగడం
డి) నీటి స్నిగ్ధత తగ్గడం

7. కేశనాళికీయత అనువర్తనం కానిది

ఎ) కిరోసిన్ స్టవ్, దీపం, మైనం క్యాండిల్ పనిచేయడం
బి) ఇసుక నేలలు తేమగా ఉండడం
సి) ఎడారుల్లో ఒయాసిస్‌లు ఏర్పడటం
డి) మొక్కలు దారువు ద్వారా పీల్చుకున్న నీరు పైకి ఎగబాకడం

8. జతపరచండి. (పదార్థాలు- స్పర్శకోణం)

i. పాదరసం	1. 0°
ii. స్వచ్ఛమైన నీరు	2. 8°- 9°
iii. వెండితో నీరు	3. 90°
iv. సాధారణ నీరు	4. 135° - 140°

	i	ii	iii	iv
ఎ)	2	3	4	1
బి)	4	1	3	2
సి)	1	4	2	3
డి)	3	2	1	4

9. 1. ఒక ప్రదేశంలో భారమితిలోని పాదరస స్తంభం పొడవు అకస్మాత్తుగా తగ్గితే అది తుపాను రాకను సూచిస్తుంది.
2. పాదరస మట్టం క్రమంగా తగ్గితే రాబోయే వర్షసూచనను తెలుపుతుంది.

ఎ) 1, 2 సరైనవి బి) రెండూ తప్పు
సి) 1 సరైనది, 2 తప్పు
డి) 1తప్పు, 2 సరైనది

10. జలాంతర్గామి పనిచేయడంలో ఉపయోగించే సూత్రం?

ఎ) బాయిల్ నియమం
బి) పాస్కల్ నియమం
సి) బెర్నౌలీ నియమం
డి) ఆర్కిమిడిస్ ప్లవన సూత్రం

11. నదిలో ప్రయాణిస్తున్న ఓడ సముద్రజలాల్లోకి ప్రవేశించినప్పుడు ఓడ మట్టం పెరుగుతుంది. కారణం?

ఎ) సముద్ర నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం
బి) నది నీటి సాంద్రత ఎక్కువగా ఉండటం
సి) నది నీటి సాంద్రత తక్కువగా ఉండటం
డి) సముద్ర నీటి సాంద్రత తక్కువగా ఉండటం

12. టారిసెల్లీ కనుగొన్న భారమితి దేన్ని కొలుస్తుంది?

ఎ) సాంద్రత బి) వాతావరణ పీడనం
సి) స్నిగ్ధత డి) నీటి అసంగత వ్యాకోచం

13. నీటిలో తేలే మంచు కరిగితే, నీటిమట్టం?

ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) పెరిగి తగ్గుతుంది డి) మారదు

14. ప్రెషర్ కుక్కర్‌లో పదార్థాలు త్వరగా ఉడుకుతాయి. ఎందుకు?

ఎ) ఉష్ణం తగ్గడం వల్ల
బి) ఉష్ణోగ్రత పెరగడం వల్ల
సి) నీటి బాష్పీభవన స్థానం పెరగడం వల్ల
డి) నీటి బాష్పీభవన స్థానం తగ్గడం వల్ల

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) ఎ	5) డి
6) ఎ	7) బి	8) బి	9) ఎ	10) డి
11) డి	12) బి	13) డి	14) సి	

The meaning of pedigree in this context is?

BANK EXAMS
GENERAL ENGLISH

MODEL QUESTIONS

Directions (Q.No.1-05): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. Entrepreneurs, who have dealt with multiple government agencies, (1)/ also felt that there are too many government bodies that play an active role in the journey of a company and, (2)/ more often than not, it only complicates the operations of the company (3)/ while increasing the compliance costs manifold. (4)/ No error (5)

2. The Comptroller and Auditor General (CAG), in its first ever audit of the Goods and Services Tax, (1)/ has said the government had failed (2)/ to trying out the system before its rollout, (3)/ leading to inadequate compliance mechanisms, and lower tax revenues. (4)/ No error (5)

3. The accumulated toxins in our body (1)/ did not just affect our physical being (2)/ but also have adverse effect (3)/ on our mental faculties. (4)/ No error (5)

4. One needs to acquire many talent (1)/ and master plenty of disciplines (2)/ to make a profitable (3)/ and reputed business. (4)/ No error (5)

5. Hundreds of doctors and medicos staged dharnas (1)/ and taking out rallies in Andhra Pradesh (2)/ to register their protest (3)/ against the National Medical Council Bill. (4)/ No error (5)

Directions: (Q.No. 06- 10) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

6. The appropriate atmospheric conditions made it feasible for the astronomers to see the stars <u>and they could even distinguish the sizes.</u>

1) and even distinguish the sizes
2) and they were even distinguishing the sizes
3) and he could even distinguish the size
4) and even distinguishing the sizes
5) no correction required

7. Get out of the building! <u>It sound like the generator is going to explode.</u>

1) It is sounding like the generator is going to explode
2) It sounds like the generator is going to explode
3) It sounds like generator exploded
4) it sounded like generator explosion
5) no correction required

8. <u>A belief in superstitious people is that</u> birth marks are the signs of influence on the mother before childbirth.

1) A belief in superstitious people that
2) Superstitious people beliefs are that
3) Among superstitious people the beliefs is that
4) Superstitious people believe that
5) no correction required

9. Tonight I am going to check that <u>Ramesh will do his homework correctly.</u>

1) Ramesh must be doing his homework correctly
2) Ramesh shall do his homework correctly
3) Ramesh does his homework correctly
4) Ramesh did his homework correct
5) no correction required

10. People working in high position in companies <u>tend to shifting their work</u> burden by delegating tasks to their subordinates.

1) tend for shifting their work
2) tend to shift their work
3) tend as to shifting their work
4) tended to shift his work
5) no correction required

Directions(Q.11-15): Rearrange the following six sentences(A),(B), (C),(D), (E) and(F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) There are about four hundred old stone bridges joining the island of Venice.
B) Venice is a strange and beautiful city in the north of Italy.
C) It is not an island but a hundred and seventeen islands.
D) These small islands are near one another.
E) This is because Venice has no streets.
F) In this city there are no motor cars, no horses and no buses.

11. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

12. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

13. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

14. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

15. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

Directions(Q.No.16-20): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

16. Countries which _____ still undergoing the economic processes _____ known as developing countries.
1) were, are 2) are, were
3) are, are 4) is, are
5) are, is

17. There are many textile producing mills in the market that _____ with each _____ to gain the largest share of the market.
1) fight, person 2) compete, other
3) Compare, contestants
4) Clash, individual
5) Struggle, another

18. As per the recent ethical rules _____ down by National Institute of Health, diseases which cannot be treated _____ would qualify for treatment involving human gene manipulation.
1) Lay, dangerous
2) Produced, similar
3) Laid, alternatively
4) Identified, uncommon
5) Framed, fast

19. In the first ten years after the_____ of the UGC Act, eight institutions were granted deemed university status.
1) implification 2) enactment
3) Statement 4) Forming
5) issue

20. But each attempt ended in _____ failure, just as such attempts have _____ all over the world including Britain and the US.
1) gloomy, ended
2) Spectacular, tremendous
3) Intense, intensified
4) Dismal, failed
5) Abysmal, aroused

Directions (Q.No. 21-25) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The most **avid** users of social-networking websites may be exhibitionist teenagers, but when it comes to more grown-up use by business people, such sites have a surprisingly long **pedigree**. LinkedIn, an online network for professionals that signed up its ten-millionth user this week, was launched in 2003, a few months before MySpace, the biggest of the social sites. Consumer adoption of social networking has grabbed most attention since then. But interest in the business uses of the technology is rising. Many companies are attracted by the marketing opportunities offered by community sites. But the results can be painful. Pizza Hut has a profile on MySpace devoted to a pizza-delivery driver called Ted, who helpfully lets friends in on the chain's latest promotional offers ("Dude, I just heard some scoop from the Hut," ran one recent post). Wal-Mart started up and rapidly closed down a much-derided teenage site called The Hub last year. Reuters hopes to do better with its forthcoming site for those in the financial-services industry. Social networking has proved to be of greatest value to companies in recruitment. Unlike a simple jobs board,social networks enable members to pass suitable vacancies on to people they know, and to refer potential candidates back to the recruiter. So employers reach not only active jobseekers but also a much larger pool of passive candidates through referrals. LinkedIn has over 350 corporate customers which pay up to $250,000 each to advertise jobs to its expanding network. Having lots of people in a network increases its value in a "super-linear" fashion, says Reid Hoffman, LinkedIn's founder. He says corporate use of his service is now spreading beyond recruiters: hedge funds use it to identify and contact experts, for example. This technique is also gathering momentum in "knowledge management". IBM recently unveiled a social-software platform called Lotus Connections, due out in the next few weeks, that lets company employees post detailed profiles of themselves, team up on projects and share bookmarks.

21. Why does the author call "Lotus Connections" a social software platform?
1) Because it is used for knowledge management
2) It has a feature to allow employees to interact and cooperate with each other
3. Because IBM developed it
4. Because the service team can get in touch with the right engineers using it

22. What meaning of avid could you infer from the passage?
1) Dormant 2) Unprincipled
3) Unwanted 4) Enthusiastic
5) Hibernate

23. What is the most probable context in which the author is talking about Pizza Hut?
1) Social Networking did not benefit it
2) Social Networking was a big success for it
3) Social Networking created problems for it
4) any of the above
5) none of the above

24. Which of the following statement is true?
1) LinkedIn's rich pool of corporate customers scarcely add weightage to its expanding network.
2) Social networks enable members to pass suitable vacancies on to people they know, and to prefer potential candidates back to the recruiter.
3) Employers have a ready to use database of selected candidates.
4) Social networks help the recruiters in providing the information about potential candidates.
5) Interest in the business uses of the technology is alarming

25. The meaning of pedigree in this context is
1) It is a rare breed
2) It is a food used for pet animals
3) It means full of rage
4) To derive something 5) A lineage

Directions (Q.No. 26-30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Although foetal sex determination and sex selection is _____ (26) offence in India, the practice is _____(27). Private clinics with ultrasound machines are doing _____ (28) business. Everywhere, people are paying to _____ (29) the sex of the unborn child, and paying more to abort the female child. The technology has reached even remote places through mobile clinics. Dr. Puneet Bedi obstetrician and specialist in foetal medicine, says these days he _____ (30) sees a family with two daughters. People are getting the sex determination even for the first child, he says.

26. 1) an 2) a 3) purely 4) truly 5) the
27. 1) vibrant 2) rampant 3) colorful 4) animated 5) alive
28. 1) brisk 2) hurry 3) slow 4) rare 5) vital
29. 1) understand 2) estimate 3) alter 4) know 5) change
30. 1) rare 2) scare 3) hard 4) hardly 5) almost

KEY

1) 2	2) 3	3) 5	4) 1	5) 2
6) 2	7) 2	8) 4	9) 5	10) 2
11) 2	12) 3	13) 3	14) 1	15) 5
16) 3	17) 2	18) 3	19) 1	20) 4
21) 2	22) 4	23) 2	24) 4	25) 5
26) 1	27) 2	28) 1	29) 4	30) 4

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫైనాన్షియల్ అనలిస్ట్

సంస్థ: జీన్ లిథోస్ అండ్ కంపెనీ
నైపుణ్యం: ఫైనాన్షియల్ అనాలిసిస్
స్టైపెండ్: రూ.10,000
internshala.com/i/ea52ef

రీచ్ టెక్నాలజీస్‌లో

1. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

నైపుణ్యం: మెషిన్ లెర్నింగ్
స్టైపెండ్: రూ.10,000
internshala.com/i/20bb86

2. కంటెంట్ రైటింగ్

నైపుణ్యం: ఇంగ్లిష్ రాయడంలో సామర్థ్యం
స్టైపెండ్: రూ.5,000
internshala.com/i/a395ec

3. బిజినెస్ స్ట్రాటజీ

నైపుణ్యం: బిజినెస్ స్ట్రాటజీ
స్టైపెండ్: రూ.5,000
internshala.com/i/7b0aa0

సోషల్ ఔట్‌రీచ్

సంస్థ: పాజ్ నైపుణ్యాలు: అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, బిజినెస్ అనాలిసిస్, బిజినెస్ రిసెర్చ్, డిజిటల్ మార్కెటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మార్కెట్ అనాలిసిస్, ఎంఎస్-ఎక్సెల్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్, సోషల్ మీడియా మార్కెటింగ్, టైమ్ మేనేజ్‌మెంట్
స్టైపెండ్: రూ.1,500-10,000
internshala.com/i/1df27d \

అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్

సంస్థ: ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఛాలెంజ్
నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్
స్టైపెండ్: రూ.23,000
internshala.com/i/11b8b8

మార్కెట్ రిసెర్చ్

సంస్థ: కరోస్టార్టప్ నైపుణ్యాలు: ఇంగ్లిష్ రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఎంఎస్-వర్డ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ స్టైపెండ్: రూ.5,000
internshala.com/i/2c2532

లీడ్ జనరేషన్

సంస్థ: రిజల్యూట్ ఏఐ సాఫ్ట్‌వేర్ ప్రై.లి.
నైపుణ్యాలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, లీడ్ జనరేషన్, లింక్డ్‌ఇన్ మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్ స్టైపెండ్: రూ.10,000
internshala.com/i/3fda67

వీటన్నిటికీ దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 23

గ్రాఫిక్ డిజైన్

సంస్థ: సెర్చ్ మై కెరియర్
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ఫొటోషాప్ లైట్‌రూమ్ సీసీ, కేన్వా, మైక్రోసాఫ్ట్ పవర్‌యాప్స్, ఎంఎస్-పవర్ పాయింట్, వీడియో ఎడిటింగ్
స్టైపెండ్: రూ.2,500-3,000
internshala.com/i/210c36

హైదరాబాద్‌లో

ఈమెయిల్ సపోర్ట్

సంస్థ: జీగ్లర్ ఏరోస్పేస్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఫైనాన్షియల్ లిటరసీ, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్
స్టైపెండ్: రూ.4,000
internshala.com/i/635f43

ఈవీ పవర్‌ట్రెయిన్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్

సంస్థ: అవిసా ఆటోమోటివ్
నైపుణ్యాలు: పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్టైపెండ్: రూ.10,000-15,000
internshala.com/i/840fc8

వీటన్నిటికీ దరఖాస్తు గడువు: ఫిబ్రవరి 22

రెండో ఏడాది రెగ్యులర్‌గా చదవొచ్చా?

అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నా. రెండో ఏడాది రెగ్యులర్ విధానంలో చదవాలనుంది. తెలంగాణలో ఈ పద్ధతి ఉందా? – బోయిని మల్లికార్జున్

■ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం- ఓపెన్ యూనివర్సిటీ/ ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రాం నుంచి రెగ్యులర్ డిగ్రీకీ, రెగ్యులర్ డిగ్రీ నుంచి ఓపెన్ యూనివర్సిటీ/ ఆన్‌లైన్ డిగ్రీకీ మారే అవకాశం ఉంది. కానీ అలా మారాలంటే.. ఆ విద్యార్థి అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్‌లో కచ్చితంగా రిజిస్టర్ అయుండాలి. అలా నమోదు చేసుకున్న విద్యార్థులకే గత విద్యా సంస్థలో పొందిన క్రెడిట్లను మరో విద్యా సంస్థకు బదలాయిస్తారు. జాతీయ విద్యా విధానం-2020లో ఈ నిబంధనల్నీ భాగం. కానీ జాతీయ విద్యావిధానంలో సూచించిన సంస్కరణలను తెలంగాణ రాష్ట్రం పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు. అందుకని తెలంగాణలో ప్రస్తుతానికి ఈ వెసులుబాటు లేదు. జాతీయ విద్యా విధానం - 2020 అమలు చేస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, ప్రైవేటు విద్యా సంస్థల్లో డిగ్రీ మొదటి సంవత్సరం ఓపెన్/ ఆన్‌లైన్ విధానంలో చదివి, రెండో సంవత్సరం రెగ్యులర్ విధానంలో చదవొచ్చు. ఆయా విద్యాసంస్థల వెబ్‌సైట్లను సందర్శించి, అలా మారడానికి అవసరమైన నిబంధనల వివరాలను పూర్తిగా తెలుసుకోండి. డిగ్రీ మొదటి సంవత్సరం రెగ్యులర్ విధానంలో చదివిన విద్యార్థులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో లేటరల్ ఎంట్రీ విధానం ద్వారా దూరవిద్యలో డిగ్రీని కొనసాగించే అవకాశం చాలాకాలంగా అమల్లో ఉంది.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్



ఏ ఉద్యోగాలు పెరుగుతున్నాయ్?

సంవత్సరం మారగానే.. ఈ ఏడాదిలో జాబ్ మార్కెట్ ఎలా ఉండబోతోంది అనే ఆలోచన సహజం. దీనికి తగినట్టుగానే రకరకాలైన అంచనాల నివేదికలు కూడా విడుదల అవుతూ ఉంటాయి. ఇదే కోవలో తాజాగా మార్కెట్ నిపుణులు ప్రామాణికంగా పరిగణించే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ 'ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్' విడుదలైంది. ఇందులో 2030 నాటికి ఏయే ఉద్యోగాలు ఎక్కువగా ఉండబోతున్నాయి, ఏవి తగ్గనున్నాయి అనే వివరాలతోపాటు జాబ్ ట్రెండ్స్ ఎలా ఉన్నాయో తెలిపారు. మరి ఆ సంగతులేంటో చూద్దామా!

అందరూ ఊహిస్తున్నట్టుగానే ఏఐ కెరియర్లు మరింతగా ఊపందుకోనున్నాయి. క్లరికల్ వర్క్స్ వంటివి తగ్గుముఖం పడుతూండగా.. టెక్ సంబంధిత ఉద్యోగాలు మరింత పెరగనున్నాయి. భవిష్యత్తులో ఉద్యోగాల సంఖ్య మాత్రమే కాకుండా.. పనిచేసే తీరులోనూ మార్పు రానుంది. ఈ నివేదిక ప్రకారం ఉద్యోగాల సంఖ్య వేగంగా అభివృద్ధి చెందబోతోంది.

■ ప్రస్తుతం ఉన్నవాటి కంటే 2030 నాటికి 78 మిలియన్ల ఉద్యోగాలు ప్రపంచవ్యాప్తంగా కొత్తగా వస్తున్నాయి. ఇదే సమయంలో ఇప్పటికే ఉన్న కొలువుల్లో అంతగా సృజనాత్మకత అవసరం లేనివి ఆటోమేషన్ కారణంగా కనుమరుగు కాబోతున్నాయి. ఇటువంటి జాబ్స్‌లో ఉన్న వారు అదనపు నైపుణ్యాలు నేర్చుకోవడం ద్వారా సులభంగా కెరియర్ మార్పు చేసుకునేందుకు కుదురుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

■ ఏఐ, రోబోటిక్స్ వంటి నైపుణ్యాలు ఉన్న ఉద్యోగార్థులు ఇప్పటికే ముందంజలో ఉన్నట్టు తెలుస్తోంది. కేవలం 2024లోనే 'జెనరేటివ్ ఏఐ' కోర్సులో వివిధ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. తగిన శిక్షణ పొంది కెరియర్‌లో ముందుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు.

స్కిల్ గ్యాప్: ఈ నివేదికలో మరో ముఖ్యమైన అంశం నైపుణ్యాల మధ్య అంతరం (స్కిల్ గ్యాప్). ఇప్పుడు అవసరం అవుతున్న స్కిల్స్‌లో దాదాపు 40 శాతం 2030 నాటికి కనుమరుగవుతాయి. కొత్తవి నేర్చుకోకపోతే ఆ ఉద్యోగాలు మార్కెట్‌లో నిలదొక్కుకోవడం కష్టమవుతుంది. ఇప్పుడున్న వారిలో దాదాపు 63 శాతం మందికి ఇటువంటి అడ్డంకి ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఇలా జరగకుండా వర్క్ ఫోర్స్‌ను మార్చుకునే సంసిద్ధం చేయడంలో ఆన్‌లైన్ లెర్నింగ్ వేదికలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. వీటిని ఉపయోగించుకోవడం ద్వారా స్కిల్ గ్యాప్ బారిన పడకుండా జాగ్రత్తపడొచ్చు.

వేగంగా పెరుగుతున్న కెరియర్లలో ముందు వరుసలో ఉన్నవి..

1. బిగ్ డేటా స్పెషలిస్ట్
2. ఫిన్‌టెక్ ఇంజినీర్
3. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్
4. సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డెవలపర్
5. సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్

బిగ్ డేటా స్పెషలిస్ట్: గంపగుత్తగా ఉన్న డేటా నుంచి కావాల్సిన కచ్చితమైన సమాచారాన్ని సేకరించడం, ట్రెండ్స్‌ను అంచనా వేయడం, సంస్థ మరిన్ని సమర్థ నిర్ణయాలు తీసుకునేలా చేయడంలో వీరు ముఖ్యపాత్ర పోషిస్తారు. ఈ ప్రొఫెషనల్స్ డేటా మైనింగ్, రిసెర్చ్, డేటా అనాలిసిస్ వంటి వాటిలో నిష్ణాతులు. ఇందులో డేటా అనలిస్ట్, బిజినెస్ అనలిస్ట్, డేటా అండ్ అనలిటిక్స్ మేనేజర్, బిజినెస్ ఇంటెలిజెన్స్ అనలిస్ట్.. ఇలా పలు విభాల పోస్టులున్నాయి. కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, బిజినెస్ డేటా అనలిటిక్స్ వంటి సబ్జెక్టుల్లో ప్రావీణ్యం ఉన్నవారు ఈ కెరియర్‌లో రాణించగలరు. ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్, డేటాబేసెస్, ఎస్‌క్యూఎల్.. వంటి అంశాలపై అవగాహన ఉంటే సులభంగా ప్రవేశించవచ్చు.

ఫిన్ టెక్ ఇంజినీర్: ఫైనాన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను కలిపితే వచ్చేవే ఫిన్‌టెక్ కెరియర్లు. దీనిలో రాణించేవారే ఆ ఇంజినీర్లు. ఈ సెక్టార్‌లో ఫైనాన్షియల్ అనలిస్ట్, డేటా అనలిస్ట్, డేటా సైంటిస్ట్, ప్రొడక్ట్ మేనేజర్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ వంటి పలు ఉద్యోగాలున్నాయి. ఇందులో చేరాలనుకునే విద్యార్థులకు ఆర్థిక అంశాలపై అవగాహన ఉండటంతోపాటు టెక్నికల్, సాఫ్ట్ నైపుణ్యాలు ఉండాలి. తద్వారా ఫైనాన్షియల్ అనలిస్ట్, డేటా అనలిస్ట్, డేటా సైంటిస్ట్, ప్రొడక్ట్ మేనేజర్, బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్.. ఇలా అనేక పాత్రల్లో ఒదిగిపోవచ్చు. ఇందులో కెరియర్ ప్లాన్ చేసుకోవాలి అనుకుంటే టెక్నికల్ నైపుణ్యాలు, డేటా అనాలిసిస్, సమస్యా పరిష్కారం, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ మీద కనీస అవగాహన ఉండాలి.

ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్: ప్రపంచమంతా కొత్త టెక్నాలజీ వైపు అడుగులు వేస్తోంది. ఏఐ ఈ శతాబ్దపు అత్యంత ఆవశ్యకమైన ఆవిష్కరణలను చేయగలదు. ఇప్పటికే సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, రోబోట్లు వంటివి ఈ కోవలో ఉన్నాయి. అందుకే ఏఐ, ఎంఎల్ ఎన్నో విధాలైన కెరియర్లకు మూలం కాబోతున్నాయని నమ్ముతున్నారు. దీనివల్ల డేటా సైంటిస్ట్, మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్, రిసెర్చ్ సైంటిస్ట్, బిజినెస్ ఇంటెలిజెన్స్ డెవలపర్, ఏఐ డేటా అనలిస్ట్, బిగ్ డేటా ఇంజినీరింగ్, రోబోటిక్స్ సైంటిస్ట్, ఏఐ ఇంజినీర్.. తదితర విధాలుగా ఎక్కువ ఉద్యోగాలుంటాయి.

సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డెవలపర్స్: వీరు కంప్యూటర్ అప్లికేషన్స్‌ను డిజైన్ చేస్తారు. వినియోగదారులు ఉపయోగించే అన్నివిధాలైన అప్లికేషన్లు, గేమ్స్, సాఫ్ట్‌వేర్లు.. సంస్థలకు డేటాబేస్‌లు వంటివి తయారుచేస్తారు. దీనికి సాధారణంగా బ్యాచిలర్ డిగ్రీతోపాటు ఉద్యోగానికి తగిన విధంగా అర్హతలు ఉండాలి. టెక్నాలజీలో ఎప్పటికప్పుడు వచ్చే మార్పులను అందిపుచ్చుకోవాలి. కంప్యూటర్ సైన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, సంబంధిత అంశాలు చదువుకుని ఉండాలి.

సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్: ఒక సంస్థ సైబర్ రక్షణ విషయంలో డిజైన్, దాని అమలు, నిర్వహణ.. ఇలా మొత్తం చూసేవారే సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్. ఏవైనా రక్షణ లోపాలు ఉన్నా, సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నా ముందుగా మేలుకుని తగిన చర్యలు తీసుకుంటారు. సెక్యూరిటీ ఆడిట్, రిస్క్ అనాలిసిస్, సిస్టమ్ ఇన్‌స్పెక్షన్.. ఇలాంటి మొత్తం అంశాలకు వీరే బాధ్యత వహిస్తారు. బ్యాచిలర్ డిగ్రీతోపాటుగా కంప్యూటర్ అండ్ ఎలక్ట్రానిక్స్, కస్టమర్ సర్వీస్, అడ్మినిస్ట్రేషన్ - మేనేజ్‌మెంట్.. ఇలాంటి పలు అంశాలపై అవగాహన ఉండాలి.

వీటితోపాటు.. డేటా వేర్‌హౌసింగ్ స్పెషలిస్ట్, అటానమస్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్ స్పెషలిస్ట్, యూఐ అండ్ యూఎక్స్ డిజైనర్స్, ఐవోటీ స్పెషలిస్ట్, రెన్యూవబుల్ ఎనర్జీ ఇంజినీర్.. ఇలా ఇంకా ఈ జాబితాలో మరిన్ని ఉద్యోగాల గురించి తెలియజేశారు.

ఐటీ కంపెనీలు 'ఏఐ ఫస్ట్' అనే నినాదంతో నియామకాలు చేస్తున్నాయి.

ప్రవేశాలు

రూరల్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్).. పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్- రూరల్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం-ఆర్ఎం) ప్రోగ్రామ్ ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతోంది.
ప్రోగ్రామ్ వ్యవధి: 2 సంవత్సరాలు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ (ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ వారికి 45 శాతం)తో పాటు క్యాట్/ గ్జాట్/ మ్యాట్/ సీమ్యాట్/ జీమ్యాట్/ ఏటీఎంఏ/ సీయూఈటీ పీజీ/ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ స్కోరు ఉండాలి.
ఎంపిక: క్యాట్/ గ్జాట్/ మ్యాట్/ సీమ్యాట్/ జీమ్యాట్/ ఏటీఎంఏ/ సీయూఈటీ పీజీ/ మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ స్కోరు ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసి, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల ద్వారా. **దరఖాస్తు ఫీజు:** రూ.400 (ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ/ ఈడబ్ల్యూఎస్ వారికి రూ.200) **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 15-04-2025.
వెబ్‌సైట్: www.nirdpr.org.in/index.aspx

పీజీడీఆర్‌డీఎం ప్రోగ్రామ్

రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్.. పీజీ డిప్లొమా ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ (పీజీడీఆర్‌డీఎం) ప్రోగ్రామ్ ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతోంది.
ప్రోగ్రామ్ వ్యవధి: 1 సంవత్సరం
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన విద్యార్హత. చివరి సంవత్సరం విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. **ఎంపిక:** డిగ్రీ మార్కుల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసి, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల ద్వారా.
దరఖాస్తు ఫీజు: రూ.400 (ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఈడబ్ల్యూఎస్ వారికి రూ.200)
ఆన్‌లైన్ దరఖాస్తు గడువు: 15-04-2025.
వెబ్‌సైట్: www.nirdpr.org.in/index.aspx

బేసిల్‌లో నర్సింగ్ ఆఫీసర్లు

బ్రాడ్ కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బేసిల్).. 170 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది.

బీఎస్సీ (పోస్ట్-సర్టిఫికెట్) / పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేయాలి. నర్స్ అండ్ మిడ్‌వైఫ్‌గా రాష్ట్ర/ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకోవాలి. లేదా జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ డిప్లొమా పూర్తిచేసి నర్స్ అండ్ మిడ్‌వైఫ్‌గా రాష్ట్ర/ ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకోవాలి. 50 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల పని అనుభవం ఉండాలి.
వయసు: 30 సంవత్సరాలు మించకూడదు. ప్రత్యేక వర్గాలకు చెందినవారికి గరిష్ఠ వయసులో సడలింపు ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: జనరల్/ఓబీసీ/మాజీసైనికోద్యోగులు/మహిళలకు రూ.590. ఎస్సీ/ఎస్టీ/ఈడబ్ల్యూఎస్/దివ్యాంగులకు రూ.295. 'బ్రాడ్ కాస్టింగ్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్, నోయిడా' పేరున డీడీ తీయాలి. **వేతనం:** నెలకు రూ.28,000
ఎంపిక: స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఉద్యోగానుభవం ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు. దరఖాస్తులో తెలిపిన వివరాల ఆధారంగా షార్ట్‌లిస్టు చేసి స్కిల్‌టెస్ట్/ ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. షార్ట్‌లిస్టును వెబ్‌సైట్‌లో ఉంచుతారు.
కవరుపై అడ్వర్‌టైజ్‌మెంట్ నంబరు, ఉద్యోగం పేరు స్పష్టంగా రాయాలి. దరఖాస్తు కాపీని భద్రపరుచుకోవాలి. ఒకటికంటే ఎక్కువ దరఖాస్తులు పంపితే దరఖాస్తు ఫీజూ వేర్వేరుగా చెల్లించాలి. దరఖాస్తు ఫార్మాట్ వెబ్‌సైట్‌లో సూచించిన విధంగానే ఉండాలి.
చిరునామా: బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్, బేసిల్ భవన్, సీ-56/ఎ-17, సెక్టర్-62, నోయిడా-201 307 (యూపీ).
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04.02.2025
వెబ్‌సైట్: www.becil.com

Wordwise-12

ఇక్కడున్న 'పద్ధ వైజ్'ను ఒకసారి ప్రయత్నించండి. ఇది వినోదంతో పాటు పోటీ పరీక్షల్లో విజయానికి కూడా తోడ్పడుతుంది.

ACROSS

1. This part of speech describes a verb, an adjective, or another adverb.
6. The symbol for a salty element
7. Rare Earth Elements in short
8. Ice cream without the ice
9. Third person, singular, masculine pronoun
10. A refusal or denial in one word
11. A feeling of jealousy
13. It erases pencil marks

DOWN

1. A ship's stopper that keeps it steady
2. A modal verb or a challenge to show courage
3. The letters of 'Banner' are jumbled.
4. To get rid of or take away completely
5. Am, is, are, was, and were are forms of this verb
11. Short for 'Electronic Book' (e-book)
12. A short way to say 'year'

– డా. వంగీపురం శ్రీనాథాచారి

1	2		3	4	5
6		■	7		
8					■
9		■	10		■
	■	11			12
13					

ANSWERS

DOWN
1. ANCHOR
2. DARE
3. ERANNB (BANNER)
4. REMOVE
5. BE
7. REE
8. CREAM
9. HE
10. NO
11. ENVY
13. RUBBER

ACROSS
1. ADVERB
6. NA (Chemical symbol for salt)
11. EB (e-book)
12. YR (Year; shortly)

ఇక్కడున్న మరో కథనంలో తెలుసుకుందాం!

నోటీస్ బోర్డు

ఉద్యోగాలు

జిప్‌మర్‌లో స్పెషలిస్ట్ పోస్టులు

పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (జిప్‌మర్).. ఒప్పంద ప్రాతిపదికన 18 స్పెషలిస్ట్ పోస్టుల పోస్టుల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది.
1. స్పెషలిస్ట్ గ్రేడ్ - 2 (జూనియర్ స్కేల్) 2. జనరల్ డ్యూటీ ఆఫీసర్
విభాగాలు: అనస్థీషియాలజీ, కార్డియాలజీ, రేడియోడయాగ్నోసిస్, నెఫ్రాలజీ తదితరాలు.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబీబీఎస్, ఎండీ/ ఎంఎస్/ డీఎన్‌బీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం.
వయసు: స్పెషలిస్ట్ గ్రేడ్ -2కు 40 ఏళ్లు; జనరల్ డ్యూటీ ఆఫీసర్‌కు 35 ఏళ్లు మించకూడదు. ఎస్సీ/ ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీ/ ఎక్స్ - సర్వీస్‌మెన్ అభ్యర్థులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
వేతనం: స్పెషలిస్ట్ గ్రేడ్ -2కు రూ.1,24,297; జనరల్ డ్యూటీ ఆఫీసర్‌కు రూ.1,03,000.
పని ప్రదేశాలు: పుదుచ్చేరి, కరైకల్.
దరఖాస్తు ఫీజు: రూ.500, ఎస్సీ/ ఎస్టీలకు రూ. 250. పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజు ఉండదు. **దరఖాస్తు:** ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'శ్రీ హవా సింగ్, రూమ్ నంబరు -210, 2వ అంతస్తు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, జిప్‌మర్, పుదుచ్చేరి' చిరునామాకు పంపించాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూల ఆధారంగా.
దరఖాస్తుకు చివరి తేదీ: 22-02-2025.
వెబ్‌సైట్: https://jipmer.edu.in/

రాజేంద్రనగర్ ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో ఫ్యాకల్టీ

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్).. 11 ఎన్ఐఆర్‌డీపీఆర్‌లోని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్‌లో స్కూల్ లెవెల్ పోస్టులకు దరఖాస్తులను కోరుతోంది.
- అసోసియేట్ ప్రొఫెసర్- 02
- అసిస్టెంట్ ప్రొఫెసర్స్- 09

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో పీజీ, పీహెచ్‌డీతో పాటు ఉద్యోగానుభవం.
వేతనం: నెలకు అసోసియేట్ ప్రొఫెసర్‌కు రూ.1,20,000; అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు రూ.2,50,000.
వయసు: అసోసియేట్ ప్రొఫెసర్‌కు 50 ఏళ్లు; అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు 35 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తు ఫీజు: రూ.300. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజు ఉండదు.
ఎంపిక: దరఖాస్తుల షార్ట్‌లిస్టింగ్, రాతపరీక్ష/ ఇంటర్వ్యూల ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 15-08-2025.
వెబ్‌సైట్: http://career.nirdpr.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో..

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.. వివిధ విభాగాల్లో 40 ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మ్యాథ్స్, కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, కెమిస్ట్రీ, ప్లాంట్ సైన్స్, ఎనిమల్ బయాలజీ, బయోకెమిస్ట్రీ, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మెడికల్ సైన్స్, న్యూరల్ కాగ్నిటివ్ సైన్స్, ఫిలాసఫీ, ఉర్దూ, అప్లయిడ్ లింగ్విస్టిక్స్ అండ్ ట్రాన్స్‌లేషన్ స్టడీస్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, కమ్యూనికేషన్స్, డాన్స్, థియేటర్ ఆర్ట్స్.
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ, మాస్టర్స్ డిగ్రీ, నెట్, సెట్ స్కోరుతో పాటు పని అనుభవం. **వయసు:** 65 ఏళ్లమ మించకూడదు.
వేతనం: నెలకు ప్రొఫెసర్‌కు రూ.1,44,200 - రూ.2,18,200, అసోసియేట్ ప్రొఫెసర్‌కు రూ.1,31,400 - రూ.2,17,100, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు రూ.57,700 - రూ.1,82,400.
దరఖాస్తు ఫీజు: రూ.1000. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఫీజు ఉండదు. **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20-02-2025.
వెబ్‌సైట్: https://uohyd.ac.in/teaching-guest-faculty/

బీఆర్ఐసీ- టీహెచ్ఎస్‌టీఐలో...

బీఆర్ఐసీ- ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (టీహెచ్ఎస్‌టీఐ) వివిధ విభాగాల్లో 3 ప్రాజెక్ట్ మేనేజర్, టెక్నికల్ ఆఫీసర్-1, మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
- ప్రాజెక్ట్ మేనేజర్: 01
- టెక్నికల్ ఆఫీసర్: 01
- మేనేజ్‌మెంట్ అసిస్టెంట్: 01

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత డిగ్రీ (ఫైనాన్స్), బీఈ, బీటెక్ (లైఫ్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, బయో ఇన్ఫర్మాటిక్స్), పీజీ (బిజినెస్ అడ్మినిస్ట్రేషన్)తో పాటు పని అనుభవం.
వయసు: ప్రాజెక్ట్ మేనేజర్‌కు 35 ఏళ్లు, టెక్నికల్ ఆఫీసర్, మేనేజ్‌మెంట్ అసిస్టెంట్‌లకు 30 ఏళ్లు.
వేతనం: నెలకు ప్రాజెక్ట్ మేనేజర్‌కు రూ.80,000, టెక్నికల్ ఆఫీసర్, మేనేజ్‌మెంట్ అసిస్టెంట్‌లకు రూ.60,000.
దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.236. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు రూ.118.
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూల ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 16-02-2025.
వెబ్‌సైట్: https://thsti.res.in/en/Jobs

చదువు

ఉన్నతవిద్య, కెరియర్ ఎంపికలకు సం

జేఈఈ మెయిన్-2025 మోడల్ పేపర్లు
పూర్తి సొల్యూషన్లతో...

ప్రిపరేషన్ టెక్నిక్

చదవడం ఎంత ప్రధానమో, దానిని గుర్తుంచుకోవడం, గుర్తు తెచ్చుకోవడం కూడా అంతే ముఖ్యం. ఏదైనా పాఠాన్ని అధ్యయనం చేసిన తర్వాత ఒకసారి అవగాహన మేరకు సంక్షిప్తంగా రాసి చూసుకోవాలి. ఆ విధంగా గుర్తు చేసుకోవడంలో ఇబ్బంది అనిపిస్తే మళ్లీ చదవాలి.

అక్కడ ఏడాదంతా ఎండలు.. వర్షాలే!

భూ ఉపరితలాన్ని ఉష్ణోగ్రత, సహజ పరిసరాల ఆధారంగా విభిన్న ప్రకృతిసిద్ధ మండలాలుగా వర్గీకరించారు. అందులో ప్రధానమైనది భూమధ్య రేఖా శీతోష్ణస్థితి మండలం. భూమధ్య రేఖా ప్రాంతంలో కేంద్రీకృతమైన ఈ మండలంలోనే అధిక వర్షాలు, సతతహరిత అరణ్యాలు, ఆదిమ జాతులు అధికంగా ఉన్నాయి. పర్యావరణం, జీవవైవిధ్యం దృష్ట్యా కీలకమైన ఈ మండలం ఉనికి, అక్కడి వాతావరణం, జీవన పరిస్థితుల గురించి పోటీ పరీక్షార్థులు వివరంగా తెలుసుకోవాలి. ఈ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రధాన దేశాలు, నమోదయ్యే ఉష్ణోగ్రతలు, అడవుల రకాలు, ఇతర నైసర్గిక ప్రత్యేకతలపై అవగాహన ఉండాలి.

ప్రపంచ ప్రధాన ప్రకృతిసిద్ధ మండలాలు

ఒక ప్రదేశపు సహజ వృక్షసంపద విస్తరణను ఆ ప్రాంతపు ఉష్ణోగ్రత, వర్షపాతం, నేలలు నిర్దేశిస్తాయి. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఉష్ణోగ్రత మాత్రమే ఆధారంగా కొనసాగిన గత వర్గీకరణను మెరుగుపరచి భూమి ఉపరితలాన్ని నాలుగు శీతోష్ణస్థితి మండలాలుగా విభజించారు. అవి.. 1) అత్యుష్ణ మండలం 2) వెచ్చని సమశీతోష్ణ మండలం 3) చల్లని సమశీతోష్ణ మండలం 4) అతిశీతల ధ్రువ మండలం

భూమి ఉపరితలంపై సుమారు 71% ప్రాంతాన్ని మహా సముద్రాలు, ఇతర సముద్రాలు ఆక్రమిస్తున్నాయి. అందుకే శీతోష్ణస్థితిపై సముద్ర సామీప్య ప్రభావం అధికంగా ఉంటుంది. ఒక ప్రదేశం సముద్రతీరానికి దగ్గరగా ఉంటే అక్కడ శీతోష్ణస్థితిని సముద్ర సామీప్య శీతోష్ణస్థితి అని, దూరంగా ఉంటే ఖండాంతర్గత శీతోష్ణస్థితి అని అంటారు. ఈ విధంగా అక్షాంశం, సముద్ర సామీప్యాలను పరిగణిస్తూ ప్రపంచాన్ని దాదాపు ఒకేరకంగా ఉండే అనేక శీతోష్ణస్థితి మండలాలుగా విభజించారు. వాటినే 'ప్రపంచ ప్రధాన ప్రకృతిసిద్ధ మండలాలు' అంటారు.

✦ భూమి ఉపరితలంపై ఏ ప్రదేశంలో అయితే శీతోష్ణస్థితి, నైసర్గిక స్థితి, సహజవృక్ష సంపద ఈ మూడింటి సంయుక్త ప్రభావమైన మానవ జీవన విధానంలో పోలిక ఉంటుందో అలాంటి ప్రాంతాన్ని 'ప్రకృతిసిద్ధ మండలం'గా నిర్వచించవచ్చు.

ప్రపంచాన్ని వివిధ ప్రకృతిసిద్ధ మండలాలుగా విభజించవచ్చు. అవి 1) భూమధ్య రేఖా శీతోష్ణస్థితి మండలం 2) అయనరేఖా మండల ఎడారులు (లేదా) ఉష్ణ మండల ఎడారులు 3) మధ్యధరారీతి ప్రకృతి సిద్ధ మండలం 4) సమశీతోష్ణమండల పచ్చిక బయళ్లు లేదా స్టెప్పీలు 5) ఉష్ణమండల పచ్చిక బయళ్లు లేదా సవన్నాలు 6) టైగా శీతోష్ణస్థితి 7) టండ్రా శీతోష్ణస్థితి

భూమధ్యరేఖా శీతోష్ణస్థితి మండలం:

భూమధ్య రేఖ మీద ఉన్న దేశాలు: ఈక్వెడార్, కెన్యా, సోమాలియా.

భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న దేశాలు: కొలంబియా, బ్రెజిల్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఇండొనేసియా, మాల్దీవులు, మలేసియా, థాయ్‌లాండ్.

భూమధ్యరేఖ వాతావరణం ఉన్న ఇతర దేశాలు:

✦ ఉగాండా, శ్రీలంక, వియత్నాం, హోండురాస్, గ్వాటెమాల, వనౌటు.

✦ భూమధ్యరేఖ వాతావరణం వేడిగా, తేమగా ఉంటుంది. అవి వర్షారణ్యాలకు అనువైనవి.

ఉనికి: ఈ శీతోష్ణస్థితి మండలాన్నే ఉష్ణమండల వర్షారణ్యాలు లేదా డోల్ డ్రమ్స్ అని పిలుస్తారు. ఇవి 0° ల నుంచి 5° లేదా 10° ల ఉత్తర, దక్షిణ అక్షాంశాల వరకు వ్యాపించి ఉన్నాయి. ఈ మండలం పవనాభి ముఖ దిశలో 15° నుంచి 20° వరకు విస్తరించి ఉంది.

విస్తరణ: 1) దక్షిణ అమెరికా: అమెజాన్, బ్రెజిల్, బొలీవియా, పెరూ, ఈక్వెడార్, కొలంబియా, వెనుజువెలా, గయానా, సురినాం, వెస్టిండీస్ తూర్పు భాగాలు. 2) ఆఫ్రికా (కాంగో ప్రాంతం): కాంగో, జైరే, సెంట్రల్ ఆఫ్రికన్, సియుర్రా లియోన్, లైబీరియా, ఐవరీకోస్ట్, టాంజానియా, మొజాంబిక్, మడగాస్కర్. 3) ఆసియా: మలేసియా, సింగపూర్, శ్రీలంక, ఇండొనేసియా, ఫిలిప్పైన్స్, బ్రూనే, న్యూగినియా మొదలైనవి ఉన్నాయి.

జనరల్ స్టడీస్ - ప్రపంచ భూగోళశాస్త్రం

వృక్షసంపద: ఈ ప్రాంతంలో వర్షం, ఉష్ణోగ్రత తగినంత ఉండటంతో సతతహరిత అరణ్యాలు విస్తరించి ఉంటాయి. అమెజాన్ పరివాహక ప్రాంతపు సతత హరిత అరణ్యాలనే 'సెల్వాలు' అంటారు. ఇక్కడి అరణ్యాలు 40 నుంచి 50 మీటర్ల ఎత్తు పెరిగి వెడల్పాటి ఆకులతో గట్టి కలపనిస్తాయి. ఈ అరణ్యాల్లోని వృక్షాల కాండాలు అటూ ఇటూ అల్లుకొని ఒక ఊయలలా తీగ లాంటి మొక్కలు పెరిగి ఉంటాయి. వీటిని 'లయనాలు' అంటారు. ఈ ప్రాంతాల్లో పెరిగే వృక్షాల కాండాల అగ్ర భాగంలోని ఆకులు ఒకదానితో ఒకటి పెనవేసుకొని మల్లె పందిరిలా అల్లుకొని ఉంటాయి. దీన్ని కెనోపి అంటారు. దీని కారణంగా ఇక్కడి నేలలకు సూర్యరశ్మి చేరక ఎప్పుడూ చిత్తడిగా, బురదతో ఉంటాయి. అందుకే ఇక్కడ గడ్డి లాంటి వృక్షజాతులు పెరగవు.

✸ ఇక్కడి అడవులు భూమధ్యరేఖ వద్ద ఎక్కువ ఎత్తుగా ఉండి, ఇరువైపులకు వెళ్లేకొద్దీ ఎత్తు తగ్గుతూ ఉంటాయి. వీటినే మూడంచెల ఉద్భిజ్జ సంపద అంటారు.

✸ మహాగని, రోజ్‌వుడ్, సెడార్, ఎబోని, ఎయినీ, తెస్సార్, సింకోనా లాంటి వృక్షజాతులు పెరుగుతాయి.

✸ ఈ మండలంలోని వెస్టిండీస్ దీవుల్లో జాపోట్ వృక్షాల నుంచి తీసిన చికిల్ అనే స్రావంతో చూయింగ్ గమ్‌ను తయారుచేస్తారు. ✸ ఈ ప్రాంతంలో అడవులను వంటచెరకు కోసం నరికివేస్తారు. ఈ విధంగా నరికివేయడాన్ని 'లంబరింగ్' అంటారు. లంబరింగ్ ద్వారా నరికేసిన మొదటి తరం అడవుల్లో తిరిగి ద్వితీయ శ్రేణి అడవులు పెరుగుతాయి. పొట్టిగా ఉండే చెట్లతో కూడిన ఈ అడవులకు గౌణ అడవులు అని పేరు. వీటినే ఇండొనేసియా, మలేసియాలో 'బెలూకర్' అడవులుగా పిలుస్తారు. ✸ భూమధ్యరేఖా ప్రాంతంలో ఎత్తయిన చెట్ల కింద చిన్న చిన్న మొక్కలు పెరుగుతాయి. వీటినే 'షెర్బేనియన్ షాట్స్' అంటారు.

✸ రబ్బరు శాస్త్రీయ నామం 'హెవియా బ్రిసిల్లస్'. దీని జన్మస్థలం ఈ మండలంలోని బ్రెజిల్- అమెజాన్ అటవీ ప్రాంతం. ✸ ఈ ప్రాంత వాతావరణం అధిక వేడి, ఆర్ద్రత లక్షణాలతో ఉండటంతో మలేరియా, అతినిద్ర వ్యాధి, పచ్చజ్వరం లాంటి ఉష్ణమండల వ్యాధులు ఎక్కువగా ప్రబలుతాయి.

రచయిత: సక్కరి జయకర్

భూమధ్యరేఖా శీతోష్ణస్థితి మండల లక్షణాలు

✸ రాత్రి, పగలు సంవత్సరం పొడవునా సమానంగా ఉంటాయి. ✸ సంవత్సరమంతా అత్యధిక ఉష్ణోగ్రత, అత్యధిక వర్షపాతం ఉండే ఏకైక శీతోష్ణస్థితి ప్రాంతం. ✸ వార్షిక సగటు ఉష్ణోగ్రతలు 26 డిగ్రీ. సెం. ఉంటాయి. వార్షిక సగటు ఉష్ణోగ్రతా వ్యత్యాసం కేవలం 5 డిగ్రీ. సెం. వరకే ఉంటుంది. ✸ దైనందిన ఉష్ణోగ్రతా వ్యత్యాసం 8 డిగ్రీ.సెం. వరకు ఉంటుంది. ప్రపంచంలో వార్షిక సగటు ఉష్ణోగ్రతలు, దైనందిన సగటు ఉష్ణోగ్రతల్లో అతితక్కువ వ్యత్యాసం ఉండే భౌగోళిక ప్రాంతం. ✸ ఈ ప్రాంతాల్లో శీతాకాలాలు ఉండవు. సంవత్సరమంతా వేసవికాలాలే ఉంటాయి. అందువల్ల ఈ ప్రాంతాల్లోని ప్రజలు రాత్రి సమయాలనే శీతాకాలాలుగా భావిస్తారు. పగటి ఉష్ణోగ్రతలతో పోలిస్తే రాత్రి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు తక్కువగా ఉండటమే ఇందుకు కారణం. ✸ సంవత్సరం పొడవునా, సాయంత్ర సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన సంవహన వర్షపు జల్లులు కురుస్తాయి. ✸ నిర్దిష్టమైన రుతువులు సంభవించవు. ✸ వార్షిక సగటు వర్షపాతం 200 నుంచి 300 సెం.మీ.ల వరకు ఉంటుంది. ✸ సూర్యకిరణాలు ఎప్పుడూ 10° ల సెంటీగ్రేడుతో పడతాయి. ✸ ఈ మండలంలో మౌంట్ కేమరూన్ పర్వత శిఖరం (4,070 మీటర్లు, ఆఫ్రికా ఖండంలో ఉంది) ప్రపంచంలో అత్యధిక వర్షపాతం సంభవించే ప్రాంతాల్లో నాలుగోది. ఇక్కడ 1,016 సెం.మీ వర్షం నమోదవుతుంది.



మాదిరి ప్రశ్నలు

■ 13వ జాతీయ విత్తన కాంగ్రెస్‌ను 2024 నవంబరు 28 నుంచి 30 వరకు ఏ నగరంలో నిర్వహించారు? (ఈ నగరంలోని ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సౌత్ ఏషియా రీజినల్ సెంటర్ (IRRI-SARC)లో ఈ సదస్సును నిర్వహించారు).

జ: వారణాసి

■ నెట్‌పర్క్ రెడీనెస్ ఇండెక్స్ (NRI) 2024 నివేదికలో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది? (133 దేశాలతో ఈ నివేదికను రూపొందించారు. భారత్ 2023లో 60వ ర్యాంక్‌లో నిలిచింది. 2023లో 49.93గా ఉన్న భారత్ స్కోరు 2024లో 53.63కి చేరింది) జ: 49

■ 2024 డిసెంబరు 1 నుంచి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛైర్మన్‌గా ఏ భారతీయుడు పదవీ బాధ్యతలు చేపట్టారు? (ఈయన 36 ఏళ్ల వయసులో ఈ పదవి చేపట్టిన అతిపిన్న వయస్కుడైన ఐసీసీ ఛైర్మన్‌గా ఘనత సాధించారు. ఐసీసీ ఛైర్మన్ కాకముందు ఈయన బీసీసీఐ కార్యదర్శిగా వ్యవహరించారు. ఈయన స్థానంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శిగా దేవ్‌జిత్ సైకియా నియమితులయ్యారు.) జ: జైషా

■ భారత్ ఇటీవల ఏ కాలానికిగాను యునైటెడ్ నేషన్స్ పీస్ బిల్డింగ్ కమిషన్ (పీబీసీ)కు తిరిగి ఎన్నికైంది? (ఐక్యరాజ్యసమితి శాంతి నిర్మాణ కమిషన్‌ను 2005 డిసెంబరులో ఏర్పాటు చేశారు. సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో శాంతి కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా ఈ అంతర్ ప్రభుత్వ సలహా సంస్థను ఏర్పాటు చేశారు). జ: 2025-2026

■ అంతర్జాతీయ జాగ్వార్ దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? (2018 నుంచి ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు) జ: నవంబరు 29

మరింత సమాచారం

సవితరగతి సాంఘికశాస్త్రం

ప్రశ్నలు - జవాబులు

ప్రత్యక్ష ఆమోదం లేదా తిరస్కరణ!

1 మార్కు

ఐరోపాలో జాతీయ వాదం - పురోగతి

1) 1804 సివిల్ కోడ్‌కు ఉన్న మరొక పేరు?

జ: నెపోలియన్ కోడ్

2) విభిన్నమైనదాన్ని గుర్తించండి.
మాజినీ, కవూర్, బిస్మార్క్, గారిబాల్డీ
జ: బిస్మార్క్ (మిగిలినవారు ఇటలీ ఏకీకరణకు చెందినవారు)

3) కిందివాటిలో ఇటలీకి సంబంధం లేని భూభాగం ఏది?
ప్రష్యా, సార్డీనియా, సిసిలీ, పీడ్మాంట్
జ: ప్రష్యా (ఇది జర్మన్ రాజ్యం)

4) వియన్నా కాంగ్రెస్ జరిగిన సంవత్సరం?
ఎ) 1810 బి) 1815 సి) 1820 డి) 1825
జ: 1815

5) ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయ సేకరణ) అంటే?
జ: ఒక ప్రాంతంలోని ప్రజలు ఏదైనా ఒక ప్రతిపాదనను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి ప్రత్యక్షంగా ఓటు వేయడాన్ని ప్లెబిసైట్ అంటారు.

6) ఫ్రెడరిక్ సోరియు ఎవరు?
జ: ఫ్రెడెరిక్ సోరియు ఒక ఫ్రెంచ్ కళాకారుడు. ఇతడు ప్రజాస్వామ్యం, సామాజిక గణతంత్రాలతో రూపొందించిన తన కలల ప్రపంచం గురించి నాలుగు చిత్రాలను గీశాడు.

7) జాతీయ రాజ్యం అంటే ఏమిటి?
జ: ఒక జాతీయ రాజ్యమంటే దాని పాలకులు మాత్రమే కాకుండా ఆ రాజ్యంలోని పౌరుల్లో కూడా అత్యధికులు ఒక ఉమ్మడి గుర్తింపు, చరిత్రను కలిగి ఉండటం, ఒకే చరిత్రకు వారసులై ఉండటం.

8) 'ఉదారవాదం' అనే పదానికి మూలం ఏమిటి? దాని అర్థం ఏమిటి?
జ: ఉదారవాదాన్ని ఆంగ్లంలో 'లిబరలిజం' అంటారు. ఈ పదం లాటిన్ మూలమైన 'లిబర్' నుంచి ఉద్భవించింది. దీని అర్థం ఉచితం.

ముఖ్యమైనవి మరికొన్ని.. (1 మార్కు) — జవాబుల కోసం

1) జెల్లోవెరీన్ అంటే ఏమిటి?
2) వియన్నా ఒప్పందంలో ఏ దేశాలు కలుసుకున్నాయి?
3) 1815 వియన్నా ఒప్పందం ప్రధాన లక్ష్యం ఏమిటి?

– కె.ఎస్.వి. కృష్ణారెడ్డి

SUBSCRIBE CHANNEL

ఆకృతిని కల్పించి.. అవయవాలను రక్షించి!

అస్థిపంజర, కండర, కీళ్ల వ్యవస్థ

మానవులలాంటి సకశేరుక జీవుల్లో శరీర నిర్మాణం ఉన్నతంగా అభివృద్ధి చెందడంలో అస్థిపంజర వ్యవస్థ, కండరాల నిర్మాణం, కీళ్ల అమరిక ముఖ్యభూమిక పోషిస్తాయి. అస్థిపంజరం శరీరానికి నిర్దిష్ట ఆకృతి కల్పించి, అవయవాలకు రక్షణ ఇస్తుంది. శరీర భాగాల కదలికలకు కండరాలు, కీళ్లు ఉపకరిస్తాయి. కేంద్ర నాడీవ్యవస్థ నియంత్రణలో ఉండే ఈ శరీర వ్యవస్థల నిర్మాణం, పనితీరు గురించి పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. వివిధ శరీర భాగాల్లోని ఎముకల సంఖ్య, వయసుల వారీగా వాటిలో జరిగే మార్పులు, శరీర బరువులో దాదాపు సగం ఉండే కండరాల నిర్మాణం, అమరిక, వాటిలోని కణజాలం, పనితీరును ప్రభావం చూపే అంశాలను తెలుసుకోవాలి.

1. కిందివాటిలో బాహ్య అస్థిపంజరానికి ఉదాహరణ?
1) కర్పరం 2) కొల్లాజన్
3) మృదులాస్థి 4) అస్థి

2. కిందివాటిలో వేటిలో బాహ్య అస్థిపంజరం ఉండదు?
1) చేపలు 2) పశువులు
3) కాండ్రిక్తిస్ 4) మానవుడు

3. కిందివాటిలో సత్య వాక్యాన్ని ఎంచుకోండి.
1) జీవి శరీరానికి బయట ఉండి రక్షించేది - బాహ్య అస్థిపంజరం
2) జీవి శరీరం బయటఉండి రక్షణ ఇచ్చే నిర్జీవ పొర - బాహ్య అస్థిపంజరం
3) జీవి శరీరం బయట ఉండి రక్షణ ఇచ్చే సజీవ పొర - బాహ్య అస్థిపంజరం
4) జీవి శరీరంలో ఎక్కడైనా ఉండి రక్షించే పొర - బాహ్య అస్థిపంజరం

4. మృదులాస్థి అధ్యయనం?
1) ఆస్టియాలజీ 2) కాలాలజీ
3) కాండ్రాలజీ 4) ఇక్తియాలజీ

5. మృదులాస్థికి సాగే గుణానికి గల కారణం కిందివాటిలో?
1) కాండ్రిన్ 2) కొల్లాజన్
3) ఆస్టియాన్ 4) మయోసిన్

6. మానవ శరీరంలో అధికంగా ఉండే ప్రొటీన్?
1) కొల్లాజన్ 2) మయోసిన్
3) ఆస్టియాన్ 4) గ్లోబ్యులిన్

7. చెవిలో ఎముకల సంఖ్య?
1) 12 2) 8 3) 9 4) 6

8. చిన్నపిల్లల్లో ఎముకల సంఖ్య?
1) 300 2) 305 3) 206 4) 339

9. మూత్రాశయంలోని కండరాలు?
1) రేఖిత కండరాలు
2) హృదయ కండరాలు
3) అరేఖిత కండరాలు
4) సంకల్పిత కండరాలు

10. కిందివాటిలో అసత్యవాక్యాన్ని గుర్తించండి.
1) హృదయం, హృదయం కండరాలతో నిర్మితమై ఉంటుంది.
2) శరీరంలోని చిన్నపేగు, వాయునాళం, హృదయ కండరాలు కదిలేందుకు కండరాలే కారణం.
3) కండరాలు సంకోచ, వ్యాకోచం వల్ల మనం నడుస్తున్నాం.
4) హృదయ కండరాలు అనియంత్రిత కండరాలు.

11. పుర్రెలో అతిగట్టిది కిందివాటిలో?
1) హయాయిడ్ 2) కింది దవడ
3) స్టెపిస్ 4) ఇంకస్

12. చీలమండలో ఎముకల సంఖ్య?
1) 7 2) 4 3) 5 4) 12

13. అస్థిపంజర విధులు కానిది కిందివాటిలో?
1) చలనానికి సహాయపడుతుంది
2) మూలకాలు, కొవ్వు నిల్వ ఉంటుంది
3) సున్నిత అవయవాల రక్షణ
4) శరీరానికి ఆకారం ఇస్తుంది

14. ఎరిత్రో పాయిటిన్ ఉపయోగం?
1) RBC ఉత్పత్తి 2) WBC ఉత్పత్తి
3) రక్త ఫలకికల ఉత్పత్తి 4) మోనోసైట్ల ఉత్పత్తి

15. కటివలయంలో ఎన్ని జతల ఎముకలు ఉంటాయి?
1) 2 2) 3 3) 1 4) 4

16. ముఖ సౌందర్యం అధ్యయనాన్ని ఏమంటారు?
1) కాండ్రాలజీ 2) కాలాలజీ
3) క్రేనియాలజీ 4) 1, 3

17. సైకిల్ తొక్కే వ్యక్తిలో పనిచేసే కీలు?
1) జారుడు కీలు 2) మడత బందు
3) బొంగరపు 4) 1, 2

18. కుట్టు మిషన్ తొక్కేవారిలో పనిచేసే కీలు?
1) జారుడు కీలు 2) మడత బందు
3) బొంగరపు కీలు 4) 1, 2

19. ఉరి వేసుకొన్న వారిలో నశించిపోయే ఎముక?
1) రొమ్ము ఎముక 2) పటెల్లా
3) టిబియం 4) హయాయిడ్

డీఎస్సీ-2025 బయాలజీ

20. ఎముకలోని కణాలను ఏమంటారు?
1) ఆస్టియోసైట్లు 2) మయోసైట్లు
3) కాండ్రియోసైట్లు 4) 1, 2

21. సాధారణంగా తాగేనీటిలో ఫ్లోరిన్ శాతం ఎంత ఉండాలి?
1) 0.7mg - 1.2 mg 2) 2.1 mg
3) 1.5 mg-1.8 mg 4) 2.5 mg

22. స్ట్రానియం 89 ఏ క్యాన్సర్ తగ్గించేందుకు సహాయపడుతుంది?
1) ఎముక 2) కండర
3) ఊపిరితిత్తులు 4) గొంతు

23. కిందివాటిలో అసత్య వాక్యాన్ని గుర్తించండి.
ఎ) అస్థిపంజర వ్యవస్థను అక్షాస్థి పంజరం, అనుబంధాస్థి పంజరంగా విభజించవచ్చు.
బి) కండర వ్యవస్థ, అస్థిపంజర వ్యవస్థలు రెండింటికీ సన్నిహిత సంబంధం ఉంటుంది.
సి) అనుబంధాస్థి పంజరంలో పుర్రె, వెన్నెముక ఉంటాయి.
డి) అనుబంధాస్థి పంజరంలో నిర్మాణాలు గమనానికి సహాయపడతాయి.
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి 4) సి, డి ఎ

24. కదలిక అంటే?
1) శరీరంలో వచ్చే కదలికలు
2) శరీరంలో కలిగే పెరిస్టాలిటిక్ చలనాలు
3) జీవి శరీరం మొత్తం చలించడం
4) జీవి దేహంలోని ఏదైనా దేహ భాగం స్థానంలో కలిగే మార్పు

25. అమీబాయిడ్ గమనాన్ని ప్రదర్శించే నిర్మాణాలు?
1) సూక్ష్మ నాళికలు 2) ప్రత్యుత్పత్తి నాళాలు
3) మెదడు కుహరాలు 4) పైవన్నీ

26. కిందివాటిలో కండర కణజాలం విధి కానిది?
1) ప్రేరణ శీలత 2) వ్యాకోచం
3) సంకోచశీలత 4) పైవన్నీ

27. కిందివాటిలో సత్య వాక్యాన్ని గుర్తించండి.
ఎ) మన దేహంలోని ప్రతిరేఖిత కండరం అనేక కండర కట్టలు లేదా ఫాసికిల్‌లతో నిర్మితమై ఉంటుంది.
బి) ఫాసికిల్స్‌ను కప్పి ఉంచుతూ కొల్లాజెన్‌తో నిర్మితమైన ఫాసియా అనే సంయోజక కణజాలపు త్వచం ఉంటుంది.
సి) మానవుని శరీరంలో అధికంగా ఉండే ప్రొటీన్ కొల్లాజన్
డి) కండరం అనేది మధ్యత్వచం నుంచి ఏర్పడిన కణజాలం
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) డి, ఎ, బి

28. కండర సూక్ష్మతంతువు నిర్మాణంలో లేత వర్ణ పట్టీలోని ప్రొటీన్ ఏది?
1) ఏక్టిన్ 2) ట్రోపోనిన్
3) ట్రోపోమయోసిన్ 4) పైవన్నీ

29. వాదన: ఎ: I పట్టీ మధ్య భాగంలోని స్థితిస్థాపక Z గీతను కాసే త్వచం అంటారు.
వాదన బి: ఇదే Z- గీతను డొబి గీత అంటారు.
1) ఎ, బి లు సరైనవి. వాదన ఎ, వాదన బి కి సంబంధం ఉంది.
2) ఎ, బి లు సరైనవి. కానీ వాదన ఎ, బి లకు సరైన సంబంధం లేదు.
3) ఎ, సరైంది, బి సరికాదు
4) ఎ, బి లు సరైనవి కావు

30. వాదన ఎ: ప్రౌఢ మానవుడిలో ఎముకల సంఖ్య – 206
వాదన బి: చిన్న పిల్లల్లో ఎముకల సంఖ్య – 305
1) ఎ సరైంది, బి సరికాదు 2) ఎ, బి లు సరికావు
3) ఎ, బి లు సరైనవి 4) బి సరైంది

31. స్లైడింగ్ ఫిలమెంట్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వ్యక్తి?
1) జాన్ హన్సన్ 2) హ్యూగ్ హక్సలే
3) జాన్ సోర్ 4) 1, 2

32. కిందివాటిలో సంయోజక కణజాలం కానిది?
1) స్నాయి బంధనం 2) లిగమెంట్
3) మృదు కణజాలం 4) రక్తం

33. స్త్రీలలో మోనోపాజ్ దశ తర్వాత ఏ హార్మోన్ అల్ప స్రావం వల్ల ఆస్టియో పోరోసిస్ సంభవిస్తుంది?
1) ఈస్ట్రోజన్ 2) ప్రోజెస్టిరాన్
3) టెస్టోస్టిరాన్ 4) L.H.

34. కండరాల శాశ్వత సంకోచాన్ని ఏమంటారు?
1) గౌట్ 2) ఆర్థ్రైటిస్
3) రిగర్ మార్టిస్ 4) మస్కులర్ డిస్ట్రోఫీ

35. ప్రౌఢ మానవుడి దేహ బరువులో దాదాపు ఎంత శాతం కండరం ఆక్రమించి ఉంటుంది?
1) 50% 2) 70% 3) 30% 4) 4%

36. జతపరచండి.

శరీర భాగాలు	ఎముకల సంఖ్య
1) చెవి	ఎ) 22
2) అరిచేయి	బి) 06
3) పుర్రె	సి) 33
4) వెన్నుపూసలు (చిన్నపిల్లల్లో)	డి) 05

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
4) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

37. కండర సూక్ష్మతంతువులో Z గీతలోని Z అనే అక్షరం ఏ భాషా పదాన్ని సూచిస్తుంది?
1) లాటిన్ 2) గ్రీకు 3) ఇంగ్లిష్ 4) జర్మన్

38. కండరాల కదలిక అధ్యయనం?
1) క్రేనియాలజీ 2) క్రైసిస్‌లజీ
3) మయాలజీ 4) ఆస్టియాలజీ

39. రేఖిత కండర తంతువులు సిన్‌సిసియల్ స్థితిని ప్రదర్శించేందుకు కారణం అయ్యేవి?
1) మయోబ్లాస్ట్ 2) మయోసిన్
3) ఆస్టియోసైట్లు 4) 1, 3

40. ట్రోపోనిన్ అనే సంక్లిష్ట ప్రొటీన్‌లోని ఉపప్రమాణాల సంఖ్య?
1) 5 2) 6 3) 4 4) 3

41. కిందివాటిలో అతి చిన్న కండరం?
1) స్టెపిడియస్ 2) స్టెపిస్
3) మాక్సిమస్ 4) 1, 2

రచయిత: వట్టిగౌనళ్ల పద్మనాభం

సమాధానాలు

1-1, 2-3, 3-2, 4-3, 5-2, 6-1, 7-4, 8-2, 9-3, 10-3, 11-2, 12-1, 13-3, 14-1, 15-3, 16-2, 17-2, 18-1, 19-4, 20-1, 21-1, 22-1, 23-3, 24-4, 25-1, 26-2, 27-1, 28-4, 29-1, 30-3, 31-4, 32-3, 33-1, 34-3, 35-1, 36-2, 37-4, 38-2, 39-1, 40-4, 41-1.

(c) eenadu

ఈనాడు ప్రతిభ
e-mail: pratibhadesk@eenadu.net
18
బుధవారం జనవరి 29, 2025

క.సా.గు, గ.సా.భా

ముఖ్యాంశాలు

కనిష్ఠ సామాన్య గుణిజం (కసాగు): రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యల గుణిజాల్లో అతి చిన్నదాన్ని కనిష్ఠ సామాన్య గుణిజం లేదా కసాగు అంటారు.

గరిష్ఠ సామాన్య భాజకం (గసాభా): రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యల సామాన్య భాజకంలోని గరిష్ఠ భాజకాన్ని ఆ సంఖ్యల గరిష్ఠ సామాన్య భాజకం (గసాభా) అంటారు.

సహ ప్రధాన సంఖ్యలు: రెండు సంఖ్యల గసాభా 1 అయితే ఆ రెండు సంఖ్యలను సహ ప్రధాన సంఖ్యలు అంటారు.

భిన్నరూపంలోని విలువలకు కసాగు, గసాభా కనుక్కోవడం

$$\text{కసాగు} = \frac{\text{లవాల కసాగు}}{\text{హారాల గసాభా}}$$

$$\text{గసాభా} = \frac{\text{లవాల గసాభా}}{\text{హారాల కసాగు}}$$

మాదిరి ప్రశ్నలు

1. రెండు సంఖ్యలు 7 : 8 నిష్పత్తిలో ఉండి, వాటి గసాభా 15 అయితే వాటి కసాగు ఎంత?

1) 720 2) 840 3) 900 4) 1050

సాధన: రెండు సంఖ్యల నిష్పత్తిలో అంకెలు సహ ప్రధాన సంఖ్యలు అయితే ఆ రెండు సంఖ్యల కసాగు

$= 7 \times 8 \times 15 = 840$

సమాధానం: 2

2. రెండు సంఖ్యల కసాగు, గసాభాలు వరుసగా 105, 3. ఆ సంఖ్యల మొత్తం 36. అయితే ఆ సంఖ్యల విలోమాల మొత్తం ఎంత?

1) 13 2) $\frac{9}{11}$ 3) $\frac{7}{35}$ 4) $\frac{4}{35}$

సాధన: రెండు సంఖ్యల విలోమాల మొత్తం

$$= \frac{\text{ఆ రెండు సంఖ్యల మొత్తం}}{\text{కసాగు} \times \text{గసాభా}}$$

$$= \frac{36}{105 \times 3} = \frac{4}{35}$$

సమాధానం: 4

ఆర్ఆర్‌బీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
అరిథ్‌మెటిక్

3. రెండు సంఖ్యల కసాగు 560. ఆ సంఖ్యలు 5 : 7 నిష్పత్తిలో ఉన్నట్లయితే ఆ సంఖ్యలను కనుక్కోండి?

1) 70, 84 2) 85, 119
3) 80, 112 4) 75, 105

సాధన: ప్రశ్న ప్రకారం రెండు సంఖ్యలు 5x, 7x అనుకుందాం.

5x, 7x ల కసాగు = $35x = 560 \Rightarrow x = 16$

ఆ సంఖ్యలు = $5 \times 16, 7 \times 16$

$= 80, 112$

సమాధానం: 3

4. 12, 18, 21, 32 లతో నిశ్శేషంగా భాగితమై, 2000, 3000 ల మధ్యలో ఉండే సంఖ్య ఎంత?

1) 2016 2) 2032 3) 2442 4) 3200

సాధన: 12, 18, 21, 32 ల కసాగు

$12 = 2^2 \times 3$, $18 = 2 \times 3^2$, $21 = 3 \times 7$, $32 = 2^5$

$\therefore$ కసాగు $= 2^5 \times 3^2 \times 7 = 32 \times 9 \times 7 = 2016$

సమాధానం: 1

5. రెండు సంఖ్యల గసాభా 18 అయితే కింది వాటిలో ఆ రెండు సంఖ్యల కసాగు కానిదేది?

1) 108 2) 146 3) 162 4) 144

సాధన: రెండు సంఖ్యల కసాగు గసాభాతో నిశ్శేషంగా భాగితమవ్వాలి.

రెండు సంఖ్యల కసాగు కాని సంఖ్య అంటే ఆ సంఖ్య గసాభాతో భాగితం కాకుడదు.

$\frac{108}{18} = 6$ $\frac{146}{18} = 8.11$

$\frac{162}{18} = 9$ $\frac{144}{18} = 8$

సమాధానం: 2

6. $\frac{3}{70}, \frac{6}{35}, \frac{2}{105}, \frac{4}{35}$ ల కసాగు ఎంత?

1) $\frac{6}{35}$ 2) $\frac{7}{35}$
3) $\frac{12}{35}$ 4) $\frac{13}{35}$

సాధన: కసాగు $= \frac{(3, 6, 2, 4)\text{ల కసాగు}}{(70, 35, 105, 35)\text{ల గసాభా}} = \frac{12}{35}$

సమాధానం: 3

రచయిత
డా. వంగల శ్రీనివాస్
అసిస్టెంట్ ప్రొఫెసర్

నిశ్శేషంగా భాగించగల మూడంకెల గరిష్ఠ సంఖ్య?

7. $\frac{2}{5}, \frac{6}{13}, \frac{5}{8}, \frac{15}{16}$ ల గసాభా ఎంత?

1) $\frac{1}{1040}$ 2) $\frac{1}{520}$
3) $\frac{1}{208}$ 4) $\frac{1}{1080}$

సాధన: గసాభా $= \frac{(2, 6, 5, 15)\text{ల గసాభా}}{(5, 13, 8, 16)\text{ల కసాగు}}$

$= \frac{1}{1040}$

సమాధానం: 1

8. ఒక సంఖ్యను 48, 60, 72, 108, 140తో భాగిస్తే వరుసగా 38, 50, 62, 98, 130 శేషంగా వస్తాయి. అయితే ఆ కనిష్ఠ సంఖ్య?

1) 11115 2) 15110 3) 15120 4) 15210

సాధన: $48 = 2^4 \times 3^1$ $60 = 2^2 \times 3^1 \times 5^1$

$72 = 2^3 \times 3^2$ $108 = 2^2 \times 3^3$

$140 = 2^2 \times 5^1 \times 7^1$

48, 60, 72, 108, 140 ల కసాగు $= 2^4 \times 3^3 \times 5^1 \times 7^1$

$= 16 \times 27 \times 5 \times 7$

$= 15120$

సమస్యను పరిశీలిస్తే $48 - 38 = 60 - 50 = 72 - 62$

$= 108 - 98 = 140 - 130 = 10$

కనిష్ఠ సంఖ్య = 15120 − 10 = 15110

సమాధానం: 2

9. 32, 48ల గసాభాతో నిశ్శేషంగా భాగించగల మూడంకెల గరిష్ఠ సంఖ్య?

1) 992 2) 960 3) 982 4) 998

సాధన: 32, 48 ల గసాభా = 16

16తో నిశ్శేషంగా భాగించగల మూడంకెల సంఖ్య 1000 లోపు ఉంటుంది. అది 992 అవుతుంది

ఆ సంఖ్య $992 = 16 \times 62$

సమాధానం: 1

10. 337, 274, 531 సంఖ్యలను ఏ గరిష్ఠ సంఖ్యతో భాగిస్తే వరుసగా శేషం 4, 15, 13 లు వస్తాయి?

1) 52 2) 60 3) 37 4) 32

సాధన: 337, 274, 532 సంఖ్యలను భాగిస్తే వరుసగా 4, 15, 13 లు రావాలంటే

337 − 4 = 333, 274 − 15 = 259, 531 − 13 = 518 లను నిశ్శేషంగా భాగించే గరిష్ఠ సంఖ్యను కనుక్కోవాలి.

333 − 259 = 74

518 − 333 = 185 ల గసాభా = 37

$\therefore$ 333, 259, 518ల గసాభా = 37

సమాధానం: 3

11. 16, 72, 28 ల గసాభా ఎంత? **(ఆర్ఆర్‌బీ - 2018)**

1) 3 2) 4 3) 2 4) 1

సాధన: 28 − 16 = 12

72 − 28 = 44 ల గసాభా = 4

సమాధానం: 2

12. రెండు ప్రధాన సంఖ్యలు x, y ల (x < y) కసాగు 437 అయితే x + 2y విలువ ఎంత?

1) 437 2) 47 3) 53 4) 65

సాధన: రెండు ప్రధాన సంఖ్యలు x, yల కసాగు xy = 437

$\Rightarrow 19 \times 23 = 437$

$x < y \Rightarrow x = 19, y = 23$

$x + 2y = 19 + 2(23) = 65$

సమాధానం: 4

13. రెండు సంఖ్యల కసాగు వాటి గసాభాకు 12 రెట్లు. ఆ కసాగు, గసాభాల మొత్తం 403. అందులో ఒక సంఖ్య 93 అయితే మరో సంఖ్య విలువ?

1) 124 2) 248 3) 372 4) 403

సాధన: రెండు సంఖ్యల గసాభా = x అయితే వాటి కసాగు = 12x

లెక్కప్రకారం, $x + 12x = 403 \Rightarrow 13x = 403 \Rightarrow x = 31$

గసాభా = 32, కసాగు = 12×31

రెండో సంఖ్య $= \frac{\text{కసాగు} \times \text{గసాభా}}{\text{మొదటి సంఖ్య}} = \frac{12 \times 31 \times 31}{93} = 124$

సమాధానం: 1

14. 72, 108, x సంఖ్యల కసాగు 1080, గసాభా 12. అయితే కనిష్ఠ x విలువ ఎంత?

1) 64 2) 48 3) 60 4) 54

సాధన: x = 12a అనుకుందాం.

72, 108, 12a ల కసాగు = 1080

$216 \times a = 1080$

$a = \frac{1080}{216} = 5$

$\therefore x = 12a = 12 \times 5 = 60$

సమాధానం: 3

15. రెండు సంఖ్యల గసాభా 12, కసాగు 2448. ఆ సంఖ్యల భేదం 60 అయితే ఆ రెండు సంఖ్యల మొత్తం ఎంత?

1) 348 2) 284 3) 248 4) 204

సాధన: రెండు సంఖ్యలను 12x, 12y అనుకుందాం.

12x, 12y ల కసాగు $12xy = 2448 \Rightarrow xy = 204$

$12x - 12y = 12(x - y) = 60 \Rightarrow x - y = 5$

$\Rightarrow (x - y)^2 = 25$

$(x + y)^2 = (x - y)^2 + 4xy = 25 + 4(204)$

$= 841 = 29^2$

$\Rightarrow x + y = 29$

$12(x + y) = 12 \times 29 = 348$

సమాధానం: 1

Word of the Day

544

Squabble

Telugu meaning: వాగ్వాదం, వివాదం

English meaning: Squabble (స్క్వాబుల్) is a noun/verb that describes a noisy, petty argument over something unimportant.

Synonyms: Quarrel, Argument

Antonyms: Agreement, Harmony

Usage: **1.** The siblings often squabble over who gets the last piece of cake, even though there's always enough for both.

2. A minor squabble between the two politicians quickly escalated into a heated debate on live television

Latest Updates

Act Apprentice Posts

East Central Railway, Railway Recruitment Cell (RRC), Patna invited interested candidates for engagement as Act Apprentices in the designated trades at Divisions/Units in the jurisdiction of East Central Railway. The total no. of posts is 1154. The application fee is Rs.100. Eligible candidates can apply online before 14 February 2025.

NIEPMD, Chennai

National Information for Empowerment of Persons with Multiple Disabilities (NIEPMD) Chennai invites applications to fill vacant posts temporarily. The total number of posts is 18. The application fee is Rs.590. The last date for online application is 11 February 2025.

SMP, Kolkata

Syama Prasad Mukherjee Port (SMP), West Bengal invites applications for filling up the vacant posts of Managerial and Office Assistant on a regular basis. The total number of posts is 37. The last date for online applications is 11 February 2025.

Did You Apply..?

Today (January 29) is the last date for the following Jobs

- 51 Engineer posts in HURL. ***Qualification:*** Degree.
- Fullstack Development posts in Megaminds IT Services. ***Qualification:*** Any Degree.

For more information and other notifications - scan QR code



లార్డ్ కెల్విన్ అనే శాస్త్రవేత్త భౌతిక రాశులకు కొలతలతోపాటు, వాటిని కొలిచే విధానాన్ని ప్రవేశపెట్టారు. అందుకే ఆయన్ను భౌతిక రాశుల పితామహుడిగా పేర్కొంటారు.

ఈ వీడియోలో 'ఆధార ప్రాథమిక రాశులు' అని వేటిని అంటారు, దశాంశ పద్ధతులు, ఘనపు అడుగు, టీఎంసీ, సాంద్రత, శుద్ధగతిశాస్త్రం మొదలైన అంశాలను విశ్లేషణాత్మకంగా ఉదాహరణలతో వివరించారు.

ఈ వీడియోను ఈనాడు ఈప్రతిభ యూట్యూబ్ ఛానల్‌లో వీక్షించండి.. మరిన్ని వీడియోలు 'రైల్వే పరీక్షల ప్రత్యేకం' కోర్సులో అందుబాటులో ఉన్నాయి.

కరెంట్ అఫైర్స్

భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను 2024 ఏడాదికి గాను మేటి టెస్టు క్రికెటర్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) 2025, జనవరి 27న ఎంపిక చేసింది. ప్రపంచ అత్యుత్తమ పేసర్లలో ఒకడిగా ఉన్న బుమ్రా.. గత 12 నెలల్లో 13 టెస్టుల్లో 14.92 సగటుతో 71 వికెట్లు పడగొట్టాడు.

● ఐసీసీ 2024 ఏడాదికి మేటి మహిళా వన్డే క్రికెటర్‌గా భారత స్టార్ ప్లేయర్ స్మృతి మంధానను ఎంపిక చేసింది. ఆమె 2024లో 13 ఇన్నింగ్స్‌ల్లో 57.86 సగటుతో 747 పరుగులు చేసింది. ఇందులో నాలుగు శతకాలున్నాయి. ఆమె 2018, 2012లోనూ ఐసీసీ మహిళా క్రికెటర్‌గా అవార్డు గెలుచుకుంది.

బెలారస్ అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో మళ్లీ నెగ్గారు. ఆయన 86.8 శాతం ఓట్లతో వరుసగా ఏడోసారి దేశాధ్యక్షుడయ్యారు. 1994 నుంచి జరిగిన ప్రతి అధ్యక్ష ఎన్నికలోనూ లుకషెంకో విజయం సాధిస్తూ వచ్చారు.

భాజపా పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో 2025, జనవరి 27 నుంచి ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమల్లోకి వచ్చింది. దీంతో దేశంలో యూసీసీని అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. యూసీసీ వివిధానాలకు సంబంధించిన నోటిఫికేషన్, పోర్టల్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ఆవిష్కరించారు.

మరిన్ని కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Sentence Rearrangement

Directions (Qs. 1 - 5): *Rearrange the given six sentences/group of sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence so as to form a meaningful paragraph and then answer the given question:*

A. However, India's nuclear sector faces key challenges, including limited domestic uranium reserves, which constrain fuel supply for reactors.

B. With increasing energy demands, nuclear power helps reduce dependence on coal and oil, contributing to environmental sustainability.

C. Nuclear energy plays a crucial role in India's quest for energy security, providing a reliable and low-carbon alternative to fossil fuels.

D. Strengthening international collaborations, improving regulatory frameworks, and investing in advanced reactor technologies are essential to overcoming these challenges and ensuring a sustainable nuclear future for India.

E. Financial constraints and delays in setting up new plants further hinder growth, despite government initiatives to boost nuclear capacity.

F. Additionally, safety concerns and public opposition due to past nuclear accidents worldwide have slowed the expansion of nuclear projects.

1. Which of the following should be the FIRST sentence after the rearrangement?

A) C B) A C) F D) E E) B

2. Which of the following should be the FIFTH sentence after the rearrangement?

A) B B) C C) E D) A E) F

3. Which of the following should be the THIRD sentence after the rearrangement?

A) C B) E C) D D) F E) A

4. Which of the following should be the SECOND sentence after the rearrangement?

A) E B) C C) A D) B E) F

5. Which of the following should be the SIXTH (Last) sentence after the rearrangement?

A) A B) D C) C D) F E) B

Bank Exams

English



Directions (Qs. 6 - 10): Rearrange the following sentences in the proper sequence to form a meaningful paragraph then answer the following questions.

A. The AI revolution presents immense opportunities for India's economic growth by enhancing productivity across various industries.

B. The expansion of AI-powered startups and businesses will attract foreign investments, boosting employment and economic stability.

C. With a large pool of skilled IT professionals, India can emerge as a global leader in AI development and innovation.

D. Automation and AI-driven solutions can streamline manufacturing, agriculture, and healthcare, reducing costs and increasing efficiency.

E. By embracing AI technology, India can accelerate digital transformation and position itself as a major player in the global economy.

F. Additionally, AI can improve governance through data-driven policymaking, enhancing infrastructure, education, and public services.

6. Which of the following should be the THIRD sentence after the rearrangement?

A) C B) B C) E D) D E) F

7. Which of the following should be the SECOND sentence after the rearrangement?

A) F B) D C) A D) E E) C

8. Which of the following should be the SIXTH (Last) sentence after the rearrangement?

A) D B) F C) E D) B E) C

9. Which of the following should be the FOURTH sentence after the rearrangement?

A) C B) E C) A D) B E) D

10. Which of the following should be the FIFTH sentence after the rearrangement?

A) B B) A C) D D) C E) F

Scan the QR code for the Key

Writer: *P. Manoj Kumar, Subject Expert*

(c) eenadu

మార్కెట్లలో హుషారు

సెన్సెక్స్ 535 పాయింట్లు అప్.. నిఫ్టీ 128 పాయింట్లు జంప్

న్యూఢిల్లీ: రెండు రోజుల నష్టాలకు చెక్ పెడుతూ స్టాక్‌మార్కెట్లు మంగళవారం లాభాలను సంపాదించాయి. ఆర్థిక వ్యవస్థలోకి లిక్విడిటీ చొప్పించడానికి ఆర్‌బీఐ చర్యలు తీసుకోవడంతో సెన్సెక్స్, నిఫ్టీ పుంజుకున్నాయి. 30షేర్ల సెన్సెక్స్ 535.24 పాయింట్లు పెరిగి 75,901.41 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 1,146.79 పాయింట్లు పెరిగి 76,512.96 స్థాయికి చేరుకుంది. 50షేర్ల ఎన్ ఎస్ ఈ నిఫ్టీ 128.10 పాయింట్లు పెరిగి 22,957.25 వద్ద ముగిసింది. ఇంట్రాడే సెషన్‌లో 308.8 పాయింట్లు పెరిగి 23,137.95 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతి సుజుకి ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ లాభపడ్డాయి. సన్ ఫార్మా, లార్సెన్ అండ్ టూబ్రో, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎన్‌టీపీసీ, పవర్ గ్రిడ్, నెస్లే ఇండియా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఏషియన్ పెయింట్స్ వెనకబడ్డాయి. సెక్టోరల్ ఇండెక్స్‌లలో బ్యాంకెక్స్ అత్యధికంగా 1.49 శాతం, ఫైనాన్షియల్ సర్వీసెస్ 1.45 శాతం, రియాల్టీ 1.27 శాతం, ఆటో 1.16 శాతం, కన్స్యూమర్ డిస్క్రెషనరీ 0.23 శాతం పెరిగాయి. హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, యుటిలిటీస్, క్యాపిటల్ గూడ్స్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ, ఫోకస్డ్ ఐటీలు వెనుకబడ్డాయి. డిసెంబర్ క్వార్టర్‌ఫలితాలు నిరాశపర్చడంతో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ షేర్లు 4.82 శాతం క్షీణించి రూ.612.30 వద్ద ముగిశాయి. చైనా ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ చాట్‌బాట్ దెబ్బకు అమెరికాకు చెందిన ఎన్విడియా వంటి టెక్ కంపెనీల షేర్లు భారీగా పడ్డాయి. ఆసియా మార్కెట్ల లో టోక్యో నష్టాల్లో, హాంకాంగ్ లాభాల్లో ముగిశాయి. సియోల్, షాంఘై మార్కెట్లు సెలవు వల్ల పనిచేయ లేదు. యూరోపియన్ మార్కెట్లు పాజిటివ్‌గా ట్రేడవుతున్నాయి. యూఎస్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి.

ఫ్యామిలీ ఫస్ట్.. పని నెక్స్ట్!

78 శాతం మంది ఉద్యోగుల మాట ఇది.. సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ:

తమకు ఉద్యోగం కంటే కుటుంబమే ముఖ్యమని 78 శాతం మంది ఉద్యోగులు ఒక సర్వేలో తెలిపారు. ఉద్యోగులు వారానికి 90 గంటలు పనిచేయాలన్న ఎల్ అండ్ టీ చైర్మన్ సుబ్రమణియన్ కామెంట్స్‌పై తీవ్ర వ్యతిరేకత రావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్లోబల్ జాబ్ సైట్ ఇండీడ్ సర్వే ఉద్యోగుల మనసులో ఏముందో తెలుసుకుంది. కెరీర్‌లో పైకి రావడం కంటే కుటుంబ సభ్యులతో గడపటమే ముఖ్యమని ప్రతి ఐదుగురిలో నలుగురు వెల్లడించారు. కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం తప్పనిసరని స్పష్టం చేశారు. ఇండీడ్ రిపోర్ట్ ప్రకారం.. ఆఫీస్‌లో ఒత్తిడి తక్కువ ఉండాలని, మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఎక్కువ జీతం వచ్చే ఉద్యోగం అయినప్పటికీ, వ్యక్తిగత పనులకూ తగినంత సమయం కావాలని అన్నారు. ''ఉద్యోగుల ఆలోచనా విధానం మారుతోంది. పనికి, కుటుంబ జీవితానికి మధ్య బ్యాలెన్స్ ఉండాలని వాళ్లు బలంగా కోరుకుంటున్నారు. మంచి జీతం తప్పనిసరి అయినా కెరీర్‌లో పైకి ఎదగడం ఒక్కటే ముఖ్యం కాదని భావిస్తున్నారు''అని ఇండీడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ రేచల్ టొన్స్లీ చెప్పారు. ఇండియాతోపాటు ఆస్ట్రేలియా, జపాన్, సింగపూర్‌లోని 2,507 మంది ఉద్యోగుల అభిప్రాయాలతో ఈ సర్వేను తయారు చేశామని అన్నారు.



జాబ్స్‌పై సానుకూలంగానే..

మన ఉద్యోగులు ఉద్యోగ మార్కెట్ పట్ల కూడా ఆశాజనకంగా ఉన్నారని సర్వే తెలిపింది. ఇందులో పాల్గొన్నవారిలో సగం (55 శాతం) మంది రెస్పాండెంట్లు అభివృద్ధి చెందుతున్న కొత్త రంగాల్లో, పరిశ్రమలలో అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. ప్రొఫెషనల్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటే కొత్త ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. తగినంత ప్రాక్టికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉంటే జాబ్ సంపాదించడం సులువని పేర్కొన్నారు. జాబ్ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే ఏఐ, మెషీన్ లెర్నింగ్, కోడింగ్ వంటి టెక్నాలజీలపై పట్టు సంపాదించాలని అన్నారు. నియామక పద్ధతులు మారాలని పేర్కొన్నారు. సంప్రదాయ డిగ్రీలను మాత్రమే చూడొద్దని, నైపుణ్యాల ఆధారిత నియామకాలపై బలమైన దృష్టి పెట్టాలని 59 శాతం కంటే ఎక్కువ మంది కంపెనీలకు సూచించారు. ట్రెయినింగ్ ప్రోగ్రామ్స్, వర్క్‌షాప్స్, గైడెన్స్ ద్వారా ఉద్యోగుల పనితీరును మెరుగుపర్చాలని అభిప్రాయపడ్డారు.

పూచీకత్తు లేకుండానే రూ.85 లక్షల వరకు లోన్

- **టాటా క్యాపిటల్ ప్రకటన**

హైదరాబాద్, వెలుగు: స్టూడెంట్లకు రూ.85 లక్షల వరకు పూచీకత్తు లేకుండానే ఎడ్యుకేషన్‌లోన్లు ఇస్తామని టాటా క్యాపిటల్ ప్రకటించింది. మొత్తం చదువుకయ్యే ఖర్చును కవర్ చేయడానికి రూ.2 కోట్ల వరకు సెక్యూర్డ్ లోన్లను అందజేస్తుంది. ట్యూషన్ ఫీజులు, జీవన ఖర్చులు, స్టడీ మెటీరియల్, ఇతర ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. దేశీయ, విదేశీ విద్యాసంస్థల్లో చేరే స్టూడెంట్లు తమ దగ్గర లోన్లు తీసుకోవచ్చని టాటా క్యాపిటల్ ప్రకటించింది. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, ముంబై, పూణే, ఢిల్లీ, వడోదర, అహ్మదాబాద్, సూరత్, మైసూర్, కోయంబత్తూర్ వంటి నగరాల నుంచి ఫారిన్ ఎడ్యుకేషన్ లోన్లకు ఎక్కువ డిమాండ్ ఉందని తెలిపింది. మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్, ఏవియేషన్, మెడిసిన్, టెక్నాలజీ, అప్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్‌లు వంటి రంగాల ఎమర్జింగ్ కోర్సుల్లో చేసే విద్యార్థుల అవసరాలను తీర్చడం కోసం దృష్టి సారించామని టాటా క్యాపిటల్ తెలిపింది. ఎక్కువ మంది అమెరికా, జర్మనీ, ఐర్లాండ్, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు వెళ్తున్నారని పేర్కొంది.

టీసీఐ లాభం రూ.102 కోట్లు

హైదరాబాద్, వెలుగు: ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (టీసీఐ) 2025 ఆర్థిక సంవత్సరం మూడవ క్వార్టర్‌లో రూ.102 కోట్ల లాభాన్ని సాధించింది. గత సంవత్సరం ఇదే క్వార్టర్‌లో రూ.80.2 కోట్ల లాభం వచ్చింది. ఏడాది ప్రాతిపదికన ఇది 27.3శాతం పెరిగింది. ఆదాయం రూ.1,011 కోట్ల నుంచి 14.1శాతం పెరిగి రూ.1,153 కోట్లకు చేరుకుంది. ఇబిటా రూ.127.6 కోట్ల నుంచి రూ.147.8 కోట్లకు పెరిగింది. డిసెంబర్ 31, 2024తో ముగిసిన తొమ్మిది నెలల్లో కన్సాలిడేటెడ్ ఆదాయం 12.3 శాతం పెరిగి రూ.2,974.6 కోట్ల నుంచి రూ.3341.3 కోట్లకు చేరుకుంది. తొమ్మిది నెలల నికర లాభం 19.8శాతం పెరిగి రూ.301.0 కోట్లకు ఎగిసింది. ఇబిటా 12.8శాతం పెరిగి రూ.435.5 కోట్లకు చేరుకుంది.

ఉత్పత్తి పెంపుకు రూ.75 వేల కోట్లు

- **ఎన్ఎండీసీ ఎండీ ప్రకటన**

హైదరాబాద్, వెలుగు: ప్రభుత్వ యాజమాన్యంలోని మైనింగ్ కంపెనీ ఎన్ఎండీసీ లిమిటెడ్, వచ్చే పదేళ్లలో ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ.75 వేల కోట్ల వరకు క్యాపెక్స్‌కు కేటాయిస్తామని కంపెనీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అమితావ ముఖర్జీ తెలిపారు. కంపెనీ దగ్గర దాదాపు రూ. 13వేల నుంచి రూ. 14వేల కోట్ల నగదు నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. క్యాపెక్స్‌కోసం అప్పు తీసుకోవలసిన అవసరం ఉండదని ఆయన అన్నారు. ఉత్పత్తి సామర్థ్యం పెంపుతో కంపెనీ తన లాభదాయకతను కనీసం 2 రెట్లు పెంచుకోవచ్చని చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని గనుల నుంచి వైజాగ్‌కు ఐరన్ ఓర్‌ను తరలించడానికి 400 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మిస్తామని ముఖర్జీ చెప్పారు.

పేటీఎం పేమెంట్స్ సర్వీసెస్ సీఈఓ రాజీనామా

న్యూఢిల్లీ:

పేటీఎం పేమెంట్స్ సర్వీసెస్ లిమిటెడ్ (పీపీఎస్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ నకుల్ జైన్ కంపెనీకి రాజీనామా చేశారు. సొంతంగా వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నారని సంస్థ పేరెంట్ కంపెనీ 97 కమ్యూనికేషన్స్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఆయన స్థానంలో కొత్త నియామకాన్ని త్వరలోనే చేపడతామని పేర్కొంది. జైన్ ఈ ఏడాది మార్చి 31 వరకు పదవిలో కొనసాగుతారు. ఎఫ్‌డీఏ ఆమోదం రావడంతో పీపీఎల్ తన పేమెంట్ అగ్రిగేటర్ దరఖాస్తును తిరిగి సమర్పించింది. వన్ 97 కమ్యూనికేషన్స్, డిసెంబర్ 2024తో ముగిసిన మూడవ క్వార్టర్‌లో నష్టాన్ని (కన్సాలిడేటెడ్) రూ.208.5 కోట్లకు తగ్గించుకున్నట్లు ప్రకటించింది. మొత్తం ఖర్చులు తగ్గడం, పేమెంట్ ప్రాసెసింగ్ చార్జీలు పెరగడం, ఉద్యోగుల ఖర్చులు తగ్గడం ఇందుకు కారణాలు. గత ఏడాది ఇదే కాలంలో కంపెనీ రూ.221.7 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది.

ఎల్ అండ్ టీ ఫైనాన్స్ లాభం రూ.626 కోట్లు

హైదరాబాద్, వెలుగు: ఎల్ అండ్ టీ ఫైనాన్స్ గత డిసెంబరుతో ముగిసిన మూడో క్వార్టర్ ఫలితాలను విడుదల చేసింది. ఈ క్వార్టర్‌లో రూ.626 కోట్ల నికరలాభం వచ్చింది. ఏడాది క్రితం డిసెంబరు క్వార్టర్లో వచ్చిన లాభం రూ.640 కోట్లతో పోలిస్తే ఇది 2.1 శాతం తగ్గింది. నికరవడ్డీ ఆదాయం రూ.1,833 కోట్ల నుంచి రూ.2,041 కోట్లకు పెరిగింది. గ్రాస్ ఎన్‌పీఏలు 3.19 శాతం నుంచి 3.23 శాతానికి, నెట్ ఎన్‌పీఏలు రూ.0.96 శాతం నుంచి 0.97 శాతానికి పెరిగాయి.

రూ.లక్ష కోట్లతో వేదాంత అల్యూమినియం రిఫైనరీ

న్యూఢిల్లీ: మైనింగ్‌కంపెనీ వేదాంత ఒడిశాలోని రాయగడలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో 6 ఎంటీపీఏల అల్యూమినా రిఫైనరీ, 3 ఎంటీపీఏల గ్రీన్ అల్యూమినియం ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ రాబోయే మూడేళ్లలో ప్రారంభం కానుందని, తరువాత దీనిని విస్తరిస్తామని కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ తెలిపారు. ఉత్కర్ష్ ఒడిశా, మేక్ ఇన్ ఒడిశా సమావేశం సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ, "రాయగడ జిల్లాలో సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) సామర్థ్యం గల అల్యూమినియం శుద్ధి కర్మాగారాన్ని, 30 లక్షల టన్నుల సామర్థ్యం గల అల్యూమినియం స్మెల్టర్‌ను ఏర్పాటు చేస్తాం. రాయగఢలో మాకు బాక్సైట్ గని ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం. వేదాంత గ్రూప్ ఇప్పటికే ఒడిశాలో గణనీయమైన పెట్టుబడులు పెట్టింది. వీటి విలువ రూ. లక్ష కోట్లకు పైగా ఉంది"అని అగర్వాల్ చెప్పారు.

వెలుగు సక్సెస్

పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 100వ ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి నావిక్–2(ఎన్‌వీఎస్) ఉపగ్రహాన్ని 2025, జనవరి 29న ప్రయోగించనున్నది. ఈ నేపథ్యంలో ఇస్రో చేపట్టిన అనేక ఉపగ్రహ ప్రయోగాలను దిగ్విజయంగా పూర్తిచేసి నమ్మకం కలిగిన బహుముఖ ప్రభావవంతమైన వర్క్‌హార్స్‌లాంచ్ వెహికల్ ఆఫ్ ఇండియాగా పీఎస్‌ఎల్వీ గురించి తెలుసుకుందాం.

భారతదేశం మూడో తరం ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక పీఎస్‌ఎల్వీ. ద్రవ ఇంధనాన్ని వినియోగించగల మొదటి భారతీయ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక కూడా ఇదే. పీఎస్‌ఎల్‌వీ నౌక నాలుగు అంచెల్లో ప్రయాణిస్తుంది.

మొదటి దశ

పీఎస్‌ఎల్‌వీ మొదటి దశలో ఘన స్థితిలోని హైడ్రోక్సిల్ టెర్మినేటెడ్‌పొలి బుటడయిన -హెచ్‌టీపీబీ ఇంధనాన్ని వినియోగించుకునే ప్రధాన ఇంజిన్(ఎస్139)క జతగా నాలుగు నుంచి ఆరు స్ట్రాపాన్ మోటార్స్‌ను అమర్చుతారు. (పీఎస్‌ఎల్‌వీ-సిఎ రకంలో స్ట్రాపాన్ మోటార్లను వినియోగించరు). మొదటి దశలోని ప్రధాన ఇంజిన్ వెలువరించే 4800కేఎన్ శక్తికి అదనంగా స్ట్రాపాన్ మోటార్ల ద్వారా 719కేఎన్ శక్తి సమకూరుతుంది.

రెండో దశ

పీఎస్‌ఎల్‌వీ రెండో దశలో ద్రవస్థితిలోని అన్ సిమ్మెటిరికల్ డైమిథైల్ హైడ్రాజైన్(యూడీఎంహెచ్)ను ఇంధనంగా నైట్రోజన్ ఆక్సైడ్(ఎన్2ఓ4)ను ఆక్సిడైజర్‌గా వినియోగిస్తారు.

- స్వదేశీ పరిజ్ఞానంతో ఎల్‌పీఎస్సీ రూపొందించిన వికాస్ ఇంజిన్‌ను ఈ దశలో వినియోగిస్తారు.
- ద్రవ ఇంధన్ ను నాలుగో, ఐదో తరం వాహకనౌకగా పరిగణించే జీఎస్‌ఎల్వీ నౌకల్లోనూ వినియోగించడం గమనార్హం.
- వాతావరణ పొరలతో ఘర్షణ వల్ల వెలువడే ఉష్ణం నుంచి రక్షణకు ఉపగ్రహం చుట్టూ అమర్చిన హీట్ షీల్డ్ఈ దశలోనే వాహక నౌక నుంచి విడిపోతుంది.

మూడో దశ

ఈ దశలో ఘనస్థితిలోని హైడ్రోక్సిల్ టెర్మినేటెడ్ పొలి బుటడయినె హెచ్‌టీపీబీ ఇంధనాన్ని వినియోగిస్తారు. 240కేఎన్ శక్తి సమకూరుతుంది. ఈ దశలోనే వాహక నౌక భూవాతావరణ పరిధిని దాటి ఎగువ పొరల లోనికి ప్రయాణిస్తుంది.

నాలుగో దశ

ద్రవస్థితిలోని మోనో మిథైల్ హైడ్రాజైన్(ఎంఎంహెచ్)ను ఇంధనంగా, మిక్స్ ఆక్సైడ్ ఆఫ్ నైట్రోజన్ (ఎంఓఎన్)ను ఆక్సిడైజర్‌గా నాలుగో దశలో వినియోగిస్తారు. ఈ దశలోనే ఉపగ్రహం వాహక నౌక నుంచి విడివడి దాని నిర్దేశిత(బదిలీ) కక్ష్యలోనికి చేర్చుతుంది.

పీఎస్‌ఎల్వీ నౌక రూపాలు

ప్రయోగించిన ఉపగ్రహం బరువు, దాని కక్ష్య ఎత్తుల ఆధారంగా మూడు రకాలైన పీఎస్‌ఎల్వీ నౌకలను అభివృద్ధి పరిచారు.

పీఎస్‌ఎల్వీ–సిఎ

పీఎస్‌ఎల్వీ–జి రూపంలో ప్రధాన ఇంజిన్ చుట్టూఉన్న ఆరు స్ట్రాటప్ మోటార్లను తొలగించినప్పుడు కోర్ ఎలోన్ రూపంలోని పీఎస్‌ఎల్వీ నౌక తయారవుతుంది. దీని సహాయంతో 1110 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను 622 కిలోమీటర్ల ఎత్తులోని ఎస్ఎస్పీవో లోనికి ప్రవేశపెట్టగలుగుతాయి. దీని తొలి ప్రయోగం 2007, ఏప్రిల్ 23న జరిగింది.

పీఎస్‌ఎల్వీ–ఎక్స్ఎల్

పీఎస్‌ఎల్వీ సాధారణ రూపంలో ప్రధాన ఇంజిన్ చుట్టూ అమర్చిన 9 టన్నుల ఇంధనాన్ని వినియోగించే ఆరు స్ట్రాపాన్ బూస్టర్ల స్థానంలో మరింత శక్తిమంతమైన 12 టన్నుల ఇంధనాన్ని వినియోగించే ఆరు స్ట్రాపాన్ బూస్టర్లను అమర్చి ఎక్స్‌ట్రా లార్జ్ రూపంలోకి పీఎస్‌ఎల్వీ నౌకను తయారు చేస్తారు. దీనిని తొలిసారిగా చంద్రయాన్-1 కార్యక్రమం కోసం రూపొందించి 2008, అక్టోబర్ 22న ప్రయోగించారు. దీని సహాయంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ తరఫున ఎన్నో ఘనమైన విజయాలను పీఎస్‌ఎల్వీ-ఎక్స్ఎల్ సాధించింది. వీటిలో ముఖ్యమైనవి.. చంద్రయాన్-1, జిశాట్-12, ఆర్ఐశాట్-1, ఐఆర్ఎస్ శ్రేణిలోని ఉపగ్రహాలు, మంగల్‌యాన్, ఆస్ట్రోశాట్, కార్టోశాట్-2, రిసోర్స్ శాట్-2ఏ, ఒకే ప్రయోగంతో అత్యధికంగా 104 ఉపగ్రహాలను మోసుకుపోయి ప్రపంచ చరిత్రలో అలాంటి ఘనత సాధించిన రెండో దేశంగా భారత్ నిలిచింది.

పీఎస్‌ఎల్వీ–డీఎల్

ప్రధాన ఇంజిన్‌కు రెండు స్ట్రాపాన్ మోటార్లను అమర్చి పీఎస్‌ఎల్వీ-డిఎల్‌ను రూపొందించారు. పీఎస్‌ఎల్వీ-డిఎల్ వేరియంట్లలో 12 టన్నుల ప్రొపెల్లెంట్‌ను వినియోగించుకునే రెండు స్ట్రాప్ -ఆన్ బూస్టర్లు మాత్రమే అమర్చి ఉంటాయి. పీఎస్‌ఎల్వీ-డీఎల్ వేరియంట్‌ను ఉపయోగించిన తొలి ప్రయోగం 2019, జనవరి 24న చేపట్టిన పీఎస్‌ఎల్వీ-సి44 ప్రయోగం విజయవంతమైంది. దీని ద్వారా మైక్రోశాట్ -ఆర్, కలాంశాట్ -వి2 ఉపగ్రహాలు ప్రయోగించారు.

పీఎస్‌ఎల్వీ–క్యూఎల్

పీఎస్‌ఎల్వీ-క్యూఎల్ వేరియంట్లలో 48 టన్నుల ప్రొపెల్లెంట్‌ను వినియోగించుకునే నాలుగు స్ట్రాప్ ఆన్ బూస్టర్లు అమర్చి ఉంటాయి. పీఎస్‌ఎల్వీ-క్యూఎల్ మొదటి ప్రయోగం పీఎస్‌ఎల్వీ-సి45ను 2019, ఏప్రిల్ 1న ప్రయోగించారు.



పీఎస్‌ఎల్వీ నౌక

ఎత్తు	: 44 మీటర్లు
వ్యాసము	: 2.8 మీటర్లు
అంచెలు	: 4
రూపాలు	: పీఎస్‌ఎల్వీ–జి, పీఎస్‌ఎల్వీ-సీఏ, పీఎస్‌ఎల్వీ-ఎక్స్ఎల్, పీఎస్‌ఎల్వీ-డీఎల్, పీఎస్‌ఎల్వీ-క్యూఎల్.

ప్రయోగ సమయంలో బరువు

295 టన్నులు (పీఎస్‌ఎల్వీ-జి)
230 టన్నులు (పీఎస్‌ఎల్వీ-సీఏ)
320 టన్నులు (పీఎస్‌ఎల్వీ-ఎక్స్ఎల్)
230.4 టన్నులు (పీఎస్‌ఎల్వీ-డీఎల్)
230.4 టన్నులు (పీఎస్‌ఎల్వీ-క్యూఎల్)

మొదటి ప్రయోగం

పీఎస్‌ఎల్వీ-జి : 1993, సెప్టెంబర్ 20
పీఎస్‌ఎల్వీ-సీఏ : 2007, ఏప్రిల్ 23
పీఎస్‌ఎల్వీ-ఎక్స్ఎల్ : 2008, అక్టోబర్ 22
పీఎస్‌ఎల్వీ-డీఎల్ : 2019, జనవరి 24
పీఎస్‌ఎల్వీ-క్యూఎల్: 2019, ఏప్రిల్ 1

పీఎస్‌ఎల్వీ–జి

- మొదటి దశలోనే ప్రధాన ఇంజిన్‌తోపాటు అదనపు శక్తిని సమకూర్చడానికి 9 టన్నుల ఘన ఇంధనాన్ని వినియోగించే ఆరు స్ట్రాపన్ మోటార్లను అమర్చి పీఎస్‌ఎల్వీ–జి వాహక నౌకను రూపొందిస్తారు.
- నాలుగు అంచెలలో ఏకాంతరంగా ఘన, ద్రవ ఇంధనాలను వినియోగించుకుంటూ 1678 కిలోల బరువైన ఉపగ్రహాన్ని 622 కిలోమీటర్ల దూరంలోని ఎస్ఎస్పీఓలో ప్రవేశపెట్టగలుగుతుంది. ప్రస్తుతం దీనిని సేవల నుంచి విరమించారు.
- తొలి ప్రయోగం 1993, సెప్టెంబర్ 20న జరగ్గా, చివరి ప్రయోగం 2016, సెప్టెంబర్ 26న జరిగింది.
- ఇప్పటివరకు మొత్తం 12 ప్రయోగాలు చేపట్టగా, 10 ప్రయోగాలు విజయవంతమయ్యాయి. ఒక ప్రయోగం విఫలం కాగా, మరో ప్రయోగం పాక్షికంగా విజయవంతమైంది.

నేవిగేషన్ వ్యవస్థ

ఒక వ్యక్తి లేదా ఒక వస్తువు కచ్చితమైన భౌగోళిక ప్రదేశాన్ని, స్థానాన్ని భూమిపై, నీటిలో, గాలిలో తెలుసుకోవడానికి ఉపయోగించే ఉపగ్రహాలను నావిగేషన్ ఉపగ్రహాలు అంటారు.

నావిక్

- ఇది భారత సొంత దిక్సూచి వ్యవస్థ. ఇదిభారత్ మొత్తాన్ని, భారత సరిహద్దు నుంచి 1500కి.మీ.ల వరకు నావిగేట్ చేస్తుంది.
- ఈ వ్యవస్థకు నావిక్ అని నరేంద్ర మోదీ నామకరణం చేశారు.
- ఇలాంటి దిక్సూచి వ్యవస్థను సొంతంగా కలిగిన దేశాల జాబితాలో భారత్ ఆరో స్థానంలో ఉన్నది. మిగతా దేశాలు అమెరికా, ఈయూ, చైనా, రష్యా, జపాన్.
- ఈ వ్యవస్థలో ఇప్పటివరకు మొత్తం 10 ఉపగ్రహాలను పంపారు. వీటిలో ఎనిమిది పనిచేస్తున్నాయి. ఏడు ఉపగ్రహాల నియంత్రణలను చేపట్టే సంస్థ మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ.

ఈ వ్యవస్థ రెండు రకాల సేవలను అందిస్తుంది. అవి..

స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్(ఎస్పీఎస్): వినియోగదారులందరికి అందించే సేవలు.

రిస్ట్రిక్టెడ్‌సర్వీస్(ఆర్ఎస్): కేవలం అధీకృత వినియోగదారులకు మాత్రమే అందించే సేవలు.

- అన్ని ఉపగ్రహాల్లో రుబీడియం అణు గడియారాలు ఉంటాయి.
- వీటిలో ఉన్న రేంజింగ్ పేలోడ్ భూమిపై దిశానిర్దేశం అందించగల ప్రాంత పరిధిని నిర్ధారిస్తుంది.
- ఈ నావిగేషన్ వ్యవస్థ ఖర్చు రూ.1420 కోట్లు.
- దీని గ్రౌండ్ రిసీవింగ్ స్టేషన్ - ఐడీఎస్ఎన్, బ్యాలాలు(బెంగళూరు సమీపంలో).

ఉపయోగాలు

- ఇది భూతల, వాయు, జలమార్గాల్లో కచ్చితత్వంతో మార్గనిర్దేశితం చేస్తుంది.
- పట్టణ ప్రణాళిక, మ్యాపింగ్, సర్వేయింగ్‌కు అవసరమైన సమాచారం అందజేస్తుంది.
- వాతావరణ అధ్యయనం, విపత్తు నిర్వహణ, భూఫలకల కదలికలను అర్థం చేసుకోవచ్చు.
- భారత వ్యవసాయ రంగంలో కీలకపాత్ర పోషించనున్న ప్రిసిషన్ ఫార్మింగ్‌కు ఉపయోగపడుతుంది.
- వాహనాల గమనాన్ని(విమానాలతో సహా) ఎప్పటికప్పుడు పరిశీలించడం వల్ల వాహన రద్దీ నిర్వహణ సులభమవుతుంది.
- భవిష్యత్తులో ప్రవేశపెట్టే నావిగేషనల్ శాటిలైట్ అయిన ఎన్వీఎస్-01 నుంచి ఎల్-1 ఫ్రీక్వెన్సీని ప్రవేశపెట్టనున్నారు. ఫలితంగా నావిగేషన్ వ్యవస్థ సమర్థతను పెంచడం వల్ల పౌర సేవలను బలోపేతం చేయవచ్చు. ప్రస్తుతం మన ఐఆర్ఎన్ఎస్ఎస్ వ్యవస్థలో ఎల్-5, ఎస్ బ్యాండ్స్ ఉపయోగిస్తున్నాం.

ఒకే దేశం ఒకే సమయం

దేశవ్యాప్తంగా ఒకే సమయాన్ని ప్రామాణీకరించే చర్యలో భాగంగా అన్ని రంగాల్లో భారత ప్రామాణిక సమయం (ఐఎస్‌టీ) వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్రం ముసాయిదా నిబంధనలు రూపొందించింది. వీటిపై వచ్చే నెల 14 లోపు ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ కోరింది.

- ఇందుకోసం లీగల్ మెట్రోలజీ (ఇండియన్ స్టాండర్డ్ టైం) రూల్స్-2024లో చట్టపరమైన విధివిధానాలు ఏర్పాటు చేశారు. ఇవి అమల్లోకి వస్తే చట్ట, పాలన, వాణిజ్య, ఆర్థికరంగాలతోపాటు అధికారిక పత్రాల్లోనూ ఇక ఇండియన్ స్టాండర్డ్ టైం(ఐఎస్టీ) తప్పనిసరి.
- ఈ చట్టంలోని ముసాయిదా నిబంధనల ప్రకారం ఐఎస్టీ కాకుండా ఇతర టైమ్ జోన్లను (కాలమానాలను) ఉపయోగించడాన్ని నిషేధిస్తున్నట్లు అందులో స్పష్టం చేసింది. అంతరిక్షం, సముద్రయానం, శాస్త్రీయ పరిశోధన రంగాలకు మినహాయింపు ఇచ్చింది.

ఆదాబ్ హైదరాబాద్

సంపాదకీయం..

అవార్డుల రాజకీయం..!

గద్దర్ చుట్టూ కొత్త రాజకీయం మొదలైంది. గద్దర్ నక్సలైట్ కనుక ఆయనక పద్మ అవార్డు ఎలా ఇస్తామన్నకేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలతో ఇప్పుడు సర్వత్రా చర్చలు..ఉప చర్చలు..విమర్శలు, ప్రతి విమర్శలు మొదలయ్యాయి. తాజాగా తెలంగాణ నుంచి ప్రముఖులు ఎవరికీ పద్మ అవార్డులు రాకపోవడం, దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించడం..తిరిగి బండి సంజయ్ విమర్శలు చేయడంతో కథ మొదలయ్యింది. నిజానికిపద్మ అవార్డులే కాదు..ప్రతి ఒక్క విషయంపైనా ప్రజల్లో చర్చ జరగాలి. అనుయాయులకు నామినేటెడ్ రాజ్యసభ సభ్యత్వాలు, పద్మ అవార్డులు, భారతరత్నలు కూడా ఇచ్చేస్తున్నారు. అవార్డుకు ఎంపికైన వ్యక్తి అర్హుడా కాదా అన్నది చూడడం లేదు. గతంలో సచిన్ టెండుల్కర్‌కు భారతరత్న ఇచ్చారు. ఆయన దేశానికి ఏ రకంగా ఉపయోగ పడ్డాడో తెలియదు. తన సొంత కెరీర్, రికార్డుల కోసం మాత్రమే అతను క్రికెట్ ఆడాడు. సామాజికంగా బాధ్యతగా పెద్ద సేవలేవీ చేయలేదు. కానీ దేశానికి సేవ చేయడమే గాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభంగా నిలిచిన రతన్ టాటాకు మాత్రం మనం భారతరత్న ఇవ్వలేదు. ఆయన బతికి ఉన్నప్పుడే ఇచ్చివుంటే గౌరవించుకుని ఉన్నట్లుగా ఉండేది. పివి నరసింహారావుకు భారత రత్న ఇవ్వడంలో కాంగ్రెస్ చేసిన రాజకీయం అంతా ఇంతాకాదు. దేశాన్ని నిలబెట్టిన పివిని అవమానించిన కాంగ్రెస్, చివరకు భారతరత్న ఇవ్వకుండా మరింతగా అవమానిం చింది. అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యాంగం పేరిట రాజకీయాలు చేస్తోంది. ఇక బిజెపి కూడా సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్‌ను రాజ్యసభకు పంపింది. అలాగే కాంగ్రెస్ తెలంగాణ నుంచి అభిషేక్ మనుసింఘ్వీని రాజ్యసభకు పంపింది. తెలంగాణ కోసం కొట్లాడిన ఎందరినో కాదని ఓ లాయర్‌కు అవకాశం ఇచ్చింది. ఎవరు అధికారంలో ఉన్నా నిజాయితీ లేకుండా పోయింది. అందుకు బిజెపి మినహాయింపు కాదని చెప్పాల్సిందే. ఇవన్నీ ఇలావుంటే తాజాగా పద్మ అవార్డుల పంచాయితీ వచ్చింది. తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ రచ్చ చేసింది. ఈ వ్యవహారంపై ఇటు కాంగ్రెస్..అటు బీజేపీ నేతలు తగ్గేదే లేదంటూ కౌంటర్లు విసురుతున్నారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానిది..ముమ్మాటికి వివక్షే అని కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది. అటు బీజేపీ మాత్రం..జాబితా పంపించినంత మాత్రాన అనర్హులకు అవార్డులు ఇవ్వాలా అంటూ ప్రశ్నిస్తోంది..? ఇలా.. రిపబ్లిక్‌కే ముగిసినా.. తెలంగాణలో పద్మ అవార్డులపై రాజకీయ రచ్చమాత్రం చల్లారడం లేదు. ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు ఐదు అవార్డులు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం నాలుగు అవార్డులు కూడా ఇవ్వక పోవడం వివక్ష కాదా అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. తెలంగాణ ప్రభుత్వ సిఫార్సులను కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు.. పద్మ అవార్డుల కోసం పంపించారు. వీరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. కానీ వీరిలో ఏ ఒక్కరి పేరును కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు.. ఈ విషయంలో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రానికి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇందులో కనీసం చుక్కారామయ్య పేరును కూడా పరిశీలించకపోవడం, కవి అందెశ్రీ పేరును కూడా పరిశీలించకపోవడం దారుణంగానే చూడాలి. గద్దర విషయంలో కూడా బిజెపి అతిగా మాట్లాడడం మానితే మంచిది. గద్దరు ప్రజాకవి. నక్సలైట్ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. అలా వచ్చిన వారిలో ప్రస్తుత మంత్రి సీతక్క కూడా ఉన్నారు. వారిని తక్కువ చేసి చూడడం, మాట్లాడడం మంచిది కాదు. పద్మ అవార్డుల విషయంలో జరిగిన వివక్ష క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. అయితే నక్సల్స్ భావజాలంతో ఎందరో బీజేపీ నేతలను చంపించిన గద్దర్‌లాంటి వ్యక్తులకు..పద్మ అవార్డులు ఎలా ఇస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులకు బరాబర్ అవార్డులు ఇవ్వమని స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం పంపించిన పేర్లను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్న బండి.. అర్హులైన వారికే పద్మ అవార్డులు వస్తాయని తేల్చిచెప్పారు. గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాజీ నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ లాంటి వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డులు ఇస్తారా?అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ ప్రశ్నించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం గద్దర్ పోరాటం చేశారన్న చామల.. గద్దర్‌పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఖండించారు... బుద్దిస్ట్ మీకు మావోయిస్టుగానే కనబడ్డారా? అని ప్రశ్నించారు. గద్దర్‌లోని తెలంగాణ ఉద్యమకారుడు, దళిత ప్రజా ఉద్యమకారుడు కనిపించ లేదా? అని నిలదీశారు. గద్దర్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా.. పార్టీ విధానమా? చెప్పాలని డిమాండ్ చేశారు అద్దంకి. అయితే.. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. భావజాలం వేరు మావోయిస్టుగా చేయడం వేరన్న బండి.. మావోయిస్టులతో ఈటలకు సంబంధం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామంటున్న గద్దర్ అవార్డులను బీజేపీ వాళ్లు తీసుకోరని స్పష్టం చేశారు. అటు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కూడా పద్మ అవార్డులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో సత్సంబంధాలు ఉన్న వారికే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిరం జీవికి ఇస్తే, ఇప్పుడు బీజేపీ బాలకృష్ణకి ఇచ్చిందని విమర్శించారు. గద్దర్‌కు, ఎట్టీటీఈకి పెద్దతేడా లేదంటూ మరో బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలపై ఇప్పటికే మండిపడు తున్న కాంగ్రెస్ ప్రభు త్వం.. తాజాగా యూజీసీ, పద్మ అవార్డుల అంశంలోనూ మోదీ సర్కారు తీరును తప్పు బడుతోంది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే అవార్డుల ఎంపిక ఖచ్చితంగ ఆపారదర్శకంగానే సాగాలి. అర్హులకే అవార్డులు కానీ, రాజ్యసభ సభ్యత్వాలు కానీ దక్కాలి. బిజెపి ఈ విసయంలో పారదర్శకంగా పనిచేస్తే మంచిది.

చరిత్రలో నేడు

జనవరి 29 2025

- అంతర్జాతీయ పజిల్స్ దినోత్సవం.
- 1901: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, పార్లమెంటు సభ్యులు మొసలికంటి తిరుమలరావు జననం (మ. 1970).
- 1920: తెలుగు సినిమా సంగీత దర్శకుడు బాలాంత్రపు రజనీకాంత రావు జననం (మ. 2018).
- 1932: ప్రఖ్యాత ఆంగ్ల దేశపు క్రికెట్ ఆటగాడు పంగులూరి రామన్ సుబ్బారావు జననం.
- 1936: సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత వేటూరి సుందరరామ్మూర్తి జననం (మ. 2010).
- 1939: రామకృష్ణ మఠం ప్రారంభించబడింది.
- 1953: భారత సంగీత నాటక అకాడమీ స్థాపించబడింది.
- 1951: వెస్ట్‌ఇండీస్ మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఆండీ రాబర్ట్స్ జననం.
- 1970: భారతీయ షూటర్, రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్ జననం.

రాజ్యవర్ధన్ సింగ్ రాథోర్

రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాహిత్య అంశాలపై వ్యాసాలు, అభిప్రాయాలు, కవితలు ఈ-మెయిల్ ద్వారా మాకు పంపవచ్చు.

మా మెయిల్ ఐడి: aadabhydeditor@gmail.com

whatsaap:8367301118 ,Ph : 040-48523454 - ఎడిటర్

పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి

మంచి ఆరోగ్య అలవాట్లు ఇంటి నుంచి చేరువ కావాలి..

కఠోర నిష్ఠతో శరన్నవరాత్రి కార్తీక ధనుర్మాస మాఘమాస దీక్ష చేస్తున్న ప్రజలు అదే స్ఫూర్తితో పెరటి తోట పెంపకం మంచి ఆరోగ్య ఆహార అలవాట్లకు శ్రీకారం చుడితే మెరుగైన సమాజాన్ని ఆశించవచ్చు. పండుగ పేరుతో వీధుల్లో కూడళ్లలో దిష్టి బొమ్మల్లా ప్లాస్టిక్ బ్యానర్లు కట్టి, ప్లాస్టో ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను తాగే నీటిలో కలిపి డీజేలు అసభ్యకర నృత్యాలు వేషధారణ రంగులు చల్లుకోవడం లాంటి అనాగరిక విధానాలకు స్వస్తి పలకాలి, ప్లాస్టిక్ వినియోగం సున్నా స్థాయికి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలి. ప్రభుత్వం కాయగూరల విత్తనాలు, పండ్ల మొక్కలు, చెట్లు రాయితీ ధరకు ఇవ్వాలి. పిల్లలకు సీడ్ బాల్స్ తయారు చేయడం, మొక్కలు నాటడం ప్రకృతికి దగ్గరగా జీవించడం నేర్పాలి. గ్రీన్ ఛాలెంజ్, ఐస్ బకెట్ చాలెంజ్ లాంటివి సెలెబ్రిటీలచే నిర్వహిస్తున్న ప్రభుత్వం, పెరటి తోటలు పెంచడం మంచి ఆహార ఆరోగ్య అలవాట్లు ప్రోది చేస్తు మెరుగైన సమాజానికి దోహదపడుతున్న వారి కోసం ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రచారం చేస్తే సమాజం బాగు పడుతుంది. మనం నిత్యం భుజించే వాటిలో ఆకుకూరలు కూరగాయలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. ముఖ్యంగా శాఖాహారులకు పోషక పదార్థాల తో కూడిన ఆహారం సమకూరేది కేవలం కాయగూరలు ద్వారా అంటే అతిశయోక్తి కాదు. పోషకాహార నిపుణుల ప్రకారం ఒక సమతుల్యమైన ఆహారాన్ని అందుకోవాలంటే , పెద్దవారికి రోజుకు కనీసం 85 గ్రా. పండ్లు, 300 గ్రా. కూరగాయలు అవసరం. కానీ, మన దేశంలో ప్రస్తుతం కాయగూరలు ఉత్పత్తి అవుతుంది దాని ప్రకారం చూస్తే , రోజూ సగటున ఒకరికి కేవలం 120 గ్రా. కూరగాయలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. గత ఐదు సంవత్సరాలుగా ధరల స్థిరీకరణ అనేది ఎక్కడా లేదు. ప్రతి కూరగాయ మూడింతలు అయిన మాట వాస్తవమే. సామాన్య ప్రజలకు కూరగాయలు అందు బాటులో లేకుండా పోవడం, ఉన్నా ధర ఎక్కువగా ఉండ టంతో కొనలేని పరిస్థితి. పెరటి తోటలు, మిద్దె మీద తోటలు పెంచడం తో జీవన శైలిలో మార్పులు గ్రహించ వచ్చు. గృహిణులు, పిల్లలు వీటి సంరక్షణ గురించి చాలా విషయాలు తెలుసుకుంటారు. ఒకప్పుడు హార్టికల్చర్, అగ్రికల్చర్ శాఖల వారు కూరగా యల విత్తనాలు ఇచ్చారు. బెండ, గోరుచిక్కుడు, బీర, కాకర, సొరకాయ, మిరప, టమోటా ఆకుకూరలలో పొను గంటి ఆకు, పాలకూర, చుక్కకూర, కోయగూర, గోంగూర, సిరి ఆకు, కొత్తిమీర, పొదిన ఎలాంటి వాతావరణంలో అయినా వస్తాయి. దీనికి ఎకరాల భూమి అవసరం లేదు. కేవలం ఒకటి రెండు సెంట్ల స్థలంలో అన్ని ఏర్పాటు చేసుకోవచ్చు.

పెరటితోటలో మొక్కల పెంపకం పైన చెప్పిన నిజాలను ఆధారంగా తీసుకొని, మనకోసం మనం, ఇంట్లోనే కాయగూరలను ఉత్పత్తి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి ఇంట్లో వంటగది, స్నానాలగది వృధా అయ్యే నీటిని వాడుకోవచ్చు. దీనివల్ల మన ప్రాణానికి హాని కలిగించే నిలువ నీరు, మరుగు నీరు ఏర్పడకుండా ఉంటుంది. అంతేకాక మన కూరగాయల అవసరాలనూ తీరుస్తుంది కూడా తక్కువ స్థలాల్లో ఎక్కువ కూరగాయల చెట్లను పెంచుకోవడం వల్ల చీడను రాకుండా, ఒక వేళ పచ్చినా సులభంగా చెట్లకు పట్టిన చీడను తొలగించుకునేందుకు వీలుగా ఉంటుంది. పైగా రసాయనాల వాడకం ఉండదు కాబట్టి కాలుష్యం ఏర్పడదు. ఇదెంతో క్షేమకరమైన విధానం కూడా. ఎందుకంటే , ఇలా ఉత్పత్తి అయ్యే కూరగాయలు మన ఆరోగ్యానికి భంగం కలిగించే ఎరువుల అవశేషాలు ఈ కాయగూరల్లో ఉండదు. పెరటి తోటల పెంపకానికి సెప్టెంబర్, అక్టోబర్ అనుకూలమైన నెలలు కానీ నీరు సమృద్ధిగా ఉంటే ఎప్పుడైనా పెంచవచ్చు. వంటింటి తోట ఎక్కడ పెంచాలనే దానికి స్థలం ఎంపిక విషయంలో మనకు పరిమితమైన అవకాశం ఉంది. ఇంటి పెరటి స్థలమే అందరికీ చివరగా అందుబాటులో ఉండే స్థలంగా చెప్పాలి. ఎందుకంటే, ఇంటిలోని వారంతా తమ ఖాళీ సమయాల్లో కూరగాయలపై తగినంత దృష్టి పెట్టడానికి వీలవుతుంది. ఈ కిచెన్ గార్డెన్ ఎంత పరిమాణంలో ఉండాలి అనేదాని ఎలాంటి నియమాలు లేవు. ఐతే, మనం ఎంత స్థలం కేటాయించిన, ఎంత మందికి సరిపడా కూరలు ఉత్పత్తి చేసుకోవాలి. అనేదానిపై వాటి సైజు నిర్ణయించుకోవాలి. దీనికెలాటి నిర్దిత ఆకార నియమాలు కూడా లేవు. ఐతే, చదరంగా ఉండే దానికన్నా దీర్ఘచతురస్రాకారంగా ఉంటేనే మంచిది. పంట కోతల ఆధారంగా ఒక మూడు సెంట్ల భూమిలో కిచెన్ గార్డెన్ను ఆరంభిస్తే, కనీసం 4 నుండి 5 మంది ఉన్న కుటుంబానికి సరిపడా కూరలు పండించవచ్చు. అలాగే బంతి, చామంతి, కనకాంబరం, గులాబీ క్రోటన్ పెంచితే ఇంటి వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది.

డా. ముచ్చుకోట. సురేష్ బాబు, 9989988912

"చొల్లంగి అమావాస్య"

పుష్య కృష్ణ అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు దక్షి ణంగా యానాం రోడ్డుమీద మూడు మైళ్ళ దూరాన 'చొల్లంగి' అనే గ్రామం ఉంది. గోదావరి ఏడు పాయలలో ఒకటైన 'తుల్యభాగ' ఇక్కడ సముద్రంలో కలుస్తుంది. గోదావరి నదీ స్నానం అత్యంత పవిత్రమైనదని చెప్తారు. "ఆద్యాతు గౌతమీ గంగా పశ్చాద్భా గిరథీ స్మృతా తయోరేక తరా సేవ్యా గౌతమీ తత్ర పావనీ" గోదావరి గంగా జలాన్ని కూడా పవిత్రం చేయగలదు. అందువలననే కాశికి పోయిన వారు గంగా జలము తెచ్చి గోదావరిలో కలిపే ఆచారము అనాదిగా ఆచరిస్తున్న సాంప్రదాయమై ఉంది. జీవనదియైన గోదావరి పాయల్లో ఒకటి సాగరాన్ని సంగమించే చోటు కావడం వల్ల చొల్లంగి సమీపాన స్నానం చేస్తే, నదిలో సముద్రం లోనూ ఏకకాలంలో స్నానం చేసిన విశేష ఫలం పొందుతారు. ఈ దినాన జీవనది గోదావరి, సముద్రంలో కలిసే చోటు వద్ద స్నాన మాచరించి, పితృ తర్పణం గావిస్తే వారి పితరులు 21తరాల వారు నరక లోక యాతనల నుండి విముక్తులు కాగలరని, తత్ఫలితంగా స్వర్గలోక స్వర్ణ లోక ప్రాప్తి సిద్ధించగలని పురాణ కథనాలు. గౌతముడు కొని తెచ్చిన గోదావరి జలాలను ఏడుగురు ఋషులు ఏడు పాయలుగా తీసుకొని పోయి ఏడు స్థలాలలో సంగిమించే విధంగా చేశారు. గౌతముడు స్వయంగా కొనిపోయిన శాఖ "గౌతమి" నామాంకితయై గోదావరి యగ్రము వద్ద మాసాని తిప్పచోట సముద్రంలో కలుస్తున్నది. తుల్యుడు, అత్రేయుడు, భర ద్వాజుడు, కౌశికుడు, జమదగ్నివసిష్ఠుడు అరుగురుఋషులు కొనిపోయిన శాఖలు వారివారి పేర్లతో పరమగుతున్నాయి. తుల్యుడు కొనిపోయిన శాఖ చొల్లంగి చెంత, ఆత్రేయ శాఖ కోరంగి సమీపాన, భరద్వాజ భైరవ పాలెం/తీర్థాల మొండి వద్ద, కౌశిక నత్తల నడక సమీపాన, జమదగ్ని కుండలేశ్వరం వద్ద, వశిష్ఠ అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తున్నాయి. "రేవా తీరే తపఃకుర్యాత్ మరణం జాహ్నవి తటే దానం దద్యాత్ కురుక్షేత్రే గౌతమీ మ్యాం త్రితయం పరం". రేవా నది తీరాన తపస్సు చేస్తే ముక్తి. గంగా తీరాన మరణం ముక్తి. కురుక్షేత్రంలో దానం ముక్తి. గోదావరిలో స్నానం చేస్తే ఈ మూడు పుణ్యాలు లభిస్తాయి. గోదావరి నదీమ తల్లి వల్ల మూడు వరాలు ప్రాప్తి స్తాయి కనుక ఏడు స్థలాలకు వెళ్ళి - స్నానాలు ఆచరించి రావడాన్ని "సప్త గోదావరుల సాగర సంగమ యాత్ర" లేదా "సప్త సాగర యాత్ర" అంటారు. సంతానం, తదితర కోరికలు ఈడేరడానికి సప్తసాగర యాత్ర చేయడం సంప్రదాయ సిద్ధంగా వస్తున్నది. సప్తసాగర యాత్ర పుష్య బహుళ అమావాస్యనాడు చొల్లంగి స్నానంతో ప్రారంభం అవుతుంది. ఏడు తావులు చూసుకుని, ప్రాయకంగా మాఘ శుక్ల ఏకాదశి నాటికి వశిష్ఠ సాగర సంగమ స్థానమైన "అంతర్వేది" చేరతారు. ఆదినం అక్కడ గొప్ప తీర్థం. ఆ ఏకాదశిని ఆ ప్రాంతంలో "అంతర్వేది ఏకాదశి" అని పిలవడం పరిపాటి. ఇలా సప్త సాగర యాత్రకు ఆది, తుది దినాలు పర్వదినాలుగా పరిగణింప బడతాయి. చొల్లంగి అమావాస్య అనే పేరు రావడానికి మహ త్తుగల చొల్లంగికి ప్రసిద్ధి, తుల్యభాగ వల్ల కలుగు తున్నది. "మహోదయ నామాలభ్య యోగ పుణ్య కాల: అమావాస్యా సోమ వాసర ప్రతమత: పద్మ యోగ పుణ్యకాల"మని పేర్కొనబడింది.

- రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయ ప్రయోజనాలు పేద బడుగు బలహీన వర్గాల పాలిట శాపం

తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే డబుల్ బెడ్ రూం లకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెడ్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.వెంటనే కేంద్ర మంత్రి గా ఉన్న బండి సంజయ్ స్పందిస్తూ పేదలకు ఇచ్చే ఇళ్ళకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెడ్తామని అంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయమని ఖరాఖండిగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి పేరు అంటే వాళ్ళ పేరు పెట్టొద్దని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న రేషన్ కార్డులలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలు మాత్రమే ముద్రిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో తప్పకుండా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాలకు రేషన్ కార్డులను పంపిణీ చేయకపోతే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తామే స్వయంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని చెప్పారు. సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు ఉచిత పథకాలు లేని పోని ఆశలు,ప్ర లాభాలకు గురిచేసి మోసం చేసి ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిందని అధికారం లోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శిస్తున్నారు.రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిందని ఆచరణలో మాత్రం అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులకు రావాల్సిన ఐదు డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పి.ఆర్సీ గడువు ముగిసి సంవత్సరానికి పైగా అయినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పి.ఆర్సీ ఇవ్వడం లేదని, పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కమ్యూటేషన్, గ్రాట్యుటీ,జీ.పి.ఎఫ్ మొదలైనవి ఏమి రావడం లేదని విమర్శిస్తున్నారు. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఏ కార్యక్రమమైన రాజకీయ ప్రయోజనాల కోసమే తపిస్తున్నట్లు కన్పిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమమైనా ప్రధాన మంత్రి పోటో లేదని బిజెపి నాయకులు గొడవ పడటం,బి.జె.పి.నాయకులు చేసిన కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పోటో లేదని కాంగ్రెస్ నాయకులు గొడవ చేయడం జరుగుతుంది.కాంగ్రెస్ నాయకు రాలు ప్రియాంక గాంధీ గురించి బి.జె.పి.పార్లమెంట్ సభ్యుడు చేసిన కామెంట్స్ (వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం)వలన కాంగ్రెస్ నాయకులు బి.జె.పి. కార్యా లయం మీదకు లాఠీలు, జెండా కర్రలతో దాడులు చేయడం, దానికి ప్రతికార చర్యగా బి.జె.పి.నాయకులు కాంగ్రెస్ కార్యాలయం మీదకు దాడికి ప్రయత్నించారు.పోలీసులు అడ్డుకోవడంతో రాళ్ళను, ఇటుకలను ఇసురు కుంటూ పెద్ద గొడవ చేసారు.ఆ దృశ్యాలన్ని ఎలక్ట్రానిక్ మీడియా లో సోషల్ నెట్వర్కింగ్ వెబ్సైట్‌లలో, వాట్సాప్ ట్విట్టర్ గ్రూపుల్లో వైరల్‌గా మారింది. ఈ విధంగా అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనప్పుడు మరో విధంగా మాట్లాడుతు ప్రజలను గందరగోళ పరుస్తున్నారు. రైతులను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రతిపక్ష పార్టీల నాయకులు రెచ్చగొట్టి ప్రజా ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా రాజకీయ పలుకుబడి సంపాదించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాలకు దక్కకుండా చేసే మీ రాజకీయాలను ఆపాలని కోరారు. రణరంగం చేస్తాం,అగ్ని గుండంగా మారుస్తాం, ఐదు నిమిషాలు సమయం మిస్తే ఒక వర్గమే లేకుండా అంతం చేస్తాం అగ్ని రాజేస్తాం తడాఖా చూపిస్తాం,మా ప్రాంతంలో అడుగు పెడ్తే కాళ్ళ ఇరగగొడ్తాం, లొట్ట పీసు కేసులు, లొట్ట పీసు ముఖ్యమంత్రి, ప్రజలను రెచ్చగొట్టి మా సత్తా చూపిస్తాం లాంటి రెచ్చగొట్టే మాటలతో తమ అనుచరులను ఇంకా రెచ్చగొడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఇలా మాట్లాడటం మంచి పద్ధతి కాదు.

- డాక్టర్. ఎస్. విజయ భాస్కర్, 9290826988

మజ్లిస్ పార్టీ.. 'పవర్' స్టాటజీ!

వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు, ముధోల్, నిర్మల్, ఆదిలాబాద్, తాండూర్ లాంటి మున్సిపాలిటీల్లో ఎంఐఎంకు మంచి పట్టు ఉన్నది. ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్న కాగజ్ నగర్, ఆర్మూర్, మెట్ పల్లి, కామారెడ్డి, జగిత్యాల, బోధన్, సంగారెడ్డి, వికారాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల మున్సిపాలిటీల్లో ఎంఐఎం సభ్యులు చెప్పుకోదగ్గ స్థానాల్లోనే గెలుస్తూ ఉంటారు. జీహెచ్ఎంసీలో మేయర్ పదవి కావాలంటే ఎంఐఎం సపోర్ట్ తప్పనిసరి అనే మరో చర్చ సైతం ఉన్నది. ఈ నేపథ్యం లోనే అధికారంలో ఉన్న పార్టీలు మజ్లిస్ తో దోస్తీ చేయడానికి ముందుకొస్తున్నట్లు తెలుస్తున్నది.

ఒకరికి చైర్మన్.. మరొకరికి డిప్యూటీ.. జీహెచ్ఎంసీతోపాటు చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో చెప్పుకోదగ్గ స్థానాల్లోనే ఎంఐఎం కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలిపించుకుంటుంది. అయితే పరిస్థితులను బట్టి అధికార పార్టీకి మేయర్/చైర్మన్ స్థానాన్ని వదిలిపెట్టి డిప్యూటీ మేయర్/వైస్ చైర్మన్ స్థానాన్ని తీసుకుంటూ ఉంటుంది. పరిస్థితులు అనుకూలిస్తే మేయర్/చైర్మన్ స్థానాన్ని సైతం డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎంఐఎం ఇలాగే వ్యవహరిస్తున్నది. పదేళ్ల క్రితం బలాన్ని బట్టి ఆదిలాబాద్ లో వైస్ చైర్మన్ స్థానంతో ఎంఐఎం సరిపెట్టుకున్నది. తాండూరులోనూ అలాగే చేసింది. భైంసాలో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకున్నది. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగైదు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశాలున్న నేపథ్యంలో కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ కుదిరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

జీహెచ్ఎంసీపై స్పెషల్ ఫోకస్.. గ్రేటర్ పరిధిలో ఏడు ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న మజ్లిస్.. ప్రతిసారి జీహెచ్ఎంసీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెడుతుంది. గతంలో అక్కడ అనేకసార్లు మేయర్ స్థానాన్ని సైతం కైవసం చేసుకున్నది. ముస్లిం పార్టీ అన్న ముద్రను చెరపేయడానికి ప్రయత్నించి, ముస్లిమేతరులకు సైతం మేయర్ పీఠాన్ని కట్టబెట్టింది. ఒకసారి దళితుడికి హైదరాబాద్ మేయర్ పీఠంలో కూర్చోబెట్టింది. కె.ప్రకాశరావు, ఎ.సత్యనారాయణ, ఆలంపల్లి పోచయ్యలు ఎంఐఎం నుంచి హైదరాబాద్ మేయర్లుగా పనిచేశారు. అంతేకాకుండా అధికార పార్టీలతో అంటకాగి అనేక సార్లు డిప్యూటీ మేయర్ పోస్టును సైతం తీసుకున్నది. పాత బస్తీలో ఆ పార్టీకి ఉన్న బలాన్ని చూసి అధికారంలో ఉన్న పార్టీలు సైతం ఎంఐఎంతో దోస్తీకే మొగ్గుచూపుతాయి. అయితే కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ ఎప్పుడు కుదురుతుంది ఎప్పటి వరకు నిలుస్తుంది అనే దానికి రాబోయే మున్సిపల్ ఎన్నికల

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

గతించని గతం

'ఆష్విట్జ్ మారణ హోమం తరువాత కవిత్వం రాయడం అనాగరికం' అన్నాడు జర్మన్ తత్వవేత్త థియోడర్ అడోర్నో. ఆయన భావమేమిటి? ప్రసన్న చిత్తంతో మననశీలుడైన కవి ఆష్విట్జ్ మృత్యుకూపయాంత్రీకృత, ఆత్మరహిత, పారిశ్రామిక పాశవికతను వ్యక్తం చేసేందుకు సరైన శబ్దాలను కనుగొనలేడు. కవిత్వం అనేది ఆనందప్రదమైన, రమణీయమైన మానసోల్లాస సృష్టి. నరమేధం బీభత్సాన్ని వ్యక్తీకరించేందుకు అది అననుగుణమైనది.

గత శతాబ్ది ప్రథమార్ధంలో జర్మనీని పాలించిన జాత్యహంకారులైన నాజీలు యూదు మతస్థులను సంపూర్ణంగా తుదముట్టించేందుకు చేసిన మహా అమానుషంలో భాగమే ఆష్విట్జ్ నిర్బంధ శిబిరం. ఐరోపాలో తాము ఆక్రమించిన అన్ని దేశాల నుంచి యూదులను ఆక్రమిత పోలెండ్‌లో ఏర్పాటు చేసిన ఆ నిర్బంధ శిబిరానికి తరలించి గ్యాస్ చాంబర్లలోకి పంపి హతమార్చారు. పదకొండు లక్షల మందికి పైగా యూదులను ఆ ఒక్క నిర్బంధ శిబిరంలోనే మట్టుపెట్టారు. ఆ మారణ హోమం మానవాళి చరిత్రలోనే మహాకిరాతకమైనది. 1945 జనవరి 27న సోవియట్ యూనియన్ ఎర్రసైన్యం ఆష్విట్జ్‌ను నాజీల నుంచి విముక్తం చేసింది. ఐక్యరాజ్యసమితి నిర్ణయం ప్రకారం ప్రతి జనవరి 27ను అంతర్జాతీయ హోలోకాస్ట్ స్మారక దినంగా పాటిస్తున్నారు.

ఆష్విట్జ్ పాపం నాజీ జర్మన్లదే అయినా ఆ ముష్కరుల దుర్మార్గాలు తమ దృష్టికి వచ్చినప్పటికీ అమెరికా, బ్రిటన్ తదితర దేశాలు ఉపేక్షించాయి. 1945లో ఇంకెప్పుడూ అటువంటి రాక్షసత్వాన్ని చోటు చేసుకోనివ్వకూడదని సంకల్పం చెప్పుకున్నాయి. ఆ సంకల్పానికి కట్టుబడి ఉన్నాయా? 1975–79 మధ్య కంబోడియాలో ఖ్మేర్ రూజ్ కమ్యూనిస్టులు తమ ఆదర్శ రాజ్య స్థాపనకు 20 లక్షల మందికి పైగా ప్రజలను హతమార్చారు. ర్వాండాలో టుట్సీ, హూటు తెగల మధ్య అంతర్యుద్ధంలో పదిలక్షల మంది బలైపోయారు. 1995లో బోస్నియాలో వేలాది ముస్లింలు ఊచకోతకు గురయ్యారు. సూడాన్‌లో ఈ శతాబ్ది తొలి సంవత్సరాలలో ప్రజ్వరిల్లిన హింసాకాండలో రెండు లక్షల మందికి పైగా చనిపోయారు. ఈ మారణ కాండల వెనుక అగ్ర రాజ్యాల స్వార్థ ప్రయోజనాలు, గర్హనీయమైన నిర్లక్ష్యం ఉన్నాయని మరి చెప్పనవసరం లేదు. ఇప్పుడు గాజాలో జరుగుతోన్న మారణకాండే అందుకు మరో తిరుగులేని దృష్టాంతం. గాజాలో జరుగుతున్నది గ్యాస్ ఛాంబర్లు లేకుండా ఆష్విట్జ్ పునరావృతమే నని మౌంగ్ జార్నీ అనే మానవ హక్కుల ఉద్యమకారుడు తెగేసి చెప్పారు. అమెరికాతో పాటు జర్మనీతో సహా అనేక యూరోపియన్ దేశాలలో కరడు గట్టిన మితవాదులు, మితవాద రాజకీయ పక్షాలు అంతకంతకూ ప్రాబల్యం పొందడాన్ని గమనిస్తే ఆ భయంకర గతం గురించిన భయాలు ఇంకా గతించలేదని, గతించబోవని చెప్పక తప్పదు. ఆష్విట్జ్‌లో సంభవించిందేమిటో నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటేనే ఆ ఘోర చరిత్రకు చరమగీతం పాడడం సాధ్యమవుతుంది.

ఆష్విట్జ్ జర్మన్ల నేర కృత్యం కాదని జర్మన్ యూదు అయిన అడోర్నో గట్టిగా విశ్వసించాడు. పారిశ్రామిక నాగరికతలోని అమానవత్వమే ఆ మారణహోమానికి దారితీసిందని ఆయన భావించారు. నాజీల దుర్మార్గాలు బహిర్గతమైన తరువాత ఆ దుష్కృత్యాలకు తాము నైతికంగా బాధ్యులమని సామాన్య జర్మన్లు చిత్తశుద్ధితో భావించారు. తమ తాతల ఉదాసీనత మూలంగా జరిగిన ఘోరాలకు నేటి జర్మన్లు మనస్ఫూర్తిగా నైతిక బాధ్యత వహిస్తున్నారు. అపరాధ భావన అనేది వారి మనసుల్లోంచి తొలగిపోలేదు, పోదు కూడా. ఇంకా చెప్పాలంటే గోథే భాష, బీథోవెన్ సంగీతం, కాంట్ తాత్త్వికత వలే ఆష్విట్జ్ కూడా జర్మన్లతో ముడివడిపోయింది. ఆ మారణహోమం కఠోర వాస్తవాన్ని అంగీకరించడం ద్వారానే వారు మానవతకు, తమ అస్తిత్వానికి కొత్త బాటలు నిర్మిస్తున్నారు.

ఒక కొత్త ప్రపంచ అవ్యవస్థ సమస్త దేశాలను కలవరపరుస్తున్న ప్రస్తుత సందర్భంలో మన భారత గణతంత్ర రాజ్యం ఆ పరిస్థితులను మార్చివేయగలుగుతుందా? మన రిపబ్లిక్ ఆవిర్భావంలోనే కుల మతాలు, జెండర్ ఇతర అంతరాలకు అతీతంగా వయోజనులు అందరికీ ఓటు హక్కు కల్పించడమనేది ప్రజాస్వామిక చింతన, ఆచరణలో ఒక గొప్ప విప్లవాత్మక ముందంజ. ప్రాచీన గ్రీసులో థేలీజ్ అనే తత్వవేత్త దృగ్గోచర ప్రపంచ మంతటికీ ఒక మూల పదార్థం ఉందని వివేచించి, వైజ్ఞానిక ఆలోచనా సరళికి నాందీ వాచకం పలకడం ద్వారా పాశ్చాత్య మేధో ప్రస్థానంలో సాధించిన మౌలిక పురోగతితో మన గణతంత్ర రాజ్య వ్యవస్థాపకుల ప్రజాస్వామిక భావ సాహసాన్ని పోల్చవచ్చు. అయితే మహోన్నత సంస్కృతీ నిర్మాతలయిన జర్మన్లు అస్తిత్వ అందోళనలతో అనుద్దేశపూర్వకంగా, నాజీ అనాగరికులకు అధికారమిచ్చి తమకు తామే హాని చేసుకున్నట్టుగా మనమూ మన పురా సామాజిక సంప్రదాయాల ప్రభావంతో మానవతా విరుద్ధమైన పోకడలు పోతున్నాం. జర్మన్ల అపరాధ భావనవలే ఈ వాస్తవాన్ని గుర్తించే నైతిక జాగృతి మనకు ఇప్పుడు అవసరం. తప్పు చేస్తున్నామనే భావనే కాకుండా ఆ దుశ్చర్యకు బాధితులవుతున్న వారి కలతలు, కష్టాలు తీర్చే కొత్త ప్రగతిశీల ఆలోచన కూడా ఆ నైతిక జాగృతిలో భాగంగా ఉండాలి. తద్వారా మాత్రమే మనం గతించని గతం నుంచి బయటపడి, ఒక కొత్త ప్రజాస్వామిక ప్రపంచానికి వేగుచుక్క కాగలుగుతాము.

కాలచక్రంలో ఢిల్లీ రాజకీయాలు

■ ఎ. కృష్ణారావు

ఇండియాగేట్

కాలం ఎంత వేగంగా మారుతోంది! గత అయిదేళ్లతో పోలిస్తే ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో తీవ్ర మార్పులు వచ్చినట్లు కనపడుతోంది. 2014, 2019 సార్వత్రక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ లోక్‌సభలో అత్యధిక స్థానాలు సాధించింది. అయినప్పటికీ దేశంలో ప్రత్యామ్నాయ శక్తులు బలంగా ఉండేవి. విచిత్రమేమంటే 2024 సార్వత్రక ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 సీట్లు సాధించి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చినా, ప్రత్యామ్నాయ శక్తులు రోజురోజుకూ బలహీనపడుతున్నాయి. అయిదేళ్ల క్రితం 2020 జనవరిలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పౌరసత్వ చట్టంపై భారతీయ జనతా పార్టీని అత్యంత పదునైన భాషలో విమర్శించారు. భారత రాజ్యాంగ పీఠికలో ఏమి రాశారో చదివి మరీ వినిపించారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కూడా అంత బలంగా మాట్లాడేది కాదు. బీఆర్ఎస్ మాత్రమే కాదు, దేశంలో ప్రాంతీయ పార్టీలు ఎంతో కొంత బలంగా ఉన్నకాలమది. బీజేపీని ప్రాంతీయ పార్టీలే అడ్డుకుంటాయని, బీజేపీని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని విమర్శలు తలెత్తుతున్న రోజులవి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, జార్ఖండ్, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా కనిపించేవి.

ఈ అయిదేళ్లలో పరిస్థితులు ఎంతో మారిపోయాయి. ఒడిషాలో 24 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్‌ను గద్దె దించి బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ఎవరైనా ఊహించారా? మహారాష్ట్రలో ఒకప్పుడు శివసేనతో పొత్తు కోసం అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ ఆడ్వాణీ ఎంతగానో ప్రయత్నించి బాల్‌ఠాకరేను తమ వైపునకు తిప్పుకున్నారు. అదే శివసేన మోదీకి ఎదురు తిరిగి కాంగ్రెస్, ఎన్‌సీపీతో కలిసి 2019లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అప్పుడు బీజేపీకి మహారాష్ట్రలోని 280 సీట్లలో కేవలం 105 సీట్లే దక్కాయి. అయినప్పటికీ శివసేన, ఎన్‌సీపీలను బీజేపీ చీల్చి ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి, శివసేన చీలికవర్గం నేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు దోహదం చేసింది. గత ఏడాది ఎన్నికల్లో బీజేపీ స్వయంగా అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, చీలిపోయిన ఎన్‌సీపీ, శివసేన పార్టీలు బీజేపీ పంచన చేరతాయని ఎవరు ఊహించారు? హరియాణాలో 2019లో ప్రాంతీయ పార్టీతో చేతులు కలిపి అధికారం ఏర్పాటు చేయాల్సి వచ్చిన బీజేపీ గత ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేయలేక పోయారు. పంజాబ్‌లో 2019 వరకు అకాలీదళ్ లేకుండా బీజేపీ ఒకనాడు పోటీ చేసే పరిస్థితులు ఉండేవి కావు. వాజపేయి, ఆడ్వాణీ ప్రయత్నాల వల్లే అకాలీదళ్ బీజేపీకి స్నేహహస్తం చాచింది. కాని ఇప్పుడు అకాలీదళ్ అంతరించిపోయే పార్టీల జాబితాలో కలిసిపోయే ప్రమాదంలో పడింది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి, లోక్‌సభలో ఒక్క సీటు కూడా సాధించలేని దుస్థితిలో పడుతుందని, తన పార్టీని జాతీయ పార్టీగా మార్చాలని కలలు కన్న కేసీఆర్ ఫాం హౌజ్‌కు పరిమితమవుతారని, ఆయన పిల్లలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటారని ఆ పార్టీ నేతలు కలలో కూడా ఊహించి ఉండరు. ఒకప్పుడు 22 మంది ఎంపీలను, 151 ఎమ్మెల్యేలను గెలిపించుకున్న వైసీపీ ఆంధ్రప్రదేశ్‌లో స్వయంకృతాపరాధాల వల్ల చిత్తుగా ఓడిపోయి మనుగడ కోసం పోరాడవలసి వస్తుందని, జగన్ కుడిభుజంగా గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి కూడా రాజకీయ సన్యాసం చేస్తారని ఆ పార్టీ నేతల్లో ఎవరు ఊహించారు?

ఈ నేపథ్యంలో ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తర్వాత బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్న నేత అరవింద్ కేజ్రీవాల్. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిన నేత కేజ్రీవాల్. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగు లేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. నాడు ఢిల్లీలో గెలుపుకోసం అమిత్ షా నిద్రాహారాలు మాని రాత్రింబగళ్లు పనిచేశారు. జామియా, జేఎన్‌యూలలో బీభత్స వాతావరణం నెలకొంది. షాహిన్ బాగ్‌లో నెలల తరబడి నిరసన ప్రదర్శనలు జరిగాయి. పౌరసత్వ చట్టం, 370 అధికరణ రద్దు, త్రిపుల్ తలాఖ్, రామమందిర నిర్మాణంపై తీవ్ర ప్రచారం జరిగింది. అయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తిరస్కరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ వైపే మొగ్గు చూపారు.

కాని 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృతమవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదినే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు ఆస్కారం లేదు. దేశంలో వివిధ ప్రాంతీయ పార్టీలను దెబ్బతీసేందుకు అనుసరించిన వైఖరినే బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రదర్శించినప్పటికీ, ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తనంతట తాను తన ప్రతిష్ఠ దిగజారిపోయే పనులు చేసిందనడంలో అతిశయోక్తి లేదు. టీఆర్ఎస్ మాదిరే ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రజా పోరాటం నుంచి పుట్టిన పార్టీ. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం జరిగిన ఉద్యమమే ఈ పార్టీ ఏర్పడేందుకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనం. యువతీయువకులు 'నేను ఆమ్ ఆద్మీని' అని రాసి టోపీలు ధరించి గల్లీ గల్లీలో పాటలు పాడుతూ, సామాజిక సమస్యలపై నృత్యరూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతికి బద్ధ వ్యతిరేకమని ఆ పార్టీ గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజ్రీవాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజ్రీవాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్, కోదండరామ్ వంటి వారు కూడా ఉన్నారు.

2020లో ఒక రోజు కేజ్రీవాల్‌ను కలిసి ఆయన పట్ల ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఆసక్తి గురించి చర్చించాను. కాని ఆయన దృష్టి ఇతర అంశాలపై ఉన్నట్లు అర్థమైంది. ఆ తర్వాత కొంతకాలానికి బీఆర్ఎస్ నేతలతో ఆయన భవబంధాలు ఏర్పర్చుకోవడం, ఢిల్లీ మద్యం కుంభకోణం వెలుగులోకి రావడం జరిగింది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతి ఆయననే చుట్టుముట్టడం విషాదకరం. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడింది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేదికలు వెల్లడించాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చా లేని ఆమ్ ఆద్మీ పార్టీ ఎవరి నుంచి అవినీతిపై పాఠాలు నేర్చుకుంది? ఉద్యమాల నుంచి, అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టి హరించుకుపోయే పరిస్థితి ఏర్పడితే ప్రజలకు ఏ రాజకీయ పార్టీ పట్ల నమ్మకం ఏర్పడుతుంది? కేవలం ఉచితాలే ఈ పార్టీలను కాపాడతాయా?

ఏమైనా దేశంలో ఒంటరిగా ప్రాంతీయ పార్టీలు పోరాడే పరిస్థితి మాత్రం కనపడడం లేదు. ఇందుకు గత ఏడాది జరిగిన సార్వత్రక ఎన్నికల ఫలితాలే నిదర్శనం. అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు కుదరకపోయినా జాతీయ స్థాయిలో ఏదో ఒక కూటమిలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో 293 మంది సభ్యులు ఉండగా, ఇండియా కూటమిలో 238 మంది సభ్యులు ఉన్నారు. ఏ కూటమికీ చెందనివారు కేవలం 11 మంది మాత్రమే ఉన్నారు. దేశ రాజధానిలో జరిగే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించడాన్ని బీజేపీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటే కాంగ్రెస్ ప్రేక్షక పాత్ర వహించే స్థితిలో ఉంది. ఢిల్లీలో ఒకప్పుడు ఏకచత్రాధిపత్యం వహించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వల్ల అస్తిత్వం కోల్పోయింది. ఇప్పుడు బీజేపీ చేతిలో ఆప్ ఓడిపోతే తమకు మళ్లీ కోలుకునే అవకాశం దక్కుతుందని కాంగ్రెస్ భావిస్తున్నట్లు కనపడుతోంది. ఎందుకంటే ఒకప్పటి కాంగ్రెస్ ఓట్లనే ఆప్ కబళించిందని ఆ పార్టీకి తెలుసు. ఢిల్లీలో బీజేపీ గెలిస్తే పంజాబ్‌లో కూడా ఆప్ ప్రభుత్వానికి చాప కింద నీళ్లు ప్రవేశించే అవకాశాలున్నాయి. ఏమైనా వచ్చే సార్వత్రక ఎన్నికల నాటికి బీజేపీ కూటమికీ, కాంగ్రెస్ కూటమికి ముఖాముఖి హోరాహోరీ పోరు జరిగేందుకు క్రమంగా రంగం సిద్ధమవుతోంది.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

ఢిల్లీలో ఒకప్పుడు ఏకచత్రాధిపత్యం వహించిన కాంగ్రెస్ ఆమ్ ఆద్మీ పార్టీ వల్ల అస్తిత్వం కోల్పోయింది. ఇప్పుడు బీజేపీ చేతిలో ఆప్ ఓడిపోతే తమకు మళ్లీ కోలుకునే అవకాశం దక్కుతుందని ఆ పార్టీ భావిస్తున్నట్లు కనపడుతోంది. ఢిల్లీలో బీజేపీ గెలిస్తే పంజాబ్‌లోనూ ఆప్ ప్రభుత్వానికి సమస్యలు రావడం ఖాయం. ఏమైనా వచ్చే సార్వత్రక ఎన్నికల నాటికి బీజేపీ కూటమికీ, కాంగ్రెస్ కూటమికి ముఖాముఖి హోరాహోరీ పోరు జరిగేందుకు క్రమంగా రంగం సిద్ధమవుతోంది.

వైద్య విద్యను ప్రైవేటీకరించవద్దు

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో 2023 జూన్ 19న ఇచ్చిన జీవోలు 107, 108 వల్ల ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో కన్వీనర్ కోటాలో విద్యార్థులకు కేటాయించవలసిన సీట్లలో సగభాగం... అంటే 50 శాతం సీట్లని సెల్ఫ్ ఫైనాన్స్ (35 శాతం), ఎన్నారై కేటగిరీలకు (15 శాతం) కేటాయించి, సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరీ సీట్లకు రూ.12 లక్షలు, ఎన్నారై కేటగిరీ సీట్లకు రూ.20 లక్షలు ఫీజులు పెట్టారు. ఈ రెండు కేటగిరీలలో దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులకు రిజర్వేషన్ పాలసీ వర్తించదు. కన్వీనర్ కోటాలో జనరల్ కేటగిరీకి సంవత్సరానికి ఫీజు 15 వేల రూపాయలు.

2023 సంవత్సరం తర్వాత కొత్తగా స్థాపించిన ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ జీవోలు 107, 108 అమలు చేసేలా ఉత్తర్వులు ఇచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం, విజయనగరం, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో సీట్ల అమ్మకానికి తెరలేపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కట్టిన ఈ ప్రభుత్వ కాలేజీలలో సీట్ల భర్తీకి సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్నారై కోటాను ప్రవేశపెట్టారు.

నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఈ అయిదు కాలేజీలలో ఒక్కోదానికి 150 సీట్ల చొప్పున మొత్తం 750 సీట్లకు అనుమతి వచ్చింది. వాటిలో 15 శాతం ఆలిండియా కోటాలో అంటే 113 సీట్లు పోగా, మిగిలిన 637 సీట్లను ఏపీలో కన్వీనర్ కోటా ఎ–కేటగిరీలో రిజర్వేషన్లను అనుసరించి ప్రతిభ ఉన్న వారితో భర్తీ చేయాల్సి ఉంది. కానీ జీవోలు 107, 108 వల్ల ప్రస్తుతం జనరల్ కేటగిరీలో కేవలం 50 శాతం అంటే 319 సీట్లు మాత్రమే మిగిల్చారు. 35 శాతం అంటే 223 సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో బి–కేటగిరీ సీట్లుగా మార్చారు. దానికి ఏడాదికి రూ.12 లక్షల చొప్పున ఫీజుగా ప్రకటించారు. మరో 15 శాతం సీట్లను అంటే 96 సీట్లు ఎన్నారై కోటాలో చేర్చారు. వీటికి ఏడాదికి రూ.20లక్షలు ఫీజుగా పేర్కొన్నారు. అంటే ఎంబీబీఎస్ కోర్సు కోసం బి–కేటగిరీ విద్యార్థి సుమారుగా రూ.60 లక్షలు, ఎన్నారై కోటాలో అయితే కోటి రూపాయలు చెల్లిస్తేనే ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు దక్కుతుంది.

ఈ జీవోల వల్ల మెరిట్ కేటగిరీ విద్యార్థులు, రిజర్వు కేటగిరీ విద్యార్థులు ఇద్దరూ నష్టపోతున్నారు. ఒక కాలేజీలోనే ఇలా సగానికి సగం సీట్లు తగ్గిపోతూ వుంటే 2023 సంవత్సరం తరువాత మన రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న, ఎన్ఎంసీ అనుమతులు పొందుతున్న కాలేజీలు మొత్తం కలుపుకుంటే కొన్ని వందల సీట్లని మెడికల్ విద్యార్థులు కోల్పోతున్నారు. 2023లో కొత్తగా ప్రారంభమైన అయిదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో మొత్తం సీట్లలో 85 శాతం ప్రతిభ ఉన్నవారికి దక్కాల్సి ఉండగా, కేవలం 42.5 శాతం... అంటే సగం సీట్లు మాత్రమే మెరిట్ కేటగిరీ విద్యార్థులకు దక్కుతున్నాయి. మిగిలిన సీట్లను ప్రభుత్వం అమ్మకానికి పెడుతోంది.

ప్రభుత్వ కళాశాలలలో వైద్య విద్య చదువుకోవాలని ఆశిస్తున్న ప్రతిభ కలిగిన పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం చేస్తున్న, జగన్ ప్రభుత్వ హయాంలోని జీవో 107, 108లను తమ కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజులలో రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు విద్యార్థులకు వాగ్దానం చేశాయి. ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

– అంధ్ర మాల్యాద్రి
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన ఈ–మెయిల్
editpage@andhrajyothy.com
వ్యాసాలు యూనికోడ్‌లో ఉండాలి, 800 పదాలకు మించకూడదు.

పురుషాహంకార ఆలోచనాధోరణి మారడం లేదు

భార్య మొహం చూసుకుంటూ ఏ భర్త అయినా ఉన్నాడంటే పిచ్చోడైన అంటారు, లేదా అనుమానస్తుడు అయినా కావాలి. ఒకరి మొహాలు ఒకరు గడుపుతూ ఉంటే కుటుంబంలో అవసరాలు ఎలా తీరాలి? డబ్బు ఒకటే కుటుంబాన్ని నడపదు. అందరికీ తిండి కోసం వండాలి, ఇంటిని తీర్చి దిద్దుకోవాలి, శుభ్రం చేసుకునే పనులుంటాయి. పిల్లల పనులు, పండుగలు, పబ్బాలు, సరదాలు, శుభకరమైనవి, అశుభమైనవి ఇలా ఒకటా రెండా ఎన్ని పనులుంటాయి. ఈ పనులన్నీ ఎవరు చేయాలి? ఆడవాళ్ళు మాత్రమే చేయాలని, ఈ కాలంలో కూడా ఐటీ సంస్థల అధినేతలు అనుకుంటున్నారు. ఇటీవల ఎల్ అండ్ టి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్ తన కింది ఉద్యోగస్తులను శనివారం మాత్రమే కాదు ఆదివారం కూడా పనిచేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నాను, ఆదివారం ఇంట్లో కూర్చొని ఏం చేస్తారు, ఎంత సమయం భార్యల మొహాలు చూసుకుంటూ కూర్చుంటారు అని అన్నాడు. అంటే దీని అర్థం ఏమిటి? ఇంట్లో పనులన్నీ ఆడవాళ్ళు చేయాలనే కదా!

ఉద్యోగం పురుషుల లక్షణం కాబట్టి, ఇంటికి కూడా రాకుండా వారానికి 90 గంటలు పని చేసి తన సంస్థకు లాభాలు తీసుకురావాలట. ఎల్ అండ్ టి లాంటి మన సంస్థలు విదేశీ బహుళజాతి కంపెనీల పెట్టుబడులతో నడిచేవే. కానీ విదేశాల్లోని ఆ కంపెనీల్లో స్త్రీలు, పురుషులు ఎక్కువగానే ఉద్యోగాలు చేస్తూ అలాగే ఇంటికి రాగానే కూడా పనిని పంచుకుంటారు. అక్కడి ఆర్థిక విధానం అనివార్యంగా స్త్రీలు, పురుషులు పనిచేసే విధంగా రూపొందించబడింది. కానీ దేశ సంస్థలకు విదేశీ పెట్టుబడులు కావాలి కానీ, స్త్రీ పురుషులు సమానంగా కుటుంబంలో కూడా పనిచేయాలనే భావజాలం కనీసంగా కూడా అబ్బడం లేదు. అంటే వీళ్లకు కేవలం లాభాలు మాత్రమే కావాలి. పురుషాహంకార మైండ్‌సెట్ మారడం లేదన్నమాట. 90 గంటలు పని చేయడానికి కార్మిక హక్కులు ఉంటాయని కూడా గుర్తు లేదు. ఇక 90 గంటల పని అమలు చేయడమంటే కేవలం పురుషులకు మాత్రమే సాధ్యమవుతుంది. అంటే పరోక్షంగా మహిళలను ఉద్యోగాల నుండి దూరం చేయడమే అవుతుంది.

ఇప్పటికే అనధికారికంగా ఐటీ కంపెనీలలో 8 గంటలకు మించి పనిచేయడం వల్ల మానసిక ఒత్తిడి ఉద్యోగులపై ఎక్కువగా ఉన్నది. ఆ మేరకు కుటుంబాలలో అశాంతి కూడా పెరుగుతున్నది. ఇక 90 గంటల పనివల్ల పని వత్తిడితో పాటు కుటుంబ హింస కూడా మరింత పెరుగుతుంది. అనివార్యంగా మహిళలపైనే ఆ హింస పెరుగుతుంది. ఉద్యోగులపై పని భారం లేకుండా ఇష్టంగా నాణ్యత కలిగిన ఎనిమిది గంటల పని, సంస్థలనే కాదు కుటుంబాలను కూడా సంతోషంగా ఉంచుతుంది. శని ఆదివారాలు ఇంట్లో కూడా పని భారం లేకుండా సమానంగా భార్యాభర్తలు చేసుకొని సరదాగా గడిపితే తిరిగి సోమవారం ఉత్సాహంగా ఉద్యోగం చేసుకుంటారు. ఇలా కుటుంబాలు ఆరోగ్యంగానే కాదు ఆనందంగా కూడా ఉంటాయి.

– అనిత, చైతన్య మహిళా సంఘం

తొక్కిసలాట మరణాలకు కారణాలు ఏమిటి?

ఈ మధ్య ఒక పత్రికలో 'దేవుడి అరెస్టు' అని ఒక మాట చదివి మొదటి క్షణంలో ఆశ్చర్యపోయాను. రెండో క్షణంలో, అంతాశ్చర్యం ఎందుకూ? అంతే మరి, అనుకున్నాను. తన గురించి, మానవులు అలా ఎందుకు అనుకుంటారో దేవుడికి తెలీదా? వైకుంఠంలో నించి కిందకి చూడడా? 'వైకుంఠం! వైకుంఠం!' అనుకుంటూ ఎన్నెన్ని దండుల దండుల మానవులు ఆ వైకుంఠం గుడికి వస్తున్నారో, ఇంకా ఇంకా రావాలనుకుంటున్నారో, దేవుడు చూడడా? అందరూ పచ్చి భక్తులు! పండు భక్తులు! ఆడా, మొగా! సుఖంగా ఇళ్ళల్లో ఉండకుండా వైకుంఠం కోసమే, అందులో ఉన్న దేవుడి దర్శనం కోసమే బయల్దేరి, దారిలో తోటి భక్త జనం వత్తిళ్ళతో కాళ్ళు కదలక, ఎలాగో భక్తి గీతాలతో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

అవకాశాల్లో సగం?

"ఆడాళ్ళు మీకు జోహార్లు .. ఓపిక,ఒద్దిక మీ పేర్లు-మీరు ఒకరి కంటే ఒకరు గొప్పోళ్ళు.." అన్నాడు ఆచార్య ఆత్రేయ.అది అక్షరాలా నిజం.'క్షమయా ధరిత్రి' అన్న ఆర్యోక్తికి మరోరూపం ఇచ్చారు ఆచార్యులవారు.ప్రతి రంగంలోనూ ఒకరిని మించి మరొకరు దూసుకెళ్తునే ఉన్నారు.ముళ్ళపూడి వెంకటరమణ ఇలాచమత్కరించారు." ఆడవాళ్లు – మగవాళ్లు ఇద్దరూ సమానమే,కాకపోతే మగవాళ్ళు కాస్త ఎక్కువ సమానం". ముళ్ళపూడివారి మాటలు కూడా నిజాన్ని ప్రతిబింబం చేవే. 'ఆకాశంలో సగం' అనే మాట వినడానికి అందంగానే ఉంటుంది కానీ,ఆచరణలో అన్నింటా ఆడవాళ్లకు సగభాగం దొరుకుతోందన్నది అర్ధసత్యం.ఇప్పటికీ ప్రపంచంలో స్త్రీ ఎక్కువ గౌరవాలు పొందుతున్నదిమన భరతభూమిలో అన్నది కాదనలేని నిజం.కొంత ఛాందసాలు, చాదస్తాలు రాజ్యమేలుతున్నా,మన వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థలు మనల్ని మిగిలినవారి కంటే భిన్నంగా నిలుపుతున్నాయి.బంధాలు,బాంధవ్యాల వీచికలు ఇంకా వీస్తూనే ఉన్నాయి.ప్రతి మార్చి 8వ తేదీ 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' జరుపుకోవడంతోనే సరిపోదు.ఈ వేడుకను ఒకొక్క దేశంలో ఒకొక్క రకంగా జరుపుకుంటున్నారు.ప్రపంచ దేశాల్లో ఈ ఉత్సవాలు ప్రారంభం కాకమునుపే అమ్మను అమ్మవారుగా నిత్యం కొలిచే ఆచారం మనకు వేళ్లూనుకొని వుంది.అదే సమయంలో కష్టాలు,కన్నీళ్లు,బానిసత్వం, అణగదొక్కే విధానం,ఆచారాల పేరిట అసమానతలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి.ఆధునిక సమాజంలోనూ ఆటవిక పోకళ్ళు వదలడం లేదు.'నిర్భయ' చట్టాల వంటివిఎన్ని వచ్చినా,ఆడపిల్లలు నిర్భయంగా తిరిగే రోజులు ఇంకా రాలేదు.అక్షరాస్యత పెరుగుతున్నా,అరాచకాలు ఆగడంలేదు.ఉద్యోగిత పెరుగుతున్నా సమానత ఇంకా సాధ్యమవ్వలేదు.ఓటు హక్కు వచ్చినా,చట్ట సభల్లో మహిళలు ఇంకా ఆమడ దూరంగానే ఉన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించినా,ఆచరణకు ఏళ్ళపూళ్ళు పట్టేలా వుంది.శాసనాలు చేసే అధికారం రావాలంటే ఇంకా చాన్నాళ్ళుఆగాల్సిందే.అప్పటిదాకా శాసించే శక్తి మగవాళ్ల దగ్గరే వుంటుంది.ప్రజాస్వామ్యం,రాజ్యాంగం అందించిన అవకాశాలతోమహిళామణులు రాష్ట్రపతి ,స్పీకర్ వంటి అత్యున్నత పదవులను అందుకున్నా,అది సరిపోదు.సమత, సమతుల్యత ఇంకా సాధించాల్సి వుంది.ఇంకొక వైపువరకట్నపు చావులు,అత్తారింటి వేదింపులు ఆగకుండా సాగుతూనే ఉన్నాయి.'స్త్రీలకు స్త్రీలే శత్రువులు' అన్నది ఇంకా వీడడం లేదు.లింగవివక్ష నుంచి పూర్తిగా బయటపడే తరుణం కోసం తరుణులంతా ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు.ఆర్ధిక స్వేచ్ఛ,సమానత్వం కోసం ఎదురుతెన్నులు కాస్తూనే ఉన్నారు.కార్మిక సంఘాలు ఏర్పడినా,చట్టాలు వచ్చినా మహిళా కార్మికులు,కర్షకుల వేతనాల చెల్లింపుల్లో అన్యాయం జరుగుతూనే ఉంది.1991లో భారతదేశం సరళీకరణ ఆర్ధిక విధానాల వల్ల ప్రైవేట్ రంగం ఎంతో బలపడింది.ఉద్యోగ అవకాశాలు మెరుగుపడ్డాయి కానీ,ఎంపిక ప్రక్రియలో అసమానత అలాగే ఉంది.సాఫ్ట్ వేర్ రంగం మాత్రంకాస్త నయం. అమ్మాయిల నుతరలించే (విమెన్ ట్రాఫికింగ్) విషవ్యాపారం,బాలికలపై అత్యాచారాలు యదేచ్ఛగా సాగుతూనే ఉన్నాయి.గ్రామీణ మహిళా సాధికారత ఎంతో పెరగాల్సి ఉంది. పేదరిక విముక్తి,ఆకలి నిర్మూలనకు ముగింపు వాక్యాలు పలకాల్సి ఉంది.'పని సంస్కృతి'(వర్క్ కల్చర్) మారుతున్న క్రమంలో ఎదురవుతున్న ఇబ్బందులకు తగినట్లుగా సౌకర్యాలు పెరగాలి.100 సంవత్సరాలపై నుంచీ 100 దేశాలకు పైగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' జరుపుకుంటున్నాయి.ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క నినాదాన్ని వినిపిస్తున్నారు.అవి నినాదాల దశ దాటి ఆచరణ దశకు చేరుకోవడం లేదు.కొంత అభివృద్ధి,ప్రగతి చోటుచేసుకున్నప్పటికీ సమగ్రత, సంపూర్ణత సాధించాల్సి ఉంది.'లింగ సమానత్వం సాధించడం' 2022 సంవత్సరంలో ఎజెండాగా పెట్టుకున్నారు.ఈ డిజిటల్‌యుగంలో, 'నవీనత్వం – సాంకేతికతలో లింగ వివక్షలేని సమానత్వం' 2023 ఎజెండాగాకల్పన చేసుకున్నారు.ఎజెండాలు ఎప్పుడూ బాగానే వుంటాయి.ఆచరణలో ఎక్కడ?అనే ప్రశ్నలు ఉదయించడం మానడంలేదు.మరోపక్క...స్త్రీలు అబల దశ నుంచి సబల దశకు చేరుకుంటూనే ఉన్నారు.అనేక రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారు.కొన్ని రంగాల్లో మించిపోతున్నారు.ఇది పూర్తిగా మహిళామణుల స్వయంకృషి,పట్టుదల, దీక్షాదక్షతలు మాత్రమే. అందివచ్చిన ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎదుగుతున్నారు.సవాళ్లు,దాడులు ఎదుర్కొని నిలుస్తున్నారు.కాకపోతే,సమానత్వంలో సమగ్ర సాధించాల్సి వుందన్నది చేదునిజం .

నకిలీ మందుల తయారీపై ఉక్కుపాదం



అధిక రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ ,ఊపిరి తిత్తుల సమస్య వంటి జబ్బులకు మార్కెట్‌లో దొరికే 50కి పైగా మందులలో నాణ్యత లేదని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) తన తాజా సర్వేలో వెల్లడించడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలో కొత్త మందులు, క్లినికల్ ట్రయల్స్ ఆమోదానికి బాధ్యత వహించే ప్రభుత్వ ఉన్నత సంస్థ సిడిఎస్‌సిఒ నాణ్యత లేని మందులు ఇప్పటికే మార్కెట్‌లో విరివిగా అమ్ముడవుతున్నాయని హెచ్చరించిందంటే పరిస్థితి ఏ విధంగా శృతి మించుతొందో ఇట్టే అర్ధమవుతుంది. నాణ్యతా ప్రమాణాలు మరియు వాటి కోసం నిర్దేశించిన ప్రమాణాలను ఉత్తీర్ణులు చేయడంలో విఫలమైన మందులను నాసిరకం మందులు అంటారు. ఇవి ఆరోగ్యం వృద్ధి చేయడం అటుంచి వాటిని వాడే వారిని మరిన్నీ అనారోగ్యాలకు గురి చేస్తుంది. ఒక్క భారత దేసమే కాక యావత్ ప్రపంచం నాసిరకం లేదా నకిలీ మందుల సమస్యను ఎదుర్కొంటోంది. ఈ నాసిరకం డ్రగ్స్ వల్ల ప్రాణాపాయ సమస్యలు, వినియోగదారుడు మరియు తయారీదారుల ఆర్థిక నష్టం మరియు ఆరోగ్య వ్యవస్థపై నమ్మకం కోల్పోవడం జరిగింది. ఈ మందులు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్న అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్యను పరిష్కరించడం మరియు విస్తృతంగా లభ్యత మరియు వినియోగాన్ని నియంత్రించడానికి చర్యలు తీసుకోవడం తక్షణ అవసరం అని పలు సంస్థలు హెచరిస్తున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వేసుకునే ఔషధాలు నకిలీవి అయితే.. వ్యాధి తగ్గక పోగా కొత్త ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయి. ఇటీవల డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు వరుసగా నకిలీ ఔషధాల తయారీ కంపెనీలపై దాడులు చేస్తూ, వాటిని సీజ్ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న నకిలీ మందులను అడ్డుకుంటున్నారు. అయినా ఈ నకిలీ మందుల సమస్య తగ్గదం లేదు సరి కదా కొన్ని రాష్ట్రాలలో అయితే చిన్న చిన్న పరిశ్రమల ద్వారా ఈ నకిలీ మందుల తయారీ మరియు పంపిణీ యద్ధేచ్ఛగా జరుగుతోంది.ఈ నేపథ్యంలో మందులు కొనే సమయంలో కచ్చితంగా జాగ్రత్తగా ఉండాలని, ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని డీసీఏ హెచ్చరిస్తున్నది. నకిలీ ఔషధాలను ఎలా గుర్తించాలి? ఔషధాలు కొనే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్న విషయాలను వివరిస్తూ తాజాగా సూచనలు జారీ చేసింది. అనుమతి లేని దుకాణాలు, అనుమతి లేని వెబ్‌సైట్ల నుంచి ఔషధాలు కొనుగోలు చేయొద్దని స్పష్టం చేసింది. ప్రతి మెడికల్ షాప్‌లో లైసెన్స్‌ను అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని, ఈ మేరకు లైసెన్స్‌ను బహిర్గతం చేస్తున్నారో లేదో పరిశీలించాలని సూచిస్తున్నది. అయితే నగరాల కంటే గ్రామాలలో ఈ నకిలీ మందుల పంపిణీ అప్రతిహతంగా సాగుతోంది. అక్కడ మందుల షాపుల వారికి అధిక కమీషన్ల ఆశ చూపించి వారి ద్వారా నకిలీ మందులను తెలియకుండానే రోగులకు అంటగడుతున్నారు. 2020 అసోచాం అధ్యయనం భారతదేశంలో నకిలీ మరియు నకిలీ డ్రగ్స్ భారతీయ దేశీయ ఔషధ మార్కెట్‌లోని మొత్తం ని14-17 బిలియన్ల (రూ. 14 ట్రిలియన్)లో నకిలీ మందులు ని4.25 బిలియన్లు (రూ. 352 కోట్లు) ఉన్నాయని వెల్లడించింది. 2022 నుండి, గాంబియా, ఉజ్బెకిస్తాన్ మరియు ఇండోనేషియాలో దగ్గు సిరప్‌లు తీసుకోవడం వల్ల పిల్లలతో సహా దాదాపు 200 మంది మరణించారు.తదనంతర పరిశోధనలు భారతదేశంలోని వివిధ ఔషధ తయారీదారులతో మరణాలను అనుసంధానించాయి. పరిశోధనలు వందలాది మరణాలను "కలుషితమైన సిరప్‌లతో" అనుసంధానించాయి. 2020 మార్చి 6న, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణలో సుద్ద పొడి మరియు స్టార్చ్‌తో కూడిన నకిలీ మందులను స్వాధీనం చేసుకుంది , దీని ముఖ విలువ సుమారుగా రూ. 33.3 లక్షలు.మెగ్ లైఫ్‌సైన్సెస్ అనే నాన్ కంపెనీ ద్వారా నకిలీ మందులను విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా వుండాల్సిన ఆచశ్యకత ఎంతైనా వుంది. మనం గతంలో తీసుకున్న ధరతో పోల్చినప్పుడు తక్కువగా ఉండటం, తెలిసినవారు తెచ్చుకున్న ధరలతో పోల్చినా తక్కువకు దొరికితే జాగ్రత్త పడాల్సిందే. కొన్ని సార్లు దుకాణాదారు చాలా ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చినా అనుమానించాలి. 300 రకాల అత్యవసర మందులకు కచ్చితంగా బార్ కోడ్, క్యూఆర్ కోడ్ ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. మందులపై లేదా వాటిని ప్యాక్ చేసిన డబ్బాలపై కోడ్ లేకపోతే అనుమానించాలి.వెంతనే డి సి ఎ కు లిఖితపూర్వక ఫిర్యాదు చేయాలి. నకిలీ మందులలో నకిలీ, కలుషితమైన లేదా తప్పుగా లేబుల్ చేయబడిన మందులు ఉంటాయి. లేబుల్స్‌పై స్పెల్లింగ్ లోపాలపై రోగులు శ్రద్ధ వహించాలి.కొనుగోలుదారులు బాట్లింగ్ మరియు స్ట్రిప్ యొక్క రూపానికి అప్రమత్తంగా ఉండాలి మరియు వదులుగా ఉండే మాత్రలు మరియు క్యాప్సూల్స్ కొనుగోలుకు దూరంగా ఉండాలిప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా వినియోగదారులతో సహా వాటాదారులందరూ నాణ్యత లేని మరియు నకిలీ మందుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వినియోగదారుల మధ్య విజిలెన్స్ మైండ్‌సెట్‌ను పెంపొందించడానికి సమర్థవంతమైన కమ్యూనికేషన్ విధానం మరియు ప్రచారాస్త్రాలను రూపొందించడంపై భారతదేశ ఫార్మా పరిశ్రమ దృష్టి సారించాలి. సంబంధిత ప్రభుత్వ సంస్థలు కూడా మీడియాను వ్యూహాత్మకంగా ఉపయోగించడం ద్వారా రోగుల భద్రత మరియు అవగాహనపై దృష్టి సారించే కార్యక్రమాలను చురుకుగా ప్రచారం చేయాలి. మందుల నాణ్యత పట్ల ఎటువంటి రాజీ పడినా ప్రజల ఆరోగ్యానికి సామూహికంగా ముప్పు వాటిల్లుతుంది. కనుక అన్ని ప్రమాణాలూ పాటించిన మందులు మాత్రమే మార్కెట్‌లోకి వచ్చేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ప్రమాణాలు తప్పినవి, నకిలీ మందులను చలామణీ చేసేవారిని కఠినంగా శిక్షించాలి.

సి.హెచ్.ప్రతాప్

చైతన్యంతోనే బిసిలకు రాజ్యాధికారం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సం"రాలౌతున్నప్పటికి జనాభాలో 50శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా పొందక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక 'ఆర్థిక రాజకీయ 'పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. కొంత మంది స్వార్థ పూరిత నాయకులు బి'సిలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం వల్ల బి'సిలు సామాజికంగా రాజకీయంగా 'విద్య 'ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోయారు. ప్రజాస్వామ్య లౌకిక భారత్ లో సమాన అవకాశాలు అందుకోలేక పోయారు.బి'సిలకు రాజ్యాధికారం' బి'సిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు' బీ'సీల వాటా బి' 'సీలకే బీ'సీ కులగణన అనే పదాలు వాటిపై చర్చలు సర్వ సాధారణ మైనాయి. జాతీయ రాజకీయ పార్టీలు మేధావులుమీడియా రచయితలు సామాజిక వేత్తలు బీ'సీ సంఘాల నాయకులు ప్రైవేటు 'ప్రభుత్వ రంగ సంస్థ ల్లో పనిచేసే వారు 78సం " రాలుగా చర్చిస్తూనే వున్నారు. వికసిత భారత్ అంటూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనదేశ ప్రతిపక్ష నాయకులు రాజీవ్ గాంధీ బీ'సీ డిక్లరేషన్ తో భవిష్యత్తు భారత దేశంలో' బీ'సీ సమాజం కీలక పాత్ర వహిస్తుందని పేర్కొనడం గమనార్హం.ఆశల పల్లకిలో బి' సీ లుప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బి' సి లకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకి లోకి తోచి అయో మయ విషవలయంలోకి నెట్టి వేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. బి'సి లు ఓటు బ్యాంకు బిసిల పట్ల ప్రభుత్వాలు సంతుస్టీకరణ జిమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది.రాజకీయ పార్టీలు ఎన్నిక లప్పుడే బి 'సి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభల్లో పోటీ చేయడానికి టికెట్లు కేటాయింపులో బి'సిల పట్ల వివక్ష పాటించడం వల్ల ఎం 'బి 'సి లు 'కులవృత్తి' చేతి వృత్తి దారులు (కుమ్మర" కమ్మరి' ఉప్పరి 'సగర లాంటి కులాలు చట్ట సభల్లో ప్రవేశించలేదు.ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారితపై ఇచ్చినమాటలు నీటిమూటలైనాయి. "బి'సిలకు టిక్కెట్లు నిరాకరించడం రాజకీయ విధానమైంది సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ' అసెంబ్లీఅభ్యర్థులుగాబి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ 'ప్రతి పక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ' ప్రాంతీయ' ఉపప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు' స్కాం వీరులకు' మాఫియా' డాన్లకు 'రియల్ వ్యాపారులకు 'పెట్టుబడి దారులకు ' వ్యాపార 'వాణిజ్య వేత్తలకు 'కార్పొరేట్ వేత్తలకు నేరచరితులకు టికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల రాజకీయ రంగం అవినీతి మయమైంది .బి'సిలు అంటరాని వారుసామాజిక వేత్తలు ఆందోళనరాజకీయాల్లో బి 'సి లు అంటరాని వారుగ పరిగణించే ధోరణులు ప్రభలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను.ఎన్నికలుబి ధన ప్రభావంఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం అగ్రవర్ణ కుల ప్రభావంగీటు రాయికావడం బి'సి ల రాజ్యాధికార ప్రవేశానికి నిరోధకంగా పరిణమించడం గమనార్హం. దేశ జనాభాలో10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో దాదాపు 56 శాతం వున్న బి 'సిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు.బీ'సీ లకు రిజర్వేషన్ సామాజిక అనివార్యతచట్టసభల్లో ' స్థానిక సంస్థల్లో బి'సి'లకు రేజర్వేషన్స్ సామాజిక అనివార్యత. బీ'సీ హక్కుల కోసం బి'సిల పోరాటం ప్రారంభమైంది. బీ'సీ గర్జన పేరుతో బి'సిల రాజ్యాధికార అవసరాన్ని గుర్తించే చైతన్యాత్మక ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి.స్థానిక సంస్థల్లో బి'సిలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 23% నుండి 42 శాతానికి పెంచాలన్న డిమాండ్ ఊపందుకుంది. బీ'సీలు రాజ్యాధికారం ద్వారా మాత్రమే ప్రజల జీవితాలలో మార్పులు వస్తుందని. మేధావుల అభిప్రాయం.దేశంలో కొన్ని దశాబ్దాలుగా రాజ్యాధికారం కొన్ని వర్గాల చేతిలో వుండటం వల్ల ఆర్థిక అసమానతలు రాజ్యమేలుతున్నాయి.బీ'సీల స్థితిని బీ'సీ కమిషన్లు కాకా కాలేకేర్ కమిటీ 'మండల కమిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనంతరామన్ కమిషన్' మురళీధర్ రావు కమిషన్' తెలంగాణ తొలి బీ'సీ కమిషన్ చైర్మన్ 'బి 'ఎస్' రాములు కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో'.బీ'సీ ల వెనుకబడిన తనం విధ్య' ఉద్యోగ 'ఉపాధి రాజకీయరంగాల్లో బి'సిలు వెనకబడి వున్నారని తెలియజేశాయి.'నేడు దేశంలో బీ'సీ ల చైతన్యం కొత్త మలుపు తిరిగింది.బీ'సీ లు ఇన్నాళ్లు పనివాళ్ళుగానే వున్నారు. పాలించే వారీగా ఎదుగలేక పొయ్యారు. బీ'సీలు అడుక్కునే స్థాయి నుండి అడగడం వరకు ఎదిగారు. బీ'సీ ల్లో ఎన్ని కులాలు ఉన్న బీ'సీ ఎజెండాగా బీ'సీలు ఓటుబ్యాంకుగా మరాలి.బి'సి లు సంఘటిత శక్తిగా ఎదుగాలి. బి'సిల ఐక్యత ఓటుబ్యాంకు రూపంలో బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై నిశ్శబ్ద విప్లవంగా మారాలి.జనాభాలో 56 శాతం' పారిశ్రామిక రంగంలో బి 'సి ల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగం ఉద్యోగాల్లో బి 'సి ల వాటా 5 శాతం దాటలేదు.పీడిత కులాల సంక్షేమం ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత 'తాడిత 'దళిత ఉపేక్షిత 'వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ 'వైద్య :విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో పీడిత కులాలను అణిచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన "అందరికీ విధ్య" "అందరికీ వైద్యం" "అందరికీ "ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బి'సి సాధికారిత అధ్యయన కమిటీ కేంద్ర ప్రభుత్వం 78 ఏళ్ల స్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం వున్న బి' సి ల సామాజిక 'ఆర్థిక' రాజకీయ. విధ్య' వైద్య రంగాలలో శాస్త్ర సాంకేతిక 'వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి 'సి లు ఎదుర్కొంటున్న సమస్యల మీద బి 'సిల అభివృధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల పలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బి 'సి ల సాధికారిత .పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి .కులగణన బిబి'సిలకు సబ్ ప్లాన్ బి 'సి ల జనాభా గణన కులాల వారిగా జనాభా గణన చేసి కులాల వారిగా పథకాలు రూపొందించాలి బి 'సి లకు సబ్ ప్లాన్ అమలు చెయ్యాలి . బీ' సీ ల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోకసభ 'రాజ్య సభ 'రాష్ట్ర అసెంబ్లీలో' కౌన్సిల్ ల్లో బి' సి లకు సీట్లు రిజర్వ్ చేస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలి.78ఏళ్ల లొ చట్టసభ ల్లోకి ప్రవేశించని కులాలకు(కుమ్మర' కమ్మరి' ఉప్పర 'సగర లాంటి సంచార జాతి) రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభా లో బి.సి ల వాటా ఎంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి. బి 'సి లకు శిక్షణ ఇవ్వాలిబి 'సి లకు రాజ్యాంగం ప్రాధమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానంరిజర్వేషన్స్ కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు కేంద్ర రాష్ట్ర 'ఉమ్మడి జాబితా' స్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణులచేతశిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. పరిపాలన సామర్థ్యం మాకే ఉందిమేము మాత్రమే పాలించగలం అని అంటున్న అగ్రకులాల నాయకులకు బీ' సీ'లు పాలనలో ప్రతిభలో తక్కువ కాదని చాట వలసిన అవసరం ఆసన్నమైంది. బి'సీల ఐక్యతబి రాజ్యాధికారంపార్టీలకు అతీతంగా బీ'సీలు ఐక్యం కావాలి. ప్రజాస్వామ్య శాంతి యుత పద్ధతిలో బీసీలు రాజ్యాధికార సాధన కొరకు ఉద్యమించాలి. మేము ఎంతో మా వాటా అంత అంటూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మనదేశ భవిష్యత్తును మార్చాలి. రాజ్యాంగ లక్ష్యాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజిక న్యాయ సాధనలో బి'సిలు ముందుకు సాగాలి.దశాబ్దాలుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీ'సీలు ఐక్యం కావడం వల్ల రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలను అందిపుచ్చుకోవడమే కాని అగ్రవర్ణాలకు వ్యతి రేకం కాదు. భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే బీ'సీల్లో ఐక్యత 'చైతన్యం వెల్లివిరియాలి. బలపడాలి.బి' సి లకుచట్ట సభల్లో 50 శాతం సీట్లు రిజర్వ్ చేయాలి కేంద్ర ప్రభుత్వం జనాభాలో 56 శాతం వున్న బి'సి' లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలి .56 శాతం జనాభా వున్న బి 'సి:లకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించటానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్లో బీ' సీ బిల్లు ప్రవేశ పెట్టి బి 'సి ల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బి'సిల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగాప్రభుత్వంకార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయాత్తం కావాలని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య

మరపురాని మధుర గీతాల సృష్టికర్త..వేటూరి



మానసవీణలు మధురగీతాలు పాడాయి...."వెల్లువొచ్చి గోదారమ్మా వెల్లకిలా పడింది."గోవుల్లు తెల్లన, గోపయ్య నల్లన, గోధూళి ఎర్రనా ఎందువలన? అని సందేహాలు కలిగాయి....నెమలికి నేర్పిన నడకలు, మురళికి అందని పలుకులు...అందానికి అందమైన పుత్తడి బొమ్మలు దొరికారు....తకిట తకిట తందానాలు, జగడ జగడ జగడాలు, మసజసతతగ శార్దూలాలు,గసగసాల కౌగిలింతలు తెలుగు పాటను శృంగారభరితం...రసవంతం చేశాయి.... ఇలాంటి మరచిపోలేని, మరుపురాని ఎన్నో గీతాలకు సృష్టికర్త వేటూరి సుందర రామమూర్తి. వేటూరి అని ముద్దుగా పిలుచుకునే వేటూరి సుందర రామ మూర్తి తెలుగు సినిమా సాహిత్య పూదోటకు మకుటం లేని చక్రవర్తి . ఎన్నో వేల పాటలకు ప్రాణం పోసిన మహా కవి. గుడి ఎనక నా సామీ అంటూ శృంగార భరిత గీతం రాసినా ఆయనే శంకరాభరణం రాసినా ఆయనే.. అన్నీ ఆయనకే సాధ్యం.తొలినాళ్ళలో పాత్రికేయునిగా పనిచేసిన వేటూరి కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఓ సీత కథ ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. 1974 లోవచ్చిన 'ఓ సీత కథ తో సినీ గీతాల రచన క్రొత్త మలుపు తిరిగింది.ఆ పదవిన్యాసంలో..ఆ నవ్యతలో, ఆ వైవిధ్యంలో, ఆ నిర్భయ పదసృష్టిలో...ఆ ప్రభంజనంలో.. సినీ కవిత నాలుగు దశాబ్దాల పాటు ఉర్రూత లూగింది. ఆయన రాకముందు ఎందరో మహామహులు సినీ గీతాలు, సాహిత్యవిలువలతో వ్రాశారు. నీతులు రాశారు. బూతులు రాశారు. కానీ వేటూరి రాకతో రసవద్గీతలు , భగవద్గీతలు కూడా పదునైన పదాలతో పలకరించాయి, పున్నాగపూలు సన్నాయి పాడాయి..కోకిలమ్మకు పెళ్ళి కుదిరింది...కోనంతా పందిరయ్యింది...చిగురాకులు తోరణాలయ్యాయి. సంగీత జ్ఞానాన్నీ పదరచనల బాణీల్నీ స్పష్టంగా వంటబట్టించుకొని ఆ బాణీలతో సినిమాపాటకు వోణీలు వేయించిన గొప్ప కవి ఆయన. సిరిసిరిమువ్వ, సాగరసంగమం, సప్తపది, సీతాకోకచిలుక, ముద్దమందారం, సితార, అన్వేషణ, స్వాతిముత్యం, శంకరాభరణం... ఇలా ఎన్నో మహత్తర సినిమా పాటలకు జీవం పోసి, ప్రేక్షకుల గుండెల్లో పది కాలాల పాటు ఆ పాటలు గుర్తుండిపోయేలా చేసిన మహా రచయిత వేటూరి. వేటూరి సుందరరామ్మూర్తి 1936 న జనవరి 29 న కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో జన్మించారు. మద్రాసులోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్, విజయవాడలో డిగ్రీ పూర్తిచేశారు. 1956 నుంచి పదహారేళ్ళపాటు ఆంధ్ర ప్రభ పత్రిక ఉప సంపాదకుడిగా పాత్రికేయ వృత్తిలో ఉన్నారు.సంగీత జ్ఞానాన్నీ పదరచనల బాణీల్నీ స్పష్టంగా వంటబట్టించుకొని ఆ బాణీలతో సినిమాపాటకు వోణీలు వేయించిన మహా కవి ఆయన. సాంప్రదాయ కీర్తనల్లోని పల్లవుల్ని, పురాణసాహిత్యంలోని పంక్తుల్నీ గ్రహించి అందమైన పాటల్ని అలవోకగా రచించడంలో ఆయన అసాధ్యుడు. "పిల్లనగ్రోవికి నిలువెల్లగాయాలు అల్లన మ్రోవిని తాకితే గేయాలు" "నువ్వు పట్టుచీర కడితే ఓ పుత్తడిబొమ్మా ఆ కట్టుబడికి తరించేను పట్టుపురుగు జన్మ" ఉచ్ఛ్వాస నిశ్వాసములు వాయులీనాలు స్పందించు నవనాడులే వీణగానాలు కదులు ఎదలోని సడులే మృదంగాలు ఇలాంటి అపురూప పదవిన్యాసాలు ఆయన పాటల్లో అడుగడుగునా కనిపిస్తాయి.వేటూరి మాతృదేవోభవ చిత్రానికి రాసిన రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే... అనే పాటకి 1994వ సంవత్సరానికి గాను జాతీయ పురస్కారం లభించింది. ఇది తెలుగు పాటకు రెండవ జాతీయ పురస్కారం. అయితే కేంద్ర ప్రభుతం తెలుగు భాషకు ప్రాచీన భాషా హోదా ఇవ్వనందుకు నిరసనగా తన పాటకు వచ్చిన జాతీయ పురస్కారాన్ని తిరిగి ఇచ్చి వేసిన మాతృ భాషాభిమానం వేటూరి వ

ఆంధ్రప్రభ
సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం,
ప్రియంచ నానృతం బ్రూయాత్

ప్రశంసిస్తూనే హెచ్చరిక!

అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ప్రమాణం చేసిన డొనాల్డ్ ట్రంప్ తమ దేశంలోని వారినే కాకుండా ప్రపంచ దేశాల అధినేతలనూ, ప్రజలను గడగడలాడిస్తున్నారు. అయితే, మన దేశంతో స్నేహాన్నీ, అనుబంధాన్ని కొనసాగించేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. మన ప్రధాని నరేంద్రమోడీతో సోమవారం ఆయన ఫోన్‌లో జరిపిన సుదీర్ఘ సంభాషణలోనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ముఖ్యంగా, వలసదారుల సమస్యపై ఆయన రెండోసారి అధికారాన్ని చేపట్టిన తర్వాత చేస్తున్న ప్రకటనలు భారతీయుల్లో అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అమెరికాలో పుట్టిన వలసదారుల పిల్లలకు పౌరసత్వం లభించదంటూ ఆయన చేసిన ప్రకటనపై ప్రవాస భారతీయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తాను చేసిన ప్రకటనలకు వివరణ ఇవ్వడం కోసం ట్రంప్ మోడీతో మాట్లాడారు. అక్రమంగా అమెరికాలో ప్రవేశించిన వారిని వెనక్కి పంపే విషయంలో భారత్ ఏది మంచో అది చేస్తుందంటూ మన దేశాన్ని ప్రశంసిస్తూనే ముందరకాళ్ళకు బంధం వేసిన రీతిలో మాట్లాడారు. అయితే, మన దేశం అక్రమ వలస దారుల విషయంలో తన వైఖరి ఏమిటో ముందే స్పష్టం చేసింది.ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి మన దేశం తరఫున హాజరైన మన విదేశాంగ మంత్రి జైశంకర్ ఒక్క అమెరికాలోనే కాకుండా, ప్రపంచంలోని వివిధ దేశాల్లో అధికార పత్రాల ప్రాతిపదికగా పర్యటన జరుపుతున్న భారతీయులు తిరిగి స్వదేశానికి తిరిగి వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అమెరికాతో మనకు వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. అమెరికాకు మన సాంకేతిక నిపుణులు, ఐటి ఇంజనీర్లు, సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన ఇతరులు అక్కడి సంస్థల ఆహ్వానం పైనే అమెరికాకు వెళ్ళారు. వారిలో వర్క్ పర్మిట్లపై పని చేస్తున్న వారున్నారు. వారంతా అధికారికంగా వెళ్ళిన వారే, మోడీ తన ప్రసంగంలో ప్రతిభ గలవారిని అనుమతిస్తామంటూ ప్రకటించారు. అంటే, ప్రస్తుతం అక్కడ పని చేస్తున్న భారతీయులంతా అమెరికన్ కంపెనీల అవసరాలకోసమే అక్కడ కొనసాగుతున్నారన్నది స్పష్టం అవుతోంది. అంతేకాక, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పర్యటన సందర్భంగా ప్రవాస భారతీయులనుద్దేశించి చేసిన ప్రసంగాల్లో వారిని భారత దేశ అనధికార దౌత్యవేత్తలుగా అభివర్ణించారు. అమెరికా ఆర్థికాభివృద్ధికి ప్రవాస భారతీయులు అందిస్తున్న సహాయ, సహకారాలను, దీక్షాదక్షతలను ప్రశంసించారు. ట్రంప్ మొదటి టరమ్‌లో మోడీ అమెరికాలో పర్యటించిన సందర్భంలో హ్యూస్టన్‌లో ఇరువురు కలసి ఒకే వేదికపై నుంచి ప్రసంగించారు.

భారతీయులకు కష్టించి పనిచేసే తత్వం ఉందని కూడా ట్రంప్ ప్రశంసించారు. భారతీయుల పట్ల ట్రంప్ చూపుతున్న ఆదరాభిమానాలకు మోడీ పరవశులై కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్‌తో చర్చల కోసం ఎదురు చూస్తున్నానని ఆయన తన ఎక్స్ ద్వారా ప్రకటించారు. అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్న దేశాలలో భారత్‌ని అత్యంత నమ్మకమైన దేశంగా పరిగణిస్తోంది.

రష్యాతో సంబంధాలను కొనసాగిస్తూనే ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ అనుసరించిన వైఖరిని అమెరికా పలు సార్లు ప్రశంసించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చల సందర్భంగా మోడీ యుద్ధాన్ని విరమించాలని నిష్కర్షగా, నిర్మొహమాటంగా స్పష్టం చేసిన తీరు అమెరికన్‌లను ఆకట్టుకుంది. ట్రంప్‌కు ముందు ఆ పదవిని నిర్వహించిన బైడెన్ కూడా మోడీ వైఖరిని ప్రశంసించారు. అలాగే, చైనాను కట్టడి చేసేందుకు అమెరికా ఏర్పాటు చేసిన క్వాడ్ కూటమిలో బైడెన్ భారత్‌ని చేర్చుకున్నారు. ఆసియా పసిఫిక్ తీరంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకుని మసులుకోవాలని చైనాను హెచ్చరించారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న విదేశాంగ విధానానికి అమెరికాలో నాయకత్వం మారినా అక్కడి ప్రభుత్వం విధానం ఒకటిగానే ఉందనడానికి ఇదే నిదర్శనం. ట్రంప్ తన అజెండా ప్రకారం ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగానే, మెక్సికో, కెనడా వంటి దేశాలపై తన అభిప్రాయాలను కుండ బద్దలు కొట్టినట్టు చెబుతున్నారు. దాంతో నిజానికి మన దేశానికి సంబంధం లేదు, భారత్‌తో ఆర్థిక, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని ట్రంప్ అన్నారు.

అంతేకాక, టారిఫ్‌ల విషయంలో ఆయన ఖరాకండీగా మాట్లాడుతున్నప్పటికీ, ప్రధాని మోడీతో గల చిరకాల మైత్రి కారణంగా మన దేశం పట్ల మరీ అంత కఠినంగా వ్యవహరించకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాతో మన దేశానికి గల వాణిజ్య సంబంధాలు ప్రస్తుతం సజావుగానే సాగుతున్నాయి. భవిష్యత్‌లో అవి మరింత మెరుగు కావచ్చని భావిస్తున్నారు. ట్రంప్, మోడీల చర్చల కోసం పారిశ్రామిక, వాణిజ్య రంగాల వారు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ట్రంప్ కొత్త తరహా విధానాలు భారత్‌కి హాని చేయబోవన్న ఆశాభావంతో ఉన్నారు. వీసాల విషయంలో కూడా ఆయన పట్టువిడుపులను ప్రదర్శించవచ్చు.

మోడీ X ఆర్థిక వ్యవస్థ!



ఫిబ్రవరి ఒకటవ తేదీన కేంద్రం సాధారణ బడ్జెట్‌ని పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నది. ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేయడానికి ఈ బడ్జెట్‌లో కేంద్ర మంత్రి అద్భుతాలను ప్రకటించగలరన్న అంచనాలు, ఊహాగానాలు సాగుతున్నాయి. మోడీకి అతి పెద్ద ప్రత్యర్థి ఏ రాజకీయ వేత్తా కాదు, ఆర్థిక వ్యవస్థే. ఆర్థికవ్యవస్థను మోడీ పునరుజ్జీవింపజేయలేకపోతే ప్రజలు ప్రభుత్వానికి ఎదురు తిరుగుతారు.

ఏ బడ్జెట్‌కైనా కొన్ని పరిమితులు ఉంటాయి. 1991లోఆనాటి ఆర్థికమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేయడానికి చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. ఆ తర్వాత వరుసగా అనేక చర్యలు తీసుకున్నారు. అలాగే, నరేంద్రమోడీ తన రాజకీయ భవిత వ్యాన్ని కాపాడుకోదలిస్తే మోడీ ఆర్థికపరమైన చర్యలు తీసుకోవాలి.

నరేంద్రమోడీ ప్రజాదరణ పొందిన ప్రధాన మంత్రి. విదేశాంగ విధానానికి సంబంధించి ఆయన చాలా చేశారు. ఇంకా చేస్తున్నారు. అలాగే, అంతర్గత భద్రత, ఆరోగ్యం, పారిశుధ్యం,కాశ్మీర్,క్రీడలు, మొదలైన రంగాలలో ఆయన తీసుకున్న చర్యల వల్ల దేశం ప్రతిష్ఠ పెరిగింది.రోడ్లు, రైల్వేలు, మౌలిక సదుపాయాలు, ఆహార పంపిణీ,మొదలైన రంగాల్లో కూడా దేశం ముందుకు సాగుతోంది.

అయితే, ఆర్థిక వ్యవస్థ విషయంలో ఆయన చర్యలు తగిన ఫలితాలను ఇవ్వడం లేదు. ముఖ్యంగా, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగిపోయి మధ్యతరగతి వర్గాలు తీవ్ర కష్టనష్టాలకు లోనవుతున్నారు. 2014 నుంచి చమురు ధరలు 50శాతానికి తగ్గినప్పుడు ద్రవ్యోల్బణం పెరగడం ఏమిటన్న ప్రశ్న ప్రజలను వేధిస్తోంది. ఆర్థిక వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేకపోవడమే కారణమేమో. భారతీయులు విదేశీ దండయాత్రలను ధైర్యంగా, సమర్థవంతంగా ఎదుర్కొన గలిగినప్పుడు ఆర్థిక వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేక పోతున్న ప్రభుత్వాన్ని ఎదుర్కోలేకపోవడం ఆశ్చర్యమే మరి!

అంతేకాదు, ఆర్థిక వ్యవస్థ తన రాజకీయాలను దెబ్బ తీస్తుందని మోడీ గుర్తించడం లేదేమిటో అని ప్రజలు అర్థం చేసుకోలేకపోతున్నారు. ప్రస్తుతం తన వద్ద పని చేస్తున్న ఆర్థిక వ్యవహారాల బృందం పూర్తిగా విఫలమైందన్న విషయం మోడీ గ్రహించి కొత్త బృందాన్ని ఎంపిక చేసుకోవాలి.2014 నుంచి మోడీ తన మంత్రులనూ, సలహాదారులను మార్చలేదన్న విషయం గమనార్హం.కొత్త వాళ్ళు రాకుండా పాతవారు అడ్డుకుంటున్నారు.

మోడీ ముందున్న సమస్యలు:

ఎ) మోడీ 2016 నవంబర్ 8వ తేదీన కరెన్సీ నోట్లను రద్దు చేయడంతో పెద్ద సమస్యను తెచ్చి పెట్టుకున్నారు.అది ఆయనకు సెల్ఫ్‌గోల్ వంటిదే. నోట్‌బందీ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతింది. అయితే, పెద్ద నోట్ల రద్దు వల్ల జరిగిన నష్టాన్ని అంగీకరించేందుకు మోడీ ఇష్టపడటం లేదు. దాని కారణంగా దేశంలో నిరుద్యోగ సమస్య కొనసాగుతోంది.

బి) రోడ్లు, రైళ్ళ మౌలిక సదుపాయాలు: మోడీ పాలనలో పెట్టుబడుల విషయంలో సమతూకాన్ని పాటించడం లేదు.రైళ్ళు, రోడ్లకు ఎక్కువగా కేటాయిస్తున్నారు. ఈ విషయంలో తలాతోక లేని రీతి కనిపిస్తోంది. సిమెంట్, ఉక్కు, భారీ యంత్ర సామగ్రి, ఎర్త్ మూవింగ్ పరికరాలు, ట్రక్కులు తయారు చేసే కంపెనీలకు మేలు చేకూర్చే నిర్ణయాలు తీసుకున్నారేమోననిపిస్తోంది.ఈ కంపెనీలన్నీ బాగా లాభాలు సాధించాయి. ప్రభుత్వం నుంచి భారీ ఆర్డర్లు పొందాయి. ఇప్పుడు అవే మోడీ తలకు చుట్టుకున్నాయి.ఆ ఆర్డర్లను ఆయన తగ్గించలేరు. ఈ కంపెనీలకు ఎక్కువ ఆర్డర్లు ఇవ్వడం వల్ల ఉపాధిని పెంచే చిన్న సంస్థలకు నిధులు కేటాయించలేకపోతున్నారు. చిన్న కంపెనీల ద్వారానే ఉపాధి పెరుగుతుంది.

సి) పెట్రోల్ ధర తగ్గింది: 2014 తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు బాగా తగ్గాయి. కానీ, మోడీ ప్రభుత్వం దేశీయంగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలను తగ్గించలేదు.అంతర్జాతీయంగా ముడి చమురు ధర పెరిగినప్పుడు పెట్రోల్ ధర పెరుగుతుందని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. అయితే, అంతర్జాతీయ రంగంలో ముడి చమురు ధర తగ్గినా దేశంలో చమురు ఉత్పత్తుల ధరలను తగ్గించలేదు.భారతీయులకు ఇది పెద్ద సమస్యే. రైతులు, మధ్యతరగతి వర్గాలపై భారీగా పన్నుల వడ్డింపు వల్ల ఆయా వర్గాలు కోలుకోలేకపోతున్నాయి.

డి) మౌలిక సదుపాయాలకు సంబంధించి కొన్ని రంగాల్లో చైనా మాదిరిగా భారత్ ఎక్కువ పెట్టుబడులను పెట్టింది. అవసరం లేని మౌలిక సదుపాయాలపై అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం వల్లనే చైనా ఇప్పుడు ఇబ్బందులను ఎదుర్కొంటోంది.మౌలిక సదుపాయాలకు పెట్టుబడుల విషయంలో మహారాష్ట్ర, గుజరాత్‌లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు.

ఈ) భారీగా పన్నులు: వస్తు,సేవల పన్ను (జీఎస్టీ) ద్వారానూ, ఆదాయ పన్ను ద్వారానూ, పెట్రోల్ చార్జీలను పెంచడం ద్వారను ప్రభుత్వం మధ్యతరగతి వారిని ఎక్కువ ఇబ్బందుల పాలు చేస్తోంది.

మధ్యతరగతిని ప్రభుత్వం కుంగదీస్తోంది. ఆదాయం పన్ను మినహాయింపునకు పరిమితినిపెంచేవిషయంలో మధ్యతరగతి వర్గాలను ప్రభుత్వం ఊరిస్తోంది. మధ్యతరగతికి ఎంతో మేలు చేస్తున్నట్లు చెబుతోంది. ద్రవ్యోల్బణం బాగా ఎక్కువగా ఉన్నప్పుడు అలాంటి పన్ను రాయితీల వల్ల ప్రయోజనం లేదు. ఒక చేత్తో ఇచ్చి, రెండో చేత్తో లాక్కున్నట్టుగా ఉంటోంది. వర్గాలకు ఆహారం, నేరుగా నగదు బదిలీ పథకాలు కూడా అలాంటివే. ధరల పెరుగుదల వల్ల ఈ పథకాల ప్రయోజనాలను ఆయా వర్గాలు పొందలేక పోతున్నాయి.

జీఎస్టీ రేట్లు, పన్నులు తగ్గించాలి జీఎస్టీ రేట్లను, పన్నులను తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. సంపన్నులకూ, సామాన్యులకూ మధ్య అంతరం నానాటికీ పెరిగిపోతోంది.పన్నులను తగ్గించే విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది.పెద్ద కంపెనీలకు లాభాలు చేకూర్చే విషయంలోనే ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది.

ఆర్థిక వ్యవస్థను మోడీ బాగు చేయగలరా? పార్లమెంటు ఎన్నికల్లో మోడీ నేతృత్వంలోని కూటమికి తగినంత మెజారిటీ రాలేదు.మధ్యతరగతి తమ పార్టీ పట్ల ఆగ్రహంతో ఉన్నారన్న సంగతి బీజేపీకి గ్రహించింది.రైతులు, ఈ వర్గాలు గడిచిన పదేళ్ళలో ప్రభుత్వం మీద పెట్టుకున్న ఆశలు వమ్ము అయ్యాయి.దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోంది కానీ, తమకు రావల్సిన వాటా దక్కడం లేదని వారు వాపోతున్నారు. మధ్యతరగతి, రైతుల కాంబినేషన్ ఆపగల శక్తి ఎవరికీ లేదు.

మోడీ కొత్త మంత్రులు, సలహాదారులను తీసుకోవాలి. తన మంత్రివర్గంలో మార్పులు, చేర్పులపై నిర్ణయం తీసుకోవల్సింది మోడీయే. ఆయనకు ఆ సామర్థ్యం ఉంది. 2014నుంచి మోడీ కేబినెట్‌లో ఆ మంత్రులే ఉన్నారు. సమస్యల పరిష్కారానికి వారు మంచి సలహాలను ఇవ్వలేకపోతున్నారు.వారిని మోడీ మారుస్తారా?మన్మోహన్ సింగ్ వంటి వారిని ఒక్కరిని ఈ ప్రభుత్వంలో చూపించండి! ఆర్థిక వ్యవస్థ 2016నవంబర్ 8వ తేదీన దెబ్బతినడం ప్రారంభమైంది. ఆరోజునే పెద్ద నోట్లను రద్దు చేశారు. దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై ఇంకా కొనసాగుతోంది. దేశంలో చాలా మంది మేధావులు ఉన్నారు.అలాంటి వారిని మోడీ తన కేబినెట్‌లోకి తీసుకోవాలి. విదేశాంగ, రక్షణ రంగాల్లో మోడీ ప్రభుత్వం దూసుకుని పోతుంటే, అంతర్గతంగా ఇతర శాఖల విషయంలో ముఖ్యంగా ఆర్థికరంగంలో కునారిల్లిపోతోంది. దీంతో ఆయన ప్రభుత్వంలో సమస్యలు జోరీగల్లా పెరుగుతున్నాయి. మధ్యతరగతి, రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన చర్యలు తీసుకోకపోతే ఆయన ఇతర రంగాల్లో సాధించిందంతా వృథా అవుతుంది. దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను మెరుగు పర్చడానికి మోడీ చర్యలు తీసుకోవాలి, ముంబాయి వాణిజ్య వర్గాలను సంతోష పరిస్తే చాలదు.

- డా॥పెంటపాటి పుల్లారావు
9350833188

సమాజం... నైతికత!

చింతన

నేడు ఏ ప్రసారమాధ్యమం చూసినా, ఏ దినపత్రికలు చదివినా మనకు గోచరిస్తున్నది మూడు హత్యలు ఆరు ఆత్మహత్యలు, నాలుగు దోపిడీలు, పది దౌర్జన్యాలు. ఇంతకంటే ఘోరమైనవి కూడా కనపడుతూ ఉంటాయి. భగవంతుడు జాగ్రత్తగా ఆనందంగా, సౌఖ్యంగా జీవించమని ఎన్నో వసతులు కల్పించాడు. ఇంతేకాక ఎలా జీవించాలో మనకు ఇతిహాసాలు భగవద్గీత, ఉపనిషత్తులు వంటి మహోన్నతమైన గ్రంథాలు అందించబడతాయి. అయినా వాటి దారి వారిదే, మన ప్రవర్తన తీరు మనదే. అయితే సమాజంలోని పరిస్థితి గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఆలోచించినా ఏ ఒక్కడి వల్లనో అయ్యేది కాదు.

దాదాపు నలభై ఏళ్ళ క్రితం సమాజంలో ఇంతటి దారుణాలు లేవు. ప్రజలలో సంఘటన శక్తి ఉండేది. మంచికి-చెడుకి సహకరించుకొనేవారు. ఐక్యత చాలా సందర్భాల్లో ప్రస్ఫుటమయ్యేది.అమ్మ తనబిడ్డలలో కథల ద్వారా నైతికతని బోధించేది. కరిక్యులమ్‌లో నైతికతను, క్రమశిక్షణను, భావితరాల పౌరులకు అవసరమైన పాఠ్యాంశాలు చోటు చేసుకొనేవి. ప్రజల్లో సేవా దృక్పథం ఉండేది. ఏ ఇంట్లో ఆపద వచ్చినా, చుట్టుపక్కల వారు వెంటనే స్పందించే వారు. నేడు ఇటువంటి పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదుకదా. ఈ పరిస్థితికి కారకులు ఎవరు?

నేటి పరిస్థితికి ఎవరినీ నిందించ లేము. అందరం కారకులమే. మనలో స్వార్థం పెరిగి ప్రక్కవాడు ఎలాపోతే నాకెందుకు? అనే ధోరణి, రజోగుణం ప్రేరేపితమై దుష్ట ఆలోచనలు, ఆలోచ నలు తగినట్లు ప్రవర్తించడం, ఇది మంచి ఇది చెడు అనే భావన లేకపోవడం, పెద్దలు చెప్పినా వినకపోవడం, వావి వరుసలు మరచిపోయి కామోద్రే కంతో ప్రవర్తించడం వంటి లక్షణాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. కేవలం ధనం సంపాదనకే జీవితం అంకితం చేసే సంఘటనలు మనం చూస్తున్నాం. సంపాదనా మార్గం సక్రమమా? అక్రమమా? చూడకుండా లక్ష్యం సాధించడమే కర్తవ్యంగా మారుతున్నారు.

ఎలా సరిదిద్దాలి? దీని గురించి ఏ సంఘసంస్కర్తలో పుట్టుకు రానవసరం లేదు. సమాజంలోని ప్రతీ వ్యక్తి కుటుంబ వ్యవస్థ నుంచి వచ్చిన వారే. కుటుంబంలో తల్లి తండ్రులు తమ తమ భాధ్యతలు విస్మరించకుండా, పిల్లల ప్రవర్తన సరిచేయాలి. ఆధ్యాత్మిక గురువులు, ప్రవచకులు స్వచ్ఛంద సంస్థలు, ముందుకు రావాలి. ప్రభుత్వం ఉంది కదా! ...అని చెప్పేవారు కూడా ఉన్నారు. ప్రభుత్వం నేరాలను అదుపులో పెడుతుంది. నేరస్థులను శిక్షిస్తుంది. ప్రభుత్వం పాఠశాల కరిక్యులమ్‌లో మోరల్ వాల్యూస్‌కు చెందిన పాఠ్యాంశాలు పొందుపరచాలి. సమాజంలో నుండి ప్రతి పండితుడు, గురువులు, పెద్దలు తమవంతు కృషి చేయాలి.

సమాజం ఇలాగే కొనసాగితే భావిభారత పౌరుల్లో నేర ప్రవృత్తి చోటు చేసుకొంటుంది. తప్పు చేసిన పిల్లలను చాలా మంది తల్లి తండ్రులు వెనకేసుకు వస్తున్నారు. ఇది ప్రమాద సంకేతం. ఒకభవనం గట్టిగా, చాలా సంవత్సరాలు పాటు నిలబడాలంటే పునాది గట్టిగా ఉండాలి. అలాగే సమాజానికి మూలస్తంభాలు మనమే. అందుకే గట్టి పునాది వేస్తే ఎక్కువగా సనాతన ధర్మాన్ని, నైతికతను రక్షించిన వారమవుతాం. అందుకు ఎవరికి వారే నడంబిగించాలి... ఉద్యమించాలి...

- అనంతాత్మకుల రంగారావు
7989462679

నేటి ముహూర్తం

సంవత్సరం	: శ్రీ క్రోధి నామ సంవత్సరం
మాసం	: పుష్యమాసం, బహుళ పక్షం హేమంత ఋతువు, ఉత్తరాయణం
తిథి	: అమావాస్యసాయంత్రం 6.4
నక్షత్రం	: ఉత్తరాషాఢ ఉదయం 8.57
వర్జ్యం	: మధ్యాహ్నం 12.59-2.34
దుర్ముహూర్తం	: మధ్యాహ్నం 12.25-1.13
అమృతకాలం	: రాత్రి 10.29-12.04
రాహుకాలం	: మధ్యాహ్నం 12.00- 1.30 వరకు
యమగండకాలం	: ఉదయం 07.30-09.00 వరకు
సూర్యోదయం	: ఉదయం 6.49
సూర్యాస్తమయం	: సాయంత్రం 6.09

సాహిత్య

అమ్మనుడి

ఆ.వె
అమ్మనుడినెపుడును యలుసు చేయవలదు
మనదు మాతృభాష మరుగవ మన
సాంప్రదాయములును సంస్కృతులును పోవు
వినుడు లోకరీతి వినయ శీల

జనని కంటె గొప్ప జగతిన లేరయా
అన్య భాష నేర్చి అమ్మనుడిని
మరిచినట్టి వారు మనిషి కాదుర మాను
వినుడు లోకరీతి వినయ శీల

- రాఘవ మాస్టారు కేదారి
జాతీయ తెలుగు పరిరక్షణ సమితి అధ్యక్షులు
6362973252

ఆలోచనల పాదులు!

మెదళ్ళు ఎన్నో ఆలోచనల పాదులు
నిరంతరం పనిచేస్తూనే ఉంటాయి
విలపిస్తాయి ఆలపిస్తాయి
కలలు కంటాయి కలతలు పుట్టిస్తాయి!

దాని నియంత్రణ ఏమిటో?
నియంత్రించేది మనమే
మనలను నియంత్రించేది తానే
చిత్రమైన చిక్కుముడి కదా!

చిక్కుల ముడులను విప్పుతూ
లెక్కలేనన్ని సార్లు చికాకు పడుతూ
విప్పిన ప్రతిసారి జీవితం సరళమని
వీడని ప్రతి ముడి గరళమని!

కొనసాగించే జీవితములో
గతాల జ్ఞాపకాలు వ్యధలుగా
ఆనందాల అనుభూతులు వెల్లువలుగా
సమస్యలూ పరిష్కారాల మిశ్రమాలు!

విశ్రమించని యంత్రం!
ఎవరికీ అర్థంకాని తంత్రం మెదడు!!

- జగ్గయ్య.జి
9849525802

కేంద్రం దండయాత్రే!

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని భాజాపయేతర ముఖ్యమంత్రులు అందరూ ఆందోళన చెందుతున్నారు. ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రాల్లో ఉన్న యూనివర్సిటీల వీసీలను నిర్ణయించే అధికారాన్ని కేంద్ర గుత్త స్వామ్యం చేయడం మీద ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఉన్నత విద్యలో ప్రమాణాలు బాగా తగ్గిపోతున్నాయి. కార్పోరేట్ విద్య ప్రభుత్వ విద్యను అన్ని రంగాల్లోను దెబ్బతీస్తోంది. నిజానికి రాజ్యాంగం 'అధికరణ 28' ప్రకారం విద్యాలయాల్లో మత బోధ చేయరాదు కాని, ఇప్పుడు విద్యాలయాన్ని మతబోధను ముమ్మరం చేశాయి. 'అధికరణ 28' ఇలా చెబుతోంది. 1) ప్రభుత్వముచే నిర్వహించబడే విద్యాలయాలలో ఎటువంటి మత బోధన పనికిరాదు. 2) అయినప్పటికీ, ఏదైనా ధార్మిక సంస్థ లేక ధర్మకర్తల సంస్థచే (ఎండోమెంట్ లేక ట్రస్టు) స్థాపించబడి, ప్రభుత్వము చేత నిర్వహించబడే కొన్ని విద్యాలయాలలో మత బోధన తప్పనిసరి అయిన సందర్భాలకు క్లాజు 1 వర్తించదు. (ప్రాచీన మత సంస్కృతి పరిరక్షణకై ప్రభుత్వంచే నిర్వహించబడే ప్రత్యేక మతపరమైన విద్యా సంస్థలు ఈ క్లాజు పరిధిలోకి వస్తాయని భావించవచ్చు.) 3) ప్రభుత్వంచేగుర్తించబడిన లేక ప్రభుత్వ సహాయం పొందే కొన్ని విద్యాలయాలలో (ఎయిడెడ్ పాఠశాలల వంటివి) మత పరమైన ప్రార్థనలు, కలాపాలు ఉండి ఉండవచ్చు. అయినప్పటికీ, అక్కడ విద్యనభ్యసించే విద్యార్థులు అటువంటి ప్రార్థనలు, కలాపాలతో విధిగా పాల్గొనవలసిన అవసరం లేదు. భారత రాజ్యాంగకర్త డా॥బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయాలపై మాట్లాడుతూ, విశ్వ విద్యాలయాలు విజ్ఞాన్ కేంద్రాలుగా వాటిలో మత ప్రశక్తి ఉండడం వల్ల విద్యార్థుల మేధస్సుకు లౌకిక భావజాలం అందదు అని, లౌకికవాదం భారత రాజ్యాంగ మూల సూత్రం అని అలాగే, ఆయా భాషల, జాతుల, సంస్కృతుల సమ్మిళితంగా ఏర్పడిన భారతదేశంలోని రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తి గలిగిన రాష్ట్రాలుగా మనగలగాలని ఆయా విశ్వవిద్యాలయాల్లో దేశ భాషలతో పాటు జాతీయ, ప్రాంతీయ భాషల, సంస్కృతుల, అస్తిత్వాల అభివృద్ధికి విశ్వవిద్యాలయాలు పాటుబడాలని చెప్పారు. అయితే, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వి.సి.ల ఎంపికను రాజకీయం చేయడం గాని, 10సం. అనుభవం ఉన్న ప్రొఫెసర్‌లను నియమించాలనే నిబంధనను ఉల్లంఘిస్తూ, కేంద్రానికి ఊడిగం చేసే భిన్న శాఖల్లో పనిచేస్తున్న వారిని, విద్యోన్నతి ప్రమాణాలను కాపాడే అనుభవం లేనివారిని వీసీలుగా నియమించే విధానం ఉన్నత విద్యావ్యవస్థపై గొడ్డలి వేటు వేయడమే.

భారత రాజ్యాంగం ఫెడరలిజం ఆధారంగా పనిచేస్తున్నది. కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా ఫెడరలిజం రాజ్యాంగ మౌలిక

లక్షణంగా పేర్కొంది. రాజ్యాంగం ఏడవ భాగంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా అధికార విభజన జరిగింది. గత దశాబ్ద కాలంలో భారత ఫెడరల్ విధానాన్ని దెబ్బ తీయటానికి రాష్ట్రాల హక్కులు, అధికారాలపై అనేక దాడులు జరుగుతున్నాయి. ఇటీవల యు.జి.సి. ముసాయిదాలో వైస్ ఛాన్సలర్ల నియామకాల గురించి చేసిన ప్రతిపాదనలు విద్యారంగంపై కేంద్రం ఆధిపత్యం పెంచటానికే... ప్రాంతీయ పార్టీలను తన దారిలోకి తెచ్చుకోటానికే. వైస్ ఛాన్సలర్ ఎంపిక, నియామకాలకు సంబంధించి 2010 నాటి నిబంధనలకు యు.జి.సి సవరణలు ప్రతిపాదించింది. 2010 నాటి నిబంధనల ప్రకారం కనీసం పదేళ్ల పాటు ప్రొఫెసర్‌గా పని చేసిన అనుభవం గల విద్యావేత్తలు ఈ పదవికి అర్హులు. తాజా సవరణ ద్వారా విద్యావేత్తలే కాకుండా పారిశ్రామిక రంగం, ప్రభుత్వ ''యంత్రాంగం, పబ్లిక్ పాలసీ రంగాలలో పదేళ్లకు పైగా అనుభవం ఉన్న వారినైనా వైస్ ఛాన్సలర్ నియమించవచ్చని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలు రాజ్యాంగపరమైన అనేక చిక్కులు తెచ్చి పెడుతుంది. పార్లమెంట్ 1956లో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం చేసింది. విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలను నిర్ధారించడానికి, సమన్వయ పరచడానికి యూజీసీనీ నెలకొల్పుతున్నామని పార్లమెంటు ప్రకటించింది. అంతేగాక విశ్వవిద్యాలయ పరీక్షల నిర్వహణ, పరిశోధనల ప్రమాణాలను నిర్ధారించడానికి, మెరుగుపరచడానికి యూజీసీ కృషి చెయ్యాలని చట్టం స్పష్టం చేస్తున్నది. ఈ కర్తవ్యాల నిర్వహణ కోసం, విశ్వవిద్యాలయాల నిర్వహణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలి. విశ్వవిద్యాలయాలు అందించే విద్యలో మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యలు సిఫార్సు చెయ్యవచ్చు. విశ్వవిద్యాలయాల సాధారణ, ప్రత్యేక అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన గ్రాంట్లు ఇవ్వమని సలహా ఇవ్వవచ్చు. విద్యకు సంబంధించి దేశంలోని విశ్వవిద్యాలయాల స్థితి నుంచీ, విదేశీ విశ్వవిద్యాలయాల్లో విద్యాబోధన గురించి సమాచారం సేకరించి, ఆ సమాచారం మొత్తాన్ని ప్రతి విశ్వవిద్యాలయానికి అందుబాటులో ఉంచవచ్చు. ఫీజుల నియంత్రణను పర్యవేక్షించవచ్చు.

నిజానికి ఉన్నత విద్య కేవలం కేంద్ర ప్రభుత్వం డబ్బుతో నడవడం లేదు. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యపై ఏటా వేలకోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. భూమి కేటాయింపు దగ్గరి నుంచి భవనాల నిర్మాణం, అధ్యాపకులూ ఇతర సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులన్నింటినీ రాష్ట్రాలే భరిస్తున్నాయి. ఎలాంటి నిధులూ ఖర్చు చేయని కేంద్రం రాష్ట్ర విశ్వవిద్యాలయాలపై స్వారీ చేయాలనుకోవడం సరికాదు. రాష్ట్ర వర్సిటీలకు గ్రాంట



కాన్సర్ట్ ఎకానమీని పెంచాలి

ముంబయి, అహ్మదాబాద్‌లో నిర్వహించిన కోల్డ్‌ప్లే కాన్సర్ట్‌లను చూసే ఉంటారు. ఇలాంటి లైవ్ కాన్సర్ట్‌లకు మన దేశంలో మంచి స్కోప్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆర్టిస్టులు భారత్ వైపు ఆకర్షితులవుతున్నారు. అందుకే గత 10ఏళ్లుగా లైవ్ ఈవెంట్లు, కాన్సర్ట్‌ల ట్రెండ్ పెరుగుతోంది. ఈ కాన్సర్ట్ ఎకానమీ రంగం దేశంలో ఏటా వృద్ధి చెందుతోంది. డ్యాన్స్ మ్యూజిక్, స్టోరీటెల్లింగ్‌కు సంబంధించిన వారసత్వం భారత్‌కు ఉంది. అందుకే కాన్సర్ట్‌లకు విశేష ఆదరణ లభిస్తుంది. ఇందుకు తగ్గ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటు రంగాలు దృష్టి సారించాలి.

- నరేంద్ర మోడీ, భారత ప్రధాని

Tweet

ఎందుకు కుదరదో హుందాగా చెప్పండి!

బండి సంజయ్ గారు, గద్దర్ భావజాలం కమ్యూనిస్టు భావజాలం అవ్వొచ్చు. ఆయనకు నక్సలిస్ట్ చరిత్ర ఉండొచ్చు. కానీ ఆయన తెలంగాణ ఉద్యమకారుడు. ఆయన పాటలతో ఈ ప్రాంతంలో చైతన్యం తీసుకొచ్చిన వ్యక్తి. ఆలాంటి వారికి అవార్డు ఇవ్వడం కరెక్టే. మిమ్మల్ని ఎందుకు ఇవ్వలేదని అడిగితే.. ఆ అవార్డు ఎంపికకు మా ప్రభుత్వానికి సంబంధం లేదు. ఓ బోర్డు వారిని ఎంపిక చేస్తుందని హుందాగా చెప్పవచ్చు. కానీ చనిపోయిన ఆయనను నిందించవద్దు. మీరు అవార్డు ఇచ్చిన ఇవ్వకపోయినా తెలంగాణ ఉన్నంత వరకు గద్దర్ పాట వినిపిస్తూనే ఉంటుంది.

- సూర్య

డబ్బు అవసరమే.. కానీ

ఓ పురుషుడికి పెళ్లైనా, కాకున్నా, సన్యాసం స్వీకరించనంత వరకూ జీవితానికి డబ్బు అవసరం. ఆ డబ్బు జీతం ద్వారానో, ఆదాయం ద్వారానో ఎలాగోలా సంపాదించాలి. అయితే అవన్నీ మనకున్న తెలివి తేటలు, శక్తియుక్తులు, కృషికి తగినట్లుగా ఉండాలి. లేదంటే మనకి మనమే విలువ ఇచ్చుకోనట్లు. అలా సంపాదించే డబ్బు మన జీవితంలో మన అవసరాలు తీరుస్తూ, ఎప్పుడో విలాసంగా గడిపేలా ఉండాలి. అంతేకానీ కొందరు జీవితమంతా విలాసంగా బతకాలనే ఆలోచనతో చేతిలో ఉన్న జీవితాన్ని దుర్భరం చేసుకుంటారు.

- శ్రీకాంత్ మిర్యాల

లింగమనేని శివరామ ప్రసాద్
సామాజిక, రాజకీయ విశ్లేషకులు
79813 20543

సామాజికం

జల భద్రతే.. భవిష్యత్ భరోసా!

ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా సుమారు 18 శాతం ఉన్నా ప్రపంచంలోని మంచి నీటి వనరులలో 4 శాతం మాత్రమే కలిగి ఉంది. ప్రస్తుతం దేశంలో మూడింట ఒక వంతు జనాభా నీటి కొరతను ఎదురుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. పోను పోను పరిస్థితులు మరింతగా విషమించి 2050 నాటికి నీటి కొరత పెచ్చరిల్లి దేశంలోని సగం జిల్లాలు తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొనున్నాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుత పోకడలు కొనసాగితే, 20 ఏళ్లలో భారత దేశంలోని మొత్తం 60 శాతం జలాశయాలు ప్రమాదకర స్థితిలో ఉంటాయి.

దేశంలో లభ్యమవుతున్న నీటి వనరులలో 85 శాతం పంటల సాగుకి, ఆ తర్వాత గృహావసరాలు, పారిశ్రామిక రంగం ఈ నీటిని అత్యధికంగా వినియోగించుకుంటున్నాయి. నగరాల్లో నిత్యం ఉత్పన్నమౌతున్న 7,200 కోట్ల లీటర్లకు పైగా మురికి నీటిలో 28 శాతం మాత్రమే శుద్ధికి నోచుకుని మిగిలినదంతా నదులు, సరస్సులలో కలిసి వాటిని విషతుల్యం చేస్తోందని నీతి ఆయోగ్ హెచ్చరించింది. ఈ వ్యర్థ జలాలను శుద్ధి చేసి పునర్వినియోగించడం వలన 75 శాతం పరిశ్రమల అవసరాలు తీర్చవచ్చని నిపుణులు వెల్లడిస్తున్నారు. సమర్థవంతమైన నీటి పారుదల వ్యవస్థల ఏర్పాటు (ఉదా. డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు) తక్కువ నీటిని వినియోగించే పంటలను పండించడం, శుద్ధి చేసిన వ్యర్థ జలాలను వినియోగించడం ద్వారా వ్యవసాయంలో నీటి వినియోగాన్ని నియంత్రించి నీటి కొరతను అధిగమించవచ్చు.

అతి పెద్ద భూగర్భజల వినియోగదారులం..

భారతదేశంలో భూగర్భ జలాల వెలికితీత దశాబ్దాలుగా పెరుగుతోంది. వేగవంతమైన గ్రామీణ విద్యుదీకరణ, ఆధునిక సాంకేతికతల లభ్యతతో 1960 దశకం నుండి ఆహార భద్రతను కల్పించడానికి ప్రభుత్వం వ్యవసాయానికి మద్దతుగా భూగర్భ జలాలను భారీగా తోడటాన్ని ప్రోత్సహించింది. దీని వలన బోర్‌వెల్‌ల సంఖ్య గత 5 దశాబ్దాలలో 1 మిలియన్ నుండి 30 మిలియన్లకు పెరిగి భారత దేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద భూగర్భజల వినియోగదారుగా చేసింది. సంవత్సరానికి 230 క్యూబిక్ కిలోమీటర్ల భూగర్భ జలాలను అనగా ప్రపంచంలోని భూగర్భజలాల్లో నాలుగింట ఒక వంతు పైనే భారత్ వినియోగిస్తోంది. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు భూగర్భ జలాలు ప్రధాన వనరుగా మారాయి. దేశంలో 60 శాతం కంటే ఎక్కువ నీటి పారుదల వ్యవసాయం, గ్రామీణ నీటి డిమాండ్‌లో 85 శాతం, పట్టణ నీటి డిమాండ్‌లో 50 శాతం భూగర్భ జలాల ద్వారా తీర్చబడుతోంది. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం సుమారు 17శాతం భూగర్భ జలాల బ్లాక్‌లు తిరిగి నింపబడుతున్న దానికంటే వేగంగా సంగ్రహించ బడుతున్నాయి. భూగర్భ, ఉపరితల నీటి వనరుల కొరత సంక్షుభిత స్థాయికి చేరడానికి కారణాలు అనేకం. ప్రధానంగా జనాభా పెరుగుదల, విచక్షణా రహితంగా నీటి వనరుల వినియోగం, సమర్థవంతంగా జల సంరక్షణ విధానాల నిర్వహణలో వైఫల్యం, రైతులు సాగునీరు ఎక్కువగా అవసరం అయ్యే పంటలను పండించడం వలన జల వనరులపై ఒత్తిడి పెరిగిపోతోంది.

జలాశయాలు భళీ అయితే..

విస్తృతమైన నదీ వ్యవస్థను కలిగివుండి చైనా, అమెరికా తర్వాత పెద్ద సంఖ్యలో (5334) ఆనకట్టలు, బ్యారేజీలు, రిజర్వాయర్లు ఉన్నప్పటికీ, దేశంలో సురక్షితమైన తాగునీరు, సుస్థిర వ్యవసాయ నీటిపారుదల సౌకర్యాల కొరత ఉంది. ఆనకట్టలలో 234 ప్రధాన డ్యాం నిర్మించి 100 సం.లు పైబడగా, 50 నుండి 100 సం.ల మధ్యలో 1034 డ్యాంల నిర్మాణం జరిగింది. దేశంలోని భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు ఒక్కసారి నిండితే రెండేళ్లపాటు నీటి భద్రత లభిస్తుంది. అయితే నిర్వహణా లోపం వలన వీటి స్థూల నీటి నిల్వ సామర్థ్యం 325.45 బీసీఎంల (11484.50 టీఎంసీ) నుండి ప్రత్యక్ష నీటి నిల్వ సామర్థ్యం 8796.64 బీసీఎంల (సుమారు 8797 టీఎంసీ) లకు తగ్గిపోయింది. దురదృష్టవశాత్తు మరమ్మత్తులు కొరవడి నీటి లీకేజి, పూడికలు, అసంబద్ధంగా నీరు విడుదల చేయడం, నీరు ఆవిరిగా మారడం వల్ల నిండు జలాశయాలు ఖాళీ అవుతున్నాయి. కేవలం ప్రాజెక్టులను ఆధునీకరించక పోవడం వలన 2688 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయాము. ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పటిష్టీకరించుకుని పూర్తి స్థాయిలో నీటి నిల్వ సాధించాలి.

నదుల అనుసంధానం గేమ్ చేంజర్

ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కూడా పూర్తి అయితే మరో 29.615 బీసీఎంల (సుమారు 1046 టీఎంసీల) జలాలు అందుబాటులోకి వస్తాయి. ప్రతి ఏడాది సుమారు 1200 బీసీఎంల (దాదాపు 42,378 టీఎంసీలు) వర్షపు నీరు సముద్రంలో కలుస్తోంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ నీటి సంవత్సరం తొలి అర్ధ భాగంలోనే 11,082 టీఎంసీల నీళ్లు అందుబాటులోకి వస్తే వినియోగించుకున్నది 972.83 టీఎంసీలు మాత్రమే. వృధాగా సముద్రంలో కలుస్తున్న విలువైన నీటిని నదుల అనుసంధానం ద్వారా దారి మళ్లించి వినియోగించుకోగలిగితే దేశంలో సాగు నీరు, తాగునీరు ఇబ్బందులకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో రాజస్థాన్‌లో పదకొండు నదుల అనుసంధానం కోసం రూ.40 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక శుభ సంకేతంగా, నదుల అనుసంధాన ప్రక్రియలో కీలక పరిణామంగా భావించాలి. ప్రయోగాత్మకంగా పట్టిసీమ నీటిని కృష్ణా ఆయకట్టుకు తరలించి సత్ఫలితాలు సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.70వేల కోట్లతో వంశధార- గోదావరి- కృష్ణా-పెన్నా నదుల అనుసంధాన ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం ప్రధాని మోడీతో చేసిన చర్చలు ఫలప్రదం అవుతాయని ఆశిస్తున్నారు.

శుద్ధి చేస్తున్న నీరు 28 శాతమే!

మన దేశంలో నదీ జలాలు, భూగర్భ జలాలు ఇప్పటికే కలుషితమయ్యాయి. నగరాల్లో నిత్యం ఉత్పన్నమౌతున్న 7,200 కోట్ల లీటర్లకు పైగా మురికి నీటిలో 28 శాతం మాత్రమే శుద్ధికి నోచుకుని మిగిలినదంతా నదులు, సరస్సులలో కలిసి వాటిని విషతుల్యం చేస్తోందని నీతి ఆయోగ్ హెచ్చరించింది. ఈ వ్యర్థ జలాలను శుద్ధి చేసి పునర్వినియోగించడం వలన 75 శాతం పరిశ్రమల అవసరాలు తీర్చవచ్చని నిపుణులు వెల్లడిస్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా స్థానికంగా భూగర్భ జల మట్టాలను పెంచుకోవాలి. ప్రధాన జలాశయాలనే నమ్ముకోకుండా ఎక్కడికక్కడ చిన్న నీటి పారుదల వ్యవస్థలను, స్థానిక నీటి వనరులను బలోపేతం చేయాలి. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకేలా చర్యలు చేపట్టి నీటి వనరులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. జలాశయాలలో నీటి సంరక్షణ, నదుల అనుసంధానం, నీటి పొదుపు వంటి బహుముఖ చర్యలతో నీటి భద్రతను సాకారం చేయవచ్చు.

అనంతుల మధు
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ యువజన సంఘం,
95058 66698

నివేదన

నిరుద్యోగులను నిస్తేజంలోకి నెడతారా..?

గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 ఏళ్ల నుండి 61 ఏళ్లకి పెంచి నిరుద్యోగ యువత నోట్లో మట్టి కొట్టింది. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆర్థిక ఇబ్బందుల సాకులు చూపుతూ మరోసారి ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 2 సంవత్సరాలు పెంచాలని ఆలోచిస్తున్నట్టు తెలుస్తుంది. ఇదే జరిగితే స్వరాష్ట్ర సాధనలో భాగస్వామ్యం అయి, కోటి ఆశలతో కొత్త నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న విద్యార్థి నిరుద్యోగ యువతకి తీరని అన్యాయం చేసుడే అవుతది అని ప్రభుత్వం గుర్తించాలి. ఆ నిర్ణయం ముమ్మాటికీ నిరుద్యోగ యువత జీవితాలను నిస్తేజంలోకి నెట్టి వేసే ప్రయత్నమే అవుతుంది.

అసలు తెలంగాణ ఉద్యమం మొత్తం ఉద్యోగ నియామకల నినాదం మీదనే కొనసాగింది కదా...? నిజాం పాలనలోను, సమైక్య పాలనాలోనూ తెలంగాణ ప్రాంత నిరుద్యోగ యువతకు దక్కవలసిన ఉద్యోగల కోసమే ఆరు దశాబ్దాల ఆత్మ గౌరవ పోరాటలు కొనసాగింది. న్యాయంగా తెలంగాణ ప్రాంత బిడ్డలకు దక్కవలసిన ప్రభుత్వ ఉద్యోగాల నియామకం కోసమే ముల్కి-గైర్ ముల్కి పోరాటం అయినా, ఇడ్లీ - సాంబార్ గో బ్యాక్ ఉద్యమం అయినా, 1969 కాల్పులు అయిన, పాల్వంచ పోరాటం అయినా, తొలి దశ ఉద్యమం నుండి మలి దశ పోరాటం వరకు ఆరు దశాబ్దాల ఉద్యమంలో విద్యార్థి, నిరుద్యోగ యువత పాల్గొని సమైక్య పాలకుల తుపాకీ తూటాలకి బలి అయింది, కేసుల పాలు అయింది.

ఉద్యమంలో కీలకపాత్ర వారిదే!

ఇక్కడ ప్రధానంగా ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాలలో ఎక్కువ నష్టపోయింది, విద్యార్థులు, నిరుద్యోగ యువతనే అనేది అందరూ గుర్తించాల్సిన అవసరం ఉంది. తొలి దశ ఉద్యమంలో అయినా, మలిదశ పోరాటంలో అయినా విద్యార్థి, నిరుద్యోగ యువత సంవత్సరాల తరబడి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోరుతూ కళాశాల తరగతులు బహిష్కరించి రోడ్లపైకి వచ్చి వివిధ పోరాట పద్ధతులతో తమ న్యాయమైన పోరాటం కొనసాగించారు... ఈ సమయంలో విద్యార్థి, నిరుద్యోగ యువతపై కేసులు కావడం ఒక ఎత్తు అయితే... లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల తరబడి తమ చదువులు కోల్పోయారు, యూనివర్సిటీ వార్షిక పరీక్షలు ఎగ్జామ్స్ రోజు కూడా వాయిదా పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. నాటి చదువులు గందరగోళం మధ్య కొనసాగి అనేక రకాలుగా విద్యార్థులు నష్టపోయింది... తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు ఉంటుంది ఉద్యోగాలు వస్తాయనే కదా...? అప్పటికి చదువులు పూర్తి అయి, ప్రభుత్వ నోటిఫికేషన్‌ల కోసం ఒక వైపు ఎదురు చూస్తూనే మరొక వైపు తెలంగాణ రాష్ట్రం వస్తే మంచి ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చి తమ బతుకులు బాగుపడతాయని తెలంగాణ నిరుద్యోగ యువత రోడ్లపైకి వచ్చి పోరాడింది.

ఆర్థిక ఇబ్బందుల సాకు చూపి..

చివరికి ఉద్యమ సమయంలో సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌లు అంతత మాత్రమే విడుదల అయినా, కనీసం ప్రయివేట్ సెక్టార్‌లో కూడా సరైన జాబ్స్ దొరకక విద్యార్థులు ఉద్యమంలో చదువుకు దూరం అయి, సంపాదించే వయసులో యువత ఉద్యమం బాట పట్టి తమ విలువైన యవ్వనం కోల్పోయి, ఉద్యోగాలకు ఏజ్ బార్ అయి తీవ్ర కుంగుబాటుకు గురి అయి, నిస్పృహకి లోనూ అయి స్వరాష్ట్రంలో అయినా తమ బతుకులు మారుతాయని విద్యార్థి, నిరుద్యోగ యువత ఎదురు చూస్తోంది. కానీ ఆర్థిక ఇబ్బందుల సాకులు చూపుతూ మరోసారి ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు ప్రభుత్వం పెంచాలనుకుంటే స్వరాష్ట్ర సాధనలో భాగస్వామ్యం అయి, కోటి ఆశలతో కొత్త నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న విద్యార్థి నిరుద్యోగ యువతకి తీరని ద్రోహం చేసుడే అవుతది అని ప్రభుత్వం గుర్తించాలి. ప్రభుత్వ ఉద్యోగులు చాలా మంది రిటైర్మెంట్ నాటికి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అందుకే ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఈ నిర్ణయాన్ని వ్యతికిస్తున్నారు.

ఈ ఆలోచన ఉంటే విరమించుకోవాలి!

నవ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిస్తే తక్కువ పే స్కేల్‌తో... ఎక్కువ పని, ప్రజెంట్ జనరేషన్ ఆలోచనలతో వేగంగా పని చేయగలుగుతారనే కనీస సోయి కూడా ప్రభుత్వ పెద్దలకు లేకపోవడం శోచనీయం. ఆరు దశాబ్దాల ఆత్మగౌరవ పోరాటంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత తొలి దశ ఉద్యమంలో సమైక్య పాలకుల తుపాకీ తూటలకి ఎదురు నిలిచి ప్రాణాలు కోల్పోయి, మలిదశ ఉద్యమంలో ఆత్మ బలిదానాలు చేసుకున్న ఆ విద్యార్థి అమరుల కన్నకల ఒక్కటే తమ తర్వాత తరం విద్యార్థి, నిరుద్యోగ యువతకు అయినా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దక్కాలనే...!

అమరుల ఆశయాలు విద్యార్థి, నిరుద్యోగ యువత ఆశలు వమ్ము చేయకుండా గత ఎన్నికల సందర్భంగా విద్యార్థి, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసి, ప్రభుత్వ అన్ని శాఖలలో ఖాళీగా పోస్ట్‌లను భర్తీ అయ్యేలా జాబ్ కేలండర్ విడుదల చేయాలనీ, ఆర్థిక ఇబ్బందుల పేరుతో ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 63 సంవత్సరాలకి పెంపు ఆలోచనపై ఏమైనా ఉంటే ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని కోరుతున్నాం. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి నిరుద్యోగ సోదరులు మరో పోరాటానికి సిద్ధం కాక తప్పదు. ఉద్యోగ విరమణ వయసు పెంపుపై జరుగుతున్న ప్రచారంపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం.

రాజకీయం

జంక్షన్‌లో తెలంగాణ పాలిటిక్స్!

"సగటు మనిషి ఒట్ల చిత్తనాలు/ మొలకెత్తని బంజరు భూములు" అని ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించుకోని చట్టసభలను, రాజకీయాలను, రాజకీయ నాయకుల తీరుని వ్యంగ్యంగా కామెంట్ చేస్తాడు అక్షర క్షిపణి యోధుడు అలిశెట్టి ప్రభాకర్. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు గత ప్రభుత్వ హయాంలో మొలకెత్తలేదు. అందుకే ఎన్నో ఆశలతో కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు ప్రజలు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బలం బలగం రీత్యా బలమైన స్థితిలోనే ఉంది. అయితే ఏడాది గడిచిన ఈ ప్రభుత్వ పాలనలో కూడా ఇంకా పెద్దగా మొలకలు రాలేదు. రానున్న నాలుగేళ్లలో కాంగ్రెస్ పాలన ఎలా ఉంటుందేనని ఆసక్తికరమైన ప్రశ్న ఉదయిస్తోంది.

బర్ల నుండి పాలు పిండినట్లుగా ప్రజల నుండి పన్నులను కాలువలుగా పాలకులు పిండుతూనే ఉన్నారు. ఆ కాలువలు పారించుకున్నా గాని ప్రజల మళ్లకు మాత్రం నీరు చేరుతనే లేదు. గతంలో పన్నుల కుప్ప బడ్జెట్ కాలువను కాళేశ్వరంలోకే పారించిండు కేసీఆర్. ఆ నియంతృత్వ పాలన ముగిసి కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది నెలన్నర గడిచింది. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రజాపాలన మొదలైంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చిన వాటిలో కొన్ని అమలు, మరి కొన్ని అమలు దారిలో, పెట్టుబడుల ప్రయత్నాలు, సంచలన హైడ్రా, మూసీ యాక్షన్స్, ప్రతి పక్షాల రియాక్షన్స్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయం నేడు ఇంట్రెస్టింగ్ సిట్యువేషన్‌లో ఉంది.

సవాళ్లూ, ప్రతి సవాళ్లూ..

రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను బాగానే చీల్చి చెండాడుతున్నట్లే కనిపిస్తుంది. కాకపోతే బీజేపీపై కొంచెం తక్కువే అనే భావం ప్రజల్లో ఉంది. బీఆర్ఎస్‌పై మాత్రం మాటల వేడి కొనసాగుతూనే ఉంది. కేసీఆర్ పై, కేటీఆర్ పై మాటల తూటాలు పేలుతూనే ఉన్నాయి. ఫాం హౌస్ నుంచి రమ్మని కేసీఆర్‌ను కవ్విస్తున్నాడు కూడా.. కానీ ఇదే సంవర్ధంలో రాష్ట్రంలో ' ఏడాది పాలన కొంచెం మోదం – కొంచెం ఖేదం' అన్నట్లే ఉంది. ఆరు గ్యారెంటీలు అధికారంలోకి రాగానే అమలు చేస్తాననే వాగ్దానం బీఆర్ఎస్‌పై పైచేయి హస్తం సాధించింది. కేసీఆర్ కుటుంబ పాలన, దొరతనపు అహంకారపు నియంతృత్వ ధోరణిని ప్రజలు వ్యతిరేకించారు. అందుకే కాంగ్రెస్‌కు తెలంగాణను ప్రజలు అప్పగించారు. అయితే ఆరు గ్యారంటీలలోని మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే వంట గ్యాస్ సిలిండర్ హామీ మాత్రమే సంపూర్ణంగా అమలు అవుతుంది. ప్రతీ నెలరూ.2500లు ఇచ్చి మహిళలను మహాలక్ష్మీలను చేస్తామన్న హామీ ఇంకా అమలు కాలేదు.

హామీల అమలు వేగవంతం కావాలి!

ఇక ప్రభుత్వం అందరికీ చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీలో లక్ష పైగా ఉన్న రైతులకే మాత్రమే మాఫీ జరిగింది. కొద్ది చోట్ల లక్షన్నర రుణమాఫీ కూడా అయ్యింది. కానీ మిగతా రెండు లక్షల రుణాలున్న రైతుకు మాత్రం మాఫీ జరగలేదు. ఆ రైతు ఆశ అడియాసే అయ్యింది. మరోవైపు అవసరమైన రుణాలు లభించక రుణభారంతో తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు 409కి చేరాయని ప్రతిపక్షం లెక్కలతో సహా చెబుతున్నది. ఇంకా ఈ ఆత్మహత్యలు ఎందుకు? వాటిని పరిశీలించి ఆపే యత్నాలు ఈ ప్రభుత్వం చేయాలి. రైతు భరోసాను 8 నెలల తర్వాత ఈ వారమే అందించారు. ప్రతి క్వింటాలుకు వరికి 500ల బోనస్ హామీపై అధికారులు కొర్రీలు పెడుతుండటంతో పంట ఎండినంక ఇంకేంటి ప్రభుత్వం ఇచ్చేది అని రైతులు భావిస్తున్నారు.

కొన్ని పథకాలు ఓకే..

గృహ జ్యోతికింద పేదింటికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు హామీ దళిత, బహుజన ఇళ్లల్లో కరెంటు భారం కొంత తీరింది. యువ వికాసం కింద విద్యార్థులకు 5లక్షల భరోసా కార్డు ఇవ్వనే లేదు. ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ అనే హామీకి పునాది రాయి కూడా వేయలేదు. అయినా ఇప్పుడున్న స్కూల్స్‌నీ అభివృద్ధి చేయకుండా వాటిని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్లకుండా ఇంటర్నేషనల్ స్కూల్‌తో విద్యార్థులకు ఒరిగేది ఏమీ లేదు. ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల భారం తగ్గేది లేదు. కామన్ స్కూల్ సిస్టం కష్టజీవి బిడ్డకు ఉయోగం. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలి. గ్రూప్ 1,2 ఇతర పోస్టులు 55వేలు ఇచ్చింది కానీ గత ప్రభుత్వం ప్రకటించినవి కూడా ఇందులో ఉన్నాయి. పెద్దోళ్లకు చేయూత, ఆడబిడ్డలకు తులం బంగారం ఇంకా అడుగు పడలేదు. అందుకే ఆడబిడ్డలకు 80వేలు భాకి ఈ ప్రభుత్వం ఉందని విమర్శ చేస్తున్నారు. అభయహస్తం అమలుపై నిలదీస్తున్నారు.

హైడ్రాపై వ్యతిరేకత సహజమే!

మూసీ ప్రాజెక్ట్ శుద్ధి పేరుతో ప్రపంచబ్యాంకు నిధులు తెచ్చి కార్పొరేట్‌లకు వ్యాపార బిల్డింగ్స్ కట్టబెట్టే పని చేస్తూ పేదలు గతిలేక వేసుకున్న గూడులను బుల్డోజర్లతో కూల్చడంపై పెద్ద వ్యతిరేకత వచ్చింది ప్రభుత్వం మీద. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు దీనిపై బీఆర్ఎస్, బీజేపీ రంగంలోకి దూకాయి. వామపక్షాలు కూడా కదనరంగంలోకి వచ్చాయి. మొదట బీఆర్ఎస్ ఈ సమస్యను ఎత్తుకున్నది చివరగా బీజేపీ పట్టుకున్నది. మధ్యలో వామపక్షాలు వచ్చి పోయాయి. అంతేకాక బీఆర్ఎస్ కోల్పోయిన ప్రతిష్టకు అవకాశం హైడ్రా ఇచ్చింది. మొదట ధనవంతుల మీద హైడ్రా పడటంతో ప్రభుత్వానికే అనుకూలత ఉన్నది. క్రమంగా పేదలు, మధ్యతరగతి వర్గాలకు వచ్చే సరికి ప్రతిపక్షాలకు కాంగ్రెస్సే చాన్స్ ఇచ్చినట్లు అయ్యింది. పథకాల అమలు, బలమైన ప్రాతినిధ్య వర్గాల నేపథ్యంలో తెలంగాణలో కాంగ్రెస్ బలమైన స్థితిలోనే ఉంది. బీజేపీ, బీఆర్ఎస్ వర్గాలు చేర్చుకోవడం, నిలబెట్టుకోవడం అవి ఇస్తున్న ప్రాధాన్యతలు, అవి నిర్వహించే పైట్‌నీ బట్టి వర్గాల మార్పు జరగొచ్చు. బీఆర్ఎస్ తన సొయిని నిలబెట్టుకోవడానికి కృషి మొదలెట్టింది. బీజేపీ దాన్ని లాక్కునే ప్లాన్‌లో ఉంది. ఏమైనా తెలంగాణ ప్రస్తుత పొలిటికల్ జంక్షన్‌లో ఉన్నది.

ఏ. విజయ్ కుమార్
డీమైఫీఐ
95737 15656

మాకు పెన్షన్ పెంచండి!

బొగ్గు గనులలో దాదాపు 30 నుంచి 40 సంవత్సరాలు అహర్నిశలు చెమట, రక్తం ధారపోసి దేశ ప్రగతికి, పరిశ్రమలకు ఇంధనం, విద్యుత్ శక్తికి బొగ్గును అందిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చాలా ఉదాసీన వైఖరి అవలంబిస్తోంది. ఫలితంగా వారు దిక్కుతోచని స్థితిలో అనారోగ్యంతో చాలీచాలని పెన్షన్‌తో రోజు గడవడమే ఒక మహాభాగ్యముగా ఉంటున్నారు. పెన్షన్ పెంచమని ప్రార్థిస్తుంటే నిధులు లేవనడం ఎంత మాత్రం న్యాయం. 1998లో పెన్షన్ స్కీం మొదలైనప్పటి నుండి లక్షల మంది కార్మికుల జీతాల నుండి పెన్షన్ ఫండ్ నిధులు ఏర్పడుతూనే ఉన్నాయి. ఈ పెన్షన్ నిధులు సరిపోవడం లేదని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. టన్నుల కొద్ది బొగ్గు ఉత్పత్తి ఫలితంగా కోట్లాది రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయా బొగ్గు కంపెనీ నుండి లాభాలు అందిస్తున్నారు. ప్రస్తుతం నిల్వ ఉన్న నిధులు 2031 సంవత్సరం వరకు పెన్షన్ చెల్లించుటకు మాత్రమే సరిపోతాయని గత రెండు సంవత్సరాలుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ధర్మకర్త మండలి సమావేశంలో చర్చిస్తూ పెన్షన్ కొనసాగించుటకు నిధులు ఆయా బొగ్గు కంపెనీల బాధ్యతగా సమకూర్చాలని తెలుపుతున్నారు. కానీ ఇంతవరకు ఒక నిర్ణయం జరగడం లేదు. పెన్షన్ పెంపుదల చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా దాదాపు 100కు పైగా పార్లమెంట్ సభ్యులకు కేంద్ర మంత్రులకు ముఖ్యంగా బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి దేశవ్యాప్తంగా ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు పలుచోట్ల విజ్ఞాపన పత్రాలు అందజేస్తున్న ఫలితం కల్పించడం లేదు దేశంలో బొగ్గు ప్రాంతాల పార్లమెంట్ సభ్యులు రిటైర్డ్ ఉద్యోగుల దీనస్థితిని దృష్టిలో ఉంచుకొని రాబోయే వచ్చే పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో పెన్షన్ పెంచుటకు ఒక నిర్ణయం తీసుకోవాలని అచేతన స్థితిలో ఉన్న మేం వేడుకొంటున్నాం.

-చందంరాజు రాంచందర్ రావు
9849592958

పబ్లిక్ పల్స్ పేజీకి, సాహితీ సౌరభం పేజీకి రచనలు పంప

ఈనాడు

రక్షకులే తక్షకులై...

ప్రజల్లో నమ్మకాన్నీ, గౌరవాన్నీ పోగొట్టుకున్న పోలీసు యంత్రాంగం శాంతిభద్రతలను సమర్థంగా సంరక్షించలేదు. దేశవ్యాప్తంగా చాలామంది ఖాకీలపై జనంలో ఇలాంటి తిరస్కార భావమే పెల్లుబుకుతుంటుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీనికి కారణం- చితక్కొట్టడం, కల్పిత సాక్ష్యాలు పుట్టించడం తప్ప శాస్త్రీయంగా నేరపరిశోధన చేసే పోలీసులు ఎంతోమంది లేరన్న అభిప్రాయం ప్రజల్లో పాతుకుపోయింది. అందులో అవాస్తవమేమీ లేదని రుజువు చేస్తూ, లాకప్పుల్లో చిత్రహింసలు అడ్డూఅదుపూ లేకుండా జరుగుతున్నాయి. వాటి ధాటికి ప్రాణాలు కోల్పోతున్న బక్కజీవుల విషాదగాథలూ తరచూ బయటపడుతున్నాయి. అలాంటి ఒక కేసులో హిమాచల్ ప్రదేశ్ ఐజీ జెడ్.హెచ్.జైదీతో పాటు మరో ఏడుగురు ఖాకీలకు తాజాగా జీవితఖైదు పడింది. కస్టడీలో చిత్రవధలు, మరణాల ఘటనలు పెరుగుతుండటం- మానవ హక్కులు ఎంత ఘోరంగా ఉల్లంఘనకు గురవుతున్నాయో పట్టిచూపుతోందన్న కోర్టు వ్యాఖ్య అక్షరాలా సత్యమే. రక్షకులే తక్షకులై నోరులేని జనాన్ని కాటేస్తుండటం క్షమార్హం కాదు! హింసాత్మక పద్ధతుల్లో నిజానిజాల నిర్ధారణకు పూనుకునే పోలీసులెవరైనా సరే, శిక్షార్హులే!

స్వేచ్ఛగా, గౌరవప్రదంగా జీవించే హక్కు పౌరులందరికీ ఉంది. నిందితులపై నేరారోపణలను చట్టబద్ధంగా నిరూపించి, చట్టబద్ధంగానే శిక్షించాలని భారత సంవిధానం గిరిగీసింది. కానీ, చిత్రహింసల కార్ఖానాలుగా వర్ధిల్లుతున్న పోలీస్ స్టేషన్లలో రాజ్యాంగ నిర్దేశాలన్నీ నీరుగారిపోతున్నాయి. ఏపీలో జగన్‌మోహన్ రెడ్డి పాలనను విమర్శించినందుకు అప్పటి ఎంపీ రఘురామపై పోలీసులు కత్తిగట్టారు. ఆయనపై రాజద్రోహం కేసు బనాయించి అరెస్టు చేశారు. రాణాలో రఘురామపై తీవ్ర భౌతికదాడి జరిగినట్లు ఆ తరవాత వెల్లడైంది. ఇక సామాన్యుల పరిస్థితి అయితే మరీ భయంకరం. అనుమానం మీద మనుషులను స్టేషన్‌కు పట్టుకుపోయి ఇష్టారీతిన కొట్టే రాక్షసత్వం రాష్ట్రాలకతీతంగా రాజ్యమేలుతోంది. అలాంటి అమానుషాల్లో వెలుగులోకి వస్తున్నవి కొన్నే. సర్కారీ లెక్కల ప్రకారం- 2014 నుంచి 2022 మార్చి మధ్యలో దేశవ్యాప్తంగా పోలీస్ కస్టడీలో 1095 మంది మరణించారు. మృతుల్లో అత్యధికులు పేదలు, అణగారిన వర్గాలవారే. అన్యాయంగా నిండు ప్రాణాలను బలిగొంటున్న కర్కశ ఖాకీల్లో ఎంతమందికి శిక్షలు పడుతున్నాయంటే- చాలా తక్కువే. చట్టబద్ధమైన పాలనాదర్శాలకు పాతరేస్తున్న దౌర్భాగ్య పరిస్థితులివి!

సామాజిక సంస్కర్తలుగా పనిచేస్తూ స్వతంత్ర భారత పురోగతికి పోలీసులు తోడ్పడాలని బాపూజీ ఆకాంక్షించారు. కానీ, దుర్రాజకీయ చదరంగంలో పావులవుతున్న ఖాకీల్లో చాలామంది జనంపై జులుం చేయడమే పనిగా పెట్టుకుంటున్నారు. అలాంటి అవాంఛనీయ ధోరణులను నివారించడానికి న్యాయపాలిక పలు మార్గదర్శకాలను జారీచేసింది. వాటిని ఖాతరుచేయని పోలీసు యంత్రాంగం- 'సంఘటిత నేరగాళ్ల బృందం'గా ఛీత్కారాల పాలవుతోంది. గతంలో ఊళ్లలో గొడవలన్నీ దాదాపుగా రచ్చబండలూ పెద్దమనుషుల సమక్షంలోనే సామరస్యంగా పరిష్కారమయ్యేవి. ఆ పద్ధతి కనుమరుగయ్యాక చిన్నా పెద్దా వివాదాలన్నీ పోలీసుల దగ్గరికే వస్తున్నాయి. నేరాలూ అంతకంతకూ పెరుగుతున్నాయి. సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్ సిగ్నళ్లు, కాల్‌డేటాలు, ఇతర సాంకేతిక వనరుల సాయంతో కేసులను సులువుగా కొలిక్కి తీసుకురాగలిగిన రోజుల్లో 'థర్డ్ డిగ్రీ' ప్రయోగాలు అనాగరికమైనవి. అధికారులే అరాచకశక్తులైతే- సామాజిక, ఆర్థిక ప్రగతి దిగనాసిల్లిపోతుంది. పాలకులు ప్రజల మేలు కోరేవారైతే- వీలైనంత త్వరగా పోలీసు సంస్కరణలకు శ్రీకారం చుట్టాల్సిందే!

తక్కువ సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం అనుభవంతో వస్తుంది. వ్యక్తిగత, వ్యాపార జీవితాలను బ్యాలన్స్ చేసుకోవడానికి అదే తోడ్పడుతుంది. అంతేకానీ, మొదటి రోజు నుంచే అద్భుతాలు చేసేయాలని తొందర పడకూడదు.

– డా.సంజీవ్ గోయెంకా

సంగీత పాఠాల పురందరదాసు

భక్తి సాహిత్యంలో 'దాస సాహిత్యా'నికి ఎంతో గుర్తింపు ఉంది. అది తెచ్చింది ప్రముఖ వాగ్గేయకారుడు, కర్ణాటక సంగీత పితామహుడు పురందరదాసు. ఆయన క్రీ.శ.1470-1564 మధ్య జీవించినట్లు భావిస్తున్నారు. వేలాది సంకీర్తనలు రాసి సంగీతం సమకూర్చిన పురందరదాసు తిరుపతిలో అన్నమయ్యను కలిశాడని, ఇద్దరూ కలిసి శ్రీవేంకటేశ్వరుణ్ని స్తుతిస్తూ కీర్తనలు పాడారని చెబుతారు.

పురందరదాసు జన్మించింది 'పురందర్ గఢ్' అని కొందరు, శివమొగ్గ దగ్గర ఉన్న 'క్షేమపుర' అని కొందరు భావిస్తారు. తల్లిదండ్రులు లీలావతి, వరద నాయక. పురందరదాసు అసలు పేరు శ్రీనివాస నాయక. శ్రీనివాస మొదట రత్నాల వ్యాపారి, పరమ పిసినారి. దాన-ధర్మ గుణాలు అతనిలో ఏ మాత్రం లేవు. భార్య సరస్వతి సద్గుణ సంపన్నురాలు. ఒకసారి పాండురంగ విఠలుడే బీద బ్రాహ్మణుడి వేషంలో వారింటికి వచ్చి దానం చెయ్యమని అడుగుతాడు. శ్రీనివాస దానమివ్వక పోగా అవమానించి బయటికి వెళ్లిపోతాడు. తరవాత సరస్వతి తన ముక్కెరను తీసి బ్రాహ్మణుడికి ఇచ్చేస్తుంది. దాన్ని అమ్మడానికి ఆ బ్రాహ్మణుడు శ్రీనివాస దుకాణానికే వెళ్తాడు. ముక్కెర తన భార్యదే అని గుర్తు పట్టి, దాన్ని అక్కడే ఉంచి ఇంటి కొస్తాడు. భార్యను ముక్కెర గురించి ప్రశ్నిస్తాడు. ఏం చెప్పాలో తోచక భయంతో లోపలి గదిలోకి వెళ్లి విషం తాగటానికి ప్రయత్నిస్తుంది. అంతలో ఆమె చేతిలో ముక్కెర ప్రత్యక్షమవుతుంది. సంభ్రమాశ్చర్యాలకు లోనైన సరస్వతి దాన్ని భర్తకు చూపెడుతుంది. ఇదంతా పాండురంగ విఠలుడి మహిమ అని భావించిన శ్రీనివాస తన సంపద అంతా బీదలకు దానంచేస్తాడు. విఠలుడి పరమ భక్త కవిగా, పురందరదాసుగా మారిపోతాడు.

కన్నడలో 'దాస సాహిత్యా'న్ని పరిపుష్టం చేసిన త్రిరత్నాల్లో పురందరదాసు ఒకరు. మిగిలిన ఇద్దరిలో వ్యాసరాయలు పురందరదాసు గురువు కాగా, కనకదాసు సమకాలీకుడు. ఒక రకంగా జ్ఞానం, భక్తి, వైరాగ్యాల సంగమమే పురందరదాసు రచనలు. తిరుమల శ్రీవేంకటేశ్వరుణ్ని ఆరాధిస్తూ సంస్కృతంలో సంకీర్తన ఆలపించారు. పురందరదాసు మానవ స్తుతిని, సామాజిక రుగ్మతలను వ్యతిరేకించారు. భగవంతుడి ఆరాధనే శరణమని ఉద్బోధించారు. వీరి రచనలను 'పురందరోపనిషత్' అంటారు. స్వయంగా గురువు వ్యాసరాయలే 'దాసరెందరే పురందర దాసరయ్య' అని ప్రశంసించారు. కర్ణాటక సంగీతానికి ప్రాథమిక పాఠాలను అందించిన సంగీతజ్ఞుడు పురందరదాసు పలు రాగాల సృష్టికర్త కూడా.

పురందరదాసు కీర్తనలను సుప్రసిద్ధ విద్వాంసులు పండిత్ భీమ్‌సేన్ జోషి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, విదుషి గంగూబాయి హంగల్ తదితరులు ఆలపించారు. హంపిలోని ఒక మంటపంలో ఆయన చాలా కాలం నివసించటం వల్ల దానికి పురందరదాసు మంటపం అనే పేరొచ్చిందని అంటారు. ఆయన పరమపదించిన పుష్య అమావాస్య నాడు ఏటా ఆరాధన ఉత్సవం నిర్వహిస్తుంటారు.

– డాక్టర్ నరసింహారావు కల్యాణి

సామాజిక బాధ్యతకు చెల్లుచీటీ

'అమెరికాలో అతి సంపన్నులు, శక్తిమంతులు, అపార పలుకుబడి కలిగిన అతికొద్ది మందితో ఒక కూటమి ఏర్పడుతోంది. దాని వల్ల ప్రజాస్వామ్యానికి, మన హక్కులకు, స్వేచ్ఛకు ముప్పు పొంచి ఉంది' అన్న అగ్రరాజ్య మాజీ అధ్యక్షుడు జో బైడెన్ మాటలకు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం దృశ్యరూపంగా నిలిచింది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, టెస్లా యజమాని ఎలాన్ మస్క్, యాపిల్ సీఈఓ టిమ్ కుక్, టిక్‌టాక్ ముఖ్య కార్యనిర్వహణాధికారి షూ జీ చూ- నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. అమెరికా రాజకీయాలతో కుబేరుల బంధం కొత్తేమీ కాదు. అయితే, వారి పాత్ర తెరవెనకకే పరిమితమయ్యేది. ఈసారి ట్రంప్‌తో అతిసంపన్నుల దోస్తీ- పాలనలోనూ ప్రత్యక్షంగా జోక్యం చేసుకునే స్థాయికి చేరుతుందా అనే చర్చకు తావిచ్చింది.

నిజ నిర్ధారణకు మంగళం

పాలకులు, కుబేరుల స్నేహం ముసుగులో ఆశ్రిత పక్షపాతం, గుత్తాధిపత్యానికి దారి తీస్తుందా అన్న వాదన అటుంచితే- అంతకుమించిన పరిణామమే భయపెడుతోంది. భావప్రకటనా స్వేచ్ఛకు ఇకపై పెద్ద పీట వేస్తామంటూ అటు అమెరికా కొత్త అధ్యక్షుడు, ఇటు టెక్ సంస్థల అధిపతులు ఒకేసారి ప్రకటించి, దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. వాక్ స్వాతంత్ర్యానికి ప్రాధాన్యమివ్వడాన్ని ఎవరూ వ్యతిరేకించరు. అయితే, భావ ప్రకటనా స్వేచ్ఛ పేరిట ద్వేషపూరిత వ్యాఖ్యలు, అసత్యాల వ్యాప్తికి అనుమతిస్తే సమాజంలో కల్లోలం నెలకొనదా అన్నదే కీలక ప్రశ్న. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లకు మాతృసంస్థ అయిన మెటాకు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 300 కోట్ల మంది వినియోగదారులున్నారు. అమెరికావ్యాప్తంగా ఫేస్‌బుక్‌లో థర్డ్ పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ విధానాన్ని నిలిపివేస్తున్నట్లు మెటా ఇటీవల ప్రకటించింది. 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో అసత్యాల వ్యాప్తి మితిమీరిన సమయంలో ఈ వ్యవస్థను ఆ సంస్థ తీసుకొచ్చింది. అందులో భాగంగా, నెట్టింట వైరల్ అవుతున్న పోస్టుల్లో అవాస్తవాల్ని గుర్తించే పనిని స్వతంత్ర సంస్థలకు అప్పగించింది. ఫ్యాక్ట్ చెకర్లు అసత్యమని తేల్చిన పోస్టుల కింద అదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటూ, ఆ సందేశాలు మరింతగా ప్రజల్లోకి వెళ్లకుండా కట్టడి చేసేది. అది ఇతర సామాజిక మాధ్యమాలకూ మార్గదర్శకంగా నిలిచింది. ఇప్పుడు థర్డ్ పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్‌కు బదులుగా కమ్యూనిటీ నోట్స్‌ను తీసుకొస్తున్నట్లు మెటా వెల్లడించింది. డొనాల్డ్ ట్రంప్‌కు సన్నిహితుడు, ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్(ట్విటర్)లో కమ్యూనిటీ నోట్స్ విధానం ఇప్పటికే అమల్లో ఉంది. ఇందులో నిపుణులైన ఫ్యాక్ట్ చెకర్లు ఎవరూ పని చేయరు. కొన్ని అర్హతలున్న 'ఎక్స్' యూజర్లు ఎవరైనా ప్రతి పోస్ట్ కింద తమ అభిప్రాయాన్ని నోట్స్ రూపంలో పోస్ట్ చేయవచ్చు. అలాంటి కమ్యూనిటీ నోట్స్ అన్నీ చదువుకుని, ఆ పోస్ట్ నిజమోకాదో తేల్చుకోవాల్సిన బాధ్యత యూజర్లదే. థర్డ్ పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్‌తో పోలిస్తే ఇది అసత్యాల వ్యాప్తి నిరోధానికి ఏమాత్రం సరిపోదన్నది నిపుణుల మాట.

అసత్యాలు, విద్వేష వ్యాఖ్యల వ్యాప్తిని నివారించడానికి ఇప్పటిదాకా అనుసరిస్తున్న విధానాలను దిగ్గజ సామాజిక మాధ్యమాలు ఒక్కసారిగా నీరుగార్చాయి. 'భావప్రకటనా స్వేచ్ఛ' పేరిట తమ చర్యలను అవి సమర్థించుకుంటున్నాయి. అమెరికాలో ట్రంప్ పాలన మొదలైన సమయంలోనే తీసుకున్న ఈ నిర్ణయాలకు రాజకీయ ఒత్తిళ్లే కారణమనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ మార్పులు సమాజ గతిని ఎలా ప్రభావితం చేస్తాయోనన్న ఆందోళనలు నెలకొన్నాయి.

విద్వేషాగ్నికి ఆజ్యం

వివక్ష, విద్వేషపూరిత వ్యాఖ్యల కట్టడికి విధించిన నిబంధనలన్నింటినీ మెటా నీరుగార్చింది. ఎల్‌జీబీటీక్యూ వర్గాల హక్కుల పరిరక్షణకు ఫేస్‌బుక్‌లో స్పష్టమైన మార్గదర్శకాలు ఉండేవి. వాటిని ఉల్లంఘించి వారిపట్ల సమాజంలో విద్వేషాన్ని పెంచేలా, కించపరిచేలా ఎవరైనా పోస్టులు పెడితే ఆ సంస్థ ఇప్పటిదాకా కఠిన చర్యలు తీసుకునేది. అవసరమైతే అలాంటి ఖాతాలపై వేటు వేసేది. ఇప్పుడు ఆ విధానాన్ని మార్చింది. స్వలింగ సంపర్కులు, ట్రాన్స్‌జెండర్లను దూషించినా... సైన్యం, పోలీసులు, బోధన వంటి వృత్తులకు మహిళలతో పాటు వారు అనర్హులని పోస్టులు పెట్టినా ఇక మీదట అది మిన్నకుండిపోతుంది. థర్డ్ పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ నిలిపివేతకు తోడు ఈ నిబంధనల సడలింపు- లింగ, జాతి వివక్షను పెంచే అసత్యాల వ్యాప్తికి మరింతగా ఊతమిస్తుందనే ఆందోళన నెలకొంది. అటు సంస్థాగతంగానూ మెటా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. లింగ, జాతి భేదాలకు తావులేకుండా అన్ని వర్గాల ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన డీఈఐ (డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్) విభాగాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.

హక్కులకు భంగం

మెటా ప్రకటన ప్రకారం- ప్రస్తుతానికి ఈ మార్పులన్నీ అమెరికాకే వర్తిస్తాయి. అయితే, ఎల్లలు లేని డిజిటల్ ప్రపంచం మొత్తంపై వీటి ప్రభావం ఉంటుందనేది కాదనలేని వాస్తవం. ఈ నిర్ణయాలన్నింటినీ సమర్థించుకునేందుకు మెటా చెప్పిన మాట- 'భావ ప్రకటనా స్వేచ్ఛకు పెద్దపీట'. ప్రమాణస్వీకారం తరవాత ట్రంప్ సైతం అవే పలుకులు పలకడం యాదృచ్ఛికం కాదు! ట్రాన్స్‌జెండర్లకు రక్షణ కల్పించేలా బైడెన్ ప్రభుత్వం కల్పించిన హక్కుల్ని కాలరాస్తూ, ఫెడరల్ ప్రభుత్వ కార్యాలయాల్లో డీఈఐ విభాగాన్ని మూసివేస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేయడమూ కాకతాళీయం కాదు! ఆయన చర్యలతో సైన్యంలో పనిచేస్తున్న 9-14 వేల మంది ట్రాన్స్‌జెండర్లపై వేటు పడే ప్రమాదముంది. సమాజంలో వివక్షా భూతం విజృంభించే ముప్పు పొంచి ఉంది. వాక్ స్వాతంత్ర్యం పేరిట అసత్యాలు, విద్వేషాలకు గేట్లు బార్లా తెరుస్తున్న ఈ పరిస్థితుల్లో- ఐక్యతా కోటకు బీటలు వారకుండా చూసుకోవడం పౌర సమాజానికి అసలు పరీక్ష!

– గారపాటి సురేంద్రనాథ్ చౌదరి

మళ్లీ మళ్లీ రాదు..!

ఒకరోజు తోటలో షికారు చేస్తున్న రాజుకి అటూ ఇటూ ఎగురుతూ పాటలు పాడుతున్న చిలుక కనిపించింది. అలా పిచ్చి పాటలతో టైమ్ వేస్ట్ చేసే బదులు దీనికి కాస్త సభ్యత, మంచి శ్లోకాలు లాంటివి నేర్పిస్తే బాగుంటుంది కదా అనుకున్నాడు రాజు. ఆయన తలచుకుంటే కానిదేముంది? దానికి విద్యలన్నీ నేర్పించమని ఆదేశాలు వెళ్లాయి. చిన్న గూటిలో అసౌకర్యంగా జీవించడం వల్లే ఆ చిలుకకి మర్యాద మన్నన అలవడలేదని భావించిన అధికారులు వెంటనే దానికో బంగారు పంజరం చేయించారు. వివిధ శాస్త్రాల్లో నిపుణులైన పండితుల్ని పిలిపించి ప్రత్యేకంగా పాఠ్యపుస్తకాలు రాయించారు. చిలుక చదువు కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి పలువురు సూపర్‌వైజర్లను నియమించారు. ఒకరోజు అది పంజరంలోనే రెక్కలల్లార్చుతూ ఇటు నుంచి అటు ఎగిరింది. దీనికి ఇంకా బుద్ధి రాలేదనుకున్న అధికారులు వెంటనే దాని రెక్కలు కత్తిరించారు. చిలుక బాధ్యత చూసుకుంటున్న వారందరినీ రాజు విలువైన బహుమతులతో సత్కరించాడు. ఒకరోజు అది చచ్చిపోయింది. ఎందుకనీ అని అడిగిన రాజుకి- దానికి చదువు చెప్పడమే మా బాధ్యత... చచ్చిందా బతికిందా అన్నదాంతో మాకు సంబంధం లేదని సమాధానం ఇచ్చారు సిబ్బంది. వందేళ్ల క్రితం రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన ఈ కథ- చదువుల పేరిట పిల్లలను పంజరాల్లోకి నెట్టేస్తున్న నేటి సమాజానికీ అతికినట్లు సరిపోతుంది.

పిల్లలు ప్రయోజకులవ్వాలనీ, విజేతలుగా వెలిగిపోవాలనీ తల్లిదండ్రులు కోరుకోవడం సహజమే. కానీ, ఆ యావలో ప్రాధాన్యాలు మరిచిపోతున్నారు. మార్కులూ, ర్యాంకులూ, కెరీర్ అంటూ పిల్లలను ఒత్తిడికి గురిచేస్తున్నారు. తాము సాధించలేని లక్ష్యాలన్నింటినీ వారిపై రుద్దేస్తున్నారు. పిల్లలందరి శక్తిసామర్థ్యాలూ ఒకేలా ఉండవు. ముఖ్యమైన ఈ విషయాన్ని మర్చిపోయి ఇతరులతో పోలుస్తూ వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారు. పిల్లలు ఆడుతూ పాడుతూ చదువుకోవాలి. స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎదగాలి. చదువైనా కళైనా ఆటైనా... వారి ఇష్టాయిష్టాలను బట్టే నేర్పించాలి.

'మా అబ్బాయిని ముందునుంచీ మళ్లీ పెంచే అవకాశమే వస్తే... ముందుగా వాడిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేస్తా. వాడి వైపు వేలెత్తి చూపడాన్ని తగ్గించి వాడి వేళ్లు అందంగా ఉండేలా రంగులద్దుతా. వాడి తప్పులను కరెక్ట్ చేసే బదులు వాడికి మరింత చేరువవుతా. వాచీ చూసుకోవడం మాని సంతోషంగా కేరింతలు కొట్టే- వాణ్ని కళ్లనిండా చూసుకుంటా. వాడిపట్ల సీరియస్‌గా ఉండటం తగ్గించి వాడితోనే సీరియస్‌గా ఆటలు ఆడతా. అరచి కోప్పడేకన్నా ఆక్కున చేర్చుకునే సందర్భాలు ఎక్కువుండేలా చూసుకుంటా. వాడితో పచ్చికమైదానాల్లో పరుగెత్తుతూ అందమైన నక్షత్రాలు చూపిస్తా' అని రాస్తారు పిల్లల రచయిత్రి డయానే లూమన్స్. కానీ పిల్లల్ని పెంచే అవకాశం ఎవరికైనా ఒక్కసారే వస్తుంది. అక్కడ పొరపాటు జరిగితే సరిదిద్దుకునే ఛాన్స్ ఉండదు. అందుకని ఆ పరిస్థితి రాకుండానే చూసుకోవడం మంచిది కదా!

– ఏలేటి ప్రభాకర్‌రెడ్డి

ఇండోనేసియాకు ఇండియా వైద్యం

ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఇటీవలి భారత పర్యటనలో సాగర భద్రత, రక్షణ, వాణిజ్య రంగాల్లో సహకార వృద్ధికి ఇరు దేశాల మధ్య అంగీకారం కుదిరింది. ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, వైద్య రంగాల్లో సహకారం అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆరోగ్య సంరక్షణ విషయంలో విధాసపరమైన సహకారంతోపాటు విఖ్యాత భారతీయ ఆస్పత్రులు తమ దేశంలో శాఖలను, ముఖ్యంగా ప్రత్యేక చికిత్సాలయాలను ఏర్పాటు చేయాలని ఇండోనేసియా కోరుకుంటోంది. ఇప్పటికే పలు భారత వైద్య సంస్థలు ఆ మేరకు ప్రయత్నాలు మొదలుపెట్టాయని అధికార వర్గాలు వెల్లడించాయి. తమ వైద్యులు ఇండియాకు వచ్చి శిక్షణ పొందాలని, ఇక్కడి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను దగ్గరగా పరిశీలించి అనుభవం గడించాలని ఇండోనేసియా కోరుకుంటోంది. తమ వైద్య విద్యార్థులను భారత్‌కు పంపి ఇంటర్న్‌షిప్‌లు చేయించాలని భావిస్తోంది. దాంతోపాటు ఆధునిక వైద్యయంత్రాలు, పరికరాలపై తమ సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇప్పించాలని ఆశిస్తోంది. వైద్య రంగంలో సంయుక్త పరిశోధనలు జరపాలనీ కోరుకుంటోంది.

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్య సంరక్షణ, వైద్య రంగాల్లో సహకారానికి సంబంధించిన చర్చలు కీలకంగా నిలిచాయి.

తక్కువ ధరకే ఔషధాలు

ఇండియా, ఇండోనేసియాల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలున్నాయి. హిందూ, పసిఫిక్ మహాసముద్రాల్లో రవాణా మార్గాలను సంరక్షించుకోవాలని ఇవి రెండూ అభిలషిస్తున్నాయి. ఇరు దేశాల పరస్పర సహకారం ప్రాంతీయ భద్రతకు బాటలు వేస్తుందని గట్టిగా నమ్ముతున్నాయి. రెండు దేశాలూ ఆలీనోద్యమ సారథులు కాబట్టి ఏదో ఒక కూటమికి అంకితమైపోకుండా అన్ని దేశాలతో సహకార బంధం పెంచుకోవాలని భావిస్తున్నాయి. ఆగ్నేయాసియా దేశాల సంఘం 'ఆసియాన్'లో భాగమైన ఇండోనేసియాతో భారత్ దీర్ఘకాలం నుంచి వాణిజ్య, ఆర్థిక బంధాన్ని పెంపొందించుకొంటోంది. ఇరు దేశాల నడుమ ఆరోగ్య పరిరక్షణ, వైద్య రంగంలో సహకారం, పరిశోధన, నవీకరణల వల్ల భవిష్యత్తులో కొవిడ్ వంటి అంటువ్యాధులు, కొత్త తరహా మహమ్మారులు విజృంభించినప్పుడు సమర్థంగా ఎదుర్కోవడం వీలవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి వేదికలపై రెండు దేశాలూ ఒకే బాటలో సాగడం ద్వారా అంతర్జాతీయ వైద్య విధానాల విషయంలో వాటి వాణికి బలం వస్తుంది. తద్వారా రెండు దేశాలకూ ప్రయోజనం చేకూరుతుంది.

క్షయ, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు భారత్, ఇండోనేసియా రెండింటినీ పీడిస్తున్నాయి. ఇలాంటి సాంక్రామిక వ్యాధులపై నిఘా వేసి ముందస్తు హెచ్చరిక ఏర్పాట్లు చేయడం, కొత్త తరహా చికిత్సా విధానాలు, ఔషధాల కోసం పరిశోధన-అభివృద్ధికి ఊతమివ్వడం ఇరు దేశాలకూ మేలు కలిగిస్తుంది. ప్రజల ఆయుష్షు పెరుగుతున్న కొద్దీ మధుమేహం, రక్తపోటు, హృద్రోగాలు, క్యాన్సర్ కేసులు ఎక్కువవుతున్నాయి. ఈ వ్యాధుల నియంత్రణకూ పరస్పర సహకారం ఉభయ తారకంగా ఉంటుంది. భారతదేశంలో ఔషధ పరిశ్రమ బలీయంగా ఉంది. ప్రపంచానికి జనరిక్ మందుల ఎగుమతిలో ఇండియా అగ్రగామిగా నిలుస్తోంది. టీకాలు, వైద్య సాధనాల ఎగుమతిలోనూ ప్రధాన పాత్రధారి అయిన భారత్‌తో సహకారం ఇండోనేసియాకు ఎంతో లాభదాయకం. తన అధిక జనాభాకు కావాల్సిన నాణ్యమైన మందులు, వైద్య పరికరాలను భారత్ నుంచి తక్కువ ధరలకు అది పొందగలుగుతుంది.

ఎగుమతుల వృద్ధి

దేశీయంగా జనఔషధి కేంద్రాలు చవక ధరలకు ప్రజలకు మందులు అందిస్తున్నాయి. ఇండోనేసియాలోనూ ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేసే విషయంపైనా సుబియాంతో పర్యటన సందర్భంగా చర్చలు జరిగాయి. 2020-21లో భారత్ నుంచి ఇండోనేసియాకు 16 కోట్ల డాలర్లకు పైగా విలువైన మందులు, వైద్య సామగ్రి ఎగుమతి అయ్యాయి. 2023-24లో వాటి విలువ 23 కోట్ల డాలర్లను మించిపోయింది. ఇండోనేసియాకు ఎక్కువగా ఎగుమతులు జరిపే దేశాల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉంది. 2022-23లో ద్వైపాక్షిక వాణిజ్యం 3880 కోట్ల డాలర్లకు చేరుకుంది. బ్రిక్స్ సభ్యదేశంగా ఇండోనేసియా చేరడాన్ని భారత్ హర్షించింది. డిజిటల్ సాంకేతికతలను ఆ దేశంతో పంచుకోవడానికి అంగీకరించింది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన ప్రయాణాలను పునరుద్ధరించడానికీ అంగీకారం కుదిరింది. సుబియాంతో భారత పర్యటన పలువిధాలుగా ఫలవంతమైంది.

– అరూణిమ్ భుయాన్

దుర్భర జీవితాలు

ప్రపంచం నుంచి 2030 నాటికి కటిక పేదరికాన్ని పారదోలాలన్నది ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో మొదటిది. రోజువారీ సంపాదన కనీసం 2.15 డాలర్లు (దాదాపు రూ.180) లేనివారిని పేదలుగా పరిగణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పని చేసేవారిలో పేదరికం కొంత తగ్గినా, 2023లో 24 కోట్ల మంది తీవ్ర దారిద్ర్యంలో మగ్గిపోయారు. ఈ విషయంలో ఆయా ప్రాంతాల మధ్య అసమానతలు నెలకొన్నాయి. 2015, 2023ల్లో ఆయా ప్రాంతాల్లోని పనిచేసే వ్యక్తుల్లో రోజువారీగా 2.15 డాలర్ల కన్నా తక్కువ సంపాదన ఉన్నవారు... (శాతాల్లో)



(ఆధారం: సుస్థిరాభివృద్ధి లక్ష్యాల నివేదిక 2024)

మనం ఏదైనా ఒక్క రికార్డు వస్తేనే సంబరపడిపోతాం. ఇక తిరుగే లేదనుకుంటాం. అయితే, ఓ నేస్తం మాత్రం ఒకదాని వెంట మరొక రికార్డు సాధిస్తూనే ఉంది. శెభాష్ అనిపించుకుంటోంది. తనెవరంటే..

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన సామ్యకు పన్నెండేళ్లు. కఠిన సాధనతో ట్రెక్కింగ్, క్లైంబింగ్‌లో పట్టు సాధించింది. అలా తొమ్మిదేళ్ల వయసులోనే ఎవరెస్టు బేస్ క్యాంపును అవలీలగా చేరుకుంది. ఆ రాష్ట్రం నుంచి అతి చిన్న వయసులో ఈ ఫీట్ సాధించిన ఘనతనూ దక్కించుకుంది. అంతేకాదు.. దట్టమైన మంచు, ఇతర అడ్డంకులున్నా గతేడాది గ్రౌల్లింగ్ చాదర్ ట్రెక్‌ని పూర్తి చేసిన అతి పిన్న వయసు వ్యక్తిగానూ రికార్డు సృష్టించింది. ఆ సమయంలో తన ఆరోగ్యం బాగోలేకపోయినా, నాలుగు రోజుల్లో చేయాల్సిన ఈ ఫీట్‌ను మూడు రోజుల్లోనే పూర్తి చేసి ఔరా అనిపించింది.

రికార్డుల్లో అన్‌స్టాపబుల్

సామ్య వాళ్ల నాన్నకు ట్

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
29 జనవరి 2025
తెలంగాణ

రిటైర్డ్ జీవితాలు కష్టంగా ఉన్నాయి!

రిటైర్డ్ బొగ్గుగని కార్మికుల జీవితాలు ఏమంతా సంతృప్తి కరంగా లేవు! చాలా కష్టంగా బతుకు బండి లాగుతున్నాయి. కొన్ని వెయ్యి రూపాయల పెన్షన్ కూడ లభించని జీవితాలు ఒకప్పుడు పూలు అమ్మిన కాడ కట్టెలు అమ్మి బతుకుతున్న పరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో వైద్యం పిరం అయిపోయి మరింత పరిస్థితి అందుబాటులో లేక ఆగం అయిపోతున్నది. సీపీఆర్ఎంఎస్ ఒక సంజీవిని లాగా పని చేస్తున్నది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు! అయితే కొంత వెసలు బాటు ఈ స్కీమ్ లో అవసరం ఉన్నది.ఆ రిటైర్డ్ జీవితాలతో ప్రభుత్వం అయినా, యాజమాన్యం అయినా ఆడు కునే పరిస్థితి ఉండవద్దు!అవమానాలకు గురి చేయవద్దు!

40 వేలు చెల్లించలేకే!

గతంలో 40 వేలు చెల్లించలేకే చాలా మంది రిటైర్డ్ కార్మికులు కంపెనీ సీపీఆర్ఎంఎస్ కార్డ్ తీసుకోలేదు! ఇప్పుడు కంపెనీ మరో అవకాశం ఇవ్వడం సంతోషమే!అయితే ఈ సారి గడువు పొడిగించారు. కానీ 60,000 చెల్లించడం పని దిగి పోయిన కార్మికులకు కష్టం. ఎక్కువ డబ్బు చెల్లించినను అదే భార్య భర్తలకు అదే జీవితాంతం 8,00,000 రూపాయల ఎంప్యానల్ హాస్పిటల్ నందు వైద్యం ఇవ్వడం అన్యాయం. ఒక వైపు వైద్య పరిమితి పెంచాలని రిటైర్డ్ కార్మికులు డిమాండ్ చేస్తుంటే మరో వైపు ప్రీమియం పెంచడం ఎంతవరకు సబబు ఇది అన్యాయం అంటున్నారు ఆళవందార్ వేణు మాధవ్ ఉప ప్రధాన కార్యదర్శి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్,కంపెనీ యాజమాన్యం,పేర్కొన్నారు. ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కొంత అయినా న్యాయంగా, మానవీయ కోణం లో విషయాన్ని ఆలోచించాలని వారు కోరుతున్నారు.

వీఆర్ఎస్ పై క్లారిటీ కావాలి

ఇందులో విఆర్ఎస్, గోల్డెన్ హ్యాండ్ షేక్ ద్వారా పదవి విరమణ చేసిన వారి విషయంలో క్లియర్ గా సర్కులర్ లో తెలియ జేయలేదు!ఆ విషయంలో మరో సర్కులర్ ను జారీ చేయాలి. భర్త మాజీ ఉద్యోగి గా ఉండి మరణించి ఉంటే సింగిల్ పెన్షన్ దారు గా ఉండే భార్య కు సీపీఆర్ఎంఎస్ కార్డు కు సంభందించి చెల్లించే మొత్తం 40 వేలు, 60 వేలు కాకుండా అందులో సగం 20 వేలు, 30 వేలు చెల్లించే విధంగా సింగరేణి సీఎండీ ఎన్. బలరాం చర్యలు తీసుకోవాలి అని రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబసభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఇటీవలి 8 లక్షల వైద్య పరిమితిని 10 లక్షలు చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రకటించారు. నెలలు దాటుతున్నప్పటికీ ఈ విషయం లో అమలు ఆదేశాలు రాలేదు!ఆ వైపు కూడ దృష్టిని సారించాలని రిటైర్డ్ కార్మికులు కోరుతున్నారు.

ఆడుకోండి బలరాం సార్!

సింగరేణి సీఎండీ బలరాం ప్రతీ నిర్ణయం లో మానవీయ కోణం ఉట్టిపడుతుంది. మనిషి తనం కనిపిస్తుంది. ఈ సారి సీపీఆర్ఎంఎస్ కార్డు జారీ విషయం లో కూడ మానవీయ కోణం కు ఎక్కువ ప్రాధాన్యత ను ఇచ్చి, రిటైర్డ్ కార్మిక దంపతుల మీద ఎక్కువ ఆర్థిక భారం పడకుండా చూడాలి! వైద్య సేవలకు సంభందించిన విషయం కాబట్టి రిటైర్డ్ కార్మికులకు, ముఖ్యంగా ఒంటరి దంపతుల్లో ఎవరో ఒకరికి వైద్యం అందించాల్సిన పరిస్థితి వచ్చినపుడు, తప్పని సరిగా ఆర్థిక భారం ను ఎంత వీలు అయితే అంత వారి మీద పడకుండ,తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

మజ్లిస్ పార్టీ.. 'పవర్' స్టాటజీ!

రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. వారి వెంట నడవడం, వారిని తమవైపు తిప్పుకోవడం మజ్లిస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇదే పద్ధతిని ఆ పార్టీ అవలంభిస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొదట్లో టీడీపీతో, ఆ తర్వాత వైఎస్సార్, రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు కాంగ్రెస్, ఎంఐఎం స్నేహ బంధం కొనసాగింది. కిరణ్ కుమార్ రెడ్డి సీఎం అయ్యాక.. ఆ స్నేహానికి బీటలు వారాయి. అదే సమయంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్య మం ఉధృతంగా కొనసాగుతున్నది. కానీ అప్పుడు రాష్ట్ర విభజ నను ఎంఐఎం వద్దన్నది. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ ఏర్పడడం, బీఆర్ ఎస్ అధికారంలోకి రావడం జరిగిపోయాయి. దీంతో అప్పటి వరకు రాష్ట్ర విభజన వద్దన్న ఎంఐఎం.. పవర్ లోకి వచ్చిన ఉద్యమ పార్టీ పక్కన చేరింది. బీఆర్ఎస్ సైతం ఆ స్నేహాన్ని ఆహ్వానించింది. పదేళ్ల తర్వాత బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెళ్లిపోగా.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వైపు ఎంఐఎం వెళ్తున్నది. కాంగ్రెస్ సైతం వారికి దారి ఇస్తున్నది. ఆరాంఘర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం లో సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఒకరిపై మరొకరు ప్రశంసలు కురిపించుకోవడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది.



మున్సిపాలిటీల కోసమే..

అధికార పార్టీ వెంట నడవడానికి ఎంఐఎం లక్ష్యాలు ఎలా ఉన్నా.. మజ్లిస్ తో స్నేహపూర్వకంగా ఉండడానికి అధికార పార్టీల కారణం మాత్రం మున్సిపాలిటీలే. పట్టణాలు, నగరాల్లో ఎంఐఎం పార్టీకి ప్రత్యేక ఓటు బ్యాంకు ఉన్నది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు, ముధోల్, నిర్మల్, ఆదిలా బాద్, తాండూర్ లాంటి మున్సిపాలిటీల్లో ఎంఐఎంకు మంచి పట్టు ఉన్నది. ముస్లింల జనాభా ఎక్కువగా ఉన్న కాగజ్ నగర్, ఆర్మూర్, మెట్ పల్లి, కామారెడ్డి, జగిత్యాల, బోధన్, సంగారెడ్డి, వికారాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల మున్సిపాలిటీల్లో ఎంఐఎం సభ్యులు చెప్పుకోదగ్గ స్థానాల్లోనే గెలుస్తూ ఉంటారు. జీహెచ్ఎంసీలో మేయర్ పదవి కావాలంటే ఎంఐఎం సపోర్ట్ తప్పనిసరి అనే మరో చర్చ సైతం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అధికారంలో ఉన్న పార్టీలు మజ్లిస్‌తో దోస్తీ చేయడానికి ముందుకొస్తున్నట్లు తెలుస్తున్నది.

ఒకరికి చైర్మన్.. మరొకరికి డిప్యూటీ

జీహెచ్ఎంసీతోపాటు చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో చెప్పుకో దగ్గ స్థానాల్లోనే ఎంఐఎం కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలిపించుకుం టుంది. అయితే పరిస్థితులను బట్టి అధికార పార్టీకి మేయర్/చైర్మన్ స్థానాన్ని వదిలిపెట్టి డిప్యూటీ మేయర్/వైస్ చైర్మన్ స్థానాన్ని తీసుకుంటూ ఉంటుంది. పరిస్థితులు అనుకూలిస్తే మేయర్/చైర్మన్ స్థానాన్ని సైతం డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎంఐఎం ఇలాగే వ్యవహరిస్తున్నది. పదేళ్ల క్రితం బలాన్ని బట్టి ఆదిలాబాద్ లో వైస్ చైర్మన్ స్థానంతో ఎంఐఎం సరిపెట్టుకున్నది. తాండూరులోనూ అలాగే చేసింది. భైంసాలో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకున్నది. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగైదు నెలల్లో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశాలున్న నేపథ్యంలో కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ కుదిరినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

జీహెచ్ఎంసీపై స్పెషల్ ఫోకస్

గ్రేటర్ పరిధిలో ఏడు ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న మజ్లిస్.. ప్రతిసారి జీహెచ్ఎంసీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెడుతుంది. గతంలో అక్కడ అనేకసార్లు మేయర్ స్థానాన్ని సైతం కైవసం చేసుకున్నది. ముస్లిం పార్టీ అన్న ముద్రను చెరపేయడానికి ప్రయత్నించి, ముస్లిమేతరులకు సైతం మేయర్ పీఠాన్ని కట్టబెట్టింది. ఒకసారి దళితుడికి హైదరాబాద్ మేయర్ పీఠంలో కూర్చోబెట్టింది. కె.ప్రకాశ రావు, ఎ.సత్యనారాయణ, ఆలంపల్లి పోచయ్యలు ఎంఐఎం నుంచి హైదరాబాద్ మేయర్లుగా పనిచేశారు. అంతేకాకుండా అధికార పార్టీలతో అంటకాగి అనేక సార్లు డిప్యూటీ మేయర్ పోస్టును సైతం తీసుకున్నది. పాత బస్తీలో ఆ పార్టీకి ఉన్న బలాన్ని చూసి అధికారం లో ఉన్న పార్టీలు సైతం ఎంఐఎంతో దోస్తీకే మొగ్గుచూపుతాయి. అయితే కాంగ్రెస్-ఎంఐఎం దోస్తీ ఎప్పుడు కుదురుతుంది? ఎప్పటి వరకు నిలుస్తుంది? అనే దానికి రాబోయే మున్సిపల్ ఎన్నికలు, కాలమే సమాధానం చెబుతుంది.

ఫిరోజ్ ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

మక్కువ ఉన్న మనోహర వ్యక్తి తరుణ్!



తరుణ్ భారతీయ (54) ఒక జర్నలిస్ట్, ఫోటో షూటర్, నిర్మాత, దర్శకుడు, అతనికి చాలా విషయాలపై మక్కువ ఉన్న వెచ్చని మనోహరమైన వ్యక్తి ఆయన!ఫ్రంట్ లైన్, ది హిందూ, పలు జాతీయ ఛానల్స్ లో సైతం పని చేసిన షిల్లాంగ్ కు చెందిన తరుణ్ 'ఇన్ కెమెరా, డైరీస్ ఆఫ్ డాక్యుమెంటరీ కెమెరా మెన్'కి గాను ఎడిటింగ్ చేసినందుకు జాతీయ అవార్డు పొందాడు. అనేక అవార్డులు వచ్చిన చిత్రాలకు తరుణ్ ఎడింగ్ భాద్యతలు నిర్వహించాడు.బీజేపీ పాలనలో, 2015లో దేశం గడుపుతున్న చీకటి కాలాన్ని నిరసిస్తూ తనకు ఇచ్చిన రజిత కమలంను అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి తిరిగి వాపసు చేసిన ధీరుడు తరుణ్!

ఆల్ట్ - స్పేస్ వ్యవస్థాపకుడు!

ఆల్ట్-స్పేస్ వ్యవస్థాపక సభ్యుడుగా తరుణ్ సాంస్కృతిక మరియు రాజకీయ చర్చల్లో పాల్గొనడం తో పాటు స్వతంత్ర ఆలోచనల స్వేచ్ఛ ప్రవాహానికి మార్గాన్ని సృష్టించాడు తరుణ్! అతని వెబ్ సైట్ రైట్ సమాజం, సంస్కృతి, సంప్రదాయంకు అద్దం పడుతుంది.తరుణ్ కొంత కాలం పాటు రయోట్ అనే వెబ్‌సైట్‌ను కూడ నడిపాడు. ఇది మేఘాలయపై సాధారణంగా సంస్కృతి, క్రియాశీలతపై ఆలోచింప చేసే రచనలను కలిగి ఉండేది. కొన్ని వారాల క్రితం తరుణ్ తన ఛాయా చిత్రాల సేకరణను ప్రదర్శించా డు, అంతే కాదు వాటి నుంచి ఒక ఒక పుస్తకంను రూపొందించ డానికి ప్లాన్ కూడ చేసాడు అంటారు.

తరుణ్ ప్రతిభుటన సాహిత్యం!

అతను ప్రతిభుటన సాహిత్యం, రాజకీయ పత్రికల చరిత్ర నుంచి సంగీతం, కవిత్వం వరకు చాలా విషయాలపై అవగాహన మాత్రమే కాదు మక్కువ కలిగి ఉన్నాడు.తరుణ్ భార్య ఏంజెలా (రంగద్) మంచి న్యాయవాది, షిల్లాంగ్ లో వివిధ యూనియన్‌ల, రాజకీయాలలో అమె యాక్టివ్ గా ఉంటుంది. తరుణ్ జనం మనిషి మాత్రమే కాదు ఒక మంచి ఫ్యామిలీ మనిషి కూడ, భార్య, పిల్లలకు అంకితం అయి స్నేహితుల మాదిరి ఉండెవాడు!

సర్కిల్ కోసం సమయం!

విస్తృత స్నేహితుల సర్కిల్ కోసం తప్పని సరిగా తగినంత సమయం వెచ్చించే వాడు తరుణ్ అంటాడు ఆయన స్నేహితులు! ఇందులో ఒక తరుణ్ మిత్రుడు మాట్లాడుతూ వాడు నాకంటే చాలా చిన్నవాడే, అయినా తరచూ సరదాగా 'తోరుండా 'అని పిలిచేవాడిని, నిన్న జనవరి 25 న, తరుణ్ మరణ వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. తరుణ్ నాకు వసుధ కు ప్రియమైన స్నేహితుడు. అతను వదిలిపెట్టిన శూన్యం ఊహకు కూడ అందనిది. మరెవరు కూడ భర్తీ చేయలేనిది!తరుణ్ చురుకైనా మనస్సు కలిగిన వాడు. చాలా తక్కువ వయస్సులో వదిలి వెళ్ళిపోయింది. రాజ్యం పై దిక్కార స్వరాలకు ఇటీవల కాలంలో వయస్సు తగ్గి పోతున్నది. తరుణ్ భారతీయ కు అదే జరిగింది!తరుణ్ భారతీయ లేకుండి ఉంటే తాను లేనని ఇటీవల ప్రముఖ జర్నలిస్ట్ రవిష్ కుమార్ చెప్పిన విషయం విధితమే. ఆయన ఒక వజ్రం లాంటి మనిషి అన్నాడు. అలాంటి మనుషులు ఉంటారు. ఒక రకంగా తరుణ్ భారతీయ లాంటి ప్ర తీ కళలో ప్రవేశం ఉండే వారు చాలా అరుదుగా ఉంటారు. అమర్ రహే! జిందాబాద్ తరుణ్ భారతీయ! నీవు ఒక హర్ఫన్ మౌలా! నీ ఛాయా చిత్రా ల్లో, రచనల్లో, నీ సాహిత్యం లో నీవు సజీవం! అభి ఆప్ జిందా హో!

ఎండి. మునీర్,
సీనియర్ జర్నలిస్ట్, సామాజిక, రాజకీయ విశ్లేషకులు

గ..ద్ద..ర్.. ఏ గద్దరన్న

ప్రపంచానికి పరిచయం అక్కరలేని పేరు.
తుపాకి తూటాలే గద్దర్ అన్న వెన్నులో
దాచుక్కున్న
గద్దర్ అన్న గురించి మాట్లాడే స్థాయా నీది
బండి సంజయ్‌కుమార్
నీ నాయకుడు నరేంద్ర మోడీని అడుగు
నువ్వు చాయ్ అందించిన ఎల్‌కే అద్వానీని
అడుగు
గద్దర్ స్థాయి గురించి

గద్దర్ ఒక అంటరాని యుద్ధ వీరుడు
గద్దర్ ఒక భీమా కోరేగావ్ యుద్ధ వీరుడు
గద్దర్ ఒక దళిత ఆత్మగౌరవ పోరాట
శిఖరం
గద్దర్ ఒక బహుజన బందూక్
గద్దర్ ఒక మూక్ నాయక్
గద్దర్ కోట్లాది ప్రజల తిరుగుబాటు గీతం
గద్దర్ ఒక నక్సలైట్... బరాబర్ నక్సలైట్
గద్దర్ బరాబర్ ఒక మావోయిస్టు
గద్దర్ బరాబర్ ఒక మార్క్సిస్టు
గద్దర్ బరాబర్ ఒక లెనినిస్ట్
గద్దర్ బరాబర్ ఒక చేగువేర

గద్దర్ బౌద్ధ ఆచరణవాది
గద్దర్ నిఖార్సైన అంబేద్కర్ వాది
గద్దర్ బహుజనుల జ్యోతిబా ఫూలే వాది
గద్దర్ నాస్తిక పెరియార్ వాది
గద్దర్ దేశ భక్త భగత్ సింగ్ వాది
గద్దర్ అక్షరజ్యోతి సావిత్రిబాయి ఫూలే వాది
గద్దర్... ఆదివాసీలకు ఆయుధం
గద్దర్... కొమురం భీముడి జంగల్ వాది...
గద్దర్ ఒక మానవత్వ వాది...

గద్దర్ ఒక ప్రజా యుద్ధ గీతం...
గద్దర్ ఒక తెలంగాణ యుద్ధ నినాదం...
గద్దర్ అమరుల స్వప్నం...
గద్దర్ ఒక శాంతి దూత...
గద్దర్ ఒక ప్రేమ గీతం...
గద్దర్ ఒక బౌద్ధ గీతం...
గద్దర్ ఒక ఎవరెస్ట్ శిఖరం...
గద్దర్ ఒక అంటరాని సూర్యుడు
గద్దర్ ఒక వెన్నెల చంద్రుడు...

గద్దర్... ఈ భూమి పై దోపిడీ పీడన
అణచివేత ఆధిపత్యం ఉన్నంత వరకు...
ఈ భూమి ఉన్నంత వరకు...
ఆకాశం అంత ఎత్తున ఎదిగిన గద్దరన్న
సూర్య చంద్రులు ఉన్నంత వరకు...
గద్దర్ ప్రజల గుండెల్లో గద్దరన్నగా
"పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న
కాలమై" ఉంటాడు...
నీలాంటి కాషాయ మనువాద మతోన్మాద
బానిసలకు... "బానిసలారా... లెండిరా"
అంటూ తిరుగు బాటు పాటై...
బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత
రాజ్యాంగమై... రక్షణ కవచమై ఉంటాడు...

చిప్స్ ప్యాకెట్ల మాయాజాలంలో చిన్న పిల్లలు

పోషక విలువలు ఉన్నఆహార పదార్థాలు పక్కకు జరిగి, పోషక విలువలు ఏమీ లేని మరింత నష్టం కలిగించే వివిధ రకాల అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్లు పిల్లల టిఫిన్ ప్లేట్ల లోకి జొరబడ్డాయి. పిల్లల స్కూల్ బ్యాగుల్లోకి వెళ్లాయి. పిల్లల నోట్లోకి వెళ్లాయి. సంస్కృతిలో భాగమైపోయాయి. విపరీతమైన సుగర్, అధిక మోతాదులో ఉప్పు కలిపిన ఈ చిప్స్ ప్యాకెట్లు, చాక్లెట్లు, ఆరోగ్యం పేరుమీద వివిధ రకాల డ్రింక్స్ ఈరోజు పిల్లలు సేవిస్తున్నారు. తల్లిదండ్రులు వారికి సంతృప్తి కలిగించడానికి ఇవే ఇస్తున్నారు. ఒక జామకాయ, ఒక అరటిపండు, ఇంకేమైనా పళ్ళు జాతి పదార్థాలు ఈరోజు పిల్లలకు తల్లిదండ్రులు ఇచ్చే దృశ్యాలు మాయమైయ్యాయి.

సమయం లేకనే ఇన్ స్టంట్ ఫుడ్స్

చాలా ఇళ్లల్లో తల్లిదండ్రులు ఇద్దరు కూడా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఉదయాన్నే చాలా తొందరగా లేచి పిల్లల్ని స్కూళ్లలో దించి ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళ కారణంగా ఈ హడావుడి మరింత పెరిగింది. ఆఫీసుల్లో కూడా వీలైనంత ఎక్కువ సమయం గడపాల్సిన అవసరం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని వేల మంది తల్లులు స్కూలుకు వెళ్లే పిల్లల కోసం పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలతో వంటలు వండి పిల్లలకు టిఫిన్ బాక్స్ అమర్చేటంత సమయం, ఓపిక ఉండవు. ఇక అలా పనులకు వెళ్ళని తల్లులు కూడా మారిన నాగరికత కారణంగా రాత్రి టీవీలు చూస్తూ, మొబైల్ స్క్రోల్ చేస్తూ చాలా ఆలస్యంగా పడుకొని ఉదయానికి ఇన్ స్టంట్ ఫుడ్ ఏం దొరుకుతుందా అని వెతుకుతూ ఆ నూడుల్స్ మీద ఆధారపడి వాటినే పిల్లల టిఫిన్ బాక్స్ లలో నింపేసే పరిస్థితులు లేకపోలేదు.లేదా భర్త ఉద్యోగం నుంచి చాలా ఆలస్యంగా రావడం వల్ల కూడా ఇలా చాలా రాత్రివరకు పడుకొనే పరిస్థితి ఉండదు.

ప్రపంచీకరణ... ప్రాసెస్డ్ ఫుడ్

ప్రపంచీకరణ తర్వాత దేశంలోకి స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో పెట్టుబడులు మాత్రమే రాలేదు. టెక్నాలజీ మాత్రమే రాలేదు. ఈ రెండింటితో పాటు ఎన్నో రకాల వేలకొలది అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ ప్రోడక్టులు కూడా మన షాపింగ్ కార్ట్ లోకి చేరిపోయాయి. బందువుల ఇల్లల్లోలి వెళ్ళిన మనం ఈ రోజు ఏపో పండ్లు తీసుకోని వెళ్తే ఆయా పిల్లలకు నచ్చదు. వారి తల్లిదండ్రులకు కూడా నచ్చదు మన చేతిలో చిప్స్ ప్యాకెట్లు కనిపిస్తే మనం పిల్లలకు మెచ్చే మంచి అతిథులుగా కనిపిస్తాం. టీవీల్లో అందమైన ప్రకటనలు పిల్లల్ని మరింత ఆకర్షించగలుగుతున్నాయి. వాటిలో నిజ నిజాలు ఏమిటి అనే ప్రశ్న ఎవరికీ రాదు. వచ్చినా సరే సరైన సమాధానం చెప్పే సంస్థలు కనిపించవు. ప్యాకెట్ల లోపల ఏముంది? ఎంత ఉంది? అనే విషయాలు శాస్త్రీయంగా కనిపించవు. ఉన్న ఆ కొన్ని వివరాలు కూడా చదివే ఓపిక తల్లులకూ ఉండదు. పిల్లలకూ ఉండదు. ఇలా ఒక కొత్త సంస్కృతిని ఆధునిక నాగరికత అందించింది. అధిక పంచదార, అధిక ఉప్పు ఈరోజు మన ఆహార పదార్థాలలో విపరీతంగా చేరింది. మోతాదుకు మించి వీటిని తీసుకోవడం ప్రమాదం అని నిపుణులు చెబుతున్నారు. దయాబెటిస్ కేసులు కూడా పెంచడంలో వీటి పాత్ర లేకపోలేదు.

ప్రకటనల మాయాజాలంలో పిల్లలు

అయితే, ఈ మార్పుకి తల్లితండ్రులకూ, పిల్లలకూ తప్పు పట్టి ఏమీ ప్రయోజనం లేదు. వీరు ఈ ప్రకటనల వ్యవస్థలో సమిధ లు మాత్రమే. ప్రకటనలే వీటిని పిల్లలకు ఇచ్చేలా వీళ్ళను ప్రోత్సహపరుస్తుంటాయి. ఏం చెప్తే అవి మాత్రమే వీరంతా పాటిస్తారు. అలా పాటించగలిగేలా నిరంతరం ప్రకటనలు బ్రెయిన్ వాష్ చేస్తాయి. బయటి దేశాల్లో నైట్ డ్రింక్‌గా వాడే హార్లిక్స్, బార్న్ విటాలాంటి పానీయాలు కూడా మన దేశాల్లో పిల్లలకు విపరీతమైన శక్తిని అందిస్తాయని ప్రకటనలతో అమ్మకాలు జరుగుతుంటాయి. వేలకోట్ల లాభాల సంచులు నిండుతున్నాయి. ప్రశ్నించేవారు లేరు. ప్రశ్నించే వారికి సమాధానం చెప్పేవారు లేరు. చాలా కుటుంబాల్లో తల్లులు తల్లిపాలు కూడా ఆపేసి ఈ ప్రకటనల మాయల్లో పడి అందులో ఏవేవో అద్భుతమైన పదార్థాలు ఉన్నాయని ప్రకటనలను నమ్మి ఆ పదార్థాలు ఆ పాలపొడులు కూడా పిల్లలకు అందించే సంఘటనలు లేకపోలేదు.

పిల్లల్ని కొత్త ప్రపంచంలోకి తోసేశాం

ఈలా ఒకదాని మీద ఒకటి ఆధారపడి మొత్తం పిల్లల ఆరోగ్యం మీద విపరీతమైన దుష్ప్రభావం కలిగిస్తోంది. ఇలా ఇన్‌స్టంట్ కేకులూ, చాక్లెట్లూ వివిధ రకాల చిప్స్ ప్యాకెట్లూ ఆరగిస్తూ పిల్లలు బరువెక్కుతున్నారు. ప్రైవేట్ విద్యా విధానం వల్ల ఆటలు లేక, వ్యాయామం లేక చదువు ఒత్తిడితో ఒక్క దగ్గరే అలా కూర్చుండిపోయి మరింత బరువెక్కుతున్నారు. ఇలా ఒక కొత్త రకమైన ప్రపంచంలోకి పిల్లల్ని తోసేశాం. వారి టిఫిన్ ప్లేట్లను అసహజమైన, హానికరమైన పదార్థాలతో నింపేశాం.

సెలబ్రిటీస్ యాడ్‌లతో మరింత హాని

ఫలానా ప్యాకెట్లో ఫలానా విటమిన్లు ఉన్నాయనీ, ఫలానా మినరల్స్ ఉన్నాయనీ, తింటే పిల్లలు చాలా చాలా ఆరోగ్యమైపోతారని అబద్ధాలతో కూడిన ప్రకటనలు నిరంతరం టీవీల్లో వస్తూనే ఉంటాయి. దాంట్లో సెలబ్రిటీలు ఈ విషయాలు చెబుతుంటే తల్లులకు మరింత ఎక్కువ నమ్మకం కలుగుతుంది. ఇలా పిల్లల టిఫిన్ ప్లేట్లో పిల్లల పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు పక్కకు జరిగి, పోషక విలువలు లేని అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్ ఆక్రమించాయి. ఎంత దుష్ప్రభావం కలిగించాలో అంత కలిగిస్తున్నాయి. వీటి నుండి తల్లులూ, తండ్రులూ అప్రమత్తత వహించాల్సిన అవసరం ముమ్మాటికి ఉంది. ఈ విషయంలో చాలామంది శాస్త్రవేత్తలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు.

కరువైన ఉద్యమాలు

బయటి దేశాల్లో కంజూమర్ ఉద్యమాలు జరుగుతూనే ఉన్నా యి. ఈ లేబుల్స్ లో, ఈ ప్యాకెట్లలో ఏం ఉందో, ఉప్పు ఎంత వేశారో, పంచదార ఎంత వేశారో, ఇతర పదార్థాలు ఎంతెంత మోతాదులో ఉన్నాయో స్పష్టంగా రాయండి అని ఉద్యమాలు బయట దేశాల్లో జరుగుతున్నాయి. ఇక్కడ అలాంటి ఉద్యమాల్లో ఒక శాతం కూడా మనకు ఇంకా కనిపించడం లేదు. దొరికినవి ఆరగించడం మాత్రమే జరుగుతుంది. ప్రశ్న అనేది ఇక్కడ కనిపించడం లేదు. ఏదో ఒక సంస్థ ఎక్కడో ప్రశ్నించినా అది పక్కకు జరిగిపోతుంది. జరగాల్సిన నష్టం ఆరోగ్యంలో జరిగిపోతూనే ఉంది. పిల్లల ఆరోగ్యం మీద శ్రద్ధ ఇవ్వాల్సిన తల్లిదండ్రులు పోషక విలువలు ఉన్న సహజమైన ఆహార పదార్థాలు ఇవ్వడానికి ప్రయత్నించడం అవసరం.

2016లో వరల్డ్ హెల్త్ అసెంబ్లీలో ఒక తీర్మానం జరిగింది. పసిపిల్లలకు, చిన్నపిల్లలకు చెందిన సరి కాని ఆహార పదార్థాలను ప్రమోట్ చేయడం అంతం చేయాల్సిందిగా కోరడమైనది. ఈ కోణంలో చూస్తే, పిల్లలకు పనికిరాని వందల వేలకొలది ఫుడ్ ప్రోడక్ట్‌లు, వాటి ప్రకటనలను ప్రమోట్ చేయకూడదు. కానీ బలమైన కార్పొరేట్ లాబీ ఇలా కాని స్తుం దా? స్వేచ్ఛా వాణిజ్యం పేరుమీద ఏదైనా జరగొచ్చు అని నేడు అర్థం అవుతుంది. ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి కూడా ప్రకటనలు ముందుకు నడుస్తాయి. నియంత్రించే సంస్థలు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆరు రకాల ఫుడ్ ప్రోడక్ట్ లకు సంబంధించిన 432 రకాల సేంపుల్స్‌ని సేకరించి పరిశోధన చేసి చూడగా కార్బోహైడ్రేట్‌లు అధిక పరిమాణంలో కనిపించాయి. ప్రగల్భా లు పలుకుతున్నట్టు పోషక విలువలు వీటిలో లేనే లేవు. దానికి తోడు కొవ్వు పదార్థాలు కూడా ఉన్నాయి. ఇలాంటి అనారోగ్య కరమైన ఆహారపు మాయా జాలంలో పడిన మన పిల్లలు ఆరోగ్య కరమైన భావి భారత పౌరులు ఎలా అవుతారు?

కేశవ్
ఆర్థిక, సామాజిక విశ్లేషకులు
9831314213

వర్శిటీలపై పట్టుకోసం పాట్లు

ఉన్నత విద్యలో సంస్కరణల ఆవశ్యకతను నొక్కిచెబుతూ జాతీయ విద్యా విధానం చేసిన సిఫార్సుల మేరకు ఆ దిశగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) వేసిన తొలి అడుగే వివాదాస్పదంగా మారింది. వర్శిటీలు, కాలేజీల్లో నియామకాలు, పదోన్నతులలో కీలకమార్పులను సూచిస్తూ చేసిన పలుసూచనలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. 'విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లెక్చరర్లు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతుల కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు' పేరిట యుజిసి రూపొందించిన ముసాయిదా దీనికంతటికీ కారణం. ఈ ముసాయిదాలోని అనేక సూచనలు ఆహ్వానించదగినవే అయినప్పటికీ, కీలకమైన అంశాలు వివాదాలకు తావిచ్చేవిగా ఉండటంతో పలు రాష్ట్రాలనుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి. యుజిసి రూపొందించిన ముసాయిదాకు అంగీకార ముద్రపడితే, దేశంలోని కేంద్రీయ, డీమ్డ్, రాష్ట్ర, ప్రైవేట్ వర్శిటీలన్నింటికీ ఈ మార్గదర్శకాలు శిరోధార్యమవుతాయి. వైస్ చాన్సలర్ల పదవీ కాలాన్ని ఐదేళ్లకు పెంచడం, అన్ని వర్శిటీలలో పిహెచ్‌డి మూల్యాంకనానికి ఒకే పద్ధతిని అనుసరించేలా చర్యలు తీసుకోవడం, ఉన్నత విద్యాసంస్థలు ప్రతి సెమిస్టర్‌కు 15 వారాల పాటు పని చేయడం వంటి పలు ప్రతిపాదనలు సమంజసమైనవే. అయితే యుజిసి ముసాయిదాలో వైస్ చాన్సలర్ల నియామక ప్రక్రియపై చేసిన మార్పులు, చేర్పులు వివాదానికి దారితీస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు యూనివర్శిటీ వైస్ చాన్సలర్ పదవికి పదేళ్లు ప్రొఫెసర్‌గా పనిచేసిన సమర్థుడైన, నాయకత్వ లక్షణాలు కలిగిన విద్యావేత్తలు అర్హులు. యుజిసి తాజా ముసాయిదా ప్రకారం ఇకపై కాలేజీ ప్రిన్సిపాల్, యూనివర్శిటీ వైస్ చాన్సలర్ల నియామకం కోసం దేశవ్యాప్తంగా వార్తాపత్రికల్లో ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. అభ్యర్థులలో పోటీతత్వాన్ని పెంచే ఈ నిబంధన బాగానే ఉన్నా, ఉన్నత విద్యారంగంతో ఏమాత్రం సంబంధం లేనివారిని సైతం వైస్ చాన్సలర్లుగా నియమించవచ్చనే ప్రతిపాదన ఆందోళన కలిగిస్తోంది. విద్యావేత్తలు వైస్ చాన్సలర్లయితే వర్శిటీ అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలుగుతారు. ఈ నిబంధనను మార్చి, ఏ రంగంలోనివారైనా ఈ పదవిని చేపట్టవచ్చునని ముసాయిదాలో పేర్కొనడం వెనుక కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించవలసి వస్తోంది. పైగా వైస్ చాన్సలర్ల ఎంపికకు సెర్చ్ కమిటీ ఏర్పాటునుంచి, నియామకం వరకూ పూర్తిగా గవర్నర్లకే అధికారం ఉంటుంది. దీనిపై బిజెపియేతర రాష్ట్రప్రభుత్వాలు భగ్గుమంటున్నాయి. యూనివర్శిటీలపై పెత్తనం చెలాయించేందుకు యుజిసిని కేంద్రం పావుగా వాడుకుంటోందని, విసిలుగా సంఘ్‌పరివార్ సభ్యుల్ని నియమించుకునేందుకు ఇది ఒక ఎత్తుగడ అంటూ ధ్వజమెత్తుతున్నాయి. తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాలు యుజిసి ముసాయిదాపై తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తుతున్నాయి. తమిళనాడు, కేరళ మరో అడుగు ముందుకు వేసి, యుజిసి ముసాయిదాను నిరసిస్తూ చట్టసభల్లో తీర్మానాలు సైతం చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు లేవనెత్తుతున్న సందేహాలకు, అవి విసురుతున్న సవాళ్లకు జవాబు ఇవ్వవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది. రాష్ట్ర విశ్వవిద్యాలయాల కోసం కేంద్రం ఖర్చు చేస్తున్నదేమీ లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులే యూనివర్శిటీలకు ప్రధాన వనరు. అధ్యాపకుల జీతభత్యాలు, నిర్వహణ వంటివన్నీ రాష్ట్ర ప్రభుత్వాలే చూసుకుంటున్నాయి. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారిన యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్. ఆయా రాష్ట్రాలలోని వర్శిటీలకు చాలాకాలంగా గ్రాంట్లు మంజూరు చేయడం లేదు. ప్రభుత్వ వర్శిటీలకు పైసా కూడా ఖర్చు చేయని కేంద్రం రెగ్యులేషన్ల పేరిట వాటిపై పెత్తనం చెలాయించేందుకు పూనుకోవడ మేమిటన్న ప్రశ్న సహేతుకమైనదే. స్వాతంత్ర్యానంతరం విద్యను రాష్ట్రాల జాబితాలో చేర్చినా, ప్రణాళికలు, బోధనా పద్ధతుల్లో వ్యత్యాసాలు పెరిగిపోయిన దృష్ట్యా 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉమ్మడి జాబితాలోకి మార్చారు. అయినప్పటికీ, రాజ్యాంగం ప్రకారం సమన్వయం, విద్యాప్రమాణాల ఏర్పాటుకే కేంద్ర ప్రభుత్వ అధికారం పరిమితం. వర్శిటీలకు సంబంధించి ఎక్కువ అధికారాలు రాష్ట్రప్రభుత్వాలకే దఖలుపడ్డాయి. కాదని, వాటిపై కేంద్రం అధికారం చెలాయించబూనితే, రాష్ట్రప్రభుత్వాలు న్యాయస్థానాలను ఆశ్రయించవలసిన అగత్యం ఏర్పడుతుంది. అంతకుమించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణాత్మక వైఖరి ఉన్నత విద్యకు, విద్యార్థుల భవిష్యత్తుకు శాపంగా పరిణమించే ప్రమాదం ఏర్పడుతుంది. ముసాయిదాలో మార్పు చేర్పులకు విద్యావేత్తలు, ప్రజలనుంచి సూచనలను యుజిసి ఆహ్వానించిన నేపథ్యంలో ప్రధానమైన లోటుపాట్లను సవరించి, ఉన్నత విద్యను మరింత మెరుగుపరిచే దిశగా ముందడుగు వేయడం అత్యంత ఆవశ్యకం.

నేటి మాట

ఢిల్లీకి మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు కేజ్రీవాల్‌కు నీలిరంగు వ్యాగన్ ఆర్ ఉండేది. అరవింద్ కేజ్రీవాల్ తాను భిన్నమైన రాజకీయాలు చేస్తుంటానని చెబుతుంటారు. ఆయన మొదట చిన్న కారులో వచ్చారు. ఆ తర్వాత విలాసవంతమైన శీష్‌మహల్‌లో వున్నారు. పేద ప్రజలను ఆదుకోవాల్సి వచ్చినప్పుడు, ఢిల్లీలో హింసాకాండ జరిగినప్పుడు ఆయన ప్రజలకు కనిపించకుండా ముఖం చాటేశారు. ప్రతాప్ గంజ్ ఎంఎల్‌ఎ మనీష్ సిసోడియా లిక్కర్ స్కామ్ రూపకర్త. కేజ్రీవాల్‌తో కలిసి దీన్ని రూపొందించారు. భిన్నమైన రాజకీయాలు చేస్తామని చెప్పుకున్న కేజ్రీవాల్ ఢిల్లీకి అతిపెద్ద లిక్కర్ స్కామ్‌ను ఇచ్చారు.

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

హర్యానా నుంచి ఢిల్లీలోకి ప్రవేశిస్తున్న యమునా నదిలోని నీటిలో అమోనియా స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉంటున్నాయి. ఇవి మానవ శరీరానికి చాలా ప్రమాదం ఈ నీటిని శుద్ధి చేసి ఢిల్లీ ప్రజలకు పంపిణీ చేయడం సాధ్యం కాదు. ఢిల్లీ జల్ బోర్డుకు చెందిన నీటి శుద్ధి కర్మాగారాలు అమోనియా స్థాయిలు 1 పిపిఎం వరకు శుద్ధి చేయగలవు. కాని హర్యానా నుంచి వస్తున్న నీటిలో ఆ పరిమితులు అధికంగా ఉన్నాయి. దీని కారణంగా దేశ రాజధానిలో దాదాపు 34 లక్షల మంది ప్రజలకు నీటి సరఫరా 15–20 శాతం తగ్గిపోయింది. ఈ నీటి వల్ల మూత్రపిండాలు దెబ్బతినడంతోపాటు శ్వాస కోశ ఇబ్బందులు వస్తాయి. ఈ విషయాలన్నీ హర్యానా ప్రభుత్వానికి తెలుసు.

– ఆతిశీ, ఢిల్లీ ముఖ్యమంత్రి

గందరగోళంలో బిజెపి, ఆత్మరక్షణలో ఆప్



చలసాని నరేంద్ర
98495 69050

ప్రపంచంలోనే అత్యధికంగా జనసాంద్రత గల రెండో మహా నగరం, అత్యంత కాలుష్య నగరమైన ఢిల్లీ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలకు మొత్తం మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంగా మారారు. ప్రధాన ప్రతిపక్షాలైన బిజెపి, కాంగ్రెస్ రెండు కూడా వరుసగా మూడో సారి ఆప్ గెలుపొందితే జాతీయ రాజకీయాలలో కేజ్రీవాల్ ప్రాముఖ్యత పెరుగుతుందని భయపడుతున్నాయి. అందుకనే ఏ విధంగా అయినా ఓడించాలని పట్టుదలగా పని చేస్తున్నాయి. మరోవంక, ఈ ఎన్నికలు కేజ్రీవాల్ రాజకీయ భవిష్యత్‌కు మాత్రమే కాకుండా, ఆప్ అస్తిత్వానికి కూడా సవాల్‌గా మారాయి. ఇప్పటి వరకు ఆప్ తిరిగి మెజారిటీ స్థానాలు గెలుచుకుంటుందని పలు అంచనాలు స్పష్టం చేస్తున్నా, మొత్తం 70 సీట్లు ఉండగా కనీసం 50 గెల్చుకొనని పక్షంలో ఆప్ స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కష్టం కాగలదని భయపడుతున్నారు. ఎంఎల్‌ఎలను లోబరచుకొని బిజెపి అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తుందని ఆందోళన చెందుతున్నారు.

సుమారు 12 ఏళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉండడంతో ఆప్ సహజంగానే ప్రభుత్వ వ్యతిరేకతను కొంత మేరకు ఎదుర్కొంటున్నది. దేశంలో మరే ముఖ్యమంత్రి చేయని విధంగా కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను, మొహల్లా క్లినిక్‌లను అభివృద్ధి చేయడం ద్వారా పేద ప్రజలకు రారాజుగా కేజ్రీవాల్ వెలుగొందుతున్నా, మూడో సారి గెలుపొందడానికి ఆ మద్దతు మాత్రమే సరిపోదు. ముఖ్యంగా కేజ్రీవాల్, మనీష్ సిసోడియా దగ్గర నుండి కీలకమైన ఆప్ నాయకులు అవినీతి కేసులలో జైళ్లకు వెళ్లి, బెయిల్‌పై బైటకు రావడంతో ఆ పార్టీ నిజాయితీ పట్ల ప్రజలలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా ప్రారంభమై, రాజకీయ పార్టీగా అవతరించడంతో ప్రజలు ఆ పార్టీ నాయకుల నుండి భిన్నమైన ప్రవర్తన ఆశిస్తున్నారు. పైగా, ముఖ్యమంత్రిగా తనకు అధికార భవనం వద్దని మొదట్లో చెప్పిన కేజ్రీవాల్ ముఖ్యమంత్రి నివాసం 'శీష్ మహల్' కోసం భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేయడం బిజెపికి పెద్ద ప్రచార అస్త్రంగా దొరికింది. ఈ విషయమై సమాధానం చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు.

ముఖ్యమంత్రిగా రాజీనామా చేస్తూ ఎన్నికలలో ప్రజా తీర్పు కోరి, తిరిగి ఆ పదవిలోకి వస్తానని ప్రకటించిన కేజ్రీవాల్ ఇప్పుడు ఆప్ తిరిగి గెలుపొందితే తానే ముఖ్యమంత్రి అని చెప్పలేక వాపోతున్నారు. ఆయన ఎటువంటి ఫైల్‌పై సంతకం చేయరాదని, ముఖ్యమంత్రి కార్యాలయంలోకి ప్రవేశింపరాదని బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు జారీ చేసిన షరతులు అడ్డంకిగా ఉన్నాయి. గతంలో యుపిఎ హయాంలో సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ మాదిరిగా పెత్తనం తానే చేస్తూ, ఆతిశీని ముఖ్యమంత్రిగా కొనసాగిస్తారా? తేల్చుకోవాల్సి ఉంది. ఒక విధంగా ఢిల్లీలోని రాజకీయ పరిస్థితులు 27 ఏళ్ళ తర్వాత తిరిగి అధికారం చేపట్టేందుకు బిజెపికి అనుకూలంగా ఉన్నప్పటికి ఆ పార్టీ నాయకత్వం సంక్షోభం ఎదుర్కొంటున్నది. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుండి మొత్తం గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటున్నది. అసలు పార్టీలో బాస్ ఎవ్వరు? తేల్చుకోలేక పోతున్నారు. ఢిల్లీ ఎన్నికల ఇన్ చార్జ్‌గా నియమించిన జయ పాండా గాని, ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవా గాని ప్రేక్షకపాత్ర వహించాల్సి వస్తుంది. డిసెంబర్ 8 నుండి 'పరివర్తన పాదయాత్ర' చేపడుతున్నట్లు వీరేంద్ర పెద్ద ఎత్తున పోస్టర్లు, బ్యానర్లు వేసినా ఆ యాత్ర ప్రారంభమే కాలేదు.

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఢిల్లీలోనే ఉంటున్నప్పటికీ తనకేమి సంబంధం లేనట్లు తన మంత్రిత్వ శాఖ వ్యవహారాలకు పరిమితం అవుతున్నారు. 20% మంది ఉత్తర ప్రదేశ్, బీహార్ ప్రజలు ఢిల్లీలో ఓటర్లుగా ఉన్నారు. అయితే పూర్వాంచల్ ప్రజలను కించపరిచే విధంగా పార్టీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా చేసిన వ్యాఖ్యను వెంటనే పార్టీ ఎంపి మనోజ్ తివారి ఖండించినా జరగవలసిన నష్టం జరిగింది. దానితో ప్రధాని నరేంద్ర మోడీ, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లను రంగంలోకి దింపి నష్టనివారణ చర్యలకు దిగారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి పట్టు ఉన్న అభ్యర్థులను విద్యావంతులు, సంపన్నులు ఎక్కువగా ఉంది ఢిల్లీ మధ్యలో నిలబెడితేవారు ప్రతి రోజూ వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నారు. అన్ని పార్టీలు యమునా నది కాలుష్యం గురించి విమర్శలు గుప్పించడమే గాని, దాని పరిష్కారం కోసం ఎవ్వరూ నిర్దుష్టంగా ఎటువంటి ప్రణాళికలను ప్రజల ముందుంచలేక వాపోతున్నారు. అదే విధంగా నగర కాలుష్యం, నగరంలో అధ్వానంగా ఉన్న శాంతిభద్రతలను విమర్శలకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు.

> బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఢిల్లీలోనే ఉంటున్నప్పటికీ తనకేమి సంబంధం లేనట్లు తన మంత్రిత్వ శాఖ వ్యవహారాలకు పరిమితం అవుతున్నారు. 20% మంది ఉత్తర ప్రదేశ్, బీహార్ ప్రజలు ఢిల్లీలో ఓటర్లుగా ఉన్నారు. అయితే పూర్వాంచల్ ప్రజలను కించపరిచే విధంగా పార్టీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా చేసిన వ్యాఖ్యను వెంటనే పార్టీ ఎంపి మనోజ్ తివారి ఖండించిన నా జరగవలసిన నష్టం జరిగింది. దానితో ప్రధాని నరేంద్ర మోడీ, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లను రంగంలోకి దింపి నష్టనివారణ చర్యలకు దిగారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచి పట్టు ఉన్న అభ్యర్థులను విద్యావంతులు, సంపన్నులు ఎక్కువగా ఉంది ఢిల్లీ మధ్యలో నిలబెడితేవారు ప్రతి రోజూ వివాదాలకు కేంద్ర బిందువు అవుతున్నారు.

ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా ఇవ్వాలని దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న బిజెపి ఇప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా ముఖ్యమంత్రిని మున్సిపల్ మేయర్ కన్నా తక్కువగా కుదించే ప్రయత్నాలు చేస్తున్నది. శాంతి భద్రతలు కేంద్ర హోం శాఖ పర్యవేక్షణలో అధ్వానంగా మారడం, ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలతో దేశంలో అగ్రగామిగా ఉండటం బిజెపిని ప్రజల ముందు దోషిగా నిలబెడుతున్నాయి. ఢిల్లీలో ఎన్నికల ప్రచారం జరిపేందుకు బిజెపి, కాంగ్రెస్‌లకు ప్రజలకు తెలిసిన స్థానిక నాయకులు ఎవ్వరూ లేరు. హర్యానా, మహారాష్ట్రలలో అనూహ్యమైన విజయాలు సాధించిన ఉత్సహంతో ఉన్న బిజెపి అదే దూకుడుతో ఢిల్లీ కూడా గెల్చుకోగలమని ముందుగా వేసుకున్న అంచనాలు పోలింగ్ దగ్గరవుతున్న కొలది సన్నగిల్లుతున్నాయి. ఆ రెండు రాష్ట్రాలలో మాదిరిగా నిర్దుష్టమైన ప్రణాళికతో బిజెపి ఎన్నికల ప్రచారం చేయడం లేదనిపిస్తుంది. ఢిల్లీలో సుమారుగా నాలుగో వంతు ప్రజలు దక్షిణాది రాష్ట్రాల నుండి వెళ్లినవారున్నారు. కానీ బిజెపి స్టార్ కాంపైనర్‌లలో ఒక్కరూ దక్షిణాది నేతలు లేకపోవడం గమనార్హం. గతంలో ఎప్పుడూ ఈ విధంగా బిజెపి చేయలేదు.

బిజెపి కేవలం ప్రధాని ప్రచారం ద్వారా ఢిల్లీలో గెలుపొందాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. అయితే, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల నాటి నుండి ఓటర్లను ఆకర్షించడంలో ఆయన ప్రాబల్యం సన్నగిల్లుతున్నట్లు స్పష్టం కావడాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. చివరకు పార్టీ ఘన విజయం సాధించిన హర్యానా, మహారాష్ట్రలలో సైతం ప్రధాని పరిమితంగానే ప్రచారం చేయడం గమనార్హం. కాంగ్రెస్‌కు ఢిల్లీలో అధికారం చేపట్టగల నాయకత్వం గాని, సంస్థాగత బలం గాని లేవు. ఆ పార్టీకి వచ్చే ప్రతి ఓటు కూడా ఆప్‌కు నష్టదాయకం, పరోక్షంగా బిజెపికి లాభదాయకం కాగలవు. ఢిల్లీలో బిజెపిని పరోక్షంగా అధికారంలోకి తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధం గా ఉన్నారు. ముఖ్యంగా దళితులు, ముస్లింల ఓట్లలో గండికొట్టడం ద్వారా ఆప్‌ను తిరిగి అధికారంలోకి రాకుండా చేయడమే ఆ పార్టీ ప్రధాన ఎత్తుగడగా కనిపిస్తున్నది. ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు అన్ని ఢిల్లీలో ఆప్‌కు మద్దతు ఇస్తున్నాయి. ఇప్పటికే ఇండియా కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వంపై ఆయా పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆప్ గెలుపొందితే బిజెపికి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలు బలమైన కూటమిగా ఏర్పడే అవకాశం ఉందని కాంగ్రెస్ ఆందోళన చెందుతున్నది. అటువంటి అవకాశం లేకుండా చేయాలని చూస్తున్నది.

రాహుల్ గాంధీ జరిపిన భారత్ జోడి యాత్ర ద్వారా దళితులలో కొంత మద్దతు పొందామని అంచనా వేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ అధినేత డా. మోహన్ భగవత్‌ను లక్ష్యంగా చేసుకుని గత వారం రాహుల్ గాంధీ చేసిన విమర్శలు సైతం ముస్లింలను ఆకట్టుకోవడం కోసమే అని స్పష్టం అవుతుంది. అయితే, పరోక్షంగా బిజెపికి మేలు జరిగే విధంగా ఈ వర్గాలు కాంగ్రెస్‌కు ఏ మేరకు మద్దతు ఇస్తాయో చూడాల్సి ఉంది. మరోవంక, ఒక ఉద్యమ పార్టీగా ప్రారంభమై, రెండు రాష్ట్రాలలో అధికారంలో ఉండటమే కాకుండా పలు రాష్ట్రాల్లో ఉనికి చాటుకుంటూ, 12 ఏళ్లలో జాతీయ పార్టీగా గుర్తింపు పొందిన కేజ్రీవాల్ రాజకీయ ఎత్తుగడలో ఒకవైపు బిజెపిని, మరోవైపు కాంగ్రెస్‌ను కలవరానికి గురిచేస్తున్నారు. ప్రధాని మోడీ మాదిరిగా జనాభాలో చెప్పుకోదగిన సంఖ్యలో లేని 'బనియా' సామాజిక వర్గానికి చెందిన కేజ్రీవాల్ రాజకీయంగా ఢిల్లీలోని మురికివాడలలో పేద ప్రజలకు నేతగా ఎదిగారు.

ముస్లింలను దూరం చేసుకోకుండానే హిందుత్వ పోకడలు అనుసరిస్తున్నారు. హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తారు. బిజెపి పదజాలాన్ని ఉపయోగిస్తుంటారు. పేద ప్రజల నేతగా వారికి అర్థమయ్యే పదజాలం ప్రయోగిస్తుంటారు. ప్రతిపక్ష కూటమిలో కాంగ్రెస్ ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ ఉండటం ద్వారా ఇతర ప్రాంతీయ పార్టీలకు దగ్గర కాగలుగుతున్నారు. ఒక విధంగా ఆయన వ్యక్తిత్వం, రాజకీయ ఎత్తుగడలు విశ్లేషకులకు అంతుబట్టని విధంగా ఉంటున్నాయి. ముఖ్యమంత్రిగా చెప్పుకోదగిన అధికారాలు లేని ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపిస్తూ జాతీయ రాజకీయాలపై తనదైన ప్రభావం ఏర్పాటు చేసుకోవాలని కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకుల మాదిరిగా అయన దృష్టి కేవలం తమ రాష్ట్ర రాజకీయాలపై ఆధిపత్యం వహించడం మాత్రమే కాదు. అందుకనే కేజ్రీవాల్ ఎదుగుదల జాతీయ పార్టీలకు మింగుడు పడటం లేదు. రాబోయే రోజులలో జాతీయ రాజకీయాలలో గుణాత్మక మార్పులకు సహితం ఈ ఎన్నికల ఫలితాలు దోహదపడే అవకాశాలు ఉన్నాయి.

అభివృద్ధి నమూనా కేజ్రీవాల్‌ను గెలిపిస్తుందా?

ఇవ్వాళ యావత్తు దేశం ప్రజల దృష్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై ఉంది. అవినీతి వ్యతిరేక పోరాటం ద్వారా అధికారంలోకి వచ్చి, ప్రత్యర్థి బిజెపి చేతిలో అవినీతి మచ్చను పెట్టించుకొని నాల్గవసారి ముఖ్యమంత్రి పీఠం కోసం పోరాడుతున్న కేజ్రీవాల్ విజయం సాధిస్తారా? మరోసారి సిఎంగా ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌ను ఎన్నుకోవడానికి ఆయన అభివృద్ధి నమూనా తోడ్పడుతుందా? అంటే నిజమేనని ఢిల్లీ ప్రజల ప్రతిస్పందన కొంతవరకు మీడియా సర్వేలో ద్వారా వ్యక్తం అవుతోంది. నాల్గవసారి ఎన్నికల్లో గెలవడంఅనేది ఏ రాజకీయ పక్షానికైనా కష్టమైనపనే! అయితే, కేజ్రీవాల్ మాత్రం ఇప్పటి ఢిల్లీ ఎన్నికలను చావోరేవో అన్నరీతిలో తనదైన శైలితో పోరాడుతున్నారు. చాలా మందికి కేజ్రీవాల్ 2013లో అన్నాహజారే ద్వారా ఉద్యమం లో వచ్చి ఢిల్లీ ముఖ్యమంత్రిగా సంకీర్ణంలో వచ్చిన రాజకీయ నేపథ్యాన్నే చూస్తారు. వాస్తవంగా కేజ్రీవాల్ 2013 కంటే ముందే తన సివిల్ సర్వీసు ఉద్యోగాన్ని తృణప్రాయంగా త్యజించి పరివర్తన్ పేరుతో ఢిల్లీలోని 70 మురికివాడల్లో ప్రజలకు తన అనుచర బృందంతో కలిసి ఎనిమిది ఏళ్ల స్వచ్ఛంద సేవలు అందించారు. ఆ నిజాయితీ, పునాదే ఢిల్లీ రాజకీయాల్లో తిరుగులేనిశక్తిగా కేజ్రీవాల్‌ను నిలబెట్టింది. ఆనాటి స్వచ్ఛంద ఉద్యమంలో భాగస్వాములైన మిత్రులే దశాబ్దకాలంగా ఢిల్లీ కేబినెట్‌లో కేజ్రీవాల్ సహచరులుగా ఉన్నారు. తద్వారా ఓ నమ్మకమైన నాయకత్వ బృందం కేజ్రీవాల్‌కు ఢిల్లీ రాజకీయాల్లో కలిసివచ్చింది. కేంద్రంలో అధికారంలో ఉండి అన్ని రకాలుగా నియంత్రణ చేయగల మంత్రాంగం బిజెపి చేతిలో ఉన్నా ఢిల్లీలో కేజ్రీవాల్ నిలదొక్కుగలిగా దంటే తన ఉద్యమ సహచరుల నిస్వార్థ అండదండలే అనడంలో సందేహం లేదు! ఢిల్లీ ఎన్నికలలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. ప్రచార బరిలో బిజెపితో అమీతుమీ తేల్చుకోవడానికి కేజ్రీవాల్ సిద్ధమయ్యారు. ఈ దశలో కేజ్రీవాల్ రాజకీయంగా ఓ మెట్టు ఎక్కగలిగారు. దేశంలో తానే ఇండియా కూటమికి పెద్ద దిక్కు అన్నభావం ఉన్న కాంగ్రెస్‌ను కాదని, ఆ కూటమిలోని ప్రధాన పక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన, శరద్ పవార్ లాంటి వారి మద్దతు కొంత ఆయనకు నైతిక బలాన్ని చేకూర్చింది. తద్వారా కేంద్రంలో బిజెపికి ప్రత్యామ్నాయంగా తానూ నిలవగలమనే రాజకీయ సంకేతాలు కేజ్రీవాల్ ఇవ్వగలిగారు. కాంగ్రెస్‌ను కాదని ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీల మద్దతు కేజ్రీవాల్ సాధించడం భవిష్యత్ రాజకీయ వ్యూహంలో కీలక సంకేతమే! ఇకపోతే ఢిల్లీ ఎన్నికలలో నాల్గవ సారి విజయం సాధించడమనేది ప్రజల్లో కేజ్రీవాల్ అభివృద్ధి నమూనాపై ఉన్న స్థిరమైన నమ్మకంపైనే ఆప్ ఆశలు పెట్టుకొని ప్రస్తుతం పోరాడుతున్నది. 2013లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పదకొండేళ్ల కాలంలో ఢిల్లీ అభివృద్ధిలో కేజ్రీవాల్ పాత్ర, ముద్ర తక్కువేంకాదు! తొలి దశలో ప్రజల గడప ముందుకు పౌరసేవలు అందించిన విషయం నుండి మానవ వనరుల అభివృద్ధికి కీలకమైన విద్య, వైద్యం ఒక అభివృద్ధి నమూనాగా తీసుకొని ఉన్నత ప్రమాణాలు నెలకొల్పకోగలిగారు. దేశం మొత్తం మీద కునారిల్లుతున్న విద్యావ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళి, ప్రభుత్వబడులను ప్రైవేటు విద్యావ్యవస్థకు దీటుగా మలచగలిగారు. అమెరికా అధ్యక్షుడి భార్య ఢిల్లీ పర్యటనలో విద్యాలయాల సందర్శనకు ఆసక్తి చూపడం ఢిల్లీ విద్యారంగం విశిష్ట నమూనాగా తేల్చింది. ఇక విద్య, వైద్యం అనబడే రెండు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించగల అంశాలకు బడ్జెట్‌లో ధైర్యంగా 50% నిధులు కేటాయించిన చరిత్ర ఒక్క కేజ్రీవాల్‌కే ఉంది. దేశాన్ని ఓ కుదుపు కుదిపిన అభయ సంఘటన తర్వాత మహిళలకు బస్‌లు, మెట్రో రైళ్ళలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగించడంతో పాటు, భద్రతకోసం మార్షల్స్‌ను నియమించిన ఆలోచన ఆయనదే! మధ్యతరగతికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాయితీ, ఆటో కార్మికులకు ఆర్థిక వనరులు సహకారం, మహిళా సాధికారితకోసం వ్యక్తిగత ఆర్థిక పథకం రూపశిల్పి. ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కూడా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో అమలు జరుపుతున్న పథకాలకు, ఎన్నికల వాగ్దానాలకు పునాది కూడా కేజ్రీవాల్ అభివృద్ధి నమూనా అనడంలో సందేహంలేదు! ఢిల్లీలో రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణం, శాశ్వత మంచినీటి పథకం కోసం కేజ్రీవాల్ దశాబ్దకాలంగా కేజ్రీవాల్ వేసిన ముద్ర విశిష్టత సంతరించుకున్నదే! ఢిల్లీలో రాజకీయంగా కేజ్రీవాల్ బలం ఏమంటే, విశ్వాసపాత్రమైన అనుచరులు, కార్యకర్తల బలం దండిగా ఉంది. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు బలంగానే ఉన్నప్పటికీ ఆప్ స్థాయిలో గుర్తింపు ఉన్న నేతలు లేకపోవడం, కేజ్రీవాల్‌కు దీటైన ముఖ్యమంత్రి అభ్యర్థి కనిపించకపోవడం ప్రతిపక్ష పార్టీల బలహీనతగా ఉంది. గత దశాబ్ద కాలంగా విద్య, వైద్య ఫలితాలు అందుకున్న కొత్త ఓటర్లు ఏకపక్షంగా కేజ్రీవాల్ వైపు మొగ్గుతారనే ఆశలు ఆప్‌కి ఉన్నాయి. బిజెపి మాత్రం తనకున్న అంగ, అర్థబలాలతో నిష్కర్షగా మాట్లాడగలిగే కేజ్రీవాల్ అనబడే ప్రత్యామ్నాయం లేకుండా చూడాలని ఉవ్విళ్ళూరుతున్నది. ఆ మేరకు పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన 53% ఓట్ల విజయం ధీమాతో బిజెపి ఆప్‌తో అమీతుమీకి సిద్ధం అయింది. ఢిల్లీ ఎన్నికల్లో ఈసారి కాంగ్రెస్ పార్టీ పోరాటం గౌరవప్రదమైన స్థానమే! ఇక ఎంఐఎం, బిఎస్‌పి లాంటి చిన్న, చితక పార్టీలు సైతం ఎన్నికల గోదాలో దిగుతున్నట్లు ప్రకటించాయి? అయితే ఇది కేజ్రీవాల్‌కు ఏమేరకు నష్టం చేస్తుంది? బిజెపికి ఏ మేరకు సహాయపడుతుంది అనేది చెప్పలేని స్థితి. సాఫ్ట్ హిందూత్వ ఓట్లు పొందడం ద్వారా బిజెపి బలం ఎంతోకొంత తగ్గించడం, బలమైన బిజెపి వ్యతిరేక ఓటును పొందడం ద్వారా కాంగ్రెస్‌ను కనీస ఓట్లకు పరిమితం చేయడ

29012025-DIS-04_Layout 1 1/29/2025 2:13 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

పెట్టుబడులపై కట్టుకథలు

వెనుకటికి తుపాకీ రాముడు, పిట్టల దొర వంటి వేషాలు వేసే టోళ్లు ఏతులతో నవ్వించేటోళ్లు. అలా చేయడం కేవలం వినోదం పంచడానికే. మరి సీఎం స్థాయి వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడితే ఏమనాలి? దావోస్‌లో రాష్ట్రానికి సేకరించిన పెట్టుబడుల లెక్కలు ఇంతింతై వటుడింతై అని ఆకాశాన్ని తాకడం వింతల్లోకెల్లా వింత. రూ.1.78 లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులపై ఒప్పందం కుదిరిందని, వీటి ద్వారా 49,500 మందికి ఉపాధి లభిస్తుందని సీఎంవో ప్రకటించింది. ఇందులో దిగ్గజ సంస్థ అమెజాన్ రూ.60 వేల కోట్లు, సన్ పెట్రో కెమికల్స్ రూ.45,500 కోట్ల పెట్టుబడులకు అంగీకరించాయని తెలిపింది. సీఎం రేవంత్ భారీగా పెట్టుబడులు సాధించుకువచ్చారని, అది చూసి బీఆర్ఎస్ నాయకులకు కడుపు మంట కలుగుతున్నదని హోర్డింగులు పెట్టుకోవడం హాస్యాస్పదం. నిజంగా ఆ స్థాయి పెట్టుబడులు తేగలిగితే సంతోషించేది తెలంగాణను సాధించిన పార్టీ యేనన్నది నిర్వివాదాంశం. సీఎం చెప్తున్నట్టుగా 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే ఆయనకు తాము సన్మానం చేస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చురక వేయడం గమనార్హం.

మేఘా కంపెనీతో రూ.15 వేల కోట్ల ఒప్పందం కుదిరిందని చెప్పుకొంటున్నారు. స్కైరూట్ బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన టీ హబ్‌లో ఊపిరి పోసుకున్న కంపెనీయే. మరో హైదరాబాదీ కంపెనీ కంట్రోల్ ఎస్‌తో కూడా ఒప్పందం కుదుర్చుకున్నామంటున్నారు. ఈ మూడు కంపెనీలు కలిపి రూ.25,500 కోట్ల పెట్టుబడులు పెడతాయంటున్నారు. హైదరాబాద్‌లో ఉన్న కంపెనీలతో వేల కిలోమీటర్ల దూరంలోని దావోస్‌కు పోయి ఒప్పందం కుదుర్చుకోవడం ఏమిటో? ఇవి విదేశీ పెట్టుబడుల కిందకు వస్తాయా? అనేది ప్రశ్న. గత ఏడాది వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు సందర్భంగా రూ.40 వేల కోట్లకు పైగా ఒప్పందాలు కుదిరినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం టాంటాం వేసుకున్నది. 18 కంపెనీలతో ఎంవోయూలు కుదిరితే ఒక్కటీ వెలుగు చూడలేదు. ఒక్క ఉద్యోగమూ రాలేదు. ఈ సారి సంఖ్యను పెంచి చెప్తున్నప్పటికీ అందులో అసలు సిసలైన ఒప్పందాలు ఎన్ని? పాత వాటి విస్తరణలు ఎన్ని? అనేది ప్రశ్న. దావోస్ ఒప్పందాలు ఆసక్తి ప్రకటనలు మాత్రమేనని కాంగ్రెస్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలో చెప్పిన మాటలు ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నట్టుగా శ్వేతపత్రం విడుదల చేస్తే 'విదేశీ పెట్టుబడుల' అసలు రంగు బయటపడుతుంది.

పెట్టుబడుల గురించి ప్రకటనలు గుప్పించి ప్రచారారాభ్భాటం చేసుకోవడం సరే.. అవి కార్యరూపం దాల్చేలా చేయాల్సిన బాధ్యత కూడా తనపై ఉన్నదని సర్కారు గుర్తించాలి. తెలంగాణ ఇమేజ్ బీఆర్ఎస్ హయాంలో పెరిగిందన్నది వాస్తవం. ఫలితంగా పెట్టుబడుల ప్రవాహం ఉధృతమైందన్నదీ వాస్తవమే. కేసీఆర్ ప్రభుత్వం ఫాక్స్‌కాన్, కిటెక్స్ వంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడమే కాకుండా అవి సాకారమయ్యేలా చర్యలు తీసుకోవడమూ తెలిసిందే. సీఎం రేవంత్ కూడా అనవసరమైన అట్టహాసాలు మాని అదే దారిలో వెళ్తే రాష్ట్రానికి నిజంగా మేలు జరుగుతుంది.

పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

దరఖాస్తులేంది...! దండాలేంది?

...ఆ రణరంగమేంది?

చాట్లో తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య. ఎగవేతలు, ఎంపికలే ఎజెండాగా, కోతలే కొలమానంగా, దబాయింపే రాజకీయంగా, అబద్ధాల ప్రచారాలే అసలు సిసలు అస్త్రాలుగా ఏడాది నుంచి కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పాలనలో మళ్లీ దరఖాస్తుల దండానే నడుస్తున్నది. ఒక్క దరఖాస్తు లేకుండా, ఒక్క దఫ్తర్ లేకుండా, దండాలు పెట్టకున్నా ప్రభుత్వ పథకాలు నడి ఇంట్లోకి నడిచొచ్చిన కేసీఆర్ స్వర్ణయుగపు పాలనకు, ఏడాది రేవంత్ పాలనకు ఇప్పుడు గ్రామాల్లో పోలిక మొదలైంది. ఇటీవలి గ్రామసభల సాక్షిగా కేసీఆర్ మానవీయ పాలనపై రచ్చ బండల్లో చర్చకు దారితీసింది. 'నాడు చూడు.. నేడు చూడు' అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనయని గ్రామసభల సాక్షిగా పథకాల కోతకు, ఎగవేతకు గురైన బాధితులే ఏకరువు పెట్టిన దృశ్యాలూ చూస్తున్నాం.

75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో దేశాన్ని పేదరికంలోకి నెట్టి, పేదరికాన్ని పెంచిపోషించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మళ్లీ ఆ పాత రోజులనే తెస్తున్నది. పథకాల పేరిట పేద ప్రజల మధ్య చిచ్చుపెట్టి మరీ పబ్బం గడుపుకొంటున్నది. ఇందిరమ్మ రాజ్యం పేరిట మరోసారి దరఖాస్తులు, దండాలు, దఫ్తర్లకు ఆ పార్టీ మళ్లీ తెరలేపింది. అంటే 'జీ హుజూర్' అని దండం పెట్టిన వాళ్లకే సర్కారీ పథకాలు అందుతాయని చెప్పకనే చెప్పున్నది. ఇటీవల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగిన గ్రామసభల నిర్వహణ, వాటి తీరు తెన్నులను, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతల వ్యాఖ్యలను నిశితంగా గమనిస్తే తమ కార్యకర్తలకు మాత్రమే ఆ పథకాలు వర్తిస్తాయని తేటతెల్లమవుతున్నది. ఓట్ల కోసం 4 కోట్ల మందిని నయవంచనకు గురిచేసి ప్రజలను ఏమార్చారని స్పష్టంగా తేలిపోయింది. కేసీఆర్ తన పదేండ్ల పాలనా కాలంలో ప్రతీ సంక్షేమ పథకాన్ని మానవీయ కోణంలోనే ప్రవేశపెట్టి అమలుచేశారు.

దేశంలో నంబర్ వన్ పథకం రైతుబంధు. ఈ పథకాన్ని ఏకంగా ప్రధాని నరేంద్ర మోదీ కాపీ కొట్టిన వైనం అందరికీ తెలిసిందే. ఇక్కడ అమలు జరుగుతున్న 'కంటి వెలుగు' పథకం ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో అమలవుతున్నది. 13.9 లక్షల మంది మహిళలకు కేసీఆర్ కిట్‌తో ఎలాంటి దరఖాస్తు లేకుండా భరోసా ఇచ్చి అమలుచేశారు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుగా పరిగణించి 60 ఏండ్ల సమైక్య పాలకులను మరిపిస్తూ తెలంగాణలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు అంటే ఓట్ల రాజకీయం కాదని, ప్రజల ఆర్థిక, సామాజిక, జీవన స్థితిగతులు మెరుగుపరచాలన్న ఏకైక లక్ష్యంతో అన్నివర్గాలకు ఎలాంటి ప్రతిపాదనలు, దరఖాస్తు లేకుండా అమలు చేశారు. వికలాంగులకు పింఛన్ ఇచ్చినా, పింఛన్ పెంచినా అది కేసీఆర్ ఔదార్యానికే చెల్లింది. విదేశాల్లో చదువుకుంటే రూ.20 లక్షలు ఇవ్వడం అంటే కేసీఆర్ మార్క్ పాలనకు నేటికి ఎవ్వరూ సాటి లేరు. ఇలా చెప్పుకొంటే పుట్టబోయే పసిగుడ్డు నుంచి పండు ముదుసలి వరకూ ఏదో ఒక రూపంలో కేసీఆర్ మార్క్ పథకం కనిపించేది. కానీ, నేడు ఆ పథకాలకు పాతరేసి హామీల జాతరతో ఊరేగుతూ పబ్బం గడుపుతున్న ఘటనలు నిత్యకృత్యమవుతున్నాయి.

> **ఒక్కసారి రైతుబంధు విషయానికి వస్తే వరుసగా 12 సీజన్లకు దరఖాస్తులు పెట్టే అవసరమే లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో రూ.73 వేల కోట్ల నిధులను జమచేశారు. కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీ బంధులతో సహా కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకానికీ దరఖాస్తు స్వీకరించలేదు. దండాలు పెట్టించుకోలేదు.**

కానీ, నేడు కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకే పేర్లు మార్చి, ఆ నిధులు కూడా అరకొరగా ఇస్తున్నారు. వానకాలం రైతుబంధు, యాసంగి రైతుబంధు కలిపి ఎకరానికి రూ.15 వేలు బకాయిపడ్డారు. అధికారంలోకి వస్తే ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని, కౌలు రైతులకూ కలిపి ఇస్తామని, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, రూ.500 బోనస్ ఇస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీతో ఊకదంపుడు ఉపన్యాసాలిప్పించి ఓట్లు దండుకున్నారు. అధికారంలోకి వస్తే వంద రోజుల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన రేవంత్ ప్రభుత్వంపై ఇవాళ ప్రజలు గ్రామసభల సాక్షిగా తిరగబడుతున్నారు. సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు లేకుండా జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యేలు చెప్పిందే వేదం. వారు చేసిందే చట్టం.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజాపాలన పేరిట కొత్తగా దరఖాస్తులు స్వీకరించింది. ఇంటింటి సర్వేలూ నిర్వహించింది. ప్రజాపాలన దరఖాస్తుల్లో అన్ని పథకాలకూ ఒకే దరఖాస్తు అని అభయహస్తం హామీలకు 1.05 కోట్ల దరఖాస్తులు స్వీకరించారు. ఇతర అంశాలకు సంబంధించి మరో 20 లక్షల దరఖాస్తులు వచ్చాయని స్వయంగా సీఎం రేవంత్ ఓ సమీక్షలో స్పష్టం చేశారు. అంతేకాదు, 6 గ్యారెంటీల అమలుకు క్యాబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేసినట్టుగా వెల్లడించారు. కానీ, ఇవ్వాళ 14 నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటీల ఊసే లేకపోగా, పథకాలకు మళ్లీ దరఖాస్తులు స్వీకరిస్తుండటం హాస్యాస్పదం.

> **అంతేకాదు, ఇటీవల కులగణన సమగ్ర సర్వే కోసం రాష్ట్రంలోని 1.17 కోట్లకు పైగా ఇండ్లను గుర్తించి మొదటి దశలో వాటికి స్టిక్కర్లు అంటించారు. రెండో దశలో ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు. మొత్తం 8 పేజీల్లో 56 అంశాలకు సంబంధించి 75 ప్రశ్నల ద్వారా సమాచారం సేకరించారు. ఇందులో ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య ఇలా అన్ని అంశాలకు సంబంధించిన ప్రశ్నలే ఉన్నాయి.**

ఒకరకంగా చెప్పాలంటే ప్రతి సమాచారం ప్రభుత్వం సేకరించింది. బ్యాంకు ఖాతా, పాసు బుక్ ఉందా, లేదా? ఇలాంటి సమాచారం కూడా ప్రభుత్వం సేకరించి పెట్టింది. ప్రభుత్వ పథకాల అమలుకోసం సమాచారం చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. ఇక ఇవి చాలవన్నట్టుగా తాజాగా నిర్వహించిన గ్రామసభల్లోనూ రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం మళ్లీ దరఖాస్తులు తీసుకున్నారు. అంటే ఒక్క పథకం కోసం ఎన్నిసార్లు దరఖాస్తులు చేయాలి? ఎన్నిసార్లు దండాలు పెట్టాలన్నది ఇక్కడ చర్చ.

పథకం అమలు చేయదలుచుకుంటే ఏ పథకం కింద ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో ప్రభుత్వం దగ్గర సమాచారం ఉన్నది. నిధుల వెసులుబాటును చూసుకొని పథకాలను వర్తింపజేయవచ్చు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయకుండా ప్రజాగ్రహం పెల్లుబుకడంతో మాట మార్చి, తూతూ మంత్రంగా గ్రామసభలు జరిపి చేతులు దులుపుకొంటున్నది.

ఇక ఏడాది నుంచి ప్రజలు సర్కారు పథకాల కోసం సర్కస్ ఫీట్లు వేశారు. రాష్ట్రంలో 12,560 గ్రామ పంచాయతీలుంటే అందులో ఒకే ఒక్కరోజు 563 పంచాయతీలను ఎంపిక చేసి 4 పథకాలను అమలుచేస్తున్నట్టు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు గాలికి వదిలిన నేతలు గ్రామసభలు పూర్తవ్వగానే అందరికీ అన్ని పథకాలు ఇవ్వాల్సింది పోయి కోతలు పెట్టి, ఎగ్గొట్టి కొసిరి కొసిరి ఇస్తున్నారు.

ఈ 4 పథకాల అమలుకు కూడా మార్చి 31 వరకు గడువు కావాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే డెడ్ లైన్ విధించుకున్నారు. అంటే సర్కారు పథకాలు అమలు కావాలంటే ఏడాదిన్నర సమయం కావాలన్న మాట. రాష్ట్రంలో ఏక కాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ అని ఊదరగొట్టి కేవలం 40 శాతం మంది రైతులకే ఆ పథకాన్ని వర్తింపచేసి చేతులు దులుపుకొన్నట్టే నాలుగు పథకాలను కూడా ఎంపిక చేసిన గ్రామాల్లో అరకొరగా అమలుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది.

కానీ కాంగ్రెస్ పార్టీకి పథకాలిచ్చే ఉద్దేశం లేదనడానికి వానకాలంలో ఎగ్గొట్టిన రైతుబంధు పథకమే ప్రత్యక్ష తార్కాణం. 6 గ్యారెంటీల హామీల్లో ఒకటైన కల్యాణలక్ష్మికి నిధులు బంద్ చేయడమే కాక తులం బంగారం ఊసే ఎత్తడం లేదు. కేసీఆర్ కిట్ నామ రూపాల్లేకుండా పోయింది. గొర్రెలు, బర్రెలు, చేప పిల్లల ఉత్పత్తికి బ్రేకులు వేశారు. విదేశీ విద్యా నిధిని పూర్తిగా నిలుపుదల చేశారు. నిజంగా ఈ ప్రభుత్వం పథకాలను అమలు చేయాలనుకుంటే ఇన్ని దరఖాస్తులెందుకు, ఇన్నిసార్లు తిప్పించుకోవడం ఎందుకన్న ప్రశ్న రాకమానదు. అయితే, అందరిని కొన్నిసార్లు మోసగించవచ్చు. కొందరిని అన్నిసార్లూ మోసగించవచ్చు.. కానీ అందరినీ, అన్నిసార్లూ మోసగించలేం అన్నది మాత్రం నిజం.

(వ్యాసకర్త: శాసన మండలి సభ్యులు)

ఇక ఏడాది నుంచి ప్రజలు సర్కారు పథకాల కోసం సర్కస్ ఫీట్లు వేశారు. రాష్ట్రంలో 12,560 గ్రామ పంచాయతీలుంటే అందులో ఒకే ఒక్కరోజు 563 పంచాయతీలను ఎంపిక చేసి 4 పథకాలను అమలుచేస్తున్నట్టు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు గాలికివదిలిన నేతలు గ్రామసభలు పూర్తవ్వగానే అందరికీ అన్ని పథకాలు ఇవ్వాల్సింది పోయి కోతలు పెట్టి, ఎగ్గొట్టి కొసిరి కొసిరి ఇస్తున్నారు.

నర్సన్ బద్రి
94401 28169

పాడి పంటలా? పరిశ్రమలా?

> **'పల్లెటూరు మన భాగ్యసీమరా.. పాడి పంటలకు లోటు లేదురా..' అనే పాట పాతబడిపోయింది. భాగ్యనగరం చుట్టూ పచ్చదనం పోయి పొగ గొట్టాలతో ఆకాశం కారుమబ్బుల్లో చిక్కుకునేలా ఉంది. పారిశ్రామికీకరణ ఫలితంగా రైతు పడే బాధలను 'దో బీఘా జమీన్' సినిమాలో బిమల్ రాయ్ ఆనాడే చూయించారు. ఫ్యాక్టరీకి తన స్థలం పోకుండా తిప్పలు పడిన రైతుకు చివరికి భంగపాటే మిగులుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లి తెలంగాణలో లక్షాఎనభై వేల కోట్ల రూపాయలతో విలువైన పరిశ్రమల స్థాపనకు ఒప్పందాలు కుదుర్చుకొని వచ్చాక రేపటి తెలంగాణ రూపం గురించి మన రైతులకు అలాంటి భయమే పట్టుకున్నది.**

సీఎం రేవంత్ తీసుకువచ్చిన ఒప్పందాలకు సరిపడా నేల ప్రభుత్వం దగ్గర ఉన్నదా లేక రైతుల పంట పొలాలే ఆయనకు అప్పగించాలా అనేది నేడు ప్రధాన సమస్య. ప్రజల అంగీకారం లేకుండా భూసేకరణ చేయడం చట్టబద్ధం కాదు. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చిన ఒప్పందాలపై ప్రభుత్వ సంబురం చూస్తుంటే పల్లెలు రణరంగాలు అయ్యేకాలం దగ్గరలోనే ఉన్నట్టు అనిపిస్తున్నది.

ఇదివరకటి కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. పంట భూములకు నీటి సౌకర్యం కోసం ఎంతో కృషిచేసింది. 2014 నుంచి వివిధ నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసింది. దానివల్ల పంటల వైవిధ్యం, విస్తీర్ణం పెరిగింది. 2014లో 62 లక్షల ఎకరాలకు సాగు నీరందితే 2023 నాటికి ఆ విస్తీర్ణం కోటి 35 లక్షల ఎకరాలకు పెరిగింది. అంటే కొత్తగా 70 లక్షల ఎకరాలకు కొత్తగా నిర్మించిన 24 ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి కల్పించబడింది. వరి దిగుబడి 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నులుంటే 2023 నాటికి 2 కోట్ల 49 లక్షల టన్నులకు చేరింది. గ్రౌండ్ వాటర్ లెవెల్ 56 శాతం పెరిగింది. నిజానికి గత పదేండ్లలో సాధించిన వ్యవసాయ ప్రగతి ఇంకా ముందుకుసాగాలి. దీనికి భిన్నంగా పరిశ్రమలకు ఆ నేలను వినియోగిస్తే ఇంత ఖర్చు, శ్రమ వృథా అయిపోతాయి.

పంట చేలు కాకుండా ప్రభుత్వం దగ్గర ఉన్న అదనపు భూములను పరిశ్రమలకు కేటాయించాలి. ముందుగా దాని లెక్క తేలాలి. ఆ విస్తీర్ణం, సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొనే ఈ ఒప్పందాలు చేసుకోవాలి. రైతుల అధీనంలో పంటలకు వీలుకాని చౌడు భూములేమైనా ఉండే వారి అంగీకారంతో వాటిని సేకరించాలి. కోరుకున్న ధర, పిల్లలకు ఉద్యోగాలు అనే భ్రమలు కల్పించి లేదా బెదిరించి భూములు తీసుకుంటే రైతులు కొత్త కష్టాల్లో చిక్కుకుంటారు. నివాస భూమి, సాగు, ఉద్యానం, అడవి ఇలా భిన్న అవసరాల కోణంలో నేలను విభజించి పరిశ్రమలకు వీలుగా ఎంత లభ్యత ఉన్నదో సర్వే చేయాలి. ఒకవేళ ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఆ గణాంకాలుంటే బయటపెట్టాలి. ఒప్పందాలు చేసుకొని వచ్చి మీ భూములు కావాలని రైతులపై ఒత్తిడి తెస్తే లగచర్ల తిరుగుబాటు అంతటికి విస్తరించవచ్చు.

పరిశ్రమలకు రవాణా, నీరు, వనరుల లభ్యత ప్రధాన అవసరాలు. నగరం చుట్టూ ఉన్న భూములనే పారిశ్రామికవేత్తలు కోరుకుంటారు. అందుకు హైదరాబాద్ చుట్టూ ఉన్న వందల గ్రామాలు ఖాళీ చేయించి వారిని దూర ప్రాంతాలకు తరలించే పరిస్థితి రావద్దు. అందుకు వారు ఒప్పుకొనే అవకాశం లేదు. ఒప్పుకొన్నవారికి నగరం మార్కెట్ ధర ప్రకారం వారికి పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ భూమిని ఇవ్వవలసి వస్తుంది. సాగు, నివాసం కొత్తగా ఏర్పాటు చేయాలి. నగరం చుట్టూ పరిశ్రమలు విస్తరిస్తే కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే వాహన విష ఉద్గారాలతో నగరజీవుల ఆరోగ్యం దెబ్బతింటున్నది. ఫోర్త్ సిటీని నెట్ జీరోగా ఉంచితే మిగతా మూడు నగరాల ప్రజల పరిస్థితి మరింత దిగజారుతున్నది. దానికి ప్రత్యామ్నాయాలు సర్కారు ఏర్పాటుచేయాలి.

పంట భూములన్నీ పరిశ్రమలకు కట్టబెట్టి, రైతు కుటుంబాలను రోడ్డున పడేయడం అభివృద్ధి కాదు. ఆ పరిశ్రమల్లో కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చినా.. అదేదో వాచ్‌మెన్ లాంటిదే ఉంటుంది. ఎందుకంటే, ఆ పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాలు గల వాళ్లు ఆ కుటుంబాల్లో ఉండరు. ప్రైవేట్ రంగానికి ఎప్పుడూ సొంత ప్రయోజనాలే ప్రధానం. ఇచ్చిన మాట నిలుపుకోదు. అనంతపురంలోని కియా కార్ల ఫ్యాక్టరీ భూములు కోల్పోయినవారికి ఉపాధి కల్పించకుండా ఇప్పటికీ తిప్పుకొంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా కంపెనీ ఉద్యోగాల విషయానికొస్తే ఉద్యోగ భద్రత అసలే ఉండదు. పని గంటలు వారిష్టమే. మన కార్మిక చట్టాలు, ఉద్యోగ సంఘాలు అక్కడ చెల్లవు. కంపెనీ ఉద్యోగం అనగానే సంబురపడేంత సీనేమీ అక్కడ లేదు.

ఒకప్పుడు నగరం చుట్టూ పండ్ల తోటలు, కూరగాయలు, పూల సాగు ఉండేది. ఇప్పుడు వందల కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్ చుట్టూ ఉన్న ఎన్నో గ్రామాల వ్యవసాయ భూములు ఐటీ పరిశ్రమలకు ధారాదత్తమయ్యాయి. వాటివల్ల గ్రామీణులకు దక్కింది కూలి బతుకే. చెన్నై, ముంబై మాదిరిగా హైదరాబాద్ పారిశ్రామిక కేంద్రంగా మారితే భాగ్యనగర శోభ నే మంట గలిసిపోతుంది. నగర పచ్చదనం, చుట్టూ అడవి, పంటలు కోటి మందికి ప్రాణవాయువును అందిస్తున్నాయి. అంతకుమించి ప్రయోజనం ప్రజలు ఆశించడం లేదు. దావోస్‌లో జరిగిన డబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సుకు మన దేశం నుంచి మూడు రాష్ట్రాల సీఎంలే పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీతో పాటు మహారాష్ట్ర ఇందులో ప్రాతినిధ్యం వహించింది. దేశంలోని మిగతా రాష్ట్రాల పెద్దలు ఈ సదస్సులకు ఎందుకు వెళ్లలేదు, వెళ్తే వారికి కూడా ఒప్పందాలు దొరికేవి కదా! సాగు భూమి రక్షణ, కాలుష్య నియంత్రణ ముఖ్యం అనుకొనేవారు సమతుల్యతను పాటిస్తారు. అది నేటి తెలంగాణ అవసరం.

ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగుల భ్రమ!

> **రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులు కొలువుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరి ఏడాది గడిచిపోతున్నా వారి ఆశలు మాత్రం ఇంకా నెరవేరడం లేదు. అధికారంలోకి వస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పటివరకు కనీసం 20 వేల ఉద్యోగాలను కూడా భర్తీచేయలేకపోయింది. ఇదిలా ఉంటే ప్రభుత్వం మాత్రం ఇప్పటికే 55 వేల ఉద్యోగాలు భర్తీచేశామని చెప్పకోవడం నిజంగా సిగ్గుచేటు.**

శ్రవణ్ కుమార్
నిరుద్యోగి

కాంగ్రెస్ నాయకులు ఇంత పచ్చిగా అబద్ధాలు చెప్తారని నిరుద్యోగులు ఊహించలేకపోయారు. పదవిలో కూర్చుంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారనుకున్నారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ల అసలు రంగు బయటపడింది. సీఎం రేవంత్ పదే పదే చెప్తున్న 55 వేల ఉద్యోగాల చరిత్ర ఏమిటో పరీక్ష రాసిన నిరుద్యోగులకు, పరీక్ష పెట్టిన ప్రభుత్వానికీ తెలుసు. ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నిస్తే చాలు రాష్ట్రం అప్పులమయంలో కూరుకుపోయిందని, ఎస్సీ వర్గీకరణ అంటూ కావాలనే కాలయాపన చేస్తున్నది. అందుకే ప్రభుత్వ తీరుపై నిరుద్యోగులు మండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీ విషయంలో ఎస్సీ వర్గీకరణ అడ్డంకి కాదని, అమలుచేస్తామన్న ఏపీ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. జాబ్ క్యాలెండర్ అమలు, ఉద్యోగాల భర్తీ విషయంలో ఏపీలో రాని అడ్డంకి తెలంగాణలో ఎందుకు వస్తున్నదో అర్థం కావడం లేదు.

నిరుద్యోగులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత చిన్నచూపా? అప్పులతో పోలుస్తూ నిరుద్యోగుల జీవితాలను నాశనం చేయడం కరెక్టేనా? రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పదవీ విరమణ వయస్సు పెంపు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆ దిశగా అడుగులు వేస్తే మాత్రం నిరుద్యోగుల ఆశలు అడియాసలైనట్టే లెక్క! ప్రభుత్వం ఇచ్చిన ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నెరవేర్చకుండా రిటైర్మెంట్ వయస్సు పెంచుదామనుకోవడం సిగ్గుచేటు. ఏండ్ల తరబడి నిరుద్యోగ యువకులు కుటుంబాలకు దూరంగా ఉంటున్నారు. అర్ధాకలితో 5 రూపాయల భోజనం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. లైబ్రరీల్లో కుర్చీలకు అతుక్కుపోతున్నారు. పరీక్షల కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి సిద్ధమవుతున్న నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం గర్హనీయం. అందుకోసమే, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై పోరాటం చేయాలని నిరుద్యోగులు నిర్ణయించుకుంటున్నారు. పేదరికం కారణంగా తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కావద్దనే కారణంతో నిరుద్యోగులు ట్యూషన్లు చెప్తున్నారు. క్యాటరింగ్ పనులు చేసుకుంటున్నారు. కరపత్రాలు పంచుతూ ర్యాపిడో బైక్‌లు నడుపుకొంటూ దయనీయ పరిస్థితుల్లో బతుకీడుస్తున్నారు. రిటైర్మెంట్ తర్వాత ప్రశాంతంగా, హాయిగా, సంతోషంగా కుటుంబసభ్యులతో బతుకాల్సిన వారిని బలవంతంగా ఉద్యోగంలో కొనసాగించాల్సిన అవసరం ఏమున్నది?

> **ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిద్రలోంచి మేల్కోవాలి. ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని భర్తీ చేయాలి. ప్రభుత్వం ఇచ్చే వందల ఉద్యోగాలకు లక్షల మంది నిరుద్యోగులు పోటీ పడుతుండటం, ఆ వందల ఉద్యోగాలను భర్తీ చేయడాన్ని ప్రభుత్వం గొప్పగా భావించడం నిజంగా హేయనీయం. మిగతా నిరుద్యోగులు ఎటుపోవాలి? ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగానే ఉంటాయి కాబట్టి ప్రభుత్వమే ప్రైవేట్ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి.**

తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చే కంపెనీలకు ప్రత్యేక రాయితీలను అందించాలి. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే నియామకాల కోసం కాబట్టి, ప్రైవేట్ ఉద్యోగాలలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా చట్టం తీసుకురావాలి. పరిశ్రమలకు కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను ప్రభుత్వమే అందివ్వాలి. అందుకోసం ప్రతి మండలంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పరిశ్రమలు కోరుకుంటున్న, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలి. వ్యాపారాలు చేసుకునేందుకు నిరుద్యోగులకు ఉదారంగా రుణాలను అందించినప్పుడే తెలంగాణ నిరుద్యోగ రహిత రాష్ట్రంగా మారుతుంది.

నవతెలంగాణ

పేదలకు సరైన తిండి తిప్పలు సమకూర్చినపుడే
నిజమైన నాగరికత ఉన్నట్టు లెక్క - శామ్యూల్ జాన్సన్

సంపాదకీయం

డోనాల్డ్ ట్రంప్ దుష్టాలోచన !

కుదిరిన ఒప్పందాన్ని ఏదో ఒక సాకుతో ఉల్లంఘించేందుకు, ఆ పేరుతో పాలస్తీనియన్లను అన్నివిధాలా ఇబ్బందులకు గురిచేసేందుకు ఇజ్రాయెల్ చూస్తున్నది. హమాస్, ఇతర సంస్థల వద్ద బందీలుగా ఉన్న తమవారిని విడిపించుకొనేంతవరకు చూసి తరువాత గాజాలోనే తిష్టవేసినా ఆశ్చర్యం లేదనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటి వరకు అది సాగించిన మారణకాండలో వేలాది ప్రాణాలు పోగా గాజా సర్వనాశనమైంది. ఆ ప్రాంతాన్ని "శుభ్రం చేసే" పేరుతో మిగిలి ఉన్న లక్షలాది మందిని అక్కడి నుంచి బయటకు పంపే దుష్ట ఆలోచనను డోనాల్డ్ ట్రంప్ ముందుకు తెచ్చాడు. ఏనాడూ అక్కడ జరిగిన దుర్మార్గాన్ని తప్పు పట్టని ఆ పెద్దమనిషి నోటి నుంచి ఇలాంటి ప్రతిపాదన వచ్చిందంటే కచ్చితంగా అనుమానించాల్సిందే. అమెరికా నేతల మాటలకు అర్థాలే వేరులే అని వేరే చెప్పనవసరం లేదు. మాతృభూమి కోసం దశాబ్దాలుగా ప్రాణాలను తృణ ప్రాయంగా పరిగణిస్తున్న పాలస్తీనియన్లు సహజంగానే ఈ ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. శుభ్రం అంటే మొత్తంగా వారిని ఆ ప్రాంతం నుంచి తొలగించటం తప్ప వేరు కాదు. పక్కనే ఉన్న ఈజిప్టు, జోర్డాన్‌కు జనాన్ని శాశ్వతంగా పంపివేయాలన్న దుష్ట ఆలోచన దీని వెనుక ఉంది. తరువాత ఏదో ఒక సాకుతో ఆ ప్రాంతాన్ని ఇజ్రాయెల్‌లో విలీనం చేయాలన్న ఎత్తుగడ ఉందని వేరే చెప్పనవసరం లేదు. గాజాలో జనవరి 18వ తేదీ అర్ధరాత్రి నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది, దాని ప్రకారం రెండు దఫాలుగా బందీలు-ఖైదీల విడుదల జరిగింది. అయినప్పటికీ ఉత్తర గాజాలో తమ నివాస ప్రాంతాలకు తిరిగి వచ్చేందుకు పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ మిలిటరీ జనవరి 27వ తేదీ వరకు అనుమతించలేదు. ఒక బందీని విడుదల చేయలేదంటూ సాకు చెప్పింది. నిజానికి ఆ బందీ హమాస్ వద్దలేదు, వేరే సంస్థ అధీనంలో ఉన్నాడు. తమకు సరైన సంకేతాలు అందని కారణంగా వదలి పెట్టలేదని వారు చెప్పారు. తరువాత వదలివేశారు. దాంతో విధిలేని స్థితిలో గేట్లు తెరవటంతో బుధవారం నాటికి మూడులక్షల మంది తిరిగి వచ్చారు. వారికి అక్కడ శిధిలాలు తప్ప మరొకటి కనిపించలేదు. ఒప్పందం ప్రకారం గాజాలో పాలస్తీనా ఖైదీలను వదలి పెడుతున్నప్పటికీ మరో ప్రాంతమైన పశ్చిమగట్టులో దాడులు జరిపి అంతకంటే ఎక్కువ సంఖ్యలో అరెస్టులు చేసి జైళ్లలో పెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ రెచ్చగొట్టే చర్యలు తప్ప మరొకటి కాదు. వీటిని సహించలేక ఎక్కడైనా ప్రతిదాడులకు దిగితే వాటిని సాకుగా చూపి ఒప్పందాన్ని నీరుగార్చే దుర్మార్గం వీటి వెనుక దాగుంది.

> **ఒప్పందం ప్రకారం గాజాలో పాలస్తీనా ఖైదీలను వదలి పెడుతున్నప్పటికీ మరో ప్రాంతమైన పశ్చిమగట్టులో దాడులు జరిపి అంతకంటే ఎక్కువ సంఖ్యలో అరెస్టులు చేసి జైళ్లలో పెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ రెచ్చగొట్టే చర్యలు తప్ప మరొకటి కాదు. వీటిని సహించలేక ఎక్కడైనా ప్రతిదాడులకు దిగితే వాటిని సాకుగా చూపి ఒప్పందాన్ని నీరుగార్చే దుర్మార్గం వీటి వెనుక దాగుంది.**

ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత కూడా మరణించిన వారిని కలుపుకొంటే 47,317 మందిని ఇజ్రాయెల్ మిలిటరీ చంపివేసింది, 1,11,494 మందిని గాయపరచింది. మా జనం ఎట్టి పరిస్థితుల్లోనూ మా ప్రాంతాలను లేదా పవిత్ర స్థలాలను వదలి పెట్టరు. గతంలో జరిగిన ఘోరాలను పునరావృతం కానివ్వం అని పాలస్తీనా అధారిటీ వ్యాఖ్యానించింది. ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ మిలిటరీని గాజా నుంచి ఖాళీ చేయించాలని ట్రంప్‌ను డిమాండ్ చేసింది. ఇజ్రాయెల్ పథకాలు, కుట్రలకు అనుగుణంగా చేసిన ఈ ప్రతిపాదనను అమెరికా వెనక్కు తీసుకోవాలని, మారణకాండనే ప్రతిఘటించిన తాము బలవంతంగా ఇరుగు పొరుగుదేశాలకు తరలిస్తామంటే ఎలా సహిస్తామని గాజాలో అధికారంలో ఉన్న హమాస్ స్పందించింది. హమాస్‌తో పాటు సాయుధ పోరాటం చేస్తున్న పాలస్తీనియన్ ఇస్లామిక్ జీహాద్ సంస్థ కూడా ట్రంప్ ప్రతిపాదనను ఖండించింది. యుద్ధ నేరాలను సమర్థించటం తప్ప వేరు కాదని పేర్కొన్నది. గాజన్లను వారి ప్రాంతాల నుంచి తొలగించకూడదన్న తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని, సర్వసత్తాక పాలస్తీనా ఏర్పాటు దిశగా ట్రంప్ యంత్రాంగంతో కలసి తాము పని చేస్తామని జోర్డాన్ ప్రకటించింది. ట్రంప్ ప్రతిపాదన ఏ మాత్రం ఆచరణ సాధ్యం కాదని, అరబ్ దేశాలు తిరస్కరిస్తాయని రిపబ్లికన్‌పార్టీ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ అన్నాడు. ఎన్ని ప్రాణాలు తీసినా, ఎంత విధ్వంసం జరిపినా తమ మాతృభూమిలోనే తమ బతుకు, ఉన్నదే తింటాం, ఇళ్లు లేకపోతే గుడారాల్లోనే పడుంటాం తప్ప మరొక మాటలేదంటూ తిరిగి వచ్చిన వారు చెబుతున్నారు. పరాయి పంచలకు పోయి ప్రాణాలు కాపాడుకోవాలి, బతుకీడ్వాలంటే ఎప్పుడో వెళ్లిపోయి ఉండేవారం.. అలాంటి బతుకు మాకు వద్దు అంటున్నారంటే కనీవినీ ఎరుగని మారణకాండ జరిగినా అదరలేదు, బెదరలేదు, వారి స్థైర్యం చెక్కుచెదరలేదంటే వారికి వందనాలు చెప్పాల్సిందే !

సొంత నేలను
ముద్దాడటం
ఎవరికైనా
అన్నం ముద్ద
తినడం వంటిదే

గాలిలో దీపంలా
గాజులో శాంతిక్షణాలు

జన్మభూమికి జనవాహిని
తరంగాల్లా తరలి రావడం
మన కాలపు గొప్ప దృశ్యం

కోవిడ్‌లో చూశాం
మరల ఇప్పుడు..

పొట్ట చేతపట్టుకుని
ప్రవాసాలకు పోవడం ..
ప్రాణాలు గుప్పెట పట్టుకుని
సొంతగూటికి రావడం..

అదెంత జీవన సత్వమో
ఇదంత మౌలిక సత్యం

నవీన శ్రామికుడు



ఆ ఆకలికి
ఈ భయానికి
వారధి కడుతున్నాడు
నవీన శ్రామికుడి

ఆంక్షలు పెట్టేవాడు
కరుడుకట్టిన కారోరేటే
గోతికాడ నక్కలే
యుద్ధ ఊళలు విప్పిస్తుంటాయి
ఇక వెతుకులాట దేనికి ?

ఎటునుంచి ఏదైనా
మానవాళి జీవనయానం
అనంతం, అసిధారావ్రతం
అజరామరం.

కె .శాంతారావు
9959745723

అమెరికాకు ఇరాన్ అణుబాంబు భయం!

ఎం కోటేశ్వరరావు
8331013288

తనకు లొంగని దేశాలను కొండచిలువ మాదిరి అమాంతం మింగివేయాలని అమెరికా చూస్తుంది. అయితే దానికి సాధ్యం కావటం లేదు. అందుకే శతవిధాలుగా దెబ్బతీసేందుకు చేయని యత్నం ఉండదు. ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు చేద్దామని ఇజ్రాయెల్ ప్రతిపాదిస్తే.. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ వద్దని వారించినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. నిజానికి గతంలోనే అలాంటి ప్రయత్నం జరిగింది. నాటంజ్ అణుకేంద్రంలో 2021లో సంభవించిన పేలుడు-విధ్వంసం వెనుక ఇజ్రాయెల్ హస్తం వుందన్నది బహిరంగ రహస్యం. అయితే ఏ మేరకు నష్టం జరిగిందన్నది ఇప్పటికీ వెల్లడి కాలేదు. అణుబాంబు తయారీ నుంచి ఇరాన్ వెనక్కు తగ్గాలంటూ 2015లో ఒక ఒప్పందం కుదరింది. డోనాల్డ్ ట్రంప్ తొలిసారి అధికారానికి వచ్చిన తరువాత 2018 మే నెలలో దాన్నుంచి అమెరికా ఏకపక్షంగా తప్పుకుంది. దాంతో ఇరాన్ తన కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించింది. ఎంత వేగంగా అణ్వాయుధాన్ని చేయగలదు, దానికి ఉన్న అవకాశాలు, అవరోధాలు ఏమిటని ఆ రంగ నిపుణులు తర్జన భర్జన పడుతున్నారు. అణుపరీక్ష జరిపితే అధికారికంగా గుర్తింపు పొందిన అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్సు, బ్రిటన్ దేశాలుగాక అణ్వాయుధాలు ఉన్నట్లు ప్రకటించిన భారత్, పాకిస్థాన్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా, సరసన అణ్వాయుధాలున్న పదవ దేశంగా ఇరాన్ అవతరిస్తుంది. ట్రంపు ఆ దిశగా నెట్టేట్లు కనిపిస్తున్నాడు.

కొందరి అంచనా ప్రకారం అణ్వాయుధ రూపకల్పనలో కీలకమైనది బాగా శుద్ధి చేసిన యురేనియం. దాన్ని సమకూర్చుకున్న తరువాత కొన్ని నెలలు లేదా గరిష్టంగా ఒక ఏడాది కాలంలో ఆయుధం అందుబాటులోకి వస్తుందని కొందరు చెబుతున్నారు. అయితే చైనా అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే కేవలం మూడు నుంచి ఐదు వారాల్లోనే సిద్ధం చేయవచ్చన్నది ఒక అభిప్రాయం. ఏడాదైనా-ఐదు వారాలైనా ఇరాన్ అణ్వాయుధం తయారు చేయగలదన్నదే అమెరికాకు పట్టుకున్న భయం. అందుకే 2024లో అణుకేంద్రాలపై దాడి చేసేందుకు జో బైడెన్ సంశయించటం లేదా వద్దని వారించటం వెనుక ఉన్న అసలు కారణం అని చెప్పవచ్చు. ఆయుధ తయారీలో ఒకటి అణు సంబంధిత పదార్థాలు, రెండవది అణేతర పరికరాలు కావాలి. ముందు అణు పదార్థాలు సమకూరిన తరువాతే ఇతర పరికరాలకు రూపకల్పన చేయటం అమెరికా, ఇతర దేశాల అనుభవం. అదే చైనా విషయానికి వస్తే రెండింటి తయారీ సమాంతరంగా ఏకకాలంలోనే ప్రారంభించి తక్కువ వ్యవధిలో రూపొందించి పరీక్ష చేయటం మరో ప్రక్రియ. ఇప్పుడు ఇరాన్ దీన్నే అనుసరిస్తోందని భావిస్తున్నారు. సమయ అవసరం ఉండదు.

అమెరికా, దానితో జతకట్టిన ఇతర దేశాల బెదిరింపుల పూర్వరంగంలో చైనా తనదైన శైలిలో అణ్వాయుధ రూపకల్పన చేసింది. బహిర్గతమైన సమాచారం ప్రకారం అణుబాంబు తయారీకి అవసరమైన యురేనియం 1964 జనవరి నాటికి సిద్ధమైంది. రెండు బాంబులు తయారు చేసేందుకు సమకూర్చుకుంది. దాన్ని ఆయుధంగా రూపొందించ టానికి అవసరమైన ఇతర పరికరాల తయారీ ప్రక్రియను 1963నాటికే సిద్ధం చేశారు. దీంతో 1964 మే ఒకటవ తేదీ నాటికి తొలి బాంబు తయారీకి అవసరమైన ఏర్పాట్లను శాస్త్రవేత్తలు-ఇంజనీర్లు సంయుక్తంగా రూపొందించారు. తరువాత అవసరమైన తనిఖీలు, తుది మెరుగులు దిద్ది ఆగస్టు 20 నాటికి రెండు బాంబుల రూపకల్పనకు రంగం సిద్ధం చేశారు. క్వింగ్‌హై అణ్వాయుధ కేంద్రంలో మొదటి బాంబును కేవలం మూడు రోజుల్లోనే తయారు చేశారు. తొలి ప్రయోగాల తరువాత దాన్ని విడదీశారు. చైనా తొలి అణుపరీక్ష కేంద్రానికి వాటిని తరలించిన తరువాత కేవలం పది గంటల్లోనే తిరిగి అమర్చి బాంబును తయారు చేశారు. బాంబు తయారీకి అవసరమైన విధంగా యురేనియంలో మార్పులు, ఇతర పరికరాల తయారీ, వాటిని ఒకదగ్గర చేర్చి బాంబుగా మార్చేందుకు మొత్తం పట్టిన సమయం మూడు నుంచి ఐదు వారాలు మాత్రమే. ఆరు దశాబ్దాల క్రితం చైనా వద్ద అవసరమైన ఆధునిక పరికరాలు లేనప్పటికీ స్వయం కృషితో వారాపని చేశారు. ఇప్పుడు ఇరాన్ లేదా మరొక దేశం ఏదైనా బాంబుల తయారీకి పూనుకుంటే అన్ని ఆటంకాలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. చైనా తయారీ శాంతి కాలంలో జరిగింది. అదే ఇరాన్ ఇప్పుడు ఎదుర్కొంటున్న బెదిరింపుల వంటి పూర్వరంగంలో తలచుకుంటే మూడు వారాల్లోనే తయారు చేయవచ్చని చెబుతున్నారు.

> **తమ పౌర అణుకార్యక్రమం గురించి ట్రంప్ ఈసారి మరింత ఆచరణాత్మక, వాస్తవ ప్రాతిపదికన వ్యవహరిస్తారని, తమతో సంప్రదింపులు ప్రారంభించాలని ఇరాన్ ఉపాధ్యక్షుడు, వ్యూహాత్మక వ్యవహారాలను చూసే నిపుణుడు మహమ్మద్ జావేద్ జరిఫ్ జనవరి మూడవ వారంలో బహిరంగా కోరాడు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ఈ మాటలు చెప్పాడు. గతంలో తప్పుదారి పట్టించి మాజీ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో, జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్‌లను దూరం పెట్టారని కూడా గుర్తు చేశాడు. అమెరికా వైదొలిగిన కారణంగానే తమ కార్యక్రమం మరింత వేగం పుంజుకుందని కూడా చెప్పాడు. తాము అణ్వాయుధాల నిర్మాణం చేయాలనుకోవటం లేదని, అలా అనుకొని ఉంటే ఎప్పుడో చేసి ఉండేవారమన్నాడు. ఇరాన్ వైపు నుంచి వచ్చిన ఈ అవకాశాన్ని డోనాల్డ్ ట్రంప్ వినియోగించుకుంటాడా? తలబిరుసుతనంతో మరింతగా రెచ్చగొట్టి మరో అణ్వాయుధ దేశాన్ని రంగంలోకి తెస్తాడా, బంతి ట్రంప్ కోర్టులో ఉంది.**

గతంలో ఇజ్రాయెల్ సంపాదించినట్లు చెబుతున్న సమాచారం ప్రకారం 1999 నుంచి 2003వరకు అమద్ ప్లాన్ పేరుతో ఇరాన్ యురేనియం శుద్ధితో సమాంతరంగా బాంబుల తయారీకి అవసరమైన ఇతర ఆయుధ భాగాల రూపకల్పన చేపట్టింది. ఐదు అణ్వాయుధాలను తయారు చేయాలని, వాటిలో మూడింటిని సాహెబ్-3 ఖండాంతర క్షిపణులకు అమర్చాలని, ఒకదానితో భూ గర్భంలో పరీక్ష జరపాలన్నది ఇరాన్ కార్యక్రమంలో ఉన్నట్లు చెప్పారు. ఇదే వాస్తవమైతే చైనా తొలి బాంబుల మాదిరే ఇరాన్ కార్యక్రమం కూడా ఉందని చెబుతున్నారు. పశ్చిమ దేశాల నిపుణుల విశ్లేషణల ప్రకారం అమెరికా 1945లో జపాన్‌లోని నాగసాకి పట్టణంపై వేసిన ఫాట్ మాన్ బాంబు మాదిరే చైనా తన తొలి బాంబుకు రూపకల్పన చేసినట్టు, ఇప్పుడు ఇరాన్ కూడా అదే మాదిరి పథకాలతో ఉందని భావిస్తున్నారు. అయితే చైనా తొలి రూపకల్పనకు, ఫాట్‌మాన్‌కు చాలా తేడా ఉందని కొందరు విబేధిస్తున్నారు. సాంకేతికపరమైన అంశాలు పాఠకులలో అత్యధికులకు అంతగా ఒక పట్టాన ఎక్కేవి కాదు గనుక వాటి జోలికి పోవటం లేదు. ఏ దేశం రూపొందించినా బాంబు బాంబే, దాన్ని ఎక్కడ ప్రయోగించినా అపారనష్టం కలిగిస్తుంది. అమెరికా తన దగ్గర ఎంతటి విధ్వంసక ఆయుధం ఉందో చూడండి అంటూ ప్రపంచాన్ని భయపెట్టేందుకు జపాన్ నగరాల మీద వేసింది తప్ప నిజానికి అవసరం లేదు. ఆ సమయానికి జపాన్ చేతులెత్తేసి లొంగుబాటలో ఉంది, యుద్ధం చివరి దశలో ఉంది. ఆ తరువాత అణుకార్యక్రమం చేపట్టిన దేశాలన్నీ కూడా మా ఇల్లు మీకెంత దూరమో మీ ఇల్లు కూడా మాకు అంతేదూరం కబడ్దార్ అమెరికా అని హెచ్చరించేందుకు బాంబులకు రూపకల్పన చేశాయి. ఆధిపత్యం కోసం అమెరికాచేస్తే, ఆత్మరక్షణకు మిగతా దేశాలు పూనుకున్నాయి. అందుకే ప్రతి దేశానికీ అణ్వాయుధం రూపొందించుకొనే హక్కు ఉందని, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పదం వివక్షతో కూడుకున్నదని అనేక దేశాలు భావిస్తున్నాయి. వాటిలో మనదేశం కూడా ఉన్నందున ఆ ఒప్పందం మీద సంతకం పెట్టేందుకు నిరాకరించింది.

ఇరాన్ బాంబుల రూపకల్పన గురించి ప్రపంచానికి అంతగా తెలియదు. ఎంతో రహస్యంగా జరుపుతున్నది. అణు పరిజ్ఞానం కూడా అంతర్జాతీయ బ్లాక్ మార్కెట్లో దొరుకుతున్నది. పాకిస్థాన్ అణుకార్యక్రమ పితామహుడిగా పరిగణించే అబ్దుల్ ఖాదిర్ ఖాన్ చైనా అణ్వాయుధం 548 నమూనాను లిబియాకు అందచేశాడన్న ఆరోపణ ఉంది.చైనా బాంబుల మాదిరే ఇరాన్ రూపకల్పన కూడా ఉందని కొందరు పోల్చుతున్నారు. అయితే ఇరాన్ కూడా అలా పొందిందా లేదా అన్నది తెలియదు. అణు విద్యుత్ కేంద్రాలున్న ప్రతి దేశమూ అణ్వాయుధాల తయారీకి అవసరమైన యురేనియం శుద్ధి చేపట్టే సామర్థ్యం కలిగి ఉంటుందన్నది ఒక అభిప్రాయం. అందుకే అనేక దేశాల వద్ద అణుబాంబులు ఉన్నాయని చెబుతారు. ఏవిధంగా చూసినప్పటికీ ఇరాన్ వద్ద కావాల్సిన పరిజ్ఞానం ఇప్పటికే ఉన్నదని, ఏ క్షణంలోనైనా బాంబులను రూపొందించగలదని భావిస్తున్నారు. అమెరికా జాతీయ గూఢచార కార్యాలయ అంచనా ప్రకారం 2015 అణు ఒప్పందం జరగటానికి ముందు ఇరాన్ వద్ద అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంలేదని అయితే 2024 జూలై నాటికి చూస్తే అణ్వాయుధ తయారీకి అవసరమైన పరిజ్ఞానంలో మెరుగైన స్థానంలో ఉందని, తలచుకొంటే ఆ పని చేస్తుందని పేర్కొన్నట్లు వార్తలు.అయితే బాంబులను తయారు చేసేదీ లేనిదీ ఇంతవరకు బహిరంగంగా ఇరాన్ సూచన ప్రాయంగా కూడా చెప్పలేదు. గత ఏడాది ఇజ్రాయెల్ చర్యలను, అమెరికా తీరుతెన్నులను చూసిన తరువాత, ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ మరోసారి అధికారానికి వచ్చిన పూర్వరంగంలో ఆ కార్యక్రమాన్ని వేగవంతం చేయనుందని భావిస్తున్నారు. వివరాలతో నిమిత్తం లేకుండా 2022 నుంచి ఇరాన్ అధికారులు తమ అణుకార్యక్రమం గురించి బహిరంగంగా మాట్లాడటాన్ని పెంచారు. కొన్ని నివేదికల ప్రకారం 70శాతం మంది ఇరాన్ పౌరులు అణ్వాయుధాలు కలిగి ఉండాలని భావిస్తున్నట్లు తేలింది.

తొలిసారిగా ఫాసిస్టు లక్షణాలు గలిగిన డోనాల్డ్ ట్రంప్‌ను అమెరికన్లు గతంలో ఒకసారి, ఇప్పుడు రెండవసారి ఎన్నుకున్నారు. ఇరాన్‌తో అణు ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలిగిన డోనాల్డ్ ట్రంప్ ఇప్పుడేం చేస్తారన్న చర్చ ప్రారంభమైంది. తిరిగి ఇరాన్‌తో అవగాహనకు వస్తాడా లేక బెదిరింపులతో నిరోధించేందుకు చూస్తాడా? అణుకేంద్రాల మీద దాడులు చేస్తే ఆ కార్యక్రమం నుంచి వైదొలుగుతుందని ఎవరూ భావించటం లేదు. అక్కడ ఉన్న పాలకులను మార్చి తొత్తులను గద్దెనెక్కించటం లేదా ఇరాన్‌ను భౌతికంగా ఆక్రమించుకోవటం తప్ప మరొక మార్గం లేదని కొందరు సూచిస్తున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితిలో దీన్లో ఏదీ జరిగేది కాదు. ట్రంప్ వదరుబోతుతనం, ఉన్మాద చర్యలకు పాల్పడితే ఇరాన్ అణుకార్యక్రమం మరింత వేగం అందుకుంటుంది. ప్రచ్ఛన్న యుద్ధంలో తామే గెలిచామని అమెరికా చెపుకున్నప్పటి నుంచి అణ్వాయుధాలను మరింతగా పెంచుకుంటూ పోతున్నది. ట్రంప్ ఏలుబడిలో ఇంకా పెరిగి ఏటా రెండులక్షల కోట్ల డాలర్ల మేర ఖర్చు ఉండవచ్చని భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో అమెరికా అనుకుంటున్నది ఒకటి జరుగుతున్నది మరొకటి అన్నట్లుగా పరిణామాలు ఉన్నాయి. అణు ఒప్పందం నుంచి వైదొలిగితే ఇరాన్‌లో ఉన్న పాలకులు అధికారాన్ని కోల్పోయి కొత్తవారు వస్తారనే తప్పుడు సలహాను ట్రంప్ బుర్రలోకి సలహాదారులు ఎక్కించిన కారణంగానే 2018లో వైదొలిగినట్లు ఒక అభిప్రాయం. అయితే దానికి భిన్నంగా అణుకార్యక్రమం మరింత వేగవంతమైంది, పట్టుదల పెరిగింది. తమ పౌర అణుకార్యక్రమం గురించి ట్రంప్ ఈసారి మరింత ఆచరణాత్మక, వాస్తవ ప్రాతిపదికన వ్యవహరిస్తారని, తమతో సంప్రదింపులు ప్రారంభించాలని ఇరాన్ ఉపాధ్యక్షుడు, వ్యూహాత్మక వ్యవహారాలను చూసే నిపుణుడు మహమ్మద్ జావేద్ జరిఫ్ జనవరి మూడవ వారంలో బహిరంగా కోరాడు. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ఈ మాటలు చెప్పాడు. గతంలో తప్పుదారి పట్టించి మాజీ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో, జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్‌లను దూరం పెట్టారని కూడా గుర్తు చేశాడు. అమెరికా వైదొలిగిన కారణంగానే తమ కార్యక్రమం మరింత వేగం పుంజుకుందని కూడా చెప్పాడు. తాము అణ్వాయుధాల నిర్మాణం చేయాలనుకోవటం లేదని, అలా అనుకొని ఉంటే ఎప్పుడో చేసి ఉండేవారమన్నాడు. ఇరాన్ వైపు నుంచి వచ్చిన ఈ అవకాశాన్ని డోనాల్డ్ ట్రంప్ వినియోగించుకుంటాడా? తలబిరుసుతనంతో మరింతగా రెచ్చగొట్టి మరో అణ్వాయుధ దేశాన్ని రంగంలోకి తెస్తాడా, బంతి ట్రంప్ కోర్టులో ఉంది.

భారత దేశం మూడవ ఆర్థిక వ్యవస్థగా రూపు దిద్దుకుంటుందా?

సారంపల్లి మల్లారెడ్డి
9490098

బీజేపీ నాయకత్వాన అధికారానికి వచ్చిన ప్రధాని మోడీ 2018 నుండి "ప్రపంచంలో భారతదేశాన్ని మూడవ ఆర్థిక వ్యవస్థగా" చేస్తానని పదేపదే ప్రకటించారు. అంతే కాక రైతుల ఆదాయాన్ని 2022 వరకు రెట్టింపు చెస్తానని అప్పుడే ప్రకటించాడు. ఈ రెండు ప్రకటనల అమలును విశ్లేషిస్తే ఇవి అమలుకావడం అసాధ్యంగా గోచరిస్తున్నది. ప్రజలను నమ్మించ డానికి చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. మేధావులు, ఆర్థికవేత్తలు, సాధారణ ప్రజలు ఇలాంటి ప్రచారాలను ఎంతకాలం నమ్ముతారు. గ్లోబల్ స్థూల ఉత్పత్తి 2024లో 3.2శాతం గ్రోత్ ఉండగా 2025లో 3.3శాతానికి పెరిగినట్లు అంచనా వేశారు. వాస్తవంగా దేశంలో జరుగుతున్న ఆర్థిక పరిస్థితిని పరిశీలించాలి. భారతదేశంలో 2023-24లో మొదటి క్వార్టర్ గ్రోత్ రేటు 8.2శాతం కాగా 4వ క్వార్టర్‌లో 7.8 శాతానికి తగ్గింది. 2024-25లో మొదటి క్వార్టర్ 6.4 శాతంగా 4వ క్వార్టర్‌లో 5.8 శాతానికి తగ్గింది. పై గణాంకాలు గమనిస్తే మన దేశ జిడిపి గ్రోత్‌రేటు తగ్గుతున్నది. ఉత్పత్తి రంగాలైన వ్యవసాయ రంగం గ్రోత్ రేటు 1.4శాతం మాత్రమే కానీ, దేశ స్థూల ఉత్పత్తికి 17.7శాతం సహకరిస్తున్నది. గత దశాబ్ద కాలంగా సగటు వ్యవసాయ రుద్ధిరేటు 4.18 శాతంగా నిర్ధారించారు. పారిశ్రామిక రంగం గ్రోత్ రేటు 6శాతం నుండి 2024 నవంబర్‌లో 5.2శాతానికి తగ్గింది. దేశ స్థూల ఉత్పత్తికి 27.60 శాతం మాత్రమే సహకరిస్తున్నది. సేవా రంగం స్థూల ఉత్పత్తికి 54.7శాతం సహకరించడం వల్ల కొంత నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతున్నది. కానీ, సేవా రంగ అభివృద్ధి నీటి బుడగ లాంటిది ఉత్పత్తి రంగాలైన వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు, స్థిర ఆర్థిక విధానం ఉండటంచే అవి అభివృద్ధిలో ఉండాలి. పారిశ్రామిక రంగం దేశ స్థూల ఉత్పత్తికి 60 శాతం కంట్రిబ్యూట్ చేయాలి. కానీ, అందులో 50శాతమే సహకరిస్తున్నది. చాలా వరకు సన్న మధ్య తరహా పరిశ్రమలే కాక భారీ పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి. దిగుమతులు యేటా పెరుగుతున్నాయి. ఎగుమతి - దిగుమతుల లోటు 15లక్షల కోట్లకు చేరుకుంది. విదేశీ మారక ద్రవ్యం లోటు కూడా పెరుగుతున్నది. వీటి ప్రభావంతో షేర్ మార్కెట్ పడిపోవడం, అందులో పొదుపు చేసుకున్న వారు లక్షల కోట్లలో దివాలా తీస్తున్నారు.

భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలు
1. ఐటి - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
2. ఇంధన రంగం - పునరుత్పాధకశక్తి
3. ఈకామర్స్-ఆన్‌లైన్ రీటేల్-డిజిటల్ చెల్లింపులు
4. ఆరోగ్యసంరక్షణ-బయోటెక్నాలజీ టెక్నాలజి.
5. టెలికమ్యూనికేషన్
6. ఆర్థిక సేవలు - ఫిన్‌టెక్

పై రంగాల పెరుగుదల వల్ల 20శాతం మేర నిరుద్యోగ సమస్య పరిష్కరించబడినప్పటికీ ఇంకా 8శాతం నిరుద్యోగం కొనసాగుతూనేవుంది. ప్రధానీ మోడీ దేశాన్ని 3వ ఆర్థిక దేశంగా 2025నాటికి చేస్తానని అనేక సందర్భాలలో చెప్పాడు. ప్రస్తుతం ప్రపంచంలో అమెరికా 29 ట్రిలియన్ డాలర్లతో మొదటి స్థానంలో ఉండగా 18.80 ట్రిలియన్ డాలర్లతో చైనా రెండోస్థానంలో ఉంది. జపాన్ 4.25 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ 3.85 ట్రిలియన్ డాలర్లు, భారత్ 3.41 ట్రిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉంది. 3వ స్థానానికి చేరడానికి ప్రస్తుతం ఉన్న దేశ స్థూల ఉత్పత్తికి మరో 2ట్రిలియన్ డాలర్ల ఉత్పత్తి పెరగాలి. 2025 ముగింపు నాటికి ఇది సాధ్యమేనా? గత అనుభవాన్ని బట్టి చూస్తే 1947 నుండి 2010 వరకు 63 సంవత్సరాలు దేశం ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 2010 నుండి 2017వరకు రెండు ట్రిలియన్ డాలర్లకు, 2018నుండి 2020 వరకు మూడు ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. రానున్న ప్రతి 1.5 సంవత్సరాలకు ఒక ట్రిలియన్ డాలర్లకు పెరుగుతున్నది. ఈ లెక్కన 2 ట్రిలియన్ డాలర్లు పెరగాలంటే మరో 3 సంవత్సరాలు వేచి చూడాలి. అప్పటికి 3వ, 4వ స్థానంలో ఉన్న జపాన్, జర్మనీ దేశాలు ఆర్థికంగా మరింత దూసుకుపోతాయి. మనదేశంలో ప్రస్తుతం పెరుగుతున్న ఎగుమతి - దిగుమతి లోటును తగ్గించకపోతే దేశ స్థూల ఉత్పత్తి పెరగదు. మన బడ్జెట్‌లో 25శాతం రుణ వడ్డీ చెల్లింపులకు వ్యయం చేస్తున్నాం. 2023 - 24లో రూ.173.82 లక్షల కోట్లు దేశ, విదేశీ అప్పులుండగా 2024-25 నాటికి 184.88 కోట్లకు చేరుకుంటుంది. నేటికి భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగమే వెన్నెముకగా ఉంది. పారిశ్రామిక ఉత్పత్తి పెరగనంత వరకు దేశ స్థూల ఉత్పత్తి పెరగదు. పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడమంటే ఉత్పత్తి పెరుగుదలతో పాటు నిరుద్యోగ సమస్య తగ్గుతుంది. పరిశ్రమలు ఉత్పత్తి చేయాలంటే వాటి వ్యాపారం పెరగాలి. అనగా ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. అన్నింటికి మూలం ప్రజల కొనుగోలు శక్తి పెరిగినప్పుడే, దేశీయ వినియోగం పెరుగుతుంది. ప్రస్తుత 143 కోట్ల జనాభాలో 23.58శాతం మాత్రమే కొనుగోలు శక్తిని పెంచుకోగలుగు తున్నారు. దేశంలో శాశ్వత ఉద్యోగుల సంఖ్య 18.16 కోట్లు మాత్రమే. 15-64 సంవత్సరాల మధ్య వయస్సు గలిగినవారి ఉద్యోగితలో 60 దేశాల స

అవార్డుల రాజకీయం!

గద్దర్ చుట్టూ కొత్త రాజకీయం మొదలయ్యింది. గద్దర్ నక్సలైట్ కనుక ఆయనక పద్మ అవార్డు ఎలా ఇస్తామన్నకేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలతో ఇప్పుడు సర్వతా చర్చలు..ఉప చర్చలు..విమర్శలు, ప్రతి విమర్శలు మొదలయ్యాయి. తాజాగా తెలంగాణ నుంచి ప్రముఖులు ఎవరికీ పద్మ అవార్డులు రాకపోవడం, దీనిపై సిఎం రేవంత్రెడ్డి తీవ్రంగా స్పందించడం..తిరిగి బండి సంజయ్ విమర్శలు చేయడం తో కథ మొదలయ్యింది. నిజానికిపద్మ అవార్డులే కాదు..ప్రతి ఒక్క విషయంపైనా ప్రజల్లో చర్చ జరగాలి. అనుయాయులకు నామినేటెడ్ రాజ్యసభ సభ్యత్వాలు, పద్మ అవార్డులు, భారతరత్నలు కూడా ఇచ్చేస్తున్నారు. అవార్డుకు ఎంపికైన వ్యక్తి అర్హుడా కాదా అన్నది చూడడం లేదు. గతంలో సచిన్ టెండుల్కర్కు భారతరత్న ఇచ్చారు. ఆయన దేశానికి ఏ రకంగా ఉపయోగ పడ్డాడో తెలియదు. తన సొంత కెరీర్, రికార్డుల కోసం మాత్రమే అతను క్రికెట్ ఆడాడు. సామాజికంగా బాధ్యతగా పెద్ద సేవలేవీ చేయలేదు. కానీ దేశానికి సేవ చేయడమే గాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో మూలస్తంభంగా నిలిచిన రతన్ టాటాకు మాత్రం మనం భారత రత్న ఇవ్వలేదు. ఆయన బతికి ఉన్నప్పుడే ఇచ్చివుంటే గౌరవించుకుని ఉన్నట్లుగా ఉండేది. పివి నరసింహారావుకు భారత రత్న ఇవ్వడంలో కాంగ్రెస్ చేసిన రాజకీయం అంతా ఇంతాకాదు. దేశాన్ని నిలబెట్టిన పివిని అవమానించిన కాంగ్రెస్, చివరకు భారతరత్న ఇవ్వకుండా మరింతగా అవమానిం చింది. అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు రాజ్యాంగం పేరిట రాజకీయాలు చేస్తోంది. ఇక బిజెపి కూడా సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ను రాజ్యసభకు పంపింది. అలాగే కాంగ్రెస్ తెలంగాణ నుంచి అభిషేక్ మనుసింఘ్వీని రాజ్యసభకు పంపింది. తెలంగాణ కోసం కొట్లాడిన ఎందరినో కాదని ఓ లాయర్కు అవకాశం ఇచ్చింది. ఎవరు అధికారంలో ఉన్నా నిజాయితీ లేకుండా పోయింది. అందుకు బిజెపి మినహాయింపు కాదని చెప్పాల్సిందే. ఇవన్నీ ఇలావుంటే తాజాగా పద్మ అవార్డుల పంచాయితీ వచ్చింది. తెలంగాణలో పద్మ అవార్డుల పంచాయితీ రచ్చ చేసింది. ఈ వ్యవహారంపై ఇటు కాంగ్రెస్..అటు బీజేపీ నేతలు తగ్గేదే లేదంటూ కౌంటర్లు విసురు తున్నారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానిది..ముమ్మాటికి వివక్షే అని కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది. అటు బీజేపీ మాత్రం..జాబితా పంపించినంత మాత్రాన అనర్హులకు అవార్డులు ఇవ్వాలా అంటూ ప్రశ్నిస్తోంది..? ఇలా.. రిపబ్లిక్డే ముగిసినా.. తెలంగాణలో పద్మ అవార్డులపై రాజకీయ రచ్చమాత్రం చల్లారడం లేదు. ఈ వ్యవహారంపై రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్కు ఐదు అవార్డులు వచ్చినప్పుడు తెలంగాణకు కనీసం నాలుగు అవార్డులు కూడా ఇవ్వక పోవడం వివక్ష కాదా అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. తెలంగాణ ప్రభుత్వ సిఫార్సులను కనీసం పట్టించుకోలేదని మండిప డ్డారు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరేటి వెంకన్న, జయధీర్ తిరుమలరావు పేర్లు.. పద్మ అవార్డుల కోసం పంపించారు. వీరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. కానీ వీరిలో ఏ ఒక్కరి పేరును కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదన్నారు.. ఈ విషయంలో ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై కేంద్రానికి నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశారు. అయితే ఇందులో కనీసం చుక్కారామయ్య పేరును కూడా పరిశీలించకపోవడం, కవి అందెశ్రీ పేరును కూడా పరిశీలించకపోవడం దారుణంగానే చూడాలి. గద్దర విషయంలో కూడా బిజెపి అతిగా మాట్లాడడం మానితే మంచిది. గద్దరు ప్రజాకవి. నక్సలైట్ ఉద్యమం నుంచి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. అలా వచ్చిన వారిలో ప్రస్తుత మంత్రి సీతక్క కూడా ఉన్నారు. వారిని తక్కువ చేసి చూడడం, మాట్లాడడం మంచిది కాదు. పద్మ అవార్డుల విషయంలో జరిగిన వివక్ష క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. అయితే నక్సల్స్ భావ జాలంతో ఎందరో బీజేపీ నేతలను చంపించిన గద్దర్లాంటి వ్యక్తులకు..పద్మ అవార్డులు ఎలా ఇస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. అలాంటి వ్యక్తులకు బరాబర్ అవార్డులు ఇవ్వమని స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రభుత్వం పంపించిన పేర్లను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్న బండి.. అర్హులైన వారికే పద్మ అవార్డులు వస్తాయని తేల్చిచెప్పారు. గద్దర్పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మాజీ నక్సలైట్లకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వొచ్చు కానీ.. పద్మ అవార్డులు ఇవ్వడానికి పనికి రారా? అని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ లాంటి వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా అని ప్రశ్నించారు. బీజేపీ భావజాలం ఉన్నవారికి మాత్రమే అవార్డులు ఇస్తారా?అని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ ప్రశ్నించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం గద్దర్ పోరాటం చేశారన్న చామల.. గద్దర్పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. గద్దర్పై బండి సంజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ఖండిరచారు... బుద్ధిస్ట్ మీకు మావో యిస్టుగానే కనబడ్డారా? అని ప్రశ్నించారు. గద్దర్లోని తెలంగాణ ఉద్యమకారుడు, దళిత ప్రజా ఉద్యమకారుడు కనిపించలేదా? అని నిలదీశారు. గద్దర్పై బండి సంజయ్ వ్యాఖ్యలు వ్యక్తిగతమా.. పార్టీ విధానమా? చెప్పాలని డిమాండ్ చేశారు అద్దంకి. అయితే.. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. భావజాలం వేరు మావోయిస్టుగా చేయడం వేరన్న బండి.. మావోయిస్టులతో ఈటలకు సంబంధం లేదని చెప్పారు. ప్రభుత్వం ఇస్తామంటున్న గద్దర్ అవార్డు లను బీజేపీ వాళ్లు తీసుకోరని స్పష్టం చేశారు. అటు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కూడా పద్మ అవార్డులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో సత్సంబంధాలు ఉన్న వారికే కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇచ్చిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిరంజీవికి ఇస్తే, ఇప్పుడు బీజేపీ బాలకృష్ణకి ఇచ్చిందని విమర్శించారు. గద్దర్కు, ఎల్టీటీఈకి పెద్దతేడా లేదంటూ మరో బీజేపీ నేత విష్ణువర్ధన్రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధా నాలపై ఇప్పటికే మండిపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. తాజాగా యూజీసీ, పద్మ అవార్డుల అంశంలోనూ మోదీ సర్కారు తీరును తప్పుబడుతోంది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే అవార్డుల ఎంపిక ఖచ్చితంగ ఆపారదర్శకంగానే సాగాలి. అర్హులకే అవార్డులు కానీ, రాజ్యసభ సభ్యత్వాలు కానీ దక్కాలి. బిజెపి ఈ విసయంలో పారదర్శకంగా పనిచేస్తే మంచిది

విజయసాయి రాజకీయ

సన్యాసంపై అనుమానాలు?

తాత్కలిక ఉపశమనం కోసం ఎత్తులు వేస్తున్నారా

జగన్తో దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం

అమరావతి:

అధికారం ఉంటే దుర్యోధనుడిలా విర్రవీ గడం..అధికారం లేకుంటే పాండవుల్లా అజ్ఞాతవాసం చేయడం ఇప్పుడు రాజకీ యాల్లో కనిపిస్తున్న ధోరణి. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలకు దూరంగా ఉండడం మేలన్న భావనలో కొందరు..అధికార పార్టీలో చేరడంలోమరికొందరు కాలం వెళ్ల దీస్తున్నారు. నిజానికి నిబద్ద రాకీయాలు,. నిజాయితీ రాజకీయాలకు కాలంచెల్లింది. ప్రజాసేవ ముసుగులో అందరూ చేసేది స్వార్థ వ్యాపారాలే తప్ప మరోటి కాదు. ఎపిలో ఇప్పుడు పలువురు రాజకీయ నేతల తీరు దీనికి అద్దం పడుతోంది. వైకాపాకు చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి హఠాత్తుగా రాజీఆనామ నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్న అనుమానం సహ జంగానే కలుగుతుంది. నిజానికి ఇది హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదు. ఏడు మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోయిన నాటి నుంచి ఆయన వైఖరిలో మార్పు వచ్చింది. అధికారంలో ఉన్నప్పుడు కూడా జగన్రెడ్డి ఆయనను దూరం పెట్టారు. దీంతో ఆయన పార్టీలో పూర్వ వైభవం కోసం ప్రయత్నిస్తూ వచ్చినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. ఎన్నికల్లో ఓడి పోవడంతో పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని ఒక దశలో భావించారు. అయితే జగన్రెడ్డి ఒత్తిడి తేవడంతో పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జిగా మళ్లీ బాధ్యతలు చేపట్టారు. భవిష్యత్తులో తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోవడం లేదని కూడా విజ యసాయిరెడ్డి తాజాగా ప్రకటించారు. అయితే విజయసాయిరెడ్డి సేవలు అవసర మని భావిస్తే జగన్ మళ్లీ పిలుస్తారు.

అధికారం వస్తే అన్నీ తారుమారవుతాయని చూస్తూనే ఉన్నాం. తెలుగుదేశం పార్టీ తనను దగ్గరకు రానివ్వదు కనుక భారతీయ జనతా పార్టీలో చేరిపోవాలని కొన్ని రోజుల క్రితం ఆయన భావించారు. తనతో పాటు ఏడెనిమిది మంది రాజ్యసభ సభ్యులను తీసు కువస్తానని, పార్టీలో చేర్చుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి అర్జీ పెట్టు కున్నట్లు వార్తల వచ్చాయి. అయితే కేంద్రంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పడ టానికి కారణం అయిన తెలుగుదేశం పార్టీ ఆమోదం లేకుండా పార్టీలో చేర్చుకోలేమని విజయసాయికి తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి వ్యతి రేకత రాకుండా చూడడం సాధ్యం కాక పోవడంవల్లనే ఆయన తప్పుకున్నారని అంటున్నారు.

జగన్రెడ్డిపై పెండింగ్లో

ఉన్న అవినీతి కేసులలో అప్రూవర్గా మారితే భారతీయ జనతా పార్టీలో చేరడా నికి తాము క్లియరెన్స్ ఇస్తామని తెలుగు దేశం ముఖ్యులు ఆయనకు స్పష్టంచేశారన్న ప్రచారం కూడా జరుగుతోంది. అవినీతి కేసులలో అప్రూవర్గా మారితే తనకు ముప్పు తప్పదని భావించిన విజయసాయి రెడ్డి.. మనసు మార్చుకున్నారని మరికొం దరి ప్రచారంగా ఉంది. 2029 నాటికి చంద్రబాబు బతికుంటే అప్పుడు తాము అధి కారంలోకి వచ్చి ఆయనను జైలుకు పంపు తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు కూడా. బహిరంగ చర్చకు రావాలంటూ సవాలు విసిరి తోక ముడిచారు. చంద్రబా బును తిడుతూనే జనసేనాని పవన్ కల్యాణ్ను కీర్తించారు. కూటమిలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారు. వాస్తవానికి వైఎస్ రాజశేఖరరెడ్డితో విజయ సాయికి పరిచయం ఏర్పడిన నాటి నుంచి ఆ కుటుంబానికి విధేయుడిగా ఆయన ఉండిపోయారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు ఆడిటర్గా తన తెలివితేట లను ఉపయోగించి క్విడ్ ప్రో కోకు తెర లేపారు. జగన్రెడ్డితో అనతికాలంలోనే వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మింపజేశారు. మన దేశంలో రాజకీయ అధికారాన్ని మించిన అధికారం లేదు. అలాంటిది ఉన్న ఎంపీ పదవిని కూడా ఆయన ఎందుకు వదులుకుంటున్నారన్న ప్రశ్నలు వస్తున్నాయి. జగన్పై సీబీఐ, ఈడీ కేసులలో విచారణ ముందుకు సాగకుండా ఢల్లీ స్థాయిలో విజయసాయి తన వంతు కృషి చేశారని అంటున్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలకు విధేయుడిగా మారిపోయారు. ఈ విధంగా స్వామి కార్యం, స్వకార్యం చక్కదిద్దుకుంటూ వచ్చారు. అయితే కుటుంబపరంగా, రాజ కీయంగా సమస్యలు చుట్టుముట్టడంతో ఆయన కొన్ని రోజులుగా మానసికంగా నలి గిపోయారని చెబుతున్నారు. ఇకపోతే రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో వారి పాపాలు ఒక్కొక్కటిగా బయటికొస్తు న్నాయి. మద్యం, ఇసుక, భూముల విషయాల్లో విజయసాయిరెడ్డి చేతివాటంపై చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రాష్ట్రంలో, అటు కేంద్రంలో ప్రతికూల పరిస్థితులు ఉండటంతో ఇక లాభం లేదనుకున్న విజ యసాయిరెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుం టున్నట్లు ప్రకటించి ఉంటారు. రాజ్యసభ్యు డిగా ఉన్నా జగన్కు అనుకూలంగా ఉండలి. అదికూడా లేకపోతే స్వేచ్ఛగా ఉండొచ్చన్న సూచలనతో ఆయన రాజీనామా చేశారని అంటున్నారు. మొత్తంగా ముమ్ముందు ఏ కేసు ఎలా ముందుకు వస్తుందో ఇప్పుడేచెప్పలేం.

అమెరికన్లు అందరూ వలసదారులేనా!

అసలైన అమెరికన్లు ఎవరు ? అమెరికాలో మానవ మనుగడ ఎప్పుడు మొదలైంది ? అమెరికాలో ఉన్న అందరూ వలసదారులేనా ? ఇలాంటి విచిత్ర ప్రశ్నలు ఎన్నో పుట్టుకొస్తున్నాయి. గత 20,000 ఏండ్ల క్రితం వరకు అమెరికా "నో మ్యాన్స్ ల్యాండ్ లేదా మానవజాతి లేని ప్రదేశం"గా ఉండేది. కొలంబస్ (క్రీ శ 1451-1506) అమెరికాను కనుగొనక పూర్వమే దాదాపు 20,000 సంవత్సరాల క్రితం 'పాలియో-ఇండియన్స్' అనే ఆదివాసీ ఆసియా తెగలు ఉత్తర అమెరికాను కనుగొని ఆ ప్రాంతాలను ఆక్రమించి జీవించడం ప్రారంభించారు. ఆసియా, సైబీరియా ప్రాంతాల నుంచి ఆదివాసీ లేదా గిరిజన తెగలు ఉత్తర పసిఫిక్ తీరప్రాంతాల నుంచి తమ సాదు జంతువుల మందలను తోలుకొని సైబీరియా, అలస్కా (ఆసియా, ఉత్తర అమెరికాలో మధ్య) మధ్య ఉన్న 'బెరింజియా' అనే భూ వారధి గుండా ఉత్తర అమెరికా ప్రాంతాలకు వలస వచ్చి అసలైన తొలితరం అమెరికన్లుగా మానవ మనుగడను ప్రారంభించారని చరిత్ర చెబుతున్నది. 20,000 ఏండ్ల క్రితం నుంచి 12,000 ఏండ్ల క్రితం వరకు ఆదివాసీ తెగలు ఉత్తర అమెరికాకు వలసలు రావడం కొనసాగిందని తెలుస్తున్నది.

'క్లోవిస్ తెగ'కు చెందిన తొలితరం ఒరిజినల్ అమెరికన్లు :

తొలి తరం ఉత్తర అమెరికన్లను 'క్లోవిస్ తెగ'గా నామకరణం చేశారు. ఒరిజినల్ అమెరికన్లను 'స్వదేశీ', 'ఫస్ట్ నేషన్స్', 'స్వదేశీ అమెరికన్లు' లేదా 'అమెరికన్ ఇండియన్స్' అనే పేర్లతో కూడా పిలుస్తున్నారు. అసలైన అమెరికన్లు నేటికీ నవ్య అమెరికన్ సమాజానికి దూరంగా తమ తమ గిరిజన అటవీ ప్రాంతాల్లో ఆనాటి ఆచార వ్యవహారాలతోనే జీవితాలు గడు పుతున్నారని, వీరే అసలైన లేదా ఒరిజినల్ అమెరికన్లు అని రుజువు చేయ బడింది. ఒరిజినల్ అమెరికన్లు అయిన 'పాలియో ఇండియన్' స్వదేశీ తెగలో 'క్లోవిస్', 'ఫోల్సమ్' అనే ముఖ్య జాతులుగా కూడా పిలవడం జరిగింది.

నేటికీ అసలైన అమెరికన్లు 51 లక్షలే ఉన్నారా !

"ఇండియన్" అనే పదాన్ని క్రిస్టోఫర్ కొలంబస్ వాడాడని, 1492లో ఆసియా ప్రాంతాన్ని చేరాలనుకొని అమెరికాలో కాలు మోపారని, అందుప లనే "అమెరికా అనే కొత్త ప్రపంచాన్ని కనుగొన్న వ్యక్తి"గా కొలంబస్కు పేరుంది. నేటి నవ్య అమెరికాలోని 34 కోట్ల జనాభాలో కేవలం దాదాపు 51 లక్షల వరకు (1.5 శాతం) మాత్రమే ఒరిజినల్ అమెరికన్లు (ఇండిజినస్ పీపుల్) ఉన్నారు. వీరు నేటికీ ఆధునిక సమాజానికి దూరంగా గిరిజను లుగా తమ ప్రాచీన సరళిలోనే జీవితాలను గడుపుతున్నారు. దీనిని బట్టి నేటి అమెరికన్లలో 33.5 కోట్ల మంది వలసదారులే అని భావించాలి. నేటికీ అసలైన అమెరికన్లను ఆదివాసులు లేదా గిరిజన తెగలుగానే పిలవడం జరుగుతున్నది. కాల క్రమంలో గత కొన్ని శతాబ్దాలుగా అమెరికాకు జీవన భృతి వెతుక్కుంటూ వచ్చిన వలసదారుల్లో యూరోపియన్, ఏసియన్, లాటిన్ అమెరికన్, గుర్తింపులేని వలసదారులు అనేకులు అమెరికాలోకి ప్రవేశించి తామే అసలైన అమెరికన్లమని ఫీజులు కొట్టడం విచిత్రంగా ఉన్నది.

బ్రిటీష్ పాలనతో అమెరికాలో ఆంగ్ల భాష:

1600 - 1700 కాలంలో బ్రిటీష్ రాజు అమెరికాలోని 1607లో తొలి వర్జీనియా ఇంగ్లీష్ కాలనీని ఏర్పరచి, అలాంటివే మరో 12 కాలనీలను ఆక్రమించి పాలన కొనసాగించారు. 1600 నుంచి 1776 వరకు అమెరి కాలోని కాలనీలను బ్రిటన్ పాలించడంతో ఆ ప్రాంత భాషగా ఇంగ్లీషు స్థిర పడిందని తెలుసుకోవాలి. 04 జూలై 1776 రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించడం జరిగిందని మనకు తెలుసు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం పొందిన తర్వాత దాదాపు 10 కోట్ల మంది ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చి అమెరికన్లుగా స్థిరపడ్డారు.

తనదంటూ ఏ ప్రత్యేక చరిత్ర, వారసత్వం లేని అమెరికన్లు నేడు వలసదారుల సమస్యను బూచిగా చూపుతూ, వలసదారుల సంతానానికి పౌరసత్వం రద్దు చేస్తున్నామని ట్రంపరితనం చూపడం ఆశ్చర్యకరం.ప్రపంచ నలుమూలల నుంచి మేధో వల సలతో అభివృద్ధి చెందిన అమెరికా 'సామ్మొకడిది సోకొకడిది' అనే చందంగా వ్యవహరిస్తూ కాలర్ ఎగిరేయడం హాస్యాస్పదం, ఆక్షేపణీయం. ఇప్పటికైనా అమెరికా ట్రంప్కు సద్బుద్ధి కలహాలని కోరుకుందాం.

అమెరికాలో ఇన్కమ్ ట్యాక్స్

ఎత్తివేత

కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ట్రంప్

దిగుమతి సుంకాలతో భర్తీ చేసుకునేలా ప్లాన్

వాషింగ్టన్ :

అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవస్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పునరుద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని ట్రంప్ అభిప్రా యపడ్డారు. దుబాయ్లో పన్ను రహిత విధానం ఉంది. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను వాడు కోవాలన్నది ప్రణాళికగా చెబుతున్నారు. 'అమె రికన్లను ధనవంతులు, మరింత శక్తిమంతు లుగా చేసే వ్యవస్థలోకి మనం వెళుతున్నాం. ఇతర దేశాలను సుసంపన్నం చేసేందుకు మన వారిపై పన్నులు వేసే బదులు.. మనమే విదేశా లపై పన్నులు విధించి అమెరికన్లను సంపన్నులు చేయాలి. వీటిని వసూలు చేసేందుకు ఎక్స్టర్నల్ రెవెన్యూ సర్వీసును ప్రారంభించాను' అని రిపబ్లికన్ సభ్యుల సమా వేశంలో వ్యాఖ్యానించారు.

అమెరికా చరిత్రలోనే 1870 నుంచి 1913 మధ్య ప్రజలు అత్యధిక సంపదతో తులతూగారని ట్రంప్ పేర్కొన్నారు.

నాడు సుంకాల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉండేదని చెప్పారు. అప్పట్లో దిగుమతి సుంకాల నుంచి ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం లభిం చేదన్నారు. అమెరికా తక్షణమే తన వాణిజ్య వ్యవస్థను మార్చుకోవాలన్నారు. అమెరికా ఉద్యోగులు, కుటుంబాలను రక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భారత్, చైనా, బ్రెజిల్పై అత్యధిక పన్నులు విధిస్తామని ట్రంప్ ప్రకటిం చారు. 'బయట దేశాలు ఏం చేస్తున్నాయో చూడండి. చైనా భారీగా పన్నులు వసూలు చేస్తుంది. ఇక భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు కూడా ఆ పద్ధతినే అనుసరిస్తున్నాయి. మనం అలా జరగనీయకూడదు. అమెరికా ప్రయోజ నాలు అన్నింటికంటే ముందుండాలి' అని పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్ గత డిసెంబర్లోనే బ్రిక్స్ దేశాలు ప్రత్యేక కరెన్సీ తీసుకొస్తే 100శాతం సుంకం విధిస్తామని హెచ్చరించారు. డాలర్ వినియోగం నిలిపేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని

నేడు మౌని అమావాస్య.. పితృదేవతలకు ప్రీతికరం

దానధర్మాలు..నదీ స్నానాలకు మంచి రోజు

కుంభమేళాలో స్నానానికి నేడు పోటెత్తనున్న భక్తజనం

ప్రయాగరాజ్ :

ఈ నెల 29న మౌని అమావాస్య రానుంది. కుంభమేళా జరు గుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేకమైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌనదీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధ కులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది. మాటలపై నియంత్రణ ఎలా ముఖ్యమో భగవద్గీతలోని ఒక పద్యం ఇలా వివరిస్తుంది. మాన వునికి అతని మనస్సే పెద్ద సాయం చేస్తుంది. ఏ నిర్ణయమైనా మనసే మంచిదో కాదో చెబుతుంది. దీని ప్రకారంగా మనల్ని మనం బాగు చేసుకోవాల్సివుంటుంది. అంతేగాని పెడమార్గం పట్టరాదు. పరిపూర్ణమైన మనసు మిత్రుడిగా ఉంటుంది. కలు షితమైతే శత్రువుగా మారుతుంది. ఆధ్యాత్మికంగా ఈ రోజు గంగానదిలో ప్రత్యేకించి త్రివేణి సంగమంలోని జలాలు అమృతంతో సమానంగా ఉంటాయి. ఈ సమయంలో పుణ్య స్నానమాచరిస్తే ఎన్నో జన్మల పుణ్యం లభిస్తుంది ఇంత పవిత్ర దినం కావడంతో ఈ రోజే కొత్తగా నాగ సాధువుల్లో చేరేవారికి దీక్షఇస్తారు. రావిచెట్టు నీడలో దీపాలు వెలిగించి పితృదేవత లకు తర్పణం కూడా పెట్టాలి. హిందూ సంప్రదాయంలో అమా వాస్యకు ప్రాధాన్యత ఉంది. ఆ రోజున విష్ణుమూర్తి, సూర్యభగ వానులను పూజిస్తారు. ముఖ్యంగా పుష్య అమావాస్య లేదా

మౌని అమావాస్య మరింత ప్రత్యేకమైంది. ఈ రోజున రాగిగి న్నెలో స్వచ్ఛమైన నీరు, ఎర్ర చందనం, ఎర్రటి పూలు వేసి.. ఆ నీటిని సూర్యుడికి సమర్పించాలి.

పూర్వీకుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఉపవాసం ఉండి దానధర్మాలు చేయాలి.

తులసి మొక్కను పూజించి, తులసికోట చుట్టూ ప్రదక్షి ణలు చేయాలి. ఇలా చేయడం వల్ల పితృ దేవతల దోషా లేమైనా ఉంటే తొలగిపోతాయి. పురాణ కథనం ప్రకారం అమావాస్య రోజున గంగమ్మ తల్లి అమృతంగా మారి ఆకాశం నుంచి కిందికి దిగివస్తుంది. ఈ రోజున గంగా నదిలో స్నానం చేస్తే పరమపుణ్యమని, అలా అవకాశం లేకుంటే మరే నదిలోనైనా స్నానం చేయాలన్నది పెద్దల మాట. పుష్య అమావాస్య రోజున చేసే సత్కార్యాలకు గొప్ప ఫలితాలు లభిస్తాయి. ఈ అమావాస్యను లఘు పితృపక్షంగా పరిగణిస్తారు. ఈ రోజున భగవద్గీత పఠించాలి. రావిచెట్టుకు నీరుపోసి, దాని వద్ద దీపం వెలి గించాలి. ఇలా చేయడం వల్ల కూడా పితృదేవతలకు పుణ్యలోక ప్రాప్తి కలుగుతుంది.

ప్రజాపక్షం
బుధవారం, జనవరి 29

భారత్, చైనా : మరో ముందడుగు

చెదిరిన ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణలో భారత్, చైనా ప్రభుత్వాలు సరైన దిశలో మరో అడుగు ముందుకు వేశాయి. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి విక్రం మిస్రి, చైనా విదేశాంగశాఖ ఉపమంత్రి సన్ వీడాంగ్‌తో బీజింగ్‌లో జరిపిన సంభాషణల్లో పరస్పరం అపనమ్మకాలు విడనాడి పూర్తిస్థాయిలో సంబంధాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ రెండు ఆసియా మహాదేశాల మధ్య దౌత్య సంబంధాల వ్యవస్థాపన 75వ వార్షికోత్సవ సంవత్సరం ఇది. విదేశాంగమంత్రి వాంగ్ యి ని కూడా మిస్రి కలుసుకున్నారు. సరిహద్దు వాస్తవాధీన రేఖ (ఎల్ఏసి)పై సైనిక మోహరింపు ముగిసిన మూడు నెలల తదుపరి భారత్, చైనాలు – ఇరుదేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు, వీసాలు, ప్రజల మధ్య ఆదానప్రదానాలు, ఈ వేసవిలో మానస సరోవర్ యాత్రకు యాత్రికులను అనుమతించటం వంటి అంశాలపై నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని బీజింగ్ చర్చల్లో నిర్ణయించారు. గత సంవత్సరం అక్టోబర్‌లో కజాన్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ప్రెసిడెంట్ జిన్‌పింగ్ మధ్య అంగీకారం మేరకు ఇరుపక్షాలు భారత–చైనా ద్వైపాక్షిక సంబంధాల స్థితిని సమగ్రంగా సమీక్షించారు. ఇరుదేశాల మధ్య నేరుగా విమానయాన సంబంధాలు, 2025 వేసవిలో మానస సరోవర్ తీర్థయాత్ర పునఃప్రారంభం కార్యక్రమాలను ముందుకుగొనిపోయేందుకు అధికారులు సమావేశమవుతారు. ఇరుదేశాలగుండా ప్రవహించే నదుల్లో జలవనరుల ప్రవాహ సమాచారం, ఇతర సహకారం గూర్చి నిపుణులు చర్చిస్తారు. దక్షిణ టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మించతలపెట్టిన అతి భారీ జలవిద్యుత్కేంద్రం మన ప్రభుత్వంలో ఆందోళనకు హేతువైన నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యత ఉంది.

> **ఉభయ దేశాల మధ్య పరిఢవిల్లిన స్నేహం, వాణిజ్య సంబంధాలు ఎంతగా దిగజారాయో, ఎందుకు దిగజారాయో గుర్తు చేసుకుంటే, ఇప్పుడు జరుగుతున్న పునరుద్ధరణ ప్రయత్నాల ప్రాధాన్యత అవగతమవుతుంది.**

ఉభయ దేశాల మధ్య పరిఢవిల్లిన స్నేహం, వాణిజ్య సంబంధాలు ఎంతగా దిగజారాయో, ఎందుకు దిగజారాయో గుర్తు చేసుకుంటే, ఇప్పుడు జరుగుతున్న పునరుద్ధరణ ప్రయత్నాల ప్రాధాన్యత అవగతమవుతుంది. ప్రధాని మోదీ, ప్రెసిడెంట్ జిన్‌పింగ్ మధ్య 2018లో ఉహాన్(చైనా)లో, 2020లో మామళ్లాపురం (తమిళనాడు–భారత్) రోజుల తరబడి ఇష్టాగోష్టి చర్చలు జరిగాయి. ఈ వ్యక్తిగత సంబంధాలు దేశాలమధ్య సంబంధాలను ఏ స్థాయికో తీసుకెళ్లాలి. కాని దురదృష్టం వెన్నంటినట్లు, 2020లో కోవిడ్ మహమ్మారి వ్యాప్తితో మానస సరోవర్ యాత్ర నిలుపు చేయబడింది. తర్వాత చైనా ప్రజావిముక్తి సైన్యం దళాలు లధాక్ రీజియన్‌లో ఎల్ఒసిని అతిక్రమించి మన భూభాగంలో తిష్టవేశాయి. గల్వాన్‌లో ఎదురుపడిన గస్తీ సైనికుల మధ్య ముష్టియుద్ధంలో మన సైనికులు 20మంది మృతి చెందారు; కొందరు చైనీయులూ మరణించారు. ఈ సంఘటనల అనంతరం సరిహద్దు వెంట ఇరువైపులా సైనిక మోహరింపు పెరిగి ఎప్పుడు ఏమి జరుగుతుందా అనే ఉద్రిక్తత నెలకొంది. ఇరు ప్రభుత్వాలు కనబరిచిన సంయమనం, విజ్ఞత వల్ల సైనిక ఘర్షణ నివారించబడింది.

ఉచ్చస్థాయిలో సాగుతున్న వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. చైనా, ఇతర భూ సరిహద్దు దేశాలనుంచి వచ్చే పెట్టుబడి ప్రతిపాదనలకు హోంమంత్రిత్వశాఖ క్లియరెన్స్‌ను భారత ప్రభుత్వం విధించింది. వ్యాపార వీసాలు బంద్ అయినాయి. చైనీయుల టెలీకం కంపెనీలపై భారత్ దాడులు జరిపింది. భారత్‌కు ఫార్మస్యూటికల్ ఉపకరణాలు (ఎపి ఐలు), హైటెక్నాలజీ ఎగుమతులు, బదిలీలు, టన్నెల్ బోరింగ్ మెషిన్స్ వంటి ఎగుమతుల నిలుపుదల భారత్‌కు ఎంతో ఆందోళన కలిగించాయి. సరిహద్దు కమాండర్‌ల స్థాయిలో, విదేశాంగమంత్రులు, రక్షణమంత్రులు, ప్రత్యేక ప్రతినిధుల స్థాయిల్లో ఇరుదేశాల మధ్య పలు దఫాలు జరిగిన చర్చలు ఫలితమిచ్చాయి. మోదీ–జిన్‌పింగ్ బ్రిక్స్, జి.20 సమావేశాల సందర్భంలో సంభాషించుకున్నారు. అన్ని స్థాయిల్లో సంభాషణల యంత్రాంగాలను క్రియాశీలమొనర్చాలని ఇప్పుడు నిర్ణయించినందున, మోదీ–జిన్‌పింగ్ 'ఇష్టాగోష్టి' సమావేశం ఈ సంవత్సరంలో జరుగుతుందా? అనే చర్చ జరుగుతోంది.

అమెరికాలో 98.5 శాతం మంది వలసదారులేనా!

అసలైన అమెరికన్లు ఎవరు? అమెరికాలో మానవ మనుగడ ఎప్పుడు మొదలైంది? అమెరికాలో ఉన్న అందరూ వలసదారులేనా? ఇలాంటి విచిత్ర ప్రశ్నలు ఎన్నో పుట్టుకొస్తున్నాయి. గత 20,000 ఏండ్ల క్రితం వరకు అమెరికానో మ్యాన్స్ ల్యాండ్ లేదా మానవజాతి లేని ప్రదేశంగా ఉండేది. కొలంబస్ (క్రీ.శ 1451–1506)అమెరికాను కనుగొనక పూర్వమే దాదాపు 20,000 సంవత్సరాల క్రితం 'పాలియో ఇండియన్స్' అనే ఆదివాసీ ఆసియా తెగలు ఉత్తర అమెరికాను కనుగొని ఆ ప్రాంతాలను ఆక్రమించి జీవించడం ప్రారంభించారు. ఆసియా, సైబీరియా ప్రాంతాల నుంచి ఆదివాసీ లేదా గిరిజన తెగ లు ఉత్తర పసిఫిక్ తీర ప్రాంతాల నుంచి తమ సాధు జంతువుల మందలను తోలుకొని సైబీరియా, అలస్కా (ఆసియా, ఉత్తర అమెరికాలో మధ్య) మధ్య ఉన్న 'బెరింజియా' అనే భూ వారధి గుండా ఉత్తర అమెరికా ప్రాంతాలకు వలసవచ్చి అసలైన తొలితరం అమెరికన్లుగా మానవ మనుగడను ప్రారంభించారని చరిత్ర చెబుతున్నది. 20,000 ఏండ్ల క్రితం నుంచి 12,000 ఏండ్ల క్రితం వరకు ఆదివాసీ తెగలు ఉత్తర అమెరికాకు వలసలు రావడం కొనసాగిందని తెలుస్తున్నది.

'క్లోవిన్ తెగ'కు చెందిన తొలితరం ఒరిజినల్ అమెరికన్లు:

తొలితరం ఉత్తర అమెరికన్లను 'క్లోవిన్ తెగ' గా నామకరణం చేశారు. ఒరిజినల్ అమెరికన్లను 'స్వదేశీ', 'ఫస్ట్ నేషన్స్', 'స్వదేశీ అమెరికన్లు' లేదా 'అమెరికన్ ఇండియన్స్' అనే పేర్లతో కూడా పిలుస్తున్నారు. అసలైన అమెరికన్లు నేటికీ నవ్య అమెరికన్ సమాజానికి దూరంగా తమతమ గిరిజన అటవీ ప్రాంతాల్లో ఆనాటి ఆచార వ్యవహారాలతోనే జీవితాలు గడుపుతున్నారని, వీరే అసలైన లేదా ఒరిజినల్ అమెరికన్లు అని రుజువు చేయబడింది. ఒరిజినల్ అమెరికన్లు అయిన 'పాలియో ఇండియన్' స్వదేశీ తెగలో 'క్లోవిన్', 'ఫోల్సమ్' అనే ముఖ్య జాతులుగా కూడా పిలవడం జరిగింది.

నేటికీ అసలైన అమెరికన్లు 51లక్షలే ఉన్నారా !

ఇండియన్ అనే పదాన్ని క్రిస్టోఫర్ కొలంబస్ వాడాడని, 1492లో ఆసియా ప్రాంతాన్ని చేరాలనుకొని అమెరిలో కాలు మోపారని, అందువల్లనే అమెరికా అనే కొత్త ప్రపంచాన్ని కనుగొన్న వ్యక్తిగా కొలంబస్‌కు పేరుంది. నేటి నవ్య అమెరికాలోని 34కోట్ల జనాభాలో కేవలం దాదాపు 51లక్షల వరకు (1.5శాతం) మాత్రమే ఒరిజినల్ అమెరికన్లు (ఇండిజీనస్ పీపుల్) ఉన్నారు. వీరు నేటికీ ఆధునిక సమాజానికి దూరంగా గిరిజనులుగా తమ ప్రాచీన సరళిలోనే జీవితాలను గడుపుతున్నారు. దీనినిబట్టి నేటి అమెరికన్లలో 33.5కోట్లమంది వలసదారులే అని భావించాలి. నేటికీ అసలైన అమెరికన్లను ఆదివాసులు లేదా గిరిజన తెగలుగానే పిలవడం జరుగుతున్నది. కాలక్రమంలో గత కొన్ని శతాబ్దాలుగా అమెరికాకు జీవనభృతి వెతుక్కుంటూ వచ్చిన వలసదారుల్లో యూరోపియన్, ఏసియన్, లాటిన్ అమెరికన్, గుర్తింపులేని వలసదారులు అనేకులు అమెరికాలోకి ప్రవేశించి తామే అసలైన అమెరికన్లమని ఫోజులు కొట్టడం విచిత్రంగా ఉన్నది.

బ్రిటీష్ పాలనతో అమెరికాలో ఆంగ్ల భాష:

1600–1700కాలంలో బ్రిటీష్ రాజు అమెరికాలో 1607లో తొలి వర్జీనియా ఇంగ్లీష్ కాలనీని ఏర్పరచి, అలాంటివే మరో 12 కాలనీలను ఆక్రమించి పాలన కొనసాగించారు. 1600 నుంచి 1776 వరకు అమెరికాలోని కాలనీలను బ్రిటన్ పాలించడంతో ఆ ప్రాంత భాషగా ఇంగ్లీష్ స్థిరపడిందని తెలుసుకోవాలి. 04 జూలై 1776 రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించడం జరిగిందని మనకు తెలుసు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం పొందిన తర్వాత దాదాపు 10 కోట్లమంది ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చి అమెరికన్లుగా స్థిరపడ్డారు.

తనదంటూ ఏ ప్రత్యేక చరిత్ర, వారసత్వం లేని అమెరికన్లు నేడు వలసదారుల సమస్యను బూచిగా చూపుతూ, వలసదారుల సంతానానికి పౌరసత్వం రద్దు చేస్తున్నామని ట్రంపరిత నం చూపడం ఆశ్చర్యకరం. ప్రపంచ నలుమూలల నుంచి మేధో వలసలతో అభివృద్ధి చెందిన అమెరికా 'సొమ్మొకడిది సోకొకడిది' అనే చందంగా వ్యవహరిస్తూ కాలర్ ఎగిరేయడం హాస్యాస్పదం, ఆక్షేపణీయం. ఇప్పటికైనా అమెరికా ట్రంప్‌కు సద్బుద్ధి కలగాలని కోరుకుం దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

తెలుగు రాష్ట్రాలలో...'కుర్చీలాట'!

సురవరం సుధాకర రెడ్డి
సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి

ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల కూటమిలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడుతున్నట్లు కనపడుతుంది.

టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమిలో బయటకు కనపడని అసంతృప్తి ముఖ్యంగా టిడిపిలో ఒక అంతర్లీన భయం కనపడుతుంది. అసాధారణమైన మెజారిటీ సంపాదించిన కూటమిలో ఇంత త్వరగా ఈ సమస్యలు రావటం విచిత్రంగా వుంది.

జనసేన నాయకుడు పవన్ కల్యాణ్, బిజెపి దత్త కుమారుడిగా చెలామణి అవుతున్నాడు. పత్రికా ప్రకటనలు, ఉపన్యాసాలు, ''సనాతన ధర్మం'' తరపున ఘాటైన దాడులు, ఉపముఖ్యమంత్రిగా ప్రచార ఆర్భాటంతో కూడిన విధాన ప్రకటనలు, పార్టీని బలోపేతం చేసుకునేందుకు రిక్రూట్‌మెంట్ కార్యక్రమాలు, టిడిపి శాసన సభ్యులకు అనుమానాలు రేకెత్తిస్తున్నా యి. టిడిపిలో స్థానం దక్కనివారు జనసేన వైపు చూస్తున్నారు. బిజెపి తన పార్టీని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. బిజెపితో జతగట్టిన ప్రాంతీయ పార్టీలను మింగెయ్యటం వారికి అలవాటే. పంజాబ్‌లో అకాలీదళ్, హర్యానాలో దేవీలాల్ కుటుంబ పార్టీలు, తమిళనాడులో ఆలిండియా అన్నా డి.ఎం.కె. అలా విధ్వంసం అవుతున్న ప్రాంతీయ పార్టీలే. మహారాష్ట్రలో శివసేనను, నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీలను చీల్చి, చీలిన శివసేనకు తాత్కాలికంగా ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ఇప్పుడు మళ్లీ తామే అధికారంలోకి వచ్చారు. పాండిచ్చేరిలో రంగస్వామి కాంగ్రెస్‌ను నామమాత్రం చేసారు.

జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబును దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టి, టిడిపి నాయకులను ఇబ్బందులు పెట్టడంతో, చంద్రబాబు దిక్కుతోచక పవన్‌కల్యాణ్ ఒత్తిడి మీద బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్‌డిఎలో చేరాడు. చంద్రబాబు, నితీష్‌కుమార్‌లాగా రాజకీయ అవకాశవాది. కాని ఆయన బిజెపిని నమ్మడు. బిజెపి ఆయనను నమ్మదు. బిజెపిలో చేరడమంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనని ఆయన కు తెలుసు.

''బూర్జువా రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలుండవని''సామెత వుంది. జగన్ స్వయం కృతాపరాధంతోనే టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఏర్పడి అధికారాన్ని కైవసం చేసుకుంది. నలబై శాతం ఓట్లు వచ్చిన పదకొండు సీట్లే గెలిచినందున ప్రస్తుతం ప్రకటనలకే పరిమితం. ఈ నేపథ్యంలో ''లోకేశ్''ను ఉపముఖ్యమంత్రిగా చేయాలని టిడిపి మంత్రులు, ఎం.ఎల్.ఎ.ల ప్రకటనతో జనసేన టిడిపిల రాజకీయ చదరంగం ప్రారంభమైంది.

పవన్‌కల్యాణ్ తదుపరి ముఖ్యమంత్రి పదవికోసం ప్రయత్నిస్తున్నాడన్న భయంతోనే టిడిపి నాయకులు లోకేశ్‌ను ఉపముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్‌కు సమఉజ్జీగా నిలబెడదామని వారి ప్రయత్నం. ఇది జనసేనకు ఆగ్రహం కలిగిస్తున్నది. పవన్‌కల్యాణ్‌కు ఇంకా రాజకీయ పరిపక్వత వచ్చినట్లు లేదు. ఆయన సినిమా గ్లామర్ నిదానంగా తగ్గుతుంది. వీరాభిమానులు మిగులుతారు. కుల సమీకరణ ఆయనకు ప్రమాదకరం. ఇతర కులాల వ్యతిరేకత ముంచుతుంది. సందట్లో సడేమియాగా బిజెపి జనసేనను కలిపేసుకొని, చంద్రబాబుకు చెక్ పెట్టవచ్చు. ఈలోగా వామపక్షాలు పెరిగిన విద్యుత్ చార్జీల మీద పోరాటం ప్రారంభించడం మంచి పరిణామం. శాసనసభలో సీట్లు లేక పోయినా ప్రజాసమస్యలపై పోరాటాలు వామపక్షాల క్రెడిబిలిటీని నిలబెడుతాయి.

తెలంగాణ : తెలంగాణలో మూడు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య యుద్ధం జరుగుతున్నది. కాంగ్రెసు బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలతో రాజకీయ పోరాటం చేస్తున్నా, బిఆర్ఎస్ నుండి మరికొన్ని ఫిరాయింపుల మీద ప్రధాన కేంద్రీకరణ పెట్టింది. ఫిరాయించిన 10మంది శాసనసభ్యులకు, చట్టబద్ధత కల్పించాలంటే మరికొన్ని ఫిరాయింపులు అవసరం.

బిజెపి, బిఆర్ఎస్‌ను రాష్ట్రంలో బలహీనపరిస్తే, తామే ప్రధాన ప్రతిపక్షంగా, తర్వాత అధికార పార్టీగా వుండవచ్చని, ఆ పార్టీపైనే విమర్శలు, దాడులు ఎక్కుపెడుతుంది.

బిఆర్ఎస్ రెండు పార్టీల దాడిని తట్టుకుంటూ ఆత్మరక్షణలో పడింది. అడపాదడపా బిజెపి మీద విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ మీదనే ప్రధాన పోరాటం చేస్తున్నది. పార్లమెంట్ ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయి ఒక్క సీటు కూడా పొందలేకపోయినా కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోలేదని, ఎదురుదాడి చేస్తోంది. రైతు భరోసా, రైతులకు రెండులక్షల రుణమాఫీ చేయలేదని విమర్శలే గాక, రైతులు ధర్నాలు, ఆందోళనలు సాగిస్తున్నారు. కెసిఆర్ ఇప్పటికీ నిశ్శబ్దాన్ని పాటిస్తూ కెటిఆర్, హరీశ్‌రావులను రంగంలోకి వదలిపెట్టాడు. కెసిఆర్ స్థబ్దత దిక్కుతోచక చేస్తున్నాడా, లేక వ్యూహాత్మక నిశ్శబ్దం పాటిస్తున్నాడా అర్థంకాక, బిఆర్ఎస్ శ్రేణులు గందరగోళంలో ఉన్నా, ఇద్దరు రెండవ స్థాయి నాయకులు. కెటిఆర్, హరీశ్‌రావుల ఎదురుదాడిలో తమ శాసనసభ్యులను క్యాడర్‌ను నిలబెట్టుకుంటున్నారు.

కాంగ్రెస్ బిఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు తప్పుడు డిజైన్‌లపైన, రేసింగ్ కార్ల విషయంలో జరిగిన అవినీతి సమస్యలపైన విచారణలు, కేసులు పెట్టడం ద్వారా బిఆర్ఎస్‌ను భయభ్రాంతులకు లోనుచేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. కెటిఆర్ అరెస్టయితే బిఆర్ఎస్ శ్రేణుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. కాళేశ్వరం కేసు హరీశ్‌రావు మెడకు చుట్టుకోవచ్చు. కెటిఆర్ విమర్శలు, కొంతమేరకు ఉక్రోశంతో చేస్తున్నట్లు కనపడితే, హరీశ్‌రావు విమర్శలు కొంతమేరకు రాజకీయంగా ఉంటున్నట్లు కనపడుతుంది. శాసన సభ్యుల్లో కౌశిక్‌రెడ్డి దూకుడుగా వున్నాడు. మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపి. వినోద్‌కుమార్ తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారు.

బిఆర్ఎస్ ఎంఎల్ఎల్లో మరికొంతమంది ఫిరాయింపులకు సిద్ధంగా వున్నా స్థానికంగా వారి చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అభ్యంతర పెడుతున్నారు. మరిన్ని ఫిరాయింపులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బలం చేకూరుస్తుంది. కాంగ్రెస్‌లో ఇప్పటికే చేరిన దానం నాగేందర్, మహిపాల్‌రెడ్డి, రెండు గుర్రాల మీద స్వారీ చేస్తున్నట్లు కనపడుతుంది. మహిపాల్‌రెడ్డి కార్యాలయం మీద ఒరిజనల్ కాంగ్రెస్‌వారు దాడి చేయడంతో కొత్తగా చేరేవారు ఆందోళనతో వుంటారు.

విదేశీ పెట్టుబడులకోసం ముఖ్యమంత్రుల వేట

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విదేశీ పెట్టుబడులకోసం యావచ్ఛక్తితో ప్రయత్నం చేసారు. తెలంగాణకు లక్షా డెబ్భై ఎనిమిదివేల కోట్ల పెట్టుబడిపస్తే, ఎపికి ఏమీ రాలేదంటున్నారు.

అమెరికాలో, యూరోపులో పారిశ్రామిక కార్మికుల, నిపుణత్వం ఉన్న కార్మికుల వేతనాలు ఎక్కువ. ట్రక్ డ్రైవర్ల వేతనాలు డాక్టర్ల వేతనాల కంటే ఎక్కువ. మన దేశంలో వేతనాలు చాలా చౌక. ఉచితంగా వందల కోట్ల విలువైన భూమిలిచ్చి, విద్యుత్ సప్లయి చేసి, రోడ్డు వేసి, నీరిచ్చి, చవకగా లేబర్ ఇస్తే వారు పెట్టుబడులు పెట్టి, పదింత లు లాభం సంపాదించుకొని వెళ్తారు. కేంద్రం కక్షవైఖరి వల్ల రాష్ట్రాలకు పెట్టుబడి లేక విదేశీ పెట్టుబడులకు వెళ్తామంటున్నారు. ఈ అంశం పునరాలోచించాలి. హైదరాబాద్‌లో ఉన్న కార్పొరేట్ హాస్పటల్స్‌లో మెజారిటీ విదేశీయుల చేతుల్లో వున్నాయి. ఆక్స్‌ఫామ్ అంచ నా ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి గంటకు 3కోట్లు విదేశాలకు పోతున్నది.

ట్రంప్ తెంపరితనం

ఇక అమెరికా తాజా పరిణామాలు గమనిస్తే ట్రంప్ విదేశీ వలసలను ఆపేందుకు, కొత్త చట్టాలు, నిబంధనల తో కొన్నివేలమంది నిరుద్యోగ భారతీయులు వెనక్కు తిరిగి వస్తారు. ఇక్కడ బ్రతుకుతెరువు లేక అక్కడకు వెళ్లారు. మెక్సికన్ల లాంటి వలస కార్మికులు లేకుండా, అమెరికాలో చిన్న పరిశ్రమలు, మధ్యతరగతి వారు చాలా సమస్యలు ఎదుర్కొంటారు. అమెరికాలో ఇప్పుడు కనీస వేతనం గంటకు 10డాలర్లు అంటే భారతీయ రూపాయలు రూ.850/–. ఆరుగంటలు పనిచేస్తే రూ.5000/–లపై చిలుకు వస్తుంది. దాంట్లో సగం వేతనానికే వలస కార్మికులు పనిచేస్తారు. ఇళ్ల అద్దెలు ఎక్కువ. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లేదు. మురికివాడల లాంటి తమ ప్రాంతాల నుండి పనికి పోవడానికి చాలా ఇబ్బంది. బ్రతుకు తెరువుకోసం అన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న వలస కార్మికుల మీద ట్రంప్ యుద్ధానికి దిగుతున్నాడు. ట్రంప్ కుటుంబం కూడా రెండుతరాల క్రింద వలస వచ్చినవారే. ఐతే వర్ణవివక్ష తల కెక్కిన ఉన్మాది ట్రంప్. రాబోయే కాలంలో ఈ వలసల సమస్య యూరోపులో కూడా తీవ్రమయ్యే అవకాశం వుంది.

> **ఈ సందర్భంలో ఒక జోక్‌తో కూడిన ఉత్తరం గుర్తొస్తుంది. గ్రేట్ బ్రిటన్‌లో రెగ్యులర్‌గా సరదా ఉత్తరాలు సెలిబ్రెటీలకు రాసే పెద్దమనిషి ఒకాయన ఉండేవాడు. జార్జిబుష్(జూనియర్)ను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకున్నప్పుడు (ఆయన ట్రంప్‌ను మించినవాడు) ఆయన అమెరికన్లనుద్దేశించి ఒక బహిరంగ లేఖ వ్రాసాడుః ''మీరు ఇలాంటి దేశాధ్యక్షుడిని ఎన్నుకున్నందుకు, అమెరికా ఇంకా ఒక స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా పరిపక్వత చెందలేదని నేను నమ్ముతున్నాను. అందువల్ల మీకిచ్చిన స్వాతంత్రాన్ని రద్దు చేస్తున్నానని ప్రకటిస్తున్నాను''. ఈ లేఖ అమెరికన్ పత్రికల్లో కూడా ప్రచురించారు.**

డొనాల్డ్ ట్రంప్ వ్యవహారశైలి తెలిసిన వారికి కూడా, ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి గంటలో చేసి న నిర్ణయాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. కెనడాను 51వ రాష్ట్రంగా చేరమని చెప్పడం, గ్రీన్‌లాండ్‌ను ఆక్రమించుకుంటామనడం, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటామనడం, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నుండి ఉపసంహరించుకోవటం, పారిస్ ప్రపంచ పర్యావరణ ఒప్పందం నుండి వైదొలగడం, యూరోపులోని నాటో సభ్య దేశాలను ఎక్కువ శాతం రక్షణవ్యయం చెల్లించమనటం యూరోపియన్ దేశాలకు కూడా నచ్చదం లేదు. పాలస్తీనీయన్లను బెదిరించడం, రష్యాను బెదిరించడం, క్యూబాపై టెర్రరిస్టు ముద్ర వేయటం ట్రంప్ తెంపరితనానికి నిదర్శనం. అమెరికాకు ప్రపంచంలోకెల్లా అత్యంత బలవంతమైన సైనిక, నావిక, వైమానిక బలమున్న మాట నిజమే. కాని ఈ బలపత్తరమైన దేశం వియత్నాంలో సుదీర్ఘ దురాక్రమణ యుద్ధంలో ఓడిపోయిన విషయం గుర్తుంచుకోవాలి.

ఐక్యరాజ్యసమితి నుండి కూడా వైదొలగుతానని ట్రంప్ ప్రకటించినా ఆశ్చర్యం లేదు. గత పర్యాయం ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఐక్యరాజ్యసమితికి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వవలసిన దబ్బు ఇవ్వకుండా చాలా అప్పు పెట్టాడు. ''మేము అందరికంటే ఎక్కువ చెల్లిస్తున్నామని సాకు చెప్పాడు''. ఇది నిజమే.

ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పుడే ఆయా దేశాల జిడిపిని బట్టి అందులో కొంతభాగం ఐక్యరాజ్యసమితికి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు చెల్లించాలని నిర్ణయించారు. దానికి ట్రంప్ నసేమిరా అంటున్నాడు. ఇలాంటి అధ్యక్షుడిని ఎన్నుకున్నందుకు అమెరికన్ సమాజం తెలివితేటలపట్ల ఆశ్చర్యం కలుగుతుంది.

ఈ సందర్భంలో ఒక జోక్ తో కూడిన ఉత్తరం గుర్తొస్తుంది. గ్రేట్ బ్రిటన్‌లో రెగ్యులర్‌గా సరదా ఉత్తరాలు సెలిబ్రెటీలకు రాసే పెద్ద మనిషి ఒకాయన ఉండేవాడు.

జార్జిబుష్(జూనియర్)ను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నుకున్నప్పుడు (ఆయన ట్రంప్‌ను మించినవాడు) ఆయన అమెరికన్లనుద్దేశించి ఒక బహిరంగ లేఖ వ్రాసాడుః ''మీరు ఇలాంటి దేశాధ్యక్షుడిని ఎన్నుకున్నందుకు, అమెరికా ఇంకా ఒక స్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా పరిపక్వత చెందలేదని నేను నమ్ముతున్నాను. అందువల్ల మీకిచ్చిన స్వాతంత్రాన్ని రద్దు చేస్తున్నానని ప్రకటిస్తున్నాను''.

ఈ లేఖ అమెరికన్ పత్రికల్లో కూడా ప్రచురించారు.

ఆర్టీసిలోకి దొడ్డిదోవన ఎలక్ట్రిక్ బస్సులు!

పెండింగ్ కోర్కెలపై పోరాటానికి సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు



ఉజ్జిని రత్నాకరరావు
9490952646

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్యం నివారణ, క్లీన్ అండ్ గ్రీన్ పెంపుదలకు మెట్రోపాలిటన్ నగరాలలో డీజిల్ కార్బన్ యంత్రాలను తగ్గించి.. ఎలక్ట్రిక్ యంత్రాలు, బస్సులను ప్రవేశపెట్టాలని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించింది.. ఆ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కొరకు ప్రైవేట్ యజమానులను ప్రోత్సహించే విధంగా సబ్సిడీలు ప్రకటించింది. అందుకు అనుగుణంగానే ఢిల్లీ, ముంబై, కలకత్తా, అహ్మదాబాద్ తదితర నగరాలలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుకునే టందుకు ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తుంది. అందుకు అనుగుణంగానే జిహెచ్ఎంసి హైదరాబాద్ పరిధిలో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను నడిపించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంలో 100 కు పైగా ఎలక్ట్రిక్ అద్దె బస్సులు(మెయింటెనెన్స్ ప్రైవేట్ యాజమాన్యం)నడుస్తున్నాయి. ఇందులో కండక్టర్ మాత్రమే ఆర్టీసీ ఉద్యోగి. డ్రైవరు, మెయింటెనెన్స్, చార్జింగ్‌తో పాటు కిలోమీటర్ల వారీగా అద్దె చెల్లించాలి. ఈ విధానాన్ని ఆర్టీసీ ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఒకవైపు కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ రాష్ట్రంలో 2,800 బస్సులను నడిపించుటకు ఆర్టీసీ.. ప్రైవేట్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నదని తెలిసిన వెంటనే.. ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకొని ఆర్టీసీ సంస్థ ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి పూర్తి నిర్వహణ బాధ్యత చేపట్టాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మోదీ మాయాజాలంలో రేవంత్ రెడ్డి సర్కార్!

ప్రభుత్వరంగ సంస్థల జోలికి వస్తే ప్రజా తిరుగుబాటు తప్పదని గ్రహించి, వాటిని అలాగే వదిలేసి ప్రైవేట్ కార్పొరేట్లకు అనుకూలంగా విధాన నిర్ణయాలు మోదీ తీసుకుంటున్నారు. దేశంలో ఆర్టీసీలను అలాగే ఉంచేసి, వాటిలోకి విద్యుత్ అద్దె బస్సులను ప్రవేశపెట్టి, కోట్ల రూపాయల సర్కార్ సబ్సిడీలు ఇస్తూ దొడ్డి త్రోవలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు మోదీ అప్పగించేస్తున్నారు. విద్యుత్ సంస్థల జోలికి వస్తే ఉద్యోగుల మెరుపు దాడి తప్పదని గ్రహించి, వాటిని అలాగే ఉంచేసి క్లీన్ అండ్ గ్రీన్ పునరుత్పాదక ఇంధనం పేరుతో కార్పొరేట్లకు రెడ్ కార్పొరేట్ పరుస్తున్నారు. దీనికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తందానా అంటుంది. రాష్ట్రంలో ఆర్టీసీలకు విద్యుత్ బస్సులను తయారు చేసుకునే అవకాశం ఇవ్వలేదు. టిజి జెన్కో వంటి ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు ' పునరుత్పాదక ' అవకాశ

సంపాదకీయం

ట్రంప్ వికృత పోకడలు

అందరిదీ ఒక దారి అయితే ఉలిపి కట్టెదొక దారి అన్నట్టుగా ఉంది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీరు. రెండవ సారి అధ్యక్ష పీఠాన్నధిష్ఠించిన ట్రంప్ మొదటి వారం రోజుల్లోనే పచ్చిగా తన మితవాద అజెండాను ముందుకు తెచ్చారు. అందులో ముఖ్యమైనది వలసదారులను దేశం నుంచి అవమానకరమైన రీతిలో పంపించేయడం. ఇంతకాలం అమెరికా ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలు కల్పించడంలో కీలకంగా వ్యవహరించిన వలసదారులను వెలివేయాలని చూడడం తెలివితక్కువతనం అనుకోవాలా? మూర్ఖత్వం అనుకోవాలా? అతి తక్కువ జీతాలతో రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేసిన వలసదారులను దేశం పైకి దండెత్తిన ఆక్రమణ దారులుగా చిత్రించడం ట్రంప్‌కే చెల్లింది. బ్రెజిల్‌కు చెందిన 88 మంది వలసదారులను చేతులకు బేడీలు, కాళ్లకు సంకెళ్లు వేసి పంపిన తీరుపై ప్రపంచవ్యాపితంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. బాత్‌రూమ్‌కు సైతం వెళ్లే పరిస్థితి లేకుండా... మంచినీళ్లు సైతం ఇవ్వకుండా... ఎసి నిలిపివేసి వలసదారులను ఉగ్రవాదులు, నేరస్తుల్లా ట్రీట్ చేయడం అత్యంత గర్హనీయం.

రెడ్ ఇండియన్లను తరిమేసి యూరప్ తదితర దేశాలకు చెందిన శ్వేత జాతీయులు అక్కడ పాగా వేశారు. ఆఫ్రికన్ దేశాల నుంచి బానిసలను తీసుకొచ్చి వారితో వెట్టి చాకిరీ చేయించుకున్న చరిత్ర అమెరికాది. దాదాపు 35 కోట్ల యుఎస్ఎ జనాభాలో మూడు కోట్ల మంది వరకూ వలసదారులే. ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ తాత ఫ్రెడరిక్ ట్రంప్ కూడా బవేరియా, జర్మనీ మూలాలుండి వలస వచ్చిన వాడే. విద్వేష విషం చిమ్మే మితవాదమే అజెండాగా కలిగిన రిపబికన్ పార్టీ తరపున ఎన్నికైన ట్రంప్... మహా కుబేర సామ్రాజ్యాన్ని సృష్టించేందుకు వలసదారుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు.. అధికారంలోకి వచ్చిన వెంటనే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన కార్యనిర్వాహక ఉత్తర్వుల పట్ల అమెరికా లోపల, వెలుపల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 1868లో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా అమలులోకి వచ్చిన చట్టం ప్రకారం... అమెరికాలో జన్మించిన వారికి జన్మతహ పౌరసత్వం లభిస్తుంది. ఈ చట్టాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధమంటూ సియాటెల్, వాషింగ్టన్ కోర్టులు ఇప్పటికే నిలిపివేశాయి. 22 రాష్ట్రాలు, 200కిపైగా కార్మిక సంఘాలు ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కోర్టులను ఆశ్రయించాయి. ట్రంప్ ఆదేశాలు అమలు కావాలంటే... ఇవన్నీ తేలి సుప్రీంకోర్టు కూడా ఆమోదించాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యేది కాదని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. వలసదారులను తీవ్ర అభద్రతకు గురిచేసి, తద్వారా మరింత కారుచౌకగా వారి శ్రమను కార్పొరేట్ సంస్థలు దోచుకోవడం అంతర్లీనంగా ఉన్న పన్నాగం. అక్కడి కార్మిక, ఉద్యోగ సంఘాలు సైతం ట్రంప్ తీరును తీవ్రంగా తప్పుపడుతున్నాయి. ఈ పరిణామాలతో తెలుగు వారు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక ప్రకారం 2024 నాటికి ఏడు లక్షల 25 వేల మంది భారతీయులు అమెరికాలో ఉన్నారు. వారిలో 20 వేల మందికి పైగా సరైన పత్రాలు లేకుండా ఉంటున్నారని అంచనా. మైడియర్ ఫ్రెండ్ అంటూ ప్రధాని మోడీ ట్రంప్‌ను అభినందించారు. తాజాగా ఆయనతో ఫోన్‌లో కూడా సంభాషించారు. ఈ సంభాషణలో అమెరికా నుంచి పంపడానికి సిద్ధంగా ఉన్న వేలాది మంది భారతీయ వలసదారులకు సంబంధించిన ఊసే లేదు. పైగా చైనా, భారత్, బ్రెజిల్ తదితర దేశాలు అధికంగా సుంకాలు విధిస్తున్నాయంటూ ట్రంప్ రుసరుసలాడుతున్నాడు. అమెరికాకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న అపర కుబేరులుసహా అమెరికన్లందరిపై విధించే ఆస్తి పన్నును రద్దు చేసి, ఆ లోటును ప్రపంచ దేశాలపై సుంకాలు అధికంగా వసూలు చేయడం ద్వారా భర్తీ చేస్తామని తెంపరి ట్రంప్ బహిరంగంగానే ప్రకటించాడు. మితవాద అజెండా కలిగిన బిజెపి నేతృత్వంలోని మోడీ సర్కారు ట్రంప్ గత పాలనలో అంటకాగినా... ఇండియాకు ఒరిగిందేమీ లేదు. అడపా దడపా భారత్‌పై ఆంక్షల కొరడా ఝుళిపిస్తూనే ఉంది. హెచ్ 1 బి సహా వీసాలను కఠినతరం చేసింది. .అమెరికా ఇండో పసిఫిక్ వ్యూహంలో భాగమైన క్వాడ్ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న భారత్ ఈ ఏడాది చివరిలో సమావేశం నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అమెరికా ప్రయోజనాలే ఫస్ట్ అని ట్రంప్ ప్రకటించిన తరువాత కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమెరికాతో అంటకాగేందుకే ఇష్టపడుతోంది. ఇది మన దేశ ప్రయోజనాలకు ఎంతమాత్రం మంచిది కాదు. అమెరికా ప్రపంచ పోలీస్ పెత్తనాన్ని సహించేది లేదని మెక్సికో, కెనడా, బ్రెజిల్ ఇప్పటికే స్పష్టం చేశాయి. మదర్ ఆఫ్ డెమొక్రసీ అని లెక్కర్లిచ్చే మోడీ ప్రభుత్వం అమెరికా పట్ల లొంగుబాటు వైఖరిని విడనాడి స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించాలి. వలసదారుల విషయంలో అంతర్జాతీయ చట్టాలు, న్యాయ నియమాలను అమెరికా గౌరవించేలా ఒత్తిడి తీసుకురావాలి.

మహనీయుల మాట



గెలుపు అందరికీ దొరకదు
కానీ...
గెలిచే శక్తి మాత్రం
అందరిలోనూ వుంటుంది.
- సిసిరో

పెట్టుబడి రహిత పంటల సాగు సాధ్యమేనా?

ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వ్యవసాయం లేక శూన్య పెట్టుబడి (కృత్రిమ రసాయన రహిత లేక పర్యావరణ హిత) వ్యవసాయాల ప్రచారం నడుస్తున్నది. ఈ తరహా వ్యవసాయం రైతుల్ని వ్యవసాయ సంక్షోభం నుండి బయట పడెయ్యటమేకాక రైతు సాధికారతకు, రైతు రక్షణకు దోహద పడుతుందని చెప్పబడుతున్నది. ఇది ఎంత వరకు సాధ్యం? శాస్త్ర విజ్ఞానం ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసి, ప్రగతికి దోహద పడాలని ఆశించే 'జన విజ్ఞాన వేదిక' ఆ అంశం మీద చర్చ నడవాలని ఆశిస్తున్నది.

వ్యవసాయ సంక్షోభం మూలాలెక్కడ?

శ్రమకు తగ్గ ఫలితం, పొందుతున్న ప్రతిఫలానికి తగిన శ్రమ సమాజానికి ఇరుసుగా ఉండాలి! అందరికీ పోషకాహారం, సౌకర్యవంతమైన నిలువ నీడ, విద్య, వైద్య సౌకర్యాలు ఇవ్వగల సమాజం కావాలి! అయితే దానికి సోషలిజమే పరిష్కారమన్న 'మార్క్సిజం'ను అందుకొన్న లెనిన్, స్టాలిన్, మావో, హోచిమిన్, కాస్ట్రోల వరవడిని ఆపేదెలా? ప్రపంచంలో "సోషలిస్టు జాడ్యం తగ్గేదెలా"? వంటి అంశాలతో అమెరికా రూజ్‌వెల్ట్ ప్రవేశ పెట్టిన 'న్యూ డీల్' (అమెరికా మార్క్స్ సోషలిజం) థియరీ ఫలితమివ్వలేదు. ఆ కూడలిలో ఉద్భవించిన మేధావుల (మాయగాళ్ల) ప్రతిరూపమే "రీగన్-థాచర్-కిసింజర్" స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం. దాని ప్రభావితులైన గోర్బచేవ్-డెంగ్ సియావులు (తాత్కాలిక) ప్రపంచ వరవడిని మరో వైపుకు తిప్పారు. ఫలితంగా గాంధీలు, నరసింహారావులు, చిదంబరంలు, ముఖర్జీలు, మన్మోహన్లు భారతదేశంలో ఉద్భవించారు. వారి వారసులు మన రాష్ట్ర పాలకులలోనూ వున్నారు. వీరి వల్ల వర్ధమాన దేశాలకు కీలకమైన సంక్షేమ పథకాలు, సామాజక సంస్కరణలు అటకెక్కించబడ్డాయి. 'అభివృద్ధి'కి అర్థం మారిపోయింది. వాణిజ్య వ్యవస్థల దిశ మారింది. ప్రపంచీకరణ రూపాంతరం చెందింది. 'స్వేచ్ఛా వాణిజ్యం' రెక్కలు విప్పిన ఫలితంగా అభివృద్ధి చెందే దేశాల కీలక రంగం - వ్యవసాయం - బలి చేయబడ్డది. దానికి తార్కాణమే భారత వ్యవసాయ ముఖ్య పాత్రధారులైన రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యలకు పాల్పడే, నిత్యం వలసలు వెళ్లే స్థితి వచ్చింది. ఆహార భద్రతకు తిలోదకాలిచ్చే మార్పులు వచ్చాయి. ఆయుధాలతో పాటు ఆహారం కూడా దిగుమతి చేసుకోవచ్చనే ధోరణి ప్రబలింది.

ప్రా॥ ఎన్. వేణుగోపాలరావు

సమాంతరంగా కుటుంబ వ్యవసాయ పతనం బడుగు దేశాలకు నష్టమనే విశ్లేషణను "ప్రపంచ వ్యవసాయ ఆహార సంస్థ" ముందుకు తెచ్చింది. ధరిత్రీ సదస్సుల ద్వారా పర్యావరణ పతనం, ప్రజారోగ్య నిర్లక్ష్యం, బీదరికం తీవ్రతలు చర్చకొచ్చాయి. ధరిత్రీ సదస్సులు, సహస్రాబ్ది లక్ష్యాలను బడుగు దేశాలు ముందుంచాయి. వ్యవసాయాన్ని (ఆహార రంగాన్ని) మార్చాల్సిన అవసరాన్ని హేతుబద్ధంగా ముందుకు తెచ్చాయి. నిరంతర భద్రతల్ని పెంచే లక్ష్యంతో ప్రతి ఏటా 'కాప్' (కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) సదస్సులు జరిపి, అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతల్ని గుర్తు చేస్తూ వచ్చింది (తాజాగా కాప్ 29 సదస్సు బాకూ నగరం, అజర్‌బైజాన్‌లో జరిగింది). పర్యావరణ సంక్షోభాలు, పరిష్కారాలపై చర్చ జరుగుతూనే ఉంది.

> **శ్రీలంక ప్రకృతి వ్యవసాయ ప్రయోగం పరిణామాలు కూడా 2024లో ప్రముఖంగా చర్చకొచ్చాయి. అనేక మంది వ్యవసాయ రంగ నిపుణులు ప్రకృతి వ్యవసాయ సాధ్యాసాధ్యాన్ని, ఆ ఫలితాల ఆధారంగా విశ్లేషించారు. వాటిని క్లుప్తంగా చర్చించిన డా.యం.ఎస్ సిద్ధూ (పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం) తన కీలకమైన, శాస్త్రీయమైన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దాని ప్రకారం ప్రకృతి వ్యవసాయం... సమగ్ర పోషక, రక్షణ వ్యవసాయం కంటే మిన్న అనేది అవాస్తవం. ముఖ్యంగా అధిక జనాభాగల దేశాల్లో అది వెంటనే సాధ్యపడదు. అంతమాత్రం చేత వ్యవసాయ రసాయనాల్ని విచ్చలవిడిగా వాడే విధానం కేంద్రంగా ఉన్న ప్రస్తుత పంటల సాగు ప్రయోజనమని చెప్పలేము. కాబట్టి భూమిని, పర్యావరణాన్ని రక్షించగల, ప్రజారోగాన్ని కాపాడగల విధానం మనకు కావాలి. దానికి తగిన సంస్కరణల్ని ప్రభుత్వాలు చేపట్టాలి. అప్పుడే కీలక ఉత్పత్తిదారులు, వినియోగదారులు సమంగా రక్షించబడతారు.**

పాలకులు-ప్రకృతి వ్యవసాయం

నూతన శతాబ్ది ప్రారంభంలో మళ్లీ సంక్షేమ పథకాల ద్వారా వ్యవసాయాన్ని ఉద్ధరిస్తామనే పాలకులు (పాత వాళ్లే) రూపాంతరం చెందారు. మానవీయ కోణాన్ని ముందుకు తెచ్చి అభివృద్ధి దిశ మార్చబోతున్నట్లు నమ్మబలికారు. ఆ దశలో ముందుకు తెచ్చినదే భారతదేశ కృత్రిమ రసాయన రహిత వ్యవసాయం లేక ప్రకృతి సేద్యం. దానికి జపాన్ దేశ 'మసానొబు ఫుకువొకా' వంటి వారు దారి చూపారు. రైతు సాధికారత, బీదరికం తొలగింపు వంటి నినాదాలు ఊపందుకున్నాయి. ఆహార భద్రతా చట్టాలు, ఉపాధి హామీ పథకాలు, మానవీయ కోణంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందాయి. ఈ వరవడి ప్రపంచ వాణిజ్య సంస్థకు, విత్తన రంగ సంస్థలకు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు సరిపడలా. అందుకే బుష్-రైస్-మోన్‌శాంటో-క్లింటన్-బిల్‌గేట్ల అభివృద్ధి పథకాన్ని ముందుకు తెచ్చారు. మళ్లీ వ్యవసాయ అభివృద్ధి పథకాలు మార్చారు. దాన్నే 'ఇండో-యు.ఎస్ నాలెడ్జ్ ఇనీషియేటివ్ ఆన్ అగ్రికల్చర్' అనమన్నారు.

అమెరికన్ విశ్వవిద్యాలయాల విత్తన ప్రణాళిక భారత దేశానికి అనువైనదనే వైఖరిని చొప్పించింది. అయినా వ్యవసాయ సంక్షోభం ఆగలేదు. పర్యావరణ పతనం, ప్రజారోగ్య క్షీణత పెరుగుతూనే వచ్చింది. రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ అధ్యయనాలు ముందుకొచ్చాయి. సాంద్ర వ్యవసాయం (హరిత విప్లవాన్ని) "చాంద్ర వ్యవసాయంగా" (ఇజ్రాయిల్-కుప్పం పంటల సాగు) మార్చగలిగిన సంస్కరణల వెతుకులాట మొదలయ్యింది. కంపెనీలతో కూడిన సహకార వ్యవసాయం ప్రతిపాదించబడింది. ఆహార ఉత్పత్తిదారుడి కేంద్రంగా వ్యవసాయాన్ని మరల్చాలని, రైతు అజమాయిషీలో ప్రాథమిక వ్యవసాయ వనరు (భూమి, సాగు నీరు) ఉండాలని, ప్రత్యామ్నాయ వ్యవసాయంపై అవగాహన పెంచాలని, ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రభుత్వ అజమాయిషీలో ఉండాలని సూచించిన జస్టిస్ చౌదరి, జయతీ ఘోష్, రాధాకృష్ణన్, స్వామినాథన్‌తో కూడిన కమిషన్ చేసిన సిఫార్సులు పాలకులకు నచ్చలేదు. మత-మిత వాదులకు స్వాతంత్ర్య ఫలాలను (ఆజాదీ కా అమృతాన్ని) పంచేందుకు అనుకూలమైన పరిస్థితిని కల్పించారు.

పాలక వర్గాలు వాస్తవ రైతుల్ని వెనక్కు నెట్టి, కార్పొరేట్లకు లాభాల్ని పెంచగలిగే సూతన వ్యవసాయ చట్టాలు చేశాయి. వ్యవసాయ సంక్షోభాలు తీవ్రతరమైనాయి. రైతు సంఘాల సమాఖ్యలు ఉద్యమాల్ని తీవ్రం చేశాయి. సమాంతరంగా ప్రభుత్వ శాఖలు ఆవు కేంద్ర వ్యవసాయం, శూన్య పెట్టుబడి పంటల సాగు, కంపెనీ సహకార సేద్యం వంటి వాటిని ముందుకు తెచ్చాయి. ఆజాదీ కా అమృతాన్ని పంచుతున్నట్లు రైతుల్ని కూడా ఊరిస్తున్నారు. వ్యవసాయ సంక్షోభం పెరుగుతూనే ఉంది. అయినా పాలకుల తీరు మారడం లేదు. మొన్నటి క్యూబా, నిన్నటి శ్రీలంక దేశాల అనుభవం వారి తలకెక్కడం లేదు. ఇంకా రైతు సాధికార నినాదాలతో వ్యవసాయ రంగ ఉద్ధరణే కీలక లక్ష్యంగా ప్రచారం చేస్తూనే ఉన్నాయి ప్రభుత్వాలు.

జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం

తాజాగా, 2024-25 వార్షిక బడ్జెట్ సమయంలో ప్రకటించిన 'జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం' ద్వారా కోటి మంది రైతుల్ని ప్రకృతి వ్యవసాయంలోకి చేర్చాలనే ప్రయత్నాలు మొదలయ్యాయి. దాన్ని "భారతీయ ప్రాకృతిక కృషి పద్ధతి:" అనమన్నారు. దీనికోసం రూ.4,646 కోట్లు కేటాయించామని ఆర్థికమంత్రి గొప్పగా పార్లమెంట్‌లో ఉటంకించారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ కృత్రిమ రసాయనాలకు బదులుగా, ఆవు ద్వారా లభించే సేంద్రియ ఎరువులు, అడవి మొక్కల కషాయాలు వాడేలా చూస్తారట. ఈ వ్యవసాయం పలు రకాల పంటల సాగు, పశు పాలన, అడవి చెట్ల పెంపకంలో భాగంగా ఉంటుందట. ఈ సాగు భూసారాన్ని రక్షించటమేగాక, పర్యావరణ, ప్రజారోగ్య రక్షణలకు తోడ్పతుందని చెప్తున్నారు. ఈ ప్రకృతి వ్యవసాయం యొక్క ఫలితాలను అంచనా వేసే నిమిత్తం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలిలో భాగమైన జాతీయ వ్యవసాయ విజ్ఞాన అకాడమీని నియమించింది. సమాంతరంగా ఆర్థిక సామాజిక అధ్యయన సంస్థ (సెస్)-హైదరాబాద్ కూడా అంచనా వేసింది. అలానే స్వయం సహాయక వ్యవస్థ ఎన్విరాన్‌మెంట్ సపోర్ట్ గ్రూప్ కూడా అధ్యయనాల్ని ప్రకటించింది (వికాస్ వాసుదేవ, 2024 ది హిందు).

శ్రీలంక ప్రకృతి వ్యవసాయ ప్రయోగం పరిణామాలు కూడా 2024లో ప్రముఖంగా చర్చకొచ్చాయి. అనేక మంది వ్యవసాయ రంగ నిపుణులు ప్రకృతి వ్యవసాయ సాధ్యాసాధ్యాన్ని, ఆ ఫలితాల ఆధారంగా విశ్లేషించారు. వాటిని క్లుప్తంగా చర్చించిన డా.యం.ఎస్ సిద్ధూ (పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం) తన కీలకమైన, శాస్త్రీయమైన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. దాని ప్రకారం ప్రకృతి వ్యవసాయం...సమగ్ర పోషక, రక్షణ వ్యవసాయం కంటే మిన్న అనేది అవాస్తవం. ముఖ్యంగా అధిక జనాభాగల దేశాల్లో అది వెంటనే సాధ్యపడదు. అంతమాత్రం చేత వ్యవసాయ రసాయనాల్ని విచ్చలవిడిగా వాడే విధానం కేంద్రంగా ఉన్న ప్రస్తుత పంటల సాగు ప్రయోజనమని చెప్పలేము. కాబట్టి భూమిని, పర్యావరణాన్ని రక్షించగల, ప్రజారోగాన్ని కాపాడగల విధానం మనకు కావాలి. దానికి తగిన సంస్కరణల్ని ప్రభుత్వాలు చేపట్టాలి. అప్పుడే కీలక ఉత్పత్తిదారులు, వినియోగదారులు సమంగా రక్షించబడతారు.

/వ్యాసకర్త వ్యవసాయ శాస్త్రవేత్త, సెల్ : 9490098905 /

స్పెషల్

ఆదివాసీలకు ఉపాధి కల్పించే టూరిజం కావాలి

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు టూరిజం ప్రమోట్ చేసే భాగంగా దేశ, విదేశీ యాత్రికులను ఆకట్టుకునేందుకు టూరిజం శాఖ ఆధ్వర్యంలో చలి ఉత్సావాలు నిర్వహిస్తున్నది. ఇందుకోసం కోట్ల రూపాయల ఖర్చుకు సిద్ధం అవుతున్నది. ఆదివాసులకు కావాల్సింది చలి ఉత్సవాలు కాదు. జీవో నెం.3కు చట్టబద్ధత కల్పిస్తూ ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి అరకు చలి ఉత్సవాలు నిర్వహించాలి. చలి ఉత్సవాల పేరుతో టూరిస్టులకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే కన్నా చలి కాలంలో పాడేరు ఏజెన్సీలో సున్నా డిగ్రీల చలికి వణుకుతున్న 50 వేల మంది ఆదివాసీ హాస్టల్ విద్యార్థినీ విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణీ చేయాలి.

కిల్లో సురేంద్ర

ఆదివాసీలకు ఉపాధి కల్పించేలా టూరిజాన్ని అభివృద్ధి చెయ్యాల్సిందిపోయి వారి సంస్కృతిని నాశనం చేసే విధంగా టూరిజాన్ని వృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తోంది ప్రభుత్వం. బినామీ పేర్లతో పెద్దపెద్ద లాడ్జీలు, రిసార్ట్స్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి వందలాది ఎకరాల ఆదివాసీల భూములను ధారాదత్తం చేస్తూ 1/70 చట్టానికి తూట్లు పొడుస్తున్నది. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా...రోజురోజుకు అక్రమ కట్టడాలు పెరుగుతున్నా...ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడంలేదు. సోమవారం నాడు విశాఖలో జరిగిన టూరిజం ఇన్వెస్టర్స్ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించేందుకు 1/70 చట్టాన్ని సవరించాలని సాక్షాత్తు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రతిపాదించడం దారుణం. ఈ విషయమై అధికారులు ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని కూడా చెప్పారు. అంటే 1/70ని మార్చివేయాలన్నదే వారి నిశ్చితాభిప్రాయంలా వుంది. గిరిజనుల మనుగడకు ప్రమాదకరమైన ఈ ప్రయత్నాలను గట్టిగా వ్యతిరేకించాలి.

> **ఆదివాసీలకు ఉపాధి కల్పించేలా టూరిజాన్ని అభివృద్ధి చెయ్యాల్సిందిపోయి వారి సంస్కృతిని నాశనం చేసే విధంగా టూరిజాన్ని వృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తోంది ప్రభుత్వం. బినామీ పేర్లతో పెద్దపెద్ద లాడ్జీలు, రిసార్ట్స్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి వందలాది ఎకరాల ఆదివాసీల భూములను ధారాదత్తం చేస్తూ 1/70 చట్టానికి తూట్లు పొడుస్తున్నది. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా...రోజురోజుకు అక్రమ కట్టడాలు పెరుగుతున్నా...ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడంలేదు.**

టూరిజంలో వచ్చే ఆదాయంలో 25 శాతం నిధులను స్థానిక ఆదివాసీ అభివృద్ధికి ఖర్చు పెట్టాలనే నిబంధన ఉంది. అయినప్పటికీ బేఖాతరు చేస్తూ చలి ఉత్సవాల కోసం రూ.కోట్లు ఖర్చు పెట్టడంపై ఆదివాసీ సమాజం తీవ్ర ఆందోళ చెందుతున్నది. ఏజన్సీ ప్రాంతంలో రోడ్లు, వంతెనలు లేనందున గర్భిణీలు, రోగులను హాస్పిటల్‌కు తరలించేందుకు అంబులెన్సులు రావడంలేదు. డోలీ మోతలతో మార్గ మధ్యలోనే మరణిస్తున్నారు. మరోవైపు సరైన పౌష్టికాహారం లేక రక్తహీనత, సికిల్ సెల్ ఎనీమియా, టైఫాయిడ్, మలేరియా తదితర వ్యాధులతో పదుల సంఖ్యలో మరణిస్తున్నారు. వారికోసం సరైన సదుపాయాలు కల్పించకపోగా ఆదివాసుల ప్రకృతి అందాలు చూపించి కోట్ల రూపాయల ఆదాయాలు పోగేసుకుంటూ దేశ, విదేశీ టూరిస్టులకు కోట్లు ఖర్చు పెట్టాలన్న ప్రభుత్వ ఆలోచనతో ఆదివాసీ సమాజం తీవ్ర ఆందోళ చెందుతున్నది. ఆదివాసీ యువతకు పంద శాతం ఉద్యోగావకాశాలు కల్పించే జీవో నెం 3 రద్దవడంతో గంజాయి సాగు మాయలో పడి జైలు పాలౌతున్నారు. ఏజన్సీలో ఉపాధి అవకాశాలు లేక మైదాన ప్రాంతాలైన విశాఖ, విజయవాడ, గుంటూరు, హైదరాబాద్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు వెళ్లి ఇటుక బట్టీల్లో, చేపలు, రొయ్యల చెరువుల్లో పనికి కుదిరి వందలాది మంది మోసపోతున్నారు.

ఆదివాసీల కళలు, సంస్కృతి రక్షణకు ఉత్సవాల నిర్వహణ పట్ల ప్రభుత్వం ఏమాత్రం దృష్టి సారించడంలేదు. పైగా వారి సంస్కృతి నాశనమయ్యే విష సంస్కృతిని ప్రమోట్ చెయ్యడంతో భవిష్యత్‌లో ఆదివాసీల హక్కులకు, వారి అస్తిత్వానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుంది. ఆదివాసీ సమాజం, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడ్డానికి పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.

పాడేరు ఏజెన్సీలో ప్రముఖ పర్యాటక కేంద్రాలైన బొర్రా, ట్రైబల్ మ్యూజియం, పద్మపురం గార్డెన్, చాపరాయి, కొత్తపల్లి జలపాతం నుండి ఏడాదికి సుమారుగా రూ.20 కోట్ల వరకు ఆదాయం వస్తున్నది. టూరిజంలో వస్తున్న ఆదాయంలో 25 శాతం నిధులు స్థానిక ఆదివాసుల అభివృద్ధికి, విద్యా వైద్యం మౌలిక వసతులపై ఖర్చు పెట్టడం లేదు. మరోవైపు టూరిస్టులకు కోట్లు ఖర్చు చెయ్యడం ఆదివాసులకు తీవ్ర అన్యాయం చెయ్యడమే అవుతుంది.

ఆదివాసీల సంస్కృతి, రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, చట్టాల పరిరక్షణకు, టూరిజంలో వస్తున్న ఆదాయంలో 25 శాతం స్థానిక ఆదివాసీల అభివృద్ధికి నిధులు కేటాయించడం కోసం, జీవో నెం.3 చట్టబద్ధత కోసం, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ సాధించుకునేందుకోసం ఆదివాసీలు ముందుకు రావాలి.

/ వ్యాసకర్త ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /

ఇది జీవో 117 స్కూలు కథ

ఐ. వెంకటేశ్వరరావు

> **ఏ విధానం తప్పయినా సంఘాలు విమర్శించరాదని, విధానాలతో సంఘాలకు పనేమిటని, మా విద్యా విధానం తప్పయితే ప్రజలు తమ తీర్పుల ద్వారా తేల్చుకుంటారని గత ప్రభుత్వం చెప్పింది. ప్రజలు అలాగే తీర్పు చెప్పారు. ఈ ప్రభుత్వం విద్యా విధానంలో తీసుకు రావాల్సిన మార్పులు ప్రజాస్వామ్యయుతంగా చర్చించి మంచి నిర్ణయాలు తీసుకోవాలి. అంతేగాని ఎవరేం చెప్పినా వినం. అనుకున్నదే చేస్తామంటే విద్యా వ్యవస్థకు, విద్యార్థులకు కష్టం, నష్టం జరుగుతుంది. చివరకు ప్రభుత్వ విద్యావ్యవస్థ ఇంకా బలహీనమవుతుంది.**

ఐటీవల తణుకులో బాలోత్సవానికి వెళ్తూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం వెదిరేశ్వరం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలను సందర్శించాం. ప్రస్తుతం ఈ పాఠశాలలో యుటిఎఫ్ కార్యకర్త నిర్మలమ్మ ఏకోపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. 2021 సంవత్సరంలో 20 మంది పిల్లలు ఉండేవారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ 117 జీవోతో 3, 4, 5 తరగతుల పిల్లలను...గ్రామస్తుల వేడుకోలుకు వ్యతిరేకంగానే, బలవంతంగానే కాలువ అవతల ఉన్న జడ్పీహెచ్ఎస్ వెదిరేశ్వరంలో విలీనం చేశారు. 1, 2 తరగతుల అడ్మిషన్లు లేకపోవడంతో జీరో విద్యార్థుల స్కూల్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో నలుగురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మండల విద్యాశాఖాధికారులు గ్రామస్తులు, ఉపాధ్యాయుల మొర ఆలకించలేదు. ప్రభుత్వ ఆదేశాల అమలుకే ఆరాటపడ్డారు. విధానపరంగా ప్రభుత్వ ఆదేశాల అమలు తప్ప వారు మాట్లాడే పరిస్థితి లేదు. ఆనాడు కాలువ అవతల, ఇవతల స్కూళ్ళే కాదు రావులపాలెం హైవే జంక్షన్ ఆవల ఊబలంక వైపు ఉన్న స్కూళ్లను కూడా రావులపాలెం ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తే పిడిఎఫ్ బస్ యాత్ర సందర్భంగా గ్రామస్తుల విజ్ఞప్తిని అధికారులకు చెప్పి నిలుపుదల చేయించడం జరిగింది.

నాడు శ్రీకాకుళం నుండి ప్రారంభించిన పిడిఎఫ్ బస్సు యాత్రకు అనుమతి లేదని, సీజ్ చేస్తామని, బ్యానర్ తీసివేయమని పార్వతీపురం చేరుకున్న బస్సు యాత్రను పార్వతీపురంలో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసులు బెదిరించారు. అయినా యాత్ర కొనసాగించాము. గ్రామస్తుల విజ్ఞాపనలు ఎమ్మెల్సీలకు ఇవ్వనివ్వలేదు. కొన్ని చోట్ల యాత్రను స్కూళ్లకు వెళ్లనివ్వలేదు. అడుగడుగునా పోలీసు నిర్బంధాన్ని అధిగమించి 13 జిల్లాల పర్యటన పూర్తి చేశాం. గ్రామస్తులు కొన్ని చోట్ల ధర్నాలు చేస్తే కేసులు పెడతామని బెదిరించారు. మీడియంతో సంబంధం లేకుండా ఉర్దూ మీడియం స్కూళ్ళను తెలుగు మీడియం స్కూళ్ళలో విలీనం చేశారు. ఆందోళనలతో కొన్ని చోట్ల కొన్ని పాఠశాలల విలీనాన్ని నిలుపుదల చేయించినా ప్రభుత్వం అనుకున్నదే అమలు చేసింది. పాఠశాలల విలీనం పిల్లలకు దూరమైనా, భారమైనా పట్టించుకోలేదు. అయితే అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొందరు నా నియోజకవర్గంలో 117 అమలు చేయరాదని ఆదేశించడంతో కొన్ని చోట్ల మాత్రం ఆగాయి. మొత్తం మీద 117 జీవో ఊరి బడికి ఉరి వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 117 స్కూళ్ళ కథలు ఇలాగే ఉన్నాయి.

పిల్లలకు, తల్లిదండ్రులకు సబ్జెక్టు టీచర్ల బోధనను, ఉపాధ్యాయులకు ప్రమోషన్ల మాట చెప్పి మోసం

ఒక మనిషి గురించి మరొక మనిషికి జీవితాంతం గుర్తుండిపోయేవి రెండే రెండు. చేతితో చేసిన సాయం! మాటతో చేసిన గాయం!!

– బౌద్ధ ధర్మం

సాక్షి

బుధవారం, 29 జనవరి 2025

ప్రయోగాత్మక పౌరస్మృతి

దేశంలో తొలిసారిగా ఒక రాష్ట్రం ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలుకు శ్రీకారం చుట్టింది. గత ఏడాది ఫిబ్రవరిలో చట్టసభ ఆమోదించిన యూసీసీని ఉత్తరాఖండ్ ఆచరణలోకి తెచ్చింది. ఆ రాష్ట్ర సీఎం సోమవారం డెహ్రాడూన్‌లో యూసీసీ నియమావళి ప్రకటించి, పోర్టల్‌ను ప్రారంభించడంతో కొత్త కథ మొదలైంది. వివాదాస్పద యూసీసీ అమలు 'దేవభూమి' నుంచి ఆరంభమైందన్న మాటే కానీ, వివాదాల పెనుభూతం మాత్రం ఇప్పుడప్పుడే వదిలిపెట్టడం కష్టం. ఇదంతా చూపులకు... మతాలకు అతీతంగా అందరికీ ఒకే విధమైన వ్యక్తిగత చట్టాలుండేలా ప్రమాణీకరించే ఉద్దేశంతో చేపట్టిన ప్రయత్నంగా, సమానత్వం – సమన్యాయ సిద్ధాంతాలకు అనుగుణంగా గొప్పగా అనిపించవచ్చు. ఆధునిక విలువలకూ, లైంగిక సమానత్వ – న్యాయాలకూ జై కొట్టినట్టు కనిపించవచ్చు. కానీ, లోతుల్లోకి వెళితే – ఆచరణలో ఇది కీలకాంశాలను అందిపుచ్చుకోలేదు. అనేక లోటుపాట్లూ వెక్కిరిస్తాయి. ముఖ్యంగా... చట్టసభలో సమగ్ర చర్చ లేకుండానే, ఏకాభిప్రాయం సాధించకుండానే హడావిడిగా యూసీసీ తేవడం బీజేపీ పాలకుల తెర వెనుక ఉద్దేశాలకు ప్రతీకగా కనిపిస్తుంది.

ఉత్తరాఖండ్‌లో ఇకపై పెళ్ళిళ్ళు, విడిపోవడాలు, భరణాలు లాంటివన్నిటికీ అన్ని మతాలకూ ఒకే చట్టం వర్తించనుంది. ఆ రాష్ట్రంలో పెళ్ళిళ్ళ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. చేయకపోతే, జరిమానాతో పాటు, వివాహాల రిజిస్ట్రేషన్ కానివారు ప్రభుత్వ ప్రయోజనాలకు పూర్తిగా అనర్హులు. అలాగే, విడాకుల కేసుల్లో భార్యాభర్తలకు ఒకే నియమావళి వర్తిస్తుంది. బహుభార్యాత్వంపై నిషేధమూ విధించారు. అదే సమయంలో, భిన్న సంస్కృతి, సంప్రదాయాలను అంటిపెట్టుకొని ఉండే షెడ్యూల్డ్ ట్రైబ్‌లను మాత్రం నిషేధం నుంచి మినహాయించారు. ప్రభుత్వ కొత్త ప్రతిపాదనలో కొన్ని అంశాలు నైతిక నిఘా అనిపిస్తున్నాయి. పెళ్ళి చేసుకున్నవారే కాదు, సహజీవనం చేస్తున్నవారూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనడం, అలా చేయకపోతే జైలుశిక్ష, జరిమానా అనడం బలవంతంగా అందరినీ దారికి తెచ్చుకోవడమే తప్ప, న్యాయపరిరక్షణ అనుకోలేం.

అసలు విభిన్న మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నెలవైన మన దేశంలో పెళ్ళి, విడాకులు, దత్తత, వారసత్వం, పితార్జితం లాంటి అంశాల్లో అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాలని సమష్టి వ్యక్తిగత చట్టాలు చేయడం సరైనదేనా అన్నది మౌలికమైన ప్రశ్న. ఎవరి మత ధర్మం వారికి ఉండగా, అందరినీ ఒకే గాటన కట్టి, మూకుమ్మడి పౌరస్మృతిని బలవంతాన రుద్దడ మేమిటని జమైత్ ఉలేమా ఇ-హింద్ లాంటివి అభ్యంతరం చెబుతున్నాయి. షరియాకూ, మతానికీ విరుద్ధమైన చట్టాన్ని ముస్లిమ్‌లు ఆమోదించలేరని కుండబద్దలు కొడుతున్నాయి. ఇలా ఉత్తరాఖండ్ యూసీసీపై ఒకపక్క దేశవ్యాప్తంగా వాడివేడి చర్చలు జరుగుతుండగానే, మరోపక్క గౌరవ ఉపరాష్ట్రపతి హోదాలోని వారు మాత్రం 'ఇలాంటి చట్టం దేశమంతటా త్వరలోనే రావడం ఖాయమ'ని ఢంకా బజాయించడం విడ్డూరం. నిజానికి, ఉత్తరాఖండ్ యూసీసీలో లోటుపాట్లకు కొదవ లేదు. అందరూ సమానమే అంటున్నా, స్వలింగ వివాహాల ప్రస్తావన లేదేమని కొందరి విమర్శ. అలాగే, దత్తత చట్టాలపైనా యూసీసీ నోరు మెదపలేదని మరో నింద. అందరూ సమానం అంటూనే కొందర్ని కొన్ని నిబంధనల నుంచి మినహాయించడమేమిటని ప్రశ్న. ఎస్టీలకు సహేతుకంగా వర్తించే అదే మినహాయింపులు ఇతర వర్గాలకూ వర్తించాలిగా అన్న దానికి జవాబు లేదు.

44వ రాజ్యాంగ అధికరణం యూసీసీని ప్రస్తావించిందన్నది నిజమే. దీర్ఘకాలంగా యూసీసీపై అందరూ మాట్లాడుతున్నదీ నిజమే. కానీ, అది ఏ రకంగా ఉండాలి, లేదా ఉండకూడదన్న దానిపై ఇప్పటికీ ఎవరికీ స్పష్టత లేదు. పైగా, గందరగోళమే ఉందన్నదీ అంతే నిజం. ఆది నుంచి ఉమ్మడి పౌరస్మృతిని తారకనామంగా జపిస్తున్న కమలనాథులు ఇప్పుడు ఉత్తరాఖండ్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారనుకోవాలి. యూసీసీ వల్ల జరిగే మంచి మాట దేవుడెరుగు, అసలిది చేయగలిగిన పనే అని ప్రపంచానికి చాటాలనుకున్నారు. అయితే, ఈ ఉత్తరాఖండ్ యూసీసీ రాజ్యాంగబద్ధత పైనా సందేహాలున్నాయి. ఒక రాష్ట్ర చట్టసభలో చేసిన చట్టాలు ఆ రాష్ట్ర పరిధికే వర్తిస్తాయని 245వ రాజ్యాంగ అధికరణ ఉవాచ. కానీ, రాష్ట్రం వెలుపల ఉన్న ఉత్తరాఖండీయులకూ యూసీసీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇది హాస్యాస్పదం. అలాగే, సహజీవనాల రిజిస్ట్రేషన్ తప్పదంటున్నారే తప్ప, అలా చేసుకుంటే చట్టపరంగా ఆ భాగస్వాముల పరస్పర హక్కులకు రక్షణ లాంటివేమీ కల్పించ లేదు. వారి ప్రైవేట్ బతుకులు వ్యవస్థలో నమోదై నడిబజారులో నిలవడమే తప్ప, నిజమైన ప్రయోజనమూ లేదు. పైగా 21వ అధికరణమిచ్చిన గోప్యత హక్కుకు విఘాతమే!

నిజానికి, గోప్యత హక్కులో సమాచార గోప్యత, స్వతంత్ర నిర్ణయాధికారం కూడా ఉన్నాయని జస్టిస్ పుట్టస్వామి కేసులో తొమ్మండుగురు న్యాయమూర్తుల సుప్రీమ్ కోర్ట్ ధర్మాసనం ఏనాడో తేల్చి చెప్పింది. ఇప్పుడీ యూసీసీ నిబంధన అచ్చంగా దానికి విరుద్ధమే. అలాగే, కులాంతర, మతాంతర వివాహాలపై విచ్చుకత్తులతో విరుచుకుపడి, ప్రాణాలు తీసే స్వభావం నేటికీ మారని సమాజంలో ఈ తరహా నిబంధనలు ఏ వెలుగులకు దారి తీస్తాయి? వెరసి, ఉత్తరాఖండ్ సర్కారు వారి యూసీసీ పైకి పెను సంస్కరణగా కనిపించినా, ఆఖరికి వేర్వేరు చట్టాల్లోని అంశాల్ని అనాలోచితంగా కాపీ చేసి అతికించిన అతుకుల బొంతగా మిగిలింది. ఇది ఏకరూపత పేరిట ప్రభుత్వం బల ప్రయోగం చేయడమే అవుతుంది. ఉత్తరాఖండ్ బాటలోనే ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలూ పయనించి, ఆఖరికి యూసీసీని దేశవ్యాప్తం చేస్తారన్న మాట వినిపిస్తున్నందున ఇకనైనా అర్థవంతమైన చర్చ అవసరం.

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు
పుష్య మాసం, **తిథి:** అమావాస్య సా.6.57 వరకు, తదుపరి మాఘ శుద్ధ పాడ్యమి, **నక్షత్రం:** ఉత్తరాషాఢ ఉ.9.08 వరకు, తదుపరి శ్రవణం, **వర్జ్యం:** ప.1.06 నుండి 2.38 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.11.53 నుండి 12.41 వరకు, **అమృతఘడియలు:** రా.10.33 నుండి 12.02 వరకు.

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.49
రాహుకాలం : ప.12.00 నుండి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుండి 9.00 వరకు

ఆహార భద్రతకు ఆ ఆదాయమే కీలకం

విశ్లేషణ

దేవీందర్ శర్మ

ప్రస్తుత వేగంతో 2050 నాటికి ప్రపంచం మొత్తానికి ఆహారాన్ని అందించడమనే పెను సవాలును ఎదుర్కోవడం దాదాపు అసాధ్యంగానే కనిపిస్తోంది. ఇలాంటి తరుణంలో బిగ్గరగానూ, స్పష్టంగానూ వ్యవసాయ శాస్త్ర వేత్తలు, పరిశోధకులు తమ లేఖ ద్వారా చేసిన హెచ్చరిక సకాలంలో వినిపించిన మేల్కొలుపులా కనపడుతోంది. ''భవిష్యత్ ఆహార అవసరాలను తీర్చడానికి మనం సరైన మార్గంలో లేకపోగా, కనీసం దానికి సమీపంలో కూడా లేము'' అని వారి లేఖ అప్రమత్తం చేసింది.

14వ దలైలామా, జోసెఫ్ స్టిగ్లిజ్, కైలాస్ సత్యార్థి, రాబర్ట్ హుబెర్, డరోన్ అసెమోగ్లు, సర్ జాన్ ఇ వాకర్ వంటి నోబెల్ గ్రహీతలు, డాక్టర్ గురుదేవ్ ఎస్ ఖుష్, పెర్ పిన్‌స్టప్ ఆండర్సన్, రట్టన్ లాల్, హాన్స్ ఆర్ హెర్రెన్ వంటి వరల్డ్ ఫుడ్ ప్రైజ్ గ్రహీతలు ఈ లేఖపై సంతకాలు చేసినవారిలో ఉన్నారు. ''సైన్స్, ఆవిష్కరణల నాయకులుగా మేము ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు హామీ నివ్వడానికి, ప్రపంచాన్ని మేల్కొలపటంలో, సామూహిక ఆకాంక్షలను పెంచడంలో మాతో చేరాలని, పరిశోధనాపరమైన పెద్ద ముందంజ వేయాలని మిమ్మల్ని కోరుతున్నాము'' అని ఆ లేఖ ముగుస్తుంది.

2050 నాటికి ప్రపంచం 980 కోట్ల మంది ప్రజల అవసరాలను తీర్చడానికి తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి పూనుకుంటున్న వేళ, దాదాపు 80 కోట్లమందిని ఆకలితో అలమటింపజేస్తున్న ఆహార కొరత అనేది ఉత్పత్తి పడిపోవడం వల్లనే ఏర్పడలేదు. ఆహార కొరత కేవలం తప్పుడు విధానాల ఫలితమేనని అందరూ గ్రహించాలి. 'హంగర్స్ టిప్పింగ్ పాయింట్' అనే శీర్షికతో కూడిన ఆ లేఖ... 'వాతావరణ మార్పులతో ముడిపడి ఉన్న సాధారణమైన తీవ్ర వాతావరణ ఘటనల' గురించి ఈ శతాబ్ది మధ్యనాటికి ఆహార, పోషకాహార సంక్షోభం మరింత తీవ్రమవడం గురించి మాట్లాడుతుంది. ఇక ఆ లేఖలోనే సరిగ్గానే వేర్కొన్నట్లుగా.. నేలకోత, భూమి క్షీణత, జీవవైవిధ్య నష్టం, నీటి కొరత, సంఘర్షణలు వంటి అదనపు అంశాలు ఆహార ఉత్పాదకతను తగ్గిస్తాయి.

ఇది కచ్చితంగా ఆందోళన కలిగించే విషయమే. ఆఫ్రికాకు ప్రధాన ఆహారమైన మొక్కజొన్న గురించి ఆ లేఖలో పేర్కొన్నప్పటికీ భవిష్యత్తులో ఆహార దిగుబడి తగ్గుతుందనే అంచనాల వల్ల ఆ పంటకు నిజంగానే ముప్పు పొంచి ఉంది. అయితే చేతులు కలిపి సహకరించాల్సిన తక్షణ అవసరాన్ని ప్రపంచం గ్రహించేవరకు, ఆహార, పోషకాహార భద్రతకు సంబంధించిన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడం సాధ్యం కాదు. ఉదాహరణకు, ఆఫ్రికా తీవ్ర కొరతను ఎదుర్కొంటున్నప్పటికీ, అమెరికాలో దేశీయ మొక్కజొన్న ఉత్పత్తిలో 44 శాతం ఇథనాల్ ఉత్పత్తికి మళ్లిస్తున్నారు. అలాగే, న్యూ సైంటిస్టు జర్నల్ (2022 మార్చి 14) లోని ఒక నివేదిక ప్రకారం, 9 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను ఇథనాల్ కోసం మళ్లించారు. ఇక యూరోపియన్ యూనియన్ గోధుమలు, మొక్కజొన్నతో సహా కోటి 20 లక్షల టన్నులను ఆటోమొబైల్స్ కోసం ఆహారంగా ఉపయోగిస్తోంది. ఇంకా, 35 లక్షల టన్నుల పామాయిల్‌ను ఈయూ డీజిల్ ఉత్పత్తి కోసం మళ్లించింది.

ఫొటో సౌజన్యం : డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రధాన ఆహార సరఫరాలు దెబ్బతిన్నప్పుడు ఇదంతా జరిగింది. అమెరికా, యూరోపియన్ యూనియన్‌లలో జీవ ఇంధన ఉత్పత్తిలో కేవలం 50 శాతం తగ్గించినట్లయితే, అలా ఆదా చేసిన ధాన్యం... యుద్ధం వల్ల ఏర్పడిన మొత్తం ఆహార కొరతను తీర్చగలదు. గోధుమ, వరి వంటి పంటల్లో కిరణజన్య సంయోగక్రియను పెంపొందించడం, ప్రధాన తృణ ధాన్యాలలో జీవసంబంధమైన నత్రజనిని స్థిరీకరించడం, వార్షిక పంటలను శాశ్వత పంటలుగా మార్చడం, పంటల వ్యవస్థను వైవిధ్యీకరించడం, సూక్ష్మజీవులు – శిలీంధ్రాల నుండి పోషకాలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను సృష్టించటం వంటి అవసరమైన పరివర్తనా ప్రయత్నాలను చేపట్టాలని ఈ లేఖ కోరుతోంది. ''బిలియన్ల కొద్దీ ప్రజలకు ఆరోగ్యకరమైన, ఉత్పాదక, సురక్షితమైన జీవితాలను కల్పించడం వల్ల కలిగే ప్రయోజనం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంతటా విస్తృతంగా రాబడిని ప్రవహింపజేస్తుంది'' అని అంగీకరించాలని ఆ లేఖ పేర్కొంది.

వ్యవసాయ పరిశోధనలో పెట్టే పెట్టుబడి బహుళ రాబడిని కలిగిస్తుందని చూపడానికి తగినన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, ''భవిష్యత్తులో విజయవంతమైన ఆహార వ్యవస్థను నడిపించే ఆవిష్కరణకు పునాదిగా సమాజం స్పాన్సర్ చేసిన పరిశోధన ఉండాలని'' కూడా నివేదిక పిలుపునిచ్చింది. అయితే ప్రభుత్వ ప్రాయోజిత పరిశోధనకు ప్రాధాన్యం ఉందా, లేక ప్రైవేట్ పరిశోధనల ఆధిపత్యంపై ప్రాధాన్యం ఉందా అనేది ఇంకా అస్పష్టంగానే ఉంది. ప్రజలకు ఆరోగ్యకరమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న స్థిరమైన ఆహారాన్ని అందించడంలో బహుళ మార్కెట్ వైఫల్యాల గురించి ఈ లేఖ మాట్లాడుతుంది. అయితే ఇంకా అతి పెద్ద ఉపద్రవం ఏమిటంటే, ప్రపంచంలోని ప్రతిచోటా వ్యవసాయ ఆదాయాలను పెంచడంలో మార్కెట్ల వైఫల్యం!

నా అవగాహన ప్రకారం, స్థిరమైన వ్యవసాయ జీవనోపాధికి హామీ ఇచ్చేందుకు కఠినమైన ప్రయత్నాలు చేయకపోతే భవిష్యత్తులో ఆహారం, పోషకాహార భద్రతకు సంబంధించి సవాళ్లను ఎదుర్కోవడం కష్టం కావచ్చు. ఉదాహరణకు, 2024 సెప్టెంబర్‌లో ముగిసిన చివరి ఐదు సంవత్సరాలకు సంబంధించిన బడ్జెట్ కోసం అమెరికా వ్యవసాయ బిల్లు రైతులకు, వ్యవసాయానికి 1.8 ట్రిలియన్ డాలర్లను కేటాయించింది. అయినప్పటికీ ఈ సంవత్సరం ఐదుగురు రైతుల్లో ఒకరు వ్యవసాయం మానేస్తారని అమెరికా అంచనా వేస్తోంది. నిజానికి, సరకుల ధరలు తక్కువగా ఉండడం, అధిక ఉత్పత్తి వ్యయం కారణంగా రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని పూడ్చడానికి 10 బిలియన్ డాలర్ల తక్షణ సాయం వాగ్దానం చేసింది. అయినప్పటికీ ఈ పరిణామం జరగబోతోంది. కొత్త వ్యవసాయ బిల్లు-2024 ఆమోదం కోసం వేచి ఉంది.

గత సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో 24 దేశాల్లో రైతుల నిరసన తర్వాత యూరోపియన్ యూనియన్‌తో హామీ ఇచ్చిన వ్యవసాయ ఆదాయం ఒక సాధారణ సూత్రంగా ముందుకొచ్చింది. పక్షం రోజుల క్రితం ఫ్రాన్స్‌లోని చిన్న రైతుల సమాఖ్య అయిన కాన్ఫెడరేషన్ పేజన్, వ్యవసాయ ఆదాయాన్ని వ్యవసాయ ఆహార సరఫరా గొలుసుకు చెందిన సర్దుబాటు అస్థిరతగా వదిలివేయ కూడదని పిలుపునిచ్చింది. రైతులకు హాని కలిగించే విధంగా దిగువ స్థాయి అదనపు మార్జిన్లను సమాఖ్య ఖండించింది. దీని అర్థం ఏమిటంటే ఆహార గొలుసులోని అన్ని ఇతర వాటాదారులు భారీ లాభాలతో ముందుకు వెళ్లిపోతున్నప్పటికీ, రైతు మాత్రం దాని అంచుల వద్దే మనుగడ సాగించాల్సి వస్తుంది.

భారత్‌లో, పంజాబ్-హరియాణా సరిహద్దులో 11 నెలలకు పైగా జరుగుతున్న రైతుల నిరసన నేపథ్యంలో గమనిస్తే, 14 ఖరీఫ్ పంటలలో ఏడింటి మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే 12 నుండి 26 శాతం తక్కువగా ఉన్నాయి. సంవత్సరాలుగా, వ్యవసాయ ఆదాయాలు స్తబ్ధుగా ఉంటున్నాయి లేదా కిందికి పడిపోతున్నాయి. నిజం చెప్పాలంటే, 2050లో 150 కోట్ల మంది అదనపు ప్రజలకు ఆహారమివ్వడం కచ్చితంగా సాధ్యమే. కానీ వ్యవసాయాన్ని ఆచరణీయమైనదిగా, లాభదాయకమైనదిగా మార్చే కార్యాచరణ విధానం కీలకం. అప్పుడే అది సాధ్యం.

వ్యాసకర్త ఆహార, వ్యవసాయ నిపుణులు

- ◆ స్థిరమైన వ్యవసాయ జీవనోపాధికి హామీ ఇచ్చేందుకు కఠినమైన ప్రయత్నాలు చేయకపోతే భవిష్యత్తులో ఆహారం, పోషకాహార భద్రతకు సంబంధించి సవాళ్లను ఎదుర్కోవడం కష్టం.
- ◆ చేయీ చేయీ కలిపి సహకరించుకోవలసిన తక్షణ అవసరాన్ని దేశాలు గ్రహించే వరకు ఆహార, పోషకాహార భద్రతకు సంబంధించిన ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడం సాధ్యం కాదు.
- ◆ వందల కోట్ల జనాభాకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన జీవితాలను కల్పించడం వల్ల కలిగే ప్రయోజనం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంతటా విస్తృతంగా రాబడిని ప్రవహింపజేస్తుంది.

సోషల్ మీడియా

అన్నిటికీ నిరాశేనా!

ఏ విషయంలోనైనా ఎల్లప్పుడూ మేలే జరుగుతుందని మనం ఆశించాలి. ఆలోచనాపరులు చెప్పినట్లుగా, అందుకు భిన్నంగా జరిగినా కూడా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. (భారత-చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయన్న విశ్లేషణలను విశ్వసించని వారిని ఉద్దేశించి).

– సమర్జీత్ నారాయణ్, రిటైర్డ్ స్టీల్ ప్లాంట్ ఇంజనీర్

సంసార స్నేహం

మీ బెస్ట్ ఫ్రెండ్‌ని పెళ్లి చేసుకోండి. లేదంటే, మీరు పెళ్లి చేసుకున్న వ్యక్తిని మీ బెస్ట్ ఫ్రెండ్‌గా చేసుకోండి. 'తృప్తి', 'ప్రాప్తి' అనే మాటల్ని వినీ వినీ విసుగొచ్చింది. ఒక సెక్సువల్ మెడిసిన్ డాక్టర్‌గా ఈ మాట చెబుతున్నాను.

– సునీతా సాయమ్మ, ఎంబీబీఎస్

గానమే పానము

అహ్మదాబాద్‌లో బ్రిటిష్ రాక్ బ్యాండ్ 'కోల్డ్‌ప్లే' కచ్చేరి విజయవంతం అయింది. దీనిని బట్టి నరదాగా గడపటానికి మద్యం అవసరం లేదని మరోసారి రుజువైంది. మద్యం ప్రియులు దీన్ని గ్రహిస్తే బావుంటుందేమో! (గుజరాత్‌లో 1960 నుండి మద్య నిషేధ చట్టం అమలులో ఉంది).

– ఐశ్వర్యా ముద్గిల్, నిత్య సంచారి

బోరింగ్ సబ్జెక్ట్

సక్సెస్ అనేది కేవలం 20 శాతం మంది మాత్రమే తమ జీవితావసరంగా పట్టుకుని వేలాడి సాధించే ఒక రాణింపు!

– జస్టిన్ వెల్ష్, ఇంటర్నెట్ బిజినెస్ టీచర్

'డి' తగ్గుతోంది!

ఆశ్చర్యకరంగా, నేను ఇండియా నుండి తిరిగి బ్రిటన్ రాగానే నాకు విటమిన్-డి మరీ తక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది! ఇండియాలో డి విటమిన్ పుష్కలంగా లభిస్తుందని అనుకుంటారు. నిజానికి ఆ ఎండను తట్టుకోలేక ఎక్కువ సమయం కార్లలో, ఇళ్లలో గడుపుతారు. కాబట్టి ఇండియాలోని ప్రతి ఒక్కరూ దయచేసి మీ విటమిన్ డి స్థాయిలను పరీక్షించుకోండి. కోవిడ్ తర్వాత కూడా విటమిన్ డి తగ్గుదల బాగా ఎక్కువైంది.

– నవోమీ కాంటన్, లండన్ జర్నలిస్ట్

"నిన్ను నిన్నుగా.."



నా మతం మిమ్మల్ని ప్రేమతో, అవగాహనతో ఆలింగనం చేసుకుంటుంది. మీరు నా ప్రయాగ్‌రాజ్‌ని విడిచిపెట్టినప్పుడు మీరు దేశాయ్‌గా కాకుండా డిసౌజాగానే వెనుతిరుగుతారు. ఇది సనాతన ధర్మానికి అందం. హిందువుగా ఉన్నందుకు గర్వపడుతున్నాను.

– డాక్టర్ పూర్ణిమ, ప్రయాగరాజ్

చూపాల్సిన కృతజ్ఞత

మీ తల్లి తండ్రులు ధనవంతులు కాక పోయినా, మీరు నాణ్యమైన విద్యను పొందినట్లయితే, వారి త్యాగాల పట్ల కృతజ్ఞతతో ఉండండి.

– నిత్యశ్రీ, హెచ్.ఆర్.కన్సల్టెంట్

ఇన్ బాక్స్

మనవాళ్లకు భరోసా కావాలి!

ప్రపంచం ఒక గ్లోబల్ విలేజ్ అయిన తరుణంలో జనం మెరుగైన జీవనం గడపడానికి అవకాశాలు ఉన్న చోటుకు వెళ్లి జీవిస్తున్నారు. ప్రపంచంలోనే అధిక జనాభా ఉన్న భారతదేశం నుంచే అత్యధికంగా ఇతరదేశాలకు వలస వెళుతున్నారు. 2024 ఐక్యరాజ్యసమితి ప్రపంచ వలస నివేదిక (యూఎన్ వరల్డ్ మైగ్రేషన్ రిపోర్ట్) ప్రకారం కోటీ ఎనభై లక్షలమంది దాకా ఆ ఏడాది భారత్ నుంచి వలస పోయారు.



భారత విదేశాంగ శాఖ లెక్కల ప్రకారం 2024 మే నాటికి వివిధ దేశాల్లో ఉన్న భారతీయుల సంఖ్య దాదాపు మూడు కోట్ల 92 లక్షల మంది. ఇందులో రెండుకోట్ల 35 లక్షలమంది ఎన్ఆర్ఐలు ఉన్నారు. మిగతావారు భారతీయ సంతతికి చెందినవారు. ఇతర దేశాలతో పోల్చుకుంటే అత్యధికంగా (54 లక్షలు) అమెరికాలోనే పనిచేస్తున్నారు. ఇది అమెరికా జనాభాలో 1.6 శాతంగా ఉంది.

వ్యాపారాలు చేస్తూ, పన్నులు చెల్లిస్తూ అపరిమిత ఆదాయాన్ని అమెరికాకు సాధించి పెడుతున్నప్పటికీ అమెరికాలో ప్రెసిడెంట్ మారినప్పుడల్లా అభద్రతా భావంతో మనవారు కునారిల్లుతున్నారు. 47వ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ విదేశీయులకు అమెరికా గడ్డమీద జన్మించే పిల్లలకు జన్మతః లభించే పౌరసత్వాన్ని రద్దు చేస్తూ ఆర్డర్ జారీచేశారు. దీంతో అనేకమంది అమెరికాలో నివసిస్తున్న భారతీయ గర్భిణులు ట్రంప్ విధించిన గడువులోపు పిల్లల్ని బలవంతంగా కనడానికి ఆస్పత్రుల దగ్గర బారులు తీరారంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో అర్థమవుతుంది.

అమెరికాలోని ప్రవాస భారతీయులకు మన కేంద్ర ప్రభుత్వం ఆత్మస్థైర్యం కల్పించే చర్యలు తీసుకోవాలి. ప్రధాని నరేంద్ర మోదీకి డోనాల్డ్ ట్రంప్‌తో ఉన్న స్నేహం మనవారికి మేలు చేస్తుందేమో చూడాలి.

– ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్

నమ్మొద్దు బాబో... నంగనాచి కూటమిని!

అభిప్రాయం

అట్టాడ అప్పల్నాయుడు

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న కూటమి (డబల్ ఇంజన్) మాటలకు, చేతలకు మధ్య ఏమీ సంబంధ ముండదు. పార్లమెంటులో, అసెంబ్లీల్లో ఒకటి మాటాడతారు, ఇంకొకటి చట్టం చేస్తారు. ఒకో నాయకుడు ఒకో వ్యాఖ్యానం చేస్తాడు. ఒకరు ఎవరి మీదనో ఏదో ఆరోపణ చేస్తారు. మరొకరు ఆ ఆరోపణను సంశయించేట్టు మాటాడతారు. వీరే ఇలా ఉంటే వీరి తెర వెనక దర్శకులు వేరే ఏదో మాటాడతారు. గందరగోళం శృష్టించడం, జనాలను అయోమయంలో పడేయడంలో కూటమిలో జాతీయ, రాష్ట్రీయ గురువులే కాక విశ్వ గురువులూ ఉన్నారు.

తాజాగా విశాఖ ఉక్కు కర్మాగారానికి పద కొండు వేల నాలుగు వందల కోట్లు సహాయం అంటుంది కేంద్రం. డబల్ ఇంజన్‌లో భాగంగా రాష్ట్ర పాలకులు 'మాది ఉక్కు సంకల్పం' అంటా వంత పాట ఎత్తుకున్నారు. 'కూటమి ఘన చర్య ఇది' ఆనంటూ పాత పాలకుల వలననే విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల పాలయిందని రాజకీయ రాగం తీస్తున్నారు. నిజానికి ఇపుడు ప్రకటించిన ఈ ఆర్థిక సహాయం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఒడ్డెక్కించే సహాయమేనా?

సొంత గనులు లేకపోవడం, ఉత్పత్తికి తగిన మార్కెట్ సదుపాయం లేకపోవడం, పెట్టుబడుల లోపం వంటి ప్రధాన అంశాలు కారణాలు. వీటిని సమకూర్చని పాలకులే ప్రస్తుత పరిస్థితికి అసలు కారకులు. ఏమాత్రం విచక్షణతో ఆలోచించినా ఈ కారణాలు తెలుస్తాయి. ఒకవేళ ఆలోచనకు అందకపోయినా... ఆ కర్మాగార కార్మికులు వందలాది రోజులుగా ఉద్యమం చేస్తూ, విగ్యాపన పత్రాలిస్తూ, కడుపు కాల్చుకొని దీక్షలు చేస్తూ ఘోషిస్తున్నారు. ఆ ఘోష వింటే అర్థమౌతుంది.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ తప్పనిసరి పరిస్థితుల్లో... ఆర్థిక పెనుభారం నుండి కాపాడ

టానికి తీసుకున్న చర్యగా సమర్థించుకోడానికీ, మునుముందు డబల్ ఇంజన్ మోత మోగించడానికీ వేసిన వేటగాడి నూకలు ఈ పదకొండు వేల నాలుగు వందల కోట్లు. దీనితో ఉక్కు కర్మాగారం ఒడ్డున పడదు. బ్యాంకుల్లో అప్పులే పన్నెండు వేల కోట్లు ఉన్నాయి. ఉద్యోగుల జీతాల బకాయిలు ఉన్నాయి. మరికొన్ని తక్షణ బకాయిలకు ఈ కోట్లు ఖర్చవుతాయి. దానితో మళ్ళీ అప్పుల్లో, నష్టాల్లో మునిగే స్థితి కొద్దినాళ్ల లోనే వస్తుంది. అప్పుడు డబల్ ఇంజన్ ... 'చూశారా? నష్టాలను తప్ప లాభాలను ఉత్పత్తి చేయలేని కర్మాగారాన్ని సెంటిమెంట్‌తో ఎన్నాళ్ళు మోస్తాం? ప్రభుత్వ ధనం ఎన్నాళ్లు వృధా చేస్తాం? ప్రైవేటీకరించడమే పరిష్కారం' అని చెబుతుంది. ఈ సమర్థన కోసం చేసిన సాయం మాత్రమే ఇది. వందలాది రోజులుగా ఐక్యంగా కార్మికులు చేసే పోరాటాన్ని నిర్బంధాలతో, బలప్రయోగాలతో అణచివేయడం ఇప్పట్లో సముచితం కాదని డబల్ ఇంజన్ భావించడమే ఈ సహాయానికి కారణం.

నిజంగా ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటే సొంత గనులు ఏర్పాటు చేయాలి. విద్యుత్ ఛార్జీలు కూడా వసూలు చేయడం లేదంటున్న బాబు... కర్మాగారం తాలూకా ధర్మల్ విద్యుత్ విభాగాన్ని పునరుద్ధరిస్తే... తిరిగి కర్మాగారమే తమ అవసరాలు తీర్చుకొని, మిగిలిన దాన్ని రాష్ట్రానికిస్తుంది. అలాగే బ్యాంక్ రుణాలకు కొన్నాళ్లు గడువు ఇప్పించడం... లేదా ఆ రుణాన్ని ప్రభుత్వాల వాటాగా మార్చడం, 'స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా' (సెయిల్)లో విలీనం చేయడం వంటి చర్యలు మాత్రమే విశాఖ ఉక్కు కర్మాగార పరిస్థితిని చక్కదిద్దుతుంది. అపుడే అది లాభాల బాటలో నడుస్తుంది, దేశానికి సంపద సృష్టిస్తుంది. ఈ దిశగా చర్యలు ఉండాలని, ముందుగా 'విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించం' అని డబల్ ఇంజన్ ఒక అధికార ప్రకటన ఇవ్వాలని ఉక్కు కార్మికులే కాదు, తెలుగు ప్రజలంతా కోరుకుంటున్నారు. అంతదాకా కార్మికులారా... 'నమ్మొద్దు బా

సూర్య
విజయవాడ
బుధవారం
29 జనవరి 2025
4

సంపాదకీయం

editpage@suryaa.com

సౌర కుటుంబంలో భూగోళం ఒక ప్రత్యేక గ్రహం. జీవకోటి, నీటి ఊటల సంపదల నెలవు భూమాత. ధరిణిపై అత్యద్భుతాలు ఎన్నో, చూసే అవకాశాలు లేనివి ఎన్నో. "చూడగలిగిన వారికి చూసినంత" కనుల విందును వడ్డిస్తుంది నేల తల్లి. పారే సెలయేర్లు, నీలి సముద్రాలు అలల హొయలు. హరిత తివాచీలా పరిచినట్లు చెట్టు చేమలు. అపూర్వ మానవ కట్టడాలు, ఊహకందని సముద్ర జలాల పొట్టన దాగిన వింత జీవులు. జీవితాంతం చూసినా ఇంకా చూడాల్సినవే అధికం.

అలాంటి భౌగోళిక సహజ, చారిత్రక, మానవ సంబంధమైన అసంఖ్యాక అంశాలను పిల్లలకు, పెద్దలకు, విద్యావేత్తలకు, చారిత్రక నిపుణులకు, పర్యాటకులకు, అన్వేషులకు అవగాహన పరచడానికి ప్రతి ఏట 27 జనవరి రోజున "జాతీయ భౌగోళిక దినోత్సవం(నేషనల్ జియోగ్రాఫిక్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 27 జనవరి 1888న "జాతీయ భౌగోళిక సంఘం" ఏర్పడడంతో పాటు అదే రోజు "జాతీయ భౌగోళిక మ్యాగజీన్" ప్రారంభమైన నేపథ్యానికి గుర్తుగా 27 జనవరిన ఈ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా మారింది. జాతీయ భౌగోళిక దినం-2025 ఇతివృత్తంగా "రహస్యాల అన్వేషణ : భూగోళంపై దాగిన

భూగోళ అద్భుతాలను అన్వేషిద్దాం !

అద్భుతాల ఆవిష్కరణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. ఇప్పటి వరకు మనం చూడని, చూడలేని పర్యావరణ ప్రత్యేకతలు, అరుదైన జీవజాతులు, సాంస్కృతిక ఆచారవ్యవహారాలను చూసి, తరించి, జ్ఞానం పొంది జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి కృషి చేయాలనే అవగాహనను ప్రచారం చేయడమే ఈ దినోత్సవ ప్రత్యేకత అని అర్థం చేసుకోవాలి.

జాతీయ భౌగోళిక దినం వేదికగా మ్యూజియమ్ల సందర్శనం, వైజ్ఞానిక శాస్త్ర పరిజ్ఞానం, ప్రకృతి అందాల వేట, చారిత్రక ప్రదేశాల పరిచయం, మానవ వైవిధ్య సంస్కృతి సంప్రదాయాలను చర్చించడంతో పాటు చరిత్రకారులు, ప్రముఖ ఫోటోగ్రాఫర్లు, సాహసికులు, శాస్త్రవేత్తలను సముచితంగా సన్మానించడం లాంటి కార్యక్రమాలు జరగాలి. భౌగోళిక అద్భుతాలను నిరంతరం ఆవిష్కరిస్తున్న అన్వేషులను ఆరాదిద్దాం, వీలు చేసుకొని, టైమ్ చూసుకొని భౌగోళిక రహస్యాల గుట్టు విప్పుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

వన్నె తగ్గుతున్న పద్మాలు

గతంలో పద్మశ్రీ అన్నా , పద్మభూషణ్ అన్నా ఎంతోవిలువ ఉండేది. సమాజానికి రకరకాల సేవలుచేసిన వారికి గుర్తింపుగా ఇచ్చేవారు.రానురాను ఆ పద్మాలవన్నె తరిగిపోతున్నట్లుగా భావించాల్సివస్తుంది. ఆమధ్య క్రా బిళ్ళ ఆడుకునే వ్యక్తి సచిన్ టెండూల్కర్ కి భారతరత్న ఇచ్చారు . జనం ఆశ్చర్యపోయారు. ఇపుడు కుల సంఘ నాయకులకు ,ఆవారా గాళ్లకు ,మతోన్మాదులుకి పద్మశ్రీ లు ఇవ్వటంచూసి జనము నవ్వుకుంటలున్నారు. ఓట్లకోసం పద్మశ్రీలు ఇస్తున్నట్లుగా ప్రజలు అనుకుంటున్నారు.

2006 ప్రాంతంలో అమెరికాలో లాస్ ఏంజిల్స్ లో మాదుగుల నాగ పణి శర్మ అనేవ్యక్తి అక్కడి ఆడవారిచేత తన్నులు తిన్నాడు. అక్కడిఆడవారు ఆయనమీద కేసుపెట్టారు. నాగపణి శర్మ ఇండియాకు వచ్చి తనపై కేసుపెట్టినవారిని శపిస్తానని ప్రకటన ఇచ్చాడు. ఇపుడు ఆయనకు పద్మశ్రీ ఇచ్చారు. ఈపద్మశ్రీ ఎవరికోసం ఇచ్చినట్లు.? ప్రజాధనం ఇలా వృధాచేయ్యమని ఈ ప్రభుత్వానికి ఎవరు అధికారం ఇచ్చారు ? కనుక ఇలాంటివ్యక్తికి ఇచ్చిన " పద్మశ్రీ " ని రద్దుపరచాలి.

ఈప్రభుత్వం భేతాళ మాంత్రికులకు ,బాబాలకు స్వాములకు ప్రాధాన్యత ఇస్తున్నట్ల గా అనిపిస్తుంది. అశాస్త్రీయ-మైన పుష్కరాలకు ప్రభుత్వం ప్రాముఖ్యత యిస్తుంది. ప్రపంచము శాస్త్రసాంకేతిక రంగాలలో ఎంతోముందుకుపోతుంది.కానీ మనము మాత్రం వళ్లంతా బూడిదపూసుకొని ,వికృతాకారంతో కనిపించే నగ్నసాదువులకు వాళ్లొక అవతారపురుషుల్లా కీర్తించేస్తాయికి ఎగబాకుతున్నాము. సిగ్గుపడాలి.

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

దక్షిణ భారతదేశంలో సుప్రీం బెంచ్ అవసరమే...!

■ భౌగోళికంగా సుప్రీం కోర్టు దూరం ■ పెరుగుతు న్న పెండింగ్ కేసులు ■ సుప్రీం కోర్టు కు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాస ■ దక్షిణ భారత దేశ ప్రజల కు చాలా ఉపయుక్తం ■ బెంచ్ ఏర్పాటు తో తీర్పులు త్వరిత గతిన రావటానికి ఆస్కారం

-బొమ్మరగొని కిరణ్ ఫిషర్
7989381219

భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, దేశంలో మూడంచెల న్యాయ వ్యవస్థ మనకి ఉంది, అందులో జిల్లా కోర్టులు, హైకోర్టు లు, మరియు సుప్రీం కోర్టు, జిల్లా స్థాయిలో న్యాయం దొరకకపోతే, రాష్ట్ర హైకోర్టుకు అప్పీల్ కు వెళ్ళవచ్చు, హైకోర్ట్ లో న్యాయం దొరకపోతే అంతిమ న్యాయ స్థానం అయిన సుప్రీం కోర్టు కు వెళ్ళాల్సి వెళ్ళవచ్చు, ఇలా మూడు రకాలుగా మన దేశంలో న్యాయ వ్యవస్థ పని చేస్తుంది, అయితే సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వస్తె ఢిల్లీ కి వెళ్ళవలసి ఉంటుంది. అయితే ఎంతో మంది దక్షిణ భారతదేశ ప్రజలు సుప్రీం వెళ్ళాలంటే చాలా వ్యయ ప్రయాసలుతో కూడుకున్న పనిగా ఉంది ఆని చెప్పాలి

దేశ వ్యాప్తంగా జూనియర్ సివిల్ కోర్టు స్థాయి నుండి సుప్రీం కోర్టు వరకు ఏటా ఏటా పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయి, గత ఏడాదికి ఐదు కోట్లకు పైన కేసులు పెండింగ్ లోనే ఉన్నాయి, అందులో ముప్పై ఏళ్లకు పైబడిన కేసులు పై కోర్టు మరియు జిల్లా స్థాయిలో లక్షన్నర పైనే ఉన్నాయి, ఇందులో భూమి, ప్రాపర్టీ సంబంధిత కేసులు 66 శాతం మేర ఎక్కువగా ఉన్నాయి,ఒక్క సుప్రీం కోర్టు లోనే 80 వెలకు పైనే పెండింగ్ లో ఉన్నాయి, గత నాలుగేళ్లలో 14 వేలకు పైగా పెరిగాయి, ఇందులో ఎక్కువ శాతం సివిల్ నమోదు అవుతున్నాయి, దీనికి ప్రధాన కారణం గా జడ్జీల కొరత ఎక్కువగా కనిపిస్తుంది, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ కక్షి దారులు తిరుగుతూనే ఉన్నారు.

వాస్తవానికి సుప్రీం కోర్టు లో కేసు వేయాలని ఎంతో మంది కక్షిదారులకు ఉంటుంది, కానీ సుప్రీం కోర్టు ఉన్నది మాత్రం ఢిల్లీలో, అయితే దక్షిణ భారతదేశ ప్రజలు ఢిల్లీకి వెళ్లి అక్కడ ఉన్న వకీల్ పట్టుకొని కేసులు వెయ్యాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని చెప్పాలి, ఎందుకంటే ఉదాహరణ కు తమిళనాడు ప్రజలు వెళ్ళాలంటే తమిళనాడు నుండి, ఢిల్లీకి 2428 కిలోమీటర్లు ఉంది, అంటే దాదాపు ప్రయాణం విమానం లో వెళ్లిన ఖర్చు అధికంగా వస్తుంది, ఒకవేళ ట్రయిన్ లో వెళ్లిన మూడు నుండి నాలుగు దినాలు కనీసం పడుతుంది, వెళ్లి అక్కడ ఉన్న న్యాయవాదులను సంప్రదించి అక్కడ ఉండి, అక్కడ వాతావరణం పడకపోవడం మరియు, మళ్ళీ వాయిదలకు తిరగాలంటే పుణ్య కాలం కాస్త పూర్తి అయిపోతుంది, కాబట్టి అదే తంతు దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా పడమర దిక్కున ఉన్న రాష్ట్రాలకు సైతం చాలా కష్టమైన పనే అని చెప్పుకోవచ్చు, అటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం అని చెప్పవచ్చు.

దక్షిణ భారతంలో బెంచ్:

సుప్రీం కోర్టు మరొక బెంచ్ ను దక్షిణాన పెడితే దక్షిణ భారతదేశ ప్రజలుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని చెప్పొచ్చు, అందులో హైదరాబాద్ కేంద్రంగా పెడితే దక్షిణాన ఉన్న కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, రాష్ట్రాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఉంటారు కాబట్టి స్థానిక చట్టాలకు అవలలోకం చేసుకొని వెను వెంటనే తీర్పులు చెప్పే అవకాశం మెండుగా ఉంటాయి, గతంలో 2009 లో 229 వ "లా కమిషను రిపోర్ట్" కూడా రీజినల్ సుప్రీం కోర్టు బెంచ్ లు పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, అందులో హైదరాబాద్, కొలకత్తా, ముంబాయి, చెన్నై, లాంటి ప్రాంతాల్లో, రాజ్యంగేతర వంటి కేసులు వినడానికి పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, కాబట్టి సౌత్ లో బెంచ్ పెడితే సుప్రీం కోర్టు లో ఉన్న కేసులు అన్నీ ఆయా బెంచ్ లకు వెళ్లి తీర్పులు వెంటనే రావటానికి ఆస్కారం ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఎంతో మంది సుప్రీం కోర్టు వెళ్ళడానికి వీలు కలుగుతుంది, కాబట్టి దక్షిణ భారతదేశంలో మరో బెంచ్ పెట్టాలని కోరుకుందాం.

ప్రభుత్వ నిర్ణయాలు పేద బడుగుల పాలిట శాపాలు

■ రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అడుగులు ■ పథకాల పేర్లు, మంజూరు కార్డులపై సిఎం, పిఎం ఫోటోలెందుకు? ■ ప్రధాని ఇళ్ల పథకానికి ఇందిరమ్మ పేరేంటని బిజేపి అభ్యంతరాలు ■ అసలు రాష్ట్రాలకు నిధులే ఇవ్వబోమంటూ బండి ఫీంకారాలు కార్యక్రమాలలో తమ నేతల ఫోటోలు లేవంటూ పార్టీల గలాటాలు

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
9290826988

తెలంగాణ రాష్ట్రం లోని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే డబుల్ బెడ్ రూం లకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెడ్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.వెంటనే కేంద్ర మంత్రి గా ఉన్న బండి సంజయ్ స్పందిస్తూ పేదలకు ఇచ్చే ఇళ్ళకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరు పెడ్తామని అంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయమని ఖరాఖండిగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి పేరు అంటే వాళ్ళ పేరు పెట్టొద్దని చెప్పారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న రేషన్ కార్డులలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలు మాత్రమే ముద్రిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో తప్పకుండా ఉండాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాలకు రేషన్ కార్డులను పంపిణీ చేయకపోతే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తామే స్వయంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని చెప్పారు.

సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరు ఉచిత పథకాలు లేని పోని ఆశలు,ప్ర లాభాలకు గురిచేసి మోసం చేసి ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిందని అధికారం లోకి రాగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీ లను పూర్తిగా విస్మరించిందని విమర్శిస్తున్నారు.రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పిందని ఆచరణలో మాత్రం అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఉద్యోగులకు రావాల్సిన ఐదు డి.ఏలు పెండింగ్‌లో ఉన్నాయని,పి.ఆర్సీ గడువు ముగిసి సం వత్స రానికి పైగా అయినప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పి.ఆర్సీ ఇవ్వడం లేదని, పదవీ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పదవీ విరమణ తర్వాత వచ్చే బెనిఫిట్స్ కమ్యూటేషన్, గ్రాట్యుటీ, జీ.పి.ఎఫ్ మొదలైనవి ఏమి రావడం లేదని విమర్శిస్తున్నారు.

ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ఏ కార్యక్రమమైన రాజకీయ ప్రయోజనాల కోసమే తపిస్తున్నట్లు కన్పిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసే ఏ కార్యక్రమమైనా ప్రధాన మంత్రి పోటో లేదని బిజెపి నాయకులు గొడవ పడటం, బి.జె.పి.నాయకులు చేసిన కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పోటో లేదని కాంగ్రెస్ నాయకులు గొడవ చేయడం జరుగుతుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురించి బి.జె.పి. పార్లమె ంట్ సభ్యుడు చేసిన కామెంట్స్ (వ్యంగ్యంగా వ్యాఖ్యానిం చడం) వలన కాంగ్రెస్ నాయకులు బి.జె.పి.కార్యాలయం మీదకు లాఠీలు, జెండా కర్రలతో దాడులు చేయడం, దానికి ప్రతికార చర్యగా బి.జె.పి. నాయకులు కాంగ్రెస్ కార్యాలయం మీదకు దాడికి ప్రయత్నిం చారు.పోలీసులు అడ్డుకోవడంతో రాళ్ళను, ఇటుకలను ఇసురు కుంటూ పెద్ద గొడవ చేసారు.ఆ దృశ్యాలన్ని ఎలక్ట్రానిక్ మీడియా లో సోషల్ నెట్వర్కింగ్ వెబ్సైట్ లలో, వాట్సాప్ ట్విట్టర్ గ్రూపుల్లో వైరల్ గా మారింది.

ఈ విధంగా అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా అధికారంలో లేనప్పుడు మరో విధంగా మాట్లాడుతు ప్రజలను గందరగోళ పరుస్తున్నారు.నైతికులను, మహిళలను, నిరుద్యోగులను, ఉద్యోగ, ఉపాధ్యాయులను ప్రతిపక్ష పార్టీల నాయకులు రెచ్చగొట్టి ప్రజా ప్రయో జ నాలనుదెబ్బ తీసే విధంగా రాజకీయ పలుకుబడి సంపాదించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాలకు దక్కకుండా చేసే మీ రాజకీయాలను ఆపాలని కోరారు.

రణరంగం చేస్తాం,అగ్ని గుండం గా మారుస్తాం, ఐదు నిమిషాలు సమయం మిస్తే ఒక వర్గమే లేకుండా అంతం చేస్తాం అగ్ని రాజేస్తాం తడాఖా చూపిస్తాం,మా ప్రాంతంలో అడుగు పెడ్తే కాళ్ళు ఇరగగొడ్తాం, లొట్ట పీసు కేసులు,, లొట్ట పీసు ముఖ్యమంత్రి, ప్రజలను రెచ్చగొట్టి మా సత్తా చూపిస్తాం లాంటి రెచ్చగొట్టే మాటలతో తమ అనుచరులను ఇంకా రెచ్చగొడుతున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఇలా మాట్లాడటం మంచి పద్ధతి కాదు.

అన్యాయాన్ని నిలదీస్తున్న యువత

29 డిసెంబర్ 2024 ఆదివారం నాడు, బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కంబైన్డ్ (ప్రిలిమినరీ) పోటీ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ బీహార్ పోలీసులు యువతపై లాఠీ ఛార్జ్ చేశారు. పాట్నాలో నిరసన తెలుపుతున్న అభ్యర్థులను చెదరగొట్టేందుకు పోలీసులు వాటర్ క్యానన్లను కూడా ప్రయోగించారు.బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్రంలోని 912 కేంద్రాలలో డిసెంబర్ 13న ఇంటిగ్రేటెడ్ 70వ కంబైన్డ్ కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. అనేక కేంద్రాల్లో 3.28 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాష్ట్ర పరిపాలనలో పోస్టుల భర్తీకి ఈ పరీక్ష. ఏదేమైనప్పటికీ, పాట్నాలోని ఒక కేంద్రంలో పరీక్ష - బాపు పరీక్షా పరిసార్ - సెంటర్లో పేపర్ లీక్ అయిందనే నివేదికలు పరీక్షలకు అంతరాయం కలిగించడంతో రద్దు చేయబడింది. ఆ కేంద్రంలో పునఃపరీక్ష కోసం జనవరిలో కొత్త తేదీని ప్రకటించా రు.పరీక్షకు హాజరైన వందలాది మంది అభ్యర్థులు డిసెంబరు 18 నుండి పాట్నాలోని గార్దానీబాగ్ ప్రాంతంలో ఆందోళన చేస్తున్నారు, రాష్ట్రవ్యాప్తంగా పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్షను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొన్ని ఇతర కేంద్రాలలో కూడా ప్రశ్నపత్రం లీక్ అయిందన్న నివేదికల ఆధారంగా నిరసనలు జరిగాయి, అయితే ఇతర ప్రదేశాలలో ప్రశ్నపత్రాలను పంపిణీ చేయడంలో జాప్యం జరిగింది. అయితే బీపీఎస్సీ అధికారులు మాత్రం ఒకే ఒక కేంద్రంలో లీక్ను అంగీకరించారు.దాదాపు 2 వారాల నిరసనల తర్వాత డిసెంబర్ 29న నిరసనకారులు ముఖ్యమంత్రి కార్యాల యానికి మార్చ్ నిర్వహించారు. నిరసన తెలుపుతున్న అభ్యర్థులు ముఖ్యమంత్రిని కలవాలని డిమాండ్ చేశారు మరియు ఆయన తమను కలిసే వరకు తమ నిరసనలు కొనసాగించాలని నిర్ణయించు కున్నారు. మార్చ్ను భగ్నం చేసేందుకు పోలీసులు ఆందోళనకా రులపై లాఠీలు, బాష్పవాయువులతో దాడి చేశారు.

యువత కోపం,నిరాశ చాలా లోతైనది. పరీక్ష పేపర్ లీక్కు సంబంధించిన ప్రతి సంఘటన యువత జీవితాల్లో విధ్వంసం కలిగిస్తుంది. అటువంటి ప్రతి సందర్భంలో, లక్షల మంది అభ్యర్థులు కొన్ని వందల ఉద్యోగ ఖాళీలకు అర్హత సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. యువత వారి కుటుంబాలు ఈ పరీక్షలకు సిద్ధం కావడానికి ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి కోచింగ్ తరగతులకు పెద్ద మొత్తం లో డబ్బు ఖర్చు చేస్తాయి. అధికారుల అండదండలతో పని చేసే ఈ పరీక్ష పేపర్ లీకేజీల్లో నేర గాళ్ల ముఠాలు, భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్న సంగతి తెలిసిం దే. అభ్యర్థులు తమ ప్రయత్నాలన్నీ ఫలించలేదని తెలుసుకున్నప్పుడు నిస్సహాయంగా భావిస్తారు. ఉద్యోగం కోసం నిరాశాజనకమైన ఆశతో మళ్లీ వేదనను అనుభవించాల్సి వస్తుంది.ముఖ్యమంత్రి నుండి జవాబు దారీతనం కోరే హక్కు యువతకు ఉంది. నిరసన తెలుపుతున్న యువతపై పోలీసుల అణచివేతకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించాలి. లక్షలాది మంది యువత జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసినందుకు ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాలి.

యువత ఎదుర్కొంటున్న భారీ నిరుద్యోగం మరియు భయంకరమైన అనిశ్చిత భవిష్యత్తు మన దేశంలో ప్రబలంగా ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క ఫలితం. ఈ వ్యవస్థ పాలక పెట్టుబడిదారీ వర్గ లాభాలను పెంపొందించడానికి మాత్రమే పనిచేస్తుంది. ప్రజల జీవనోపాధి భద్రతపై ఎలాంటి ఆందోళన లేదు. రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీలు పాలక వర్గం సేవలో పనిచేస్తాయి. పాలకవర్గం యువతకు మంచి నాణ్యమైన విద్య, శిక్షణ ఉపాధిని కల్పించడంలో ఆసక్తి , సామర్థ్యం కలిగి ఉండదు.విద్య, జీవనోపాధి, అందరికీ సురక్షితమైన భవిష్యత్తు కల్పించే భరోసా కల్పించాలి.

పరీక్ష పేపర్ లీక్ చరిత్ర : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) ప్రశ్నపత్రం లీక్ కావడం ఇదే తొలిసారి కాదు. ఇది అంతకుముందు మే 8, 2022న జరిగింది మరియు దానిని రద్దు చేయాల్సి వచ్చింది. అంతేకాదు ప్రశ్నపత్రం లీక్లు దేశవ్యాప్తంగా సర్వసాధారణంగా మారాయి. భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, అదేవిధంగా పడమర దిక్కున ఉన్న రాష్ట్రాలకు సైతం చాలా కష్టమైన పనే అని చెప్పుకోవచ్చు, అటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం అని చెప్పవచ్చు.

పాట్నా మరియు దేశవ్యాప్తంగా ఇతర ప్రదేశాలలో నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్) 2024 పేపర్ లీక్ కేసు అత్యంత ఇటీవలి మరియు అపఖ్యాతి పాలైన కేసు. ఇది వ్యవస్థీకృతం కాదనే కారణంతో రద్దు లేదా పునఃపరీక్షను రద్దు చేయడాన్ని సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.2023లోనే పబ్లిక్ పరీక్షల ప్రశ్నా పత్రాల్లో కనీసం 10 పేపర్ లీక్లు జరిగాయి. ఇది అన్ని రాష్ట్రాలలో జరిగింది మరియు జరుగుతూనే ఉంది. ఇక్కడ కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ యొక్క హిందీ ప్రశ్నపత్రం మరియు అసిస్టెంట్ ఇంజనీర్ రిక్రూట్మెంట్ పరీక్ష యొక్క పేపర్ లీక్ అయ్యాయి, ఇది చివరికి వారి రద్దుకు దారితీసింది. ఆ సంవత్సరం, అస్సాం - హైస్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పరీక్షలు, మహారాష్ట్ర - హయ్యర్ సెకండరీ సర్టిఫికేట్ మ్యాథమెటిక్స్ పేపర్ మరియు రాజస్థాన్ ఎలిమెంటరీ టీచర్స్ పరీక్షా పత్రం, ఇతర ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయి. పరీక్షా పత్రాల లీక్ల సంఖ్య పెరుగుతుండడం ప్రస్తుత వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన సమస్యను సూచిస్తుంది.

ఆళవందార్ వేణు మాధవ్
8686051752

ప్రజాసంక్షేమమే ఊపిరిగా సేవలు అందిస్తున్న వార్తాపత్రికలు !

(29 జనవరి "భారతీయ వార్తా పత్రికల దినోత్సవం" సందర్భంగా)

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్ చదివితే ఆ మజానే వేరు. దిన పత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతిదినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమార్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్ సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి.

భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూలంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు.

భారత తొలి వార్తాపత్రిక 'హిక్కీస్ బెంగాల్ గెజిట్': మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్ అగస్టస్ హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్ బెంగాల్ గెజిట్" అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది. అందువల్లనే "భారతీయ వార్తాపత్రికల పితామహుడి(ఫాదర్ ఆఫ్ ఇండియన్ న్గాయూ పేపర్స్)"గా జేమ్స్ అగస్టీన్ హిక్కీని పిలవడం జరుగుతున్నది.

వార్తాపత్రికల ప్రాధాన్యం: ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరుగకుండా 'వాచ్డాగ్' వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీవితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనాలకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చె

ట్రంప్ 2.0 గడబిడ

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక దూకుడు పెంచారు. సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటూ పారుగు దేశాలకు వణుకు పుట్టిస్తున్నారు. అక్రమంగా అమెరికాలో తలదాచుకుంటున్న వారికి నిద్రలేని రాత్రులు చేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి రావడంతో ట్రంప్ 2.0 పాలన మొదలెట్టారు. అన్ని విషయాల్లోనూ 'అమెరికా ఫస్ట్' అనే సిద్ధాంతంతో నిర్ణయాలు తీసుకుంటున్న ట్రంప్ తీరుతో భారత్‌తో పాటు అనేక దేశాల్లో కలవరం మొదలైంది. ఎన్నికల హామీలను నిలబెట్టుకునేందుకు ఇప్పటికే అన్ని ప్రయత్నాలు మొదలుపెట్టారు. పగ్గాలు చేపట్టిన మొదటిరోజే తన మార్క్ స్పష్టంగా కనిపించాలని కీలకమైన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకాలు చేసి తేనెతుట్టె కదిపారు. ఇప్పటికే అనేక దేశాలకు వార్నింగ్ ఇచ్చాడు. డ్రగ్స్, అక్రమ వలసలను కెనడా ప్రభుత్వం కట్టడి చేయకపోతే.. ఆ దేశంపై 25 శాతం పన్ను విధిస్తామని చెప్పి కలకలం రేపారు.

జిన్‌పింగ్, పుతిన్, ట్రంప్‌కు తేడా ఎక్కడ?

పనామా కాలువ అమెరికాకే చెందుతుందంటూ ట్రంప్ చేసిన కామెంట్స్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఎందుకంటే.. చైనా, రష్యా దేశాల చర్యల కంటే అమెరికా ఏవిధంగా మెరుగైంది? ఉక్రెయిన్ తమదే అని కొన్నేళ్లుగా పుతిన్ దానిపై యుద్ధం చేస్తుంటే.. తైవాన్ మాదే అని చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ కూడా వాదిస్తున్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా పనామా, గ్రీన్ ల్యాండ్‌లను సైనిక చర్యలతో స్వాధీనం చేసుకుంటామని చెప్పడం ఎంతవరకు సమంజసం. ఆ రెండు దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకునే అమెరికా... ఇప్పుడు పనామా కాలువ, గ్రీన్ ల్యాండ్ విషయంలో ఏం నిర్ణయం తీసుకుంటుంది అనేదే ఇక్కడ కీలకం. ఒకవేళ ఈ రెండు ప్రాంతాలను టచ్ చేస్తే.. అప్పుడు చైనా, రష్యాలాంటి దేశాలను వేలెత్తి చూపే అవకాశం ట్రంప్‌కు అస్సలు ఉండదు.

ట్రంప్ దెబ్బకు, కెనడాలోని రాజకీయ పరిస్థితులతో ఉక్కిరిబిక్కిరైన జస్టిన్ ట్రూడో రాజీనామా చేయాల్సి వచ్చింది. కెనడాను 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం చేయాలని ట్రూడోకు షరతు విధించారు. ప్రమాణస్వీకారం చేయకుండానే చుట్టుపక్కల దేశాలు.. మిత్రులతో గిల్లికజ్జాలు మొదలుపెట్టిన ట్రంప్.. ఇతర దేశాల భూభాగాలను అమెరికాలో కలపాలంటూ డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఆ మధ్య కెనడా, మెక్సికో, పనామా, డెన్మార్క్‌ను కూడా టచ్ చేసి, ఆ దేశాలకు కంట్లో నలుసుగా మారారు.

గల్ఫ్ ఆఫ్ మెక్సికో

చుట్టుపక్కల దేశాలతో గిల్లికజ్జాలు మొదలుపెట్టిన ట్రంప్.. గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును అధికారికంగా గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చారు. దీంతోపాటు నార్త్ అమెరికాలోని ఎత్తైన అలస్కన్ శిఖరం డెనాలిని మౌంట్ మెకిన్లీగా మార్చారు. అయితే, పేరు మార్పును సూచించాలని జియోలాజికల్ సర్వేకు ట్రంప్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ.. అంతర్జాతీయంగా ఇది అంత ఈజీగా సాధ్యం కాదని తెలుస్తోంది. నార్త్ అమెరికాలో దాదాపు ఆరు లక్షల చదరపు మైళ్ల సముద్రాన్ని గల్ఫ్ ఆఫ్ మెక్సికోగా పిలుస్తుంటారు. ప్రపంచంలోనే 9వ అతి పెద్ద జల వనరు కూడా ఇదే. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రదేశం అత్యంత కీలకమైంది. ఈ ప్రాంతంలో అమెరికాలో ఉపయోగించే సగానికి పైగా శుద్ధి చేసిన గ్యాస్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. అమెరికాలో వినియోగించే 40 శాతం మత్స్యసంపద కూడా ఇక్కడే దొరుకుతోంది. అందుకే ఈ ప్రాంతానికి చాలా ప్రాముఖ్యత ఉండడం వల్లే ట్రంప్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్ విషయంలో డెన్మార్క్ మహిళా ప్రధాని మెటె ఫ్రెడరిక్‌సన్‌కు ఫోన్‌లో బెదిరింపులకు దిగారు.

అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

చెప్పినట్టుగానే అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపుతుండడం కీలక అంశంగా మారింది. అక్రమ వలసదారుల్ని గుర్తించే క్రమంలో గురుద్వారాలనూ వదలడం లేదు. ఇప్పటికే ట్రంప్ యంత్రాంగం వందలమంది అక్రమ వలసదారులను అరెస్టు చేసి, వారి దేశాలకు సైనిక విమానాల్లో బలవంతంగా పంపించి వేస్తోంది. కానీ, వారిని పంపించే విధానం పైనే అభాసుపాలవుతోంది అమెరికా. ఎందుకంటే అరెస్ట్ అయినవారంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాలు వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే అని అమెరికా చెబుతోంది. తమ పౌరులకు సంకెళ్లు వేసి ప్రత్యేక విమానాల్లో తీసుకురావడంపై ఇప్పటికే బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలా చేయడం వల్ల వారి ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లే అవుతుందన్న విషయాన్ని ట్రంప్ మర్చిపోతున్నారా.. తెలియడం లేదు.

జన్మతః పౌరసత్వ చట్టం

ట్రంప్ రెండోసారి అధ్యక్షుడైన వెంటనే జన్మతః పౌరసత్వ చట్టాన్ని రద్దు చేసి.. కాక రేపారు. ఇది విదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడినవారిపై తీవ్ర ప్రభావితం చూపిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందినవారు తమ పిల్లలు అమెరికన్ పౌరసత్వం పొందాలని కలలు కనేవారికి ట్రంప్ నిర్ణయం కంట్లో కారం పడినట్లైంది. ఓవైపు యుద్ధాల ముగింపు కోరుకుంటున్న ట్రంప్.. కొన్ని దేశాలకు ఆర్థిక సాయం నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. వివిధ దేశాలకు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చి పడేశారు. రష్యాతో యుద్ధంలో చిక్కుకున్న ఉక్రెయిన్‌కు కూడా ఆర్థిక సాయం నిలిపివేసి, జెలెన్ స్కీకి షాక్ ఇచ్చారు. ఇటు బంగ్లాదేశ్‌కు కూడా అంతే పనిచేశారు. ఎందుకో మరి ఇజ్రాయెల్, ఈజిప్ట్ దేశాలకు మాత్రం సైనిక బలగాల పెంపు కోసం అందించే నిధులకు మినహాయింపులు ఇచ్చి.. ఆ దేశాల పట్ల గొప్ప మనసు చాటుకున్నారు ట్రంప్.

తెరపైకి రహస్య ఫైళ్లు

ప్రస్తుతం ట్రంప్ తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ఎంతవరకు అమలు అవుతాయన్నదే ఇక్కడ ప్రశ్న. ఎందుకంటే కొన్నింటికి టెక్నికల్ అంశాలు చాలా ముడిపడి ఉన్నాయి. వాటిని ఇప్పట్లో పరిష్కరించడం అంత ఈజీ కాదు. దానికి చాలా టైమ్ పడుతుంది. ఈలోపు కోర్టుల్లో పిటిషన్లు దాఖలైతే అంతే సంగతి. అప్పుడెప్పుడో ప్రపంచమంతటా సంచలనం సృష్టించిన అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్.కెనెడీ, ఆయన సోదరుడు, సెనేటర్ రాబర్ట్ ఎఫ్.కెనెడీ, పౌర హక్కుల నాయకుడు మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ హత్యలకు సంబంధించి త్వరలో సంచలన నిజాలు బయటపెడతానని చెప్పి.. ట్రంప్ కొత్త చర్చకు తెరలేపారు. వారి హత్యోదంతాలకు సంబంధించిన రహస్య ఫైళ్లన్నింటినీ బహిర్గతం చేయాలంటూ తన టీమ్‌కు ఆదేశాలిచ్చారు. గతంలో జరిగిన హత్యలకు తాలుకు సంబంధించిన సాక్ష్యాధారాలు ఇప్పటికీ ఉన్నాయా లేదా అనేది పెద్ద మిస్టరీ. అమెరికా దర్యాప్తు సంస్థలు మళ్లీ మొదటి నుంచి విచారణ మొదలుపెడితే అది ఎప్పటికి పూర్తయి.. రిపోర్టు బయటకు వస్తుందనేది అంతుచిక్కని విషయం.

అధ్యక్ష పీఠంపై మూడోసారి..

చైనా, రష్యా అధ్యక్షులు తమ దేశాల రాజ్యాంగంలో మార్పులు తీసుకొచ్చి జీవితాంతం వారే పరిపాలన చేస్తున్నారు. ఇదేవిధంగా ట్రంప్ కూడా మూడోసారి అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు రావడం డెమొక్రటిక్ పార్టీ నేతలను ఆందోళనకు గురి చేస్తోంది. వాస్తవానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తి అయినా రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవిని నిర్వహించడానికి వీల్లేదు. దీన్ని మార్చేసి మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేలా రాజ్యాంగాన్ని సవరించాలంటూ రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టడం చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఇది ఆమోదం పొందితే ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది. ట్రంప్ కలగంటున్నట్లు మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాలి. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు రాష్ట్రాల ఆమోదం పొందడం అంత సులువు కాదు. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తరవాత ఇటువంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు. దీన్ని సవరించడం ట్రంప్‌కు సులువు కాదు.



- ఉపేందర్ పెండెం, సీనియర్ జర్నలిస్ట్

పిల్లల చదువులకన్నా.. పెళ్లిళ్లకు
రెట్టింపు ఖర్చు చేస్తున్నాం!

భారతదేశంలో ఏడాదికి 10 మిలియన్ల వివాహాలు జరుగుతున్నాయి. సాలీనా రూ.10.7 లక్షల కోట్ల వివాహ పరిశ్రమ ఖర్చులు ఉంటూ, ప్రపంచ దేశాల్లోనే భారత వివాహ పరిశ్రమ 2వ అతి పెద్దది అని ఇటీవల జూఫ్రీస్ సంస్థ విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. భారతీయులు ఆహారం ఖర్చుల తర్వాత అత్యధిక ఖర్చు పెళ్లిళ్లలో పెడుతున్నారని, తమ పిల్లలు పాఠశాల నుంచి పీజీ వరకు విద్యాభ్యాసానికి వెచ్చించే ఖర్చుల కంటే రెట్టింపు ఖర్చులను వారి వివాహాల సమయంలో చేస్తున్నట్లు వివరించారు. నేటి ఆధునిక పెళ్లిళ్లలో ఎంగేజ్‌మెంట్, ప్రీవెడ్డింగ్ షూట్‌లు, హల్దీ మంగళ స్నానాలు, మెహందీ అలంకరణలు, సంగీత్ సరదాలు లాంటి పలు సంబరాలతో వారం పది రోజుల పాటు ఆర్భాటంగా వివాహాలు చేయడం చూస్తున్నాం.

భారత్‌లో నాలుగో అతి పెద్ద పరిశ్రమ

ఎకానమిస్టుల వివరాల ప్రకారం భారత దేశంలో వివాహ పరిశ్రమ నాలుగో అతి పెద్దదిగా వర్గీకరించారు. వివాహ పరిశ్రమ ద్వారా మిలియన్ల ఉద్యోగాలు లభిస్తున్నాయని, చాలామంది భారతీయ తల్లిదండ్రులు తమ ఆదాయాలను మరిచి గొప్పల కోసం, తమ స్థాయి సంపదలను ప్రదర్శించడానికి వివాహాలను అతి ఆడంబరంగా, అనవసర ఖర్చులతో పెళ్లిళ్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది. కరోనా విపత్తు మేఘాలు తొలగిన తర్వాత గత 3 ఏండ్లలో పెళ్లి ఖర్చులు విపరీతంగా పెరగడం, డిజిటల్ టెక్నాలజీ రాకతో కొత్త కొత్త విచిత్రాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. భారతీయులు నిర్వహించే వివాహాల్లో సగటున రూ. 12.7 లక్షల ఖర్చు చేస్తున్నట్లు, మన తలసరి జిడిపితో పోల్చితే ఐదు రెట్లు అధికంగా నమోదు అవుతున్నట్లు వివరించబడింది.

డెస్టినేషన్ మ్యారేజెస్ ఇన్ ఇండియా

సాధారణ కుటుంబాలు నిర్వహించే ఇంటిముందు పందిరివేసి చేసే పెళ్లిళ్ల నుంచి విశాలమైన ఫంక్షన్ హాల్ వివాహాలకు తోడుగా దేశ విదేశాల్లో నిర్వహించే విలాసపంతమైన 'డెస్టినేషన్ వెడ్డింగ్'లను కూడా నేడు చూస్తున్నాం. 2023 నవంబర్ డిసెంబర్ ముహూర్తాల్లో 3.5 మిలియన్ల వివాహాలు జరిగాయని, వాటిలో రూ.4,74,000 కోట్లు ఖర్చు పెట్టారని వివరించారు. నేటి సమాజంలో దేశ విదేశాల్లో కనీసం రూ. 18 మిలియన్ల ఖర్చుతో డెస్టినేషన్ మ్యారేజీలను చేయడంతో మన ప్రధానమంత్రి మోదీ 'వెడ్ (వెడ్డింగ్) ఇన్ ఇండియా'అనే నినాదమిచ్చి తమ పిల్లల వివాహాలను దేశంలోనే అద్భుత వేదిక మీద చేయాలని విజ్ఞప్తి చేసేవరకు పరిస్థితి రావడం ఆశ్చర్యకరం. మన దేశంలోని రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, హర్యానా, కేరళ, గోవా రాష్ట్రాల్లో ఇప్పటికే డెస్టినేషన్ వివాహాలు అధికంగా జరగడం గమనించారు.

వివాహ వ్యవస్థలో వివిధ సేవలు

భారతీయ వివాహానికి అవుతున్న మొత్తం ఖర్చులో 30 శాతం భోజనాలు, ఫంక్షన్ హాల్‌కు, 19 శాతం కానుకలకు, 14 శాతం డెకరేషన్‌కు, 12 శాతం ఈవెంట్ ప్లానింగ్‌కు, 8 శాతం హనీమూన్ ప్రయాణాలకు, 9 శాతం లాజిస్టిక్స్‌కు, 3 శాతం ఫోటో, వీడియోగ్రఫీలకు, 2 శాతం ఆహ్వానాలకు, 3 శాతం మేకప్‌లకు వ్యయం చేస్తున్నారు. ఇదే కాకుండా బంగారు ఆభరణాలు, పెళ్లి జంట వస్త్రాలకు ఖర్చు అదనంగా, అధికంగా అవుతున్నాయి. భారత్‌లో జరుగుతున్న వివాహాలతో సంబంధం ఉన్న హోటల్స్, ఫంక్షన్ హాల్స్, హాస్పిటాలిటీ, టూరిజమ్, రిటైల్, టెక్నాలజీ, లాజిస్టిక్స్ లాంటి రంగాలు కూడా మనగలుగుతున్నాయి. భారతీయ వివాహ వ్యవస్థతో దేశ ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతున్నది. వివాహ పరిశ్రమతో ఉద్యోగ కల్పన, ద్రవ్య వినిమయాలు, సంబంధిత రంగాలు పెరుగుతున్నాయి. అయితే, కుటుంబ ఆదాయ పరిస్థితులను బట్టి వివాహాల ఖర్చులను పరిమితం చేయడం శ్రేయస్కరం.

- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి

ఏఐ టెక్నాలజీ లాభ, నష్టాలపై
అధ్యయనం జరగాలి!



మానవ చరిత్రలో మైలురాయి ఆవిష్కరణగా ఖ్యాతి పొందనున్నది ఏఐ విప్లవం. 2024 నుంచి ఏఐ సాంకేతిక రంగంపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చల్లో.. అనేక ప్రశ్నలు, సందేహాలు, పొంచి ఉన్న ప్రమాదాలపై భిన్నమైన వాదనలను వినిపిస్తున్నాయి. రోజురోజుకు వివిధ రంగాల్లో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం మార్పులు, మనిషిపై దాని ప్రభావం, సమాజంలో ఏఐ కొత్త ఆవిష్కరణలు సరికొత్త చర్చకు దారితీస్తున్నాయి. సాంకేతిక రంగాల్లో ఇప్పటికే ఎన్నో అద్భుతాలను సృష్టించిన మైక్రోసాఫ్ట్, టెస్లాలాంటి సంస్థల అధినేతలు బిల్‌గేట్స్, ఎలాన్ మస్క్ లాంటి ప్రపంచ కుబేరులు ఏఐ రంగంలో ఆసక్తిని చూపడం, పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టడమే కాకుండా ఏఐ ప్రభావం వాటి శక్తి సామర్థ్యాలపై కీలక వ్యాఖ్యలు చేయడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రపంచ కార్పొరేట్ మార్కెట్ శక్తులన్నీ ఏఐ రంగంలో భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. కృత్రిమ మేధోశక్తి ప్రభావం మానవ జీవితాలను ఎంతగానో ప్రభావితం చేయనుంది.

వైద్య రంగంలో ఏఐ టెక్నాలజీ

వైద్యరంగంలో ఏఐ టెక్నాలజీ వాడకం అధికం కానుంది. ఔషధ పరిశోధన, రోగ నిర్ధారణ, భయంకరమైన వ్యాధుల నివారణలో కృత్రిమ మేధ పరిశోధనలు ముమ్మరం అవుతున్నాయి. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలలో రోబోటిక్ సర్జరీలు ప్రారంభమయ్యాయి. రోబో సర్జరీల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక సంచలనాలకు తెరతీస్తోంది. ప్రధానంగా గుండె, మూత్రపిండాలు, కాలేయం, మెదడులాంటి కీలక అవయవాల శస్త్రచికిత్సలో రోబోలు కీలకంగా మారాయి. ముఖ్యంగా బయో మెడికల్, ఇంజినీరింగ్ రోబోటిక్స్ విద్యలకు ఏఐ టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుడడంతో విద్య, వైద్యరంగాలలో కొత్త విప్లవానికి నాంది పలికింది. ఏఐ టెక్నాలజీని విస్తృతంగా వాడుతున్న మరో కీలకరంగం రక్షణ శాఖ. భారతీయ రక్షణశాఖలోని మిలిటరీ ఇంజనీరింగ్‌లో ఏఐ టెక్నాలజీ రాకతో యుద్ధ రీతులే మారనున్నాయి. భవిష్యత్తులో రోబోలని, రోబో బెటాలియన్ మిలిటరీలో ప్రవేశపెట్టేందుకు ఇప్పటికే అనేక దేశాలు పరిశోధనలు పూర్తి చేసుకున్నాయి. ఇజ్రాయెల్ లాంటి దేశాల్లో మిలిటరీ టెక్నాలజీని ఇప్పటికే ప్రవేశపెట్టింది. ప్రపంచంలో అత్యంత మిలిటరీ టెక్నాలజీ ఉన్న దేశంగా ఇజ్రాయెల్ అగ్రభాగాన నిలిచింది . తాజాగా ఉక్రెయిన్ , రష్యా మధ్య జరుగుతున్న యుద్ధంలోనూ టెక్నాలజీదే పెద్ద పాత్రగా మారుతున్నది.

మానవ గతిని మలుపు తిప్పనున్న ఏఐ

ప్రపంచ కార్పొరేట్ దిగ్గజం ఎలాన్ మస్క్ తన సొంత శాటిలైట్ ఇంటర్నెట్ కనెక్టివిటీని ఉక్రెయిన్ కు అందివ్వడంతో మళ్లీ ఉక్రెయిన్ ప్రపంచంతో కనెక్టివిటీలోకి వచ్చింది. ఏఐ టెక్నాలజీతో ఎంతటి ఉపయోగాలు ఉన్నాయో అదే రీతిలో నష్టాలు ఉన్నాయని కొంతమంది శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మానవ మేధస్సుపై ఏఐ ప్రభావంతో మనిషి తన మస్తిష్కంలోని సహజత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని కొంతమంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డేటా స్టోరేజీతో మన ఆలోచన శక్తి సన్నగిల్లుతుందని ఇది భవిష్యత్తులో భారీ మేధో విధ్వంసానికి కారణం అవుతుందని నిపుణుల అభిప్రాయం. ఏఐ టెక్నాలజీని మనిషే ఆపరేట్ చేసే పరిస్థితి ఉండటంతో అది సంఘవిద్రోహ శక్తుల చేతిలోకి వెళితే అది మానవ హననానికి దారి తీసే అవకాశాలు లేకపోలేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యంత్రానికి విచక్షణ జ్ఞానం ఉండదు. కాబట్టి అది మనిషి ఇచ్చే ఆదేశాలని బట్టి పనిచేస్తుంది. ఏరంగాల్లో ఏఐ టెక్నాలజీ అవసరం ఉన్నది. ఏ రంగాల్లో అవసరం ఉండదన్న దానిపై లోతైన అధ్యయనం జరగాలి. ఏది ఏమైనా ప్రపంచంలో విద్యుత్ తర్వాత విప్లవాత్మక టెక్నాలజీ ఏఐ మాత్రమే. మానవ వికాసానికి, అభివృద్ధికి టెక్నాలజీ ఉపయోగపడితే అది యావత్ ప్రపంచ అభివృద్ధికి ఒక ముందడుగు.



- దొమ్మాట వెంకటేశ్, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

మహా కుంభమేళా భారతదేశ సాంస్కృతికపరమైన పవిత్ర పండుగ. త్రివేణి సంగమంలో స్నానం చేయడం వల్ల ఆధ్యాత్మిక, మానసిక చైతన్యాన్ని మేల్కొల్పే భావన కలుగుతుంది. గంగా నది నిరంతర ప్రవాహం ఈ దేశ పవిత్రమైన ఆత్మకు చిహ్నం. కుంభమేళా వైభవం, దైవత్వం చాలా శక్తిమంతమైనది. అందరూ దీనిలో భాగస్వాములవ్వాలి.

- కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రి

వయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కోశాధికారి విజయన్, ఆయన కుమారుడి ఆత్మహత్యపై దర్యాప్తు చేయడానికి కాంగ్రెస్ ఓ కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ కమిషన్ నివేదిక అందిన తర్వాత పార్టీ తగిన చర్యలు తీసుకుంటుంది. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చాం.

- ప్రియాంక గాంధీ, వయనాడ్ ఎంపీ



సాధారణ రోజులతో పోలిస్తే ప్రయాగ్‌రాజ్‌కు విమాన టిక్కెట్ల ధరలు అసాధారణంగా భారీగా పెరిగాయి. మహా కుంభమేళాకు వెళ్లాలనుకునే భక్తులందరి తరపున నేను కేంద్రాన్ని కోరేదేమిటంటే.. విమానయాన సంస్థలు, అధిక రుసుములు వసూలు చేయకుండా నియంత్రించాలి. కుంభ మేళాకు హాజరయ్యే ప్రతి ఒక్కరికీ విమాన ప్రయాణ ధరలు అందుబాటులో ఉండాలి.

- రాఘవ్ చద్దా, ఆప్ ఎంపీ

పసుపు బోర్డు సాధన
రైతుల విజయం

భారతదేశంలో పసుపు రెండు వేల సంవత్సరాలుగా ఒక అద్భుత ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దకంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు తమ నిత్యజీవితంలో ఏ శుభకార్యమైనా పసుపుతోనే ప్రారంభిస్తారు. భారతదేశంలో పసుపు లేని ఇల్లు ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. రైతు అనుకుంటే పంట పండించడమే కాదు, పంటకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బోర్డు ఎలా సాధించుకోవాలో కూడా తెలుసు. పసుపు బోర్డు సాధించి చూపించిన నిజామాబాద్ రైతులు దేశవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు ఆదర్శం. పసుపు బోర్డు కోసం 2006లో మొదలైన పోరాటం 2 దశాబ్దాలుగా అలుపెరగకుండా జరిగింది. నేడు సగర్వంగా పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసుకోవడం రైతుల విజయానికి నాంది. పసుపు బోర్డు సాధనలో వారు చూపిన తెగువ ఎనలేనిది. 2019 లోకసభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు నిజామాబాద్ ఎంపీ గా పోటీచేయడానికి నామినేషన్ వేయడం. వీరికోసం ఏకంగా ఒక్కో బూత్‌లో 12 ఈవీఎం మిషన్లు వాడాల్సి వచ్చింది. వీరు దాదాపు లక్ష ఓట్లు పొందడం ఆ ప్రాంతంలో పసుపు బోర్డు డిమాండ్ ఎంత బలంగా ఉందో అనడానికి నిదర్శనం. అంతే కాకుండా వారణాశిలో 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి మోదీపై పోటీకి దిగారు. 2014 లోక్ సభ ఎన్నికల్లోకూడా దాదాపు 27 మంది రైతులు పోటీచేశారు. పొలాల్లో పంటలు పండించడమే కాదు, రాజకీయ చతురత కూడా ప్రదర్శించగలం అని నిరూపించారు పసుపు రైతులు.

దేశవ్యాప్తంగా పంటలకు ప్రత్యేక బోర్డులు

కాఫీ బోర్డు: దీనిని 1942లో బెంగళూరులో కాఫీ ఉత్పత్తులు పెంచడానికి స్థాపించారు.

రబ్బర్ బోర్డు: దీనిని 1947లో కేరళలోని కొట్టాయంలో రబ్బరులో శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరిశోధనలు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి స్థాపించారు.

టీ బోర్డు: దీనిని 1954లో కోల్‌కత్తాలో టీ ఉత్పత్తి, ఎగుమతులు పెంచడానికి స్థాపించారు.

టొబాకో బోర్డు: దీనిని 1976 లో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో టొబాకో ఎగుమతులు పెంచడానికి స్థాపించారు.

కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు: దీనిని 1981లో కేరళలోని కొచ్చిన్‌లో కొబ్బరి ఉత్పాదకత పెరుగుదల, ఉత్పత్తుల వైవిధ్యీకరణపై దృష్టి సారించి దేశంలో కొబ్బరి ఉత్పత్తి, వినియోగం కోసం సమగ్ర అభివృద్ధి కోసం స్థాపించారు.

పసుపు బోర్డు లక్ష్యాలు

రైతులకు లాభం చేకూర్చేలా పసుపు ఎగుమతులకు అనుకూల పరిస్థితులు సృష్టించడం, పంట నాణ్యతను మెరుగుపర్చడం, కొత్త వంగడాల అభివృద్ధి కోసం పరిశోధనలు నిర్వహించి సలహాలు అందించడం, పంట విస్తీర్ణాన్ని పెంచడం, అధిక దిగుబడుల కోసం కృషి చేయడం, పసుపు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం, పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు పసుపు ఔషధ ప్రయోజనాలపై అవగాహన పెంచడం పసుపు బోర్డు లక్ష్యం. ఈ బోర్డు ద్వారా రైతులకు పసుపు తవ్వకం, ఆరబెట్టడం, ఉడకబెట్టడం, డ్రై చేయడం, పాలిష్ చేయడానికి అవసరమైన యంత్రాలను రాయితీపై అందించడం జరుగుతుంది. పసుపు పంట విత్తిన తరువాత అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం, నాణ్యత, దిగుబడి పెంచేలా రైతులకు సహకారం అందిస్తుంది. ఇక పసుపు పంట మార్కెటింగ్ కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చే బాధ్యత సైతం బోర్డు తీసుకుంటుంది. పసుపు పండిస్తున్న 20 రాష్ట్రాల రైతులకు ప్రత్యేక లాభం చేకూరనున్నది.

పసుపు ఉత్పత్తి, ఎగుమతులు

గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడింది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70% పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి చేయబడుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్లు విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషియాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది.

స్పైసెస్ బోర్డు: దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు. పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్

వార్త

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.

న-లాంగ్‌ఫెలో

సుడిగుండంలో 'సహకారం'

'అ' ప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగకపారు యేరున్, ద్విజుడున్ చొప్పడిన ఊర నుండున్ చొప్పడకున్నటి ఊరు చొరకుమ్ సుమతీ అంటూ కొత్త ప్రదేశాలు స్థిరపడాలనేవారికి సుమతీ శతకకారుడు కొన్ని స్పష్టమైన సూచనలు చేశారు. అందులో మొట్టమొదటిది అప్పు. అప్పుకు అంతటి ప్రాధాన్యం ఇచ్చారు ఆనాటి పెద్దలు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చింది కాదు, కొత్తగా చెప్పేది కాదు. ఎంతో అనుభవంతో కాచివడబోసి సుమతీ శతకకారుడు వెల్లడించిన నీతి ఇది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంది.రాజుల కాలంలో కానీ, ఆ తర్వాత కానీ గ్రామంలోఅ వసరాన్ని బట్టి రుణసహాయం అందించేవారు. ఆనాడు లాభాపేక్ష ఉండేదికాదు. రైతులు, అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధం ఉండేది. ఎంతో మానవతా విలువలు ఉండేది. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన, ఆరాటం ఉండేవి. కానీ దిగజారుతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధ వడ్డీలు అంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతు అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీన్ని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. ఒక దశలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి కూడా ఇదొక సమస్యగా రూపాంతరం చెందింది. అప్పులభారం భరించలేక అప్పులు ఇచ్చేవారి దౌర్జన్యాలను ఎదిరించలేక అసలు వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అటు వడ్డీవ్యాపారులను కట్టడి చేయలేక, ఇటు రైతులను ఆదుకోలేక ఆనాటి బ్రిటిష్ పాలకులు సతమతమయ్యారు. ఎన్నో కమిటీలు, సుదీర్ఘ అధ్యయనాల అనంతరం గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకొని 1904 లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకారబ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. మరికొంత కాలానికి అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖాపెట్టుకొని దీర్ఘకాలరుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లూరులో 1925 అక్టోబరు31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతి కల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి.అందరు రైతులు కాకపోయినా కొందరికి కొంతమేర ఈ బ్యాంకులు ఊరట కల్పించాయి. ఈ వ్యవస్థను నీరుగార్చేందుకు అప్పట్లోనే కొందరు భూస్వాములు, వడ్డీ వ్యాపారులు ఎవరివంతు వారుకృషిచేశారు. అయినా అదిరైతుల విశ్వాసం చూరగొంటూ అంచలంచెలుగా ఎదిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరువ్యాపారులకు పెత్తందార్లకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది.ఆనాడు వడ్డీ వ్యాపారులు డబ్బు వసూలు చేయడంలో ఎంతటి కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. మొత్తం మీద సహకార వ్యవస్థ గ్రామీణ రంగంలో ఆ బాధలు తప్పిపోయాయనే రైతులు ఆనందించారు. అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చేస్థాయికి సహకార రంగం చేరుకున్నది. మరెన్నోరైతు సహకార సంఘాలు ఆవిర్భవించి దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కానీ ఈ వ్యవస్థలో రాజకీయాలు ప్రవేశించడంతో క్రమేపి క్షీణదశ ఆరంభమైందని చెప్పొచ్చు. ఎన్నోసహకార సంఘాల ఆర్థిక పరిస్థితి అంతకంతకు దిగజారిపోయింది. నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ రాజకీయ జోక్యంతో కనుమరుగౌతుందేమోననే అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అన్నదాతలకు క్రమేణ సహకార రంగానికి దూరమైపోతున్నారు. పాలకులు ప్రకటిస్తున్న రుణమాఫీ సకాలంలో అందివ్వకపోవడం, నిబంధనల్లో మార్పులు చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సహకార చట్టంలో కూడా ఎన్నిమార్పులు,చేర్పులు చేశారోచెప్పలేం. భూములున్న రైతులే కాదు. భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చుకున్నారు. ఓట్ల కోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసం అందరు,అందరి కోసం ఒకరు నిలిచి' అన్న సహకార స్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటిని అధిగమించేందుకు సహకారరంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర పాలకులు ఇటీవలకాలంలో కొన్నిచర్యలు చేపట్టారు.కేంద్ర ప్రభుత్వం 2021 లో సహకార రంగం కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది.గత రెండేళ్లలో తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, మహారాష్ట్రల్లో ప్రాథమిక వ్యవసాయసహకార రుణసంస్థల కంప్యూటరీకరణ చేపట్టారు. ఏదిఏమైనా కోట్లాది మందికి సేవలందిస్తున్న సహకార రంగంలో రాజకీయజోక్యం తగ్గించి పటిష్టతకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర పెద్దలు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి.

> క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.
>
> **తిరుక్కురళ్**

> అనుభవించడం కంటే అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కావలం గడిచిపోతుంది.
>
> **వోల్టేర్**

ప్రజావాక్కు

ప్రవాస భారతీయులపై ప్రభావం పడనుందా!

రెండోసారి అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్, అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే ఆదేశంలో ఉంటున్న విదేశీయులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ అమెరికాలో పుట్టిన ప్రతీ వ్యక్తికి లభించే జన్మతఃపౌరసత్వాన్నిరద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌జారీ చేయడంతో అక్కడ ఉంటున్న విదేశీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీ సంవత్సరం అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నభారతీయుల సంఖ్యభారీగా పెరుగుతుంది. ఇందులో అధికంగా మన తెలుగువారు ఉండటంతో అసలు ఏం జరుగుతోందోనే భయం వారిని వెంటాడుతుంది. 2024చివరినాటికి అమెరికాలో 54లక్షల మంది ప్రవాస భారతీయులు ఉంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

హోం మంత్రి వివరణ ఇవ్వాలి!

రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు గారిని పోలీసు కస్టడీలో వేధింపులకు గురి చేసిన కేసులో దర్యాప్తులో పలులోపాలను రాజుగారు ప్రతి సందర్భంలో నూమీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. వారు చెబుతున్న దర్యాప్తు వైఫల్యాలపై హోంమంత్రి లేదా రాష్ట్ర డిజిపివివరణ ఇవ్వాలి. అప్పటి అధికార పార్టీ పార్ల మెంటు సభ్యుడుగా ఉన్న రఘురామ కృష్ణంరాజు గారి పైనే పోలీసు జులుం ప్రదర్శించారు. అయినా ఇప్పటికీ ఆయనకు న్యాయం జరగడం లేదు. ఆయన పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యులకు ఈ పాలనలో ఏం భరోసా ఉన్నట్లు? ఎవ్వరినీ వదలం, రెడ్‌బుక్ అంటూ మాటలు చెబితే జనం విశ్వసించరు!

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

కరవు భత్యం మంజూరులో జాప్యం

తెలంగాణప్రభుత్వంరాష్ట్రంలోనిఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కు కరువు భత్యం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఇప్పటికే సుమారు నాలుగు డి.ఏ లు పెండింగ్‌లో వున్నాయి. ప్రభుత్వం డి.ఏ మంజూరులో జాప్యం వల్ల ఆయా ఉద్యోగులు అసంతృప్తిలో వున్నారు. ఒకవైపునిత్యావసర వస్తువులధరలుఆకాశాన్ని అంటాయి. పెరుగుతున్నధరల కనుగుణంగా కరువు భత్యం ఇవ్వాలి. పెండింగ్‌లో వున్న అన్ని డి.ఏలను మంజూరు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

అధిక ధరలపోటు

దేశంలోని అధిక ధరల పోటు ఆర్థిక వ్యవస్థను మందగించేలా చేస్తున్నాయన్నవార్తలుఆందోళన కలిగిస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో ప్రజలకొనుగోలుశక్తి హరించుకుపోవడంతో ఆ ప్రభావం వృద్ధి రేటుపై స్పష్టంగా కనబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి 6.4 శాతానికి పరిమితం కానుందని అంచనా వేస్తూ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్ ఎస్ఓ)తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ద్రవ్యోల్బణపు ధరల మంట కారణంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని ప్రజల కొనుగోలుశక్తి గణనీయంగా పడిపోయింది. దీని ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థవృద్ధిరేటును మందగమనంలోకి నెట్టింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులు,సరుకుల ధరలు మండిపోవడం వల్ల ప్రజలు ఖర్చులను తగ్గించారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటంకోసం ఏర్పడిన మొట్టమొదటిఅవినీతినిరోధక సంస్థలోక్‌పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్ల క్రితం ఇదితన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్‌పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దీంతో లోక్‌పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడానికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇతర పాలకులునాయకులు అధికారులపై ఇలా కేంద్ర ప్రభుత్వ లోక్‌పాల్ చట్టం,2013లో ఆమోదం పొందింది.అయితే, దేశంలో లోక్‌పాల్, రాష్ట్రంలో లోకాయుక్తను బలోపేతం చేయాలి. అవినీతి అక్రమాలను నిరోధించడానికి ప్రజల సంపదను కాపాడినట్లుగా అధికారులు నాయకులు అవినీతి పాల్పడుతున్నారని కావున వీటివల్ల లోక్‌పాల్,లోకాయుక్తను బలోపేతం చేయాలి.

-సింగు లక్ష్మీనారాయణ,చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

బనకచర్ల తెలంగాణాకి లాభదాయకమే!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద జలాలను రాయలసీమకు తరలించే బనకచర్ల ప్రాజెక్టుకి తెలంగాణా అడ్డుచెప్పడం అవగాహనా రాహిత్యంతో చేస్తున్న బాధ్యతారాహిత్యంతో కూడిన వెకిలి చేష్ట తప్ప మరోటి కాదు! నిజానికి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలతో, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి దిగువన వస్తున్న కొద్దిపాటివరదతో పంటలను కాపాడుతున్న విషయం తెలిసిందే.బనకచర్ల ప్రాజెక్టు అందుబాటులోకివస్తే రాయలసీమ నీటిఅవసరాలు చాలావరకు తీరుతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు!

వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, వంట దిగుబడిని పెంచడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు. డిజిటల్ వ్యవసాయం రైతులకు సకాలంలో విలువైనసమాచారం ఇస్తుంది. తద్వారా వారు ఉత్తమ పద్ధతులను అవలంబించగలరు. పొలాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరు. తద్వారా నష్టాలను తగ్గించడం లాభాలను పెంచడం. అధునా తన వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయవచ్చు. మనం ఎక్కడో ఉన్నా కూడా మన వ్యవసాయ క్షేత్రంలో అనేక పనులను చేయవచ్చు.

డాక్టర్ మోటె చిరంజీవి

వ్యవసాయ క్షేత్రంలో నీరు పెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్న మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్వేర్ను డౌన్లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ, అనేక లాభాలను రైతులు ఆర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం,ఔషధాలను వేయడం, వరి నాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు.ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి, ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదికప్రకారం,ప్రపంచ జనాభాలో దాదాపు10శాతం లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు.మరుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. కొత్త, మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. దీనిని అగ్రోటెక్నాలజీ అని కూడా అంటారు. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేస్తుంది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏది ఏమైనప్పటికీ, మెరుగైన ప్రణాళిక చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. మరింత సమర్థవంతమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో అధునాతన సాంకేతికత నేటి వ్యవసాయ వ్యాపారంలో రైతులు అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. యంత్రాలు ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయపరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి. వాటిలో వాహనాలు, రోబోటిక్స్, కంప్యూటర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, మొబైల్ పరికరాలు సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వ్యవసాయంలో బిగ్ డేటా అనలిటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించడం కూడా వ్యవసాయ రంగం సాంకేతిక పురోగతిగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం, కొత్త కొత్త వ్యవసాయ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అగ్రిబిజినెస్ ఆధునీకరించడం అభివృద్ధి చెందడం కొనసాగిస్తున్నందున, వ్యవసాయ,ఆహార ఉత్పత్తి దారులు సాంకేతిక నిర్వాహకులు తాజా సాంకేతిక ప్రమాణాలతో

హం అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొత్తంలో ప్రీమిక్స్ ఫీడ్‌నుఅందించవచ్చు. పాల దిగుబడిని కచ్చితంగా కొలుస్తుంది. ఆవు పొదుగులను రక్షించడానికి పాలు పితికే పరికరాన్ని తొలగించడానికి అత్యంత అనుకూలమైన సమయాన్ని అంచనా వేస్తుంది. ఇది ఖచ్చితమైన వ్యవసాయం, స్మార్ట్ నీటిపారుదల,బయోటెక్నాలజీ, ఆటోమేషన్ వంటి అనేకరకాల సాంకేతికతలను కలిగిఉంటుంది. అదనంగా, ఇండోర్ వర్టికల్ ఫార్మింగ్, పశువుల సాంకేతికత,ఆధునిక గ్రీన్‌హౌస్ పద్ధతులు, కృత్రిమ మేధస్సు బ్లాక్ చెయిన్ వంటి రంగాలలో గణనీయమైన సాంకేతిక పురోగతులను రైతులు వాడుతున్నారు. 20వ శతాబ్దంలో సింథటిక్ ఎరువులు పురుగుమందుల అభివృద్ధితోసహావ్యవసాయ సాంకేతికతలలో పెద్దపురోగతి కనిపించింది. పురుగు మందుల వైమానిక వినియోగానికి భారీ ఉత్పత్తి ట్రాక్టర్లు వ్యవసాయ విమానాలతో సహా కొత్త వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి. ఇటీవలి పురోగతులలో వ్యవసాయ ప్లాస్టిక్‌లు, జన్యుపరంగా మార్పు చెందిన పంటలు, మెరుగైన బిందు సేద్యం, సమీకృత తెగులు నిర్వహణ హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్,ఏరోపోనిక్స్ వంటి నేలలేని వ్యవసాయ పద్ధతులు ఉన్నాయి. 21వ శతాబ్దపు మొదటి దశాబ్దాలలో, సమాచార యుగ సాంకేతికతలు వ్యవసాయానికి ఎక్కువగా వర్తింపజేయబడ్డాయి.వ్యవసాయ రోబోట్‌లు, వ్యవసాయ డ్రోన్‌లు డ్రైవర్‌లెస్ ట్రాక్టర్‌లు పొలాల్లో సాధారణ వినియోగాన్ని కనుగొన్నాయి. అయితే డిజిటల్ వ్యవసాయం ఖచ్చితమైన వ్యవసాయం వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విస్తృతమైన డేటా సేకరణ గణనను ఉపయోగించారు. కచ్చితమైన వ్యవసాయంలో కచ్చితమైన తేనెటీగల పెంపకం, పశువుల పెంపకం, పండ్ల సాగు వంటి ప్రాంతాలున్నాయి. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో పొలాలకు సాధికారత కల్పించడం జరుగుతుంది. లేజర్ ల్యాండ్ లెవలింగ్, రోబోటిక్ రైతులు, పంటలు నేల కోసం అధునాతన సెన్సార్లు, ఆప్టిమైజ్డ్ లైట్ మేనేజ్‌మెంట్,ఐసొబస్ టెక్నాలజీ, ఏ ఐ ద్వారా వాతావరణం వాతావరణ అంచనా, డ్రిమ్‌లు, మల్చింగ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారు. పంట ఉత్పత్తి ప్రధానంగా భూసార పరీక్ష, నిర్దిష్ట ప్రదేశంలో వాతావరణం ద్వారా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ డిజిటలైజేషన్ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తోంది. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి వేగం పుంజుకుంది. విజయవంతమైన సాగు చక్రాన్ని నిర్ధారించడానికి వివిధ వాటాదారులు రైతుల మధ్య సహకారాన్ని ఎనేబుల్ చేయడానికి వ్యవసాయం డిజిటలైజేషన్ అంతర్భాగంగా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించే రైతులు అధిక దిగుబడి లాభదాయకతతో సహా గణనీయమైన ప్రయోజనాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో ఖచ్చితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడంద్వారా, వారుమెరుగైన ఫలితాలకు దోహదపడే మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరు. డిజిటల్ వ్యవసాయం అంటే వ్యవసాయంలో డేటా ఎకోసిస్టమ్‌లు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం. దీనిద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరంగా, సమర్థవంతంగా చేయవచ్చు.డిజిటల్ వ్యవసాయం వల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుంది. పంట దిగుబడులు పెరుగుతాయి,పర్యావరణ ప్రభావంతగ్గుతుంది. వ్యవసాయంలో డిజిటలైజేషన్‌ను ఉపయోగించి పంట నిర్వహణ చేయడం.దీనిలో డేటా అనలిటిక్స్,కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, రిమోట్ సెన్సార్‌లు, డ్రోన్‌లు, జిపిఎస్ గైడెడ్ మెషినరీ వంటి సాంకేతికతలు ఉపయోగిస్తారు. డిజిటల్ వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయం,ఈ వ్యవసాయం అని కూడా పిలుస్తారు.వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులనుతగ్గించడం,వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం,పంట దిగుబడినిపెంచడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు.డిజిటల్ వ్యవసాయం రైతులకు సకాలంలో విలువైనసమాచారం ఇస్తుంది. తద్వారా వారు ఉత్తమ పద్ధతులను అవలంబించగలరు. పొలాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరు. తద్వారా నష్టాలను తగ్గించడం లాభాలను పెంచడం. అధునా తన వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయవచ్చు.మనం ఎక్కడో ఉన్నా కూడా మన వ్యవసాయ క్షేత్రంలో అనేక పనులను చేయవచ్చు. ●

విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులేరీ?

సభావట్ కళ్యాణ్

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు కనిపించడం లేదు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో బోధన సంక్షోభంలో చిక్కుకున్నయి. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కొరత, నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు రిటైర్ అవుతున్నారు కానీ నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. దీంతో విశ్వవిద్యాలయాలు ఖాళీగా మారే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు దేశంలో ఒక వెలుగు వెలిగిన మన విశ్వవిద్యాలయాలు నేడు ప్రతిభను కోల్పోతున్నాయి. రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయాల పరిధిలో 2,857 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.50 శాతం) మంది ఆచార్యులు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.50 శాతం) పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 376 (29.68 శాతం)మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 891 (70.32 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 86 (21.03 శాతం) మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. దాదాపు 323 (78.97 శాతం) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ప్రతిష్టాత్మకమైన ఆ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు.12ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రంచేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో పోస్టుల భర్తీ ఊసే లేదని విద్యార్థులు,నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా సర్కారు పట్టించుకోవడంలేదు. ఇంకోవైపు పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేని కారణంగా ఇతర వర్సిటీలకుచెందిన ప్రొఫెసర్లను రిజిస్ట్రార్‌గా నియమిస్తున్నారు.శాతవాహన విశ్వవిద్యాలయంగా ఓయూకు చెందిన రవికుమార్ జాస్తి నియమితులు కావడమే ఇందుకు నిదర్శనం. ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పలు విభాగాలు మూతపడే ప్రమాదమున్నది. పరిశోధనలు కుంటుపడుతున్నాయి. దీంతో ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 ఏండ్ల నుంచి 65ఏండ్లకు పెంచాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి పంపించింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టులను త్వరలోనే భర్తీచేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టుల భర్తీకి విధానమే లేకపోవడం గమనార్హం.గతంలో విశ్వవిద్యాలయం యూనిట్‌గా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వర్సిటీలే నోటిఫికేషన్లను విడుదల చేసినియామకాల ప్రక్రియను చేపట్టేవిధానం ఉండేది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికింది. రాష్ట్రమంత ఒకే యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులనుభర్తీ చేయాలని నిర్ణయించింది. గతపాలకులు చేసిన దాన్నే అనుసరించి ముందుకెళ్తారా లేదా ఈపాలకులు ఏమైనా మార్పులు చేర్పులు చేస్తారా అనేది వేచి చూడవలసిన అంశం. రాష్ట్రంలోని కాకతీయ, మహాత్మాగాంధీ,శాతవాహన,పాలమూరు, పీఎన్‌టీయూ, ఆర్జీయూకేటీ యూనివర్సిటీల్లో అసలు ప్రొఫెసర్లే లేరు.అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే బోధననునెట్టుకొస్తున్నారు.అధికారంలోకి రాగానే యూనివర్సిటీలకు నిధులు పెంచుతామని, ఉన్నతవిద్యను ప్రక్షాళన చేస్తామనిహామీ ఇచ్చినకాంగ్రెస్ ఏడాదిగడిచినా ఆదిశగా కనీస చర్యలు చేపట్టలేదు.ఎన్నికల్లోహామీ ఇచ్చినట్టుగా కాంగ్రెస్ పాలకులువెంటనే స్ప

VOICE OF TELANGANA
INTERCONTINENTAL
PUBLICATIONS PVT. LTD

విజయక్రాంతి
www.vijayakranthinews.com

వక్ఫ్‌బోర్డులకు కళ్లెం!

దేశంలో లక్షల కోట్ల విలువైన ఆస్తులను కలిగి ఉన్న వక్ఫ్‌బోర్డులపై ప్రభుత్వ నియంత్రణకు రంగం సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ వక్ఫ్‌బోర్డులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నియంత్రణ లేదు. దీంతో కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయనే విమర్శలు చాలాకాలంగా వినిపిస్తూనే ఉన్నాయి. అంతేకాదు వక్ఫ్‌బోర్డులు కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తుల చేతిలో ఉన్నాయన్న వాదనలు కూడా ఉన్నాయి. ముస్లిం నేతలు కూడా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు. అందుకే కనిపించిన ప్రతి భూమీ, ఆస్తి తమదేనంటూ నియంత్రణలోకి తీసుకొంటున్న వక్ఫ్‌బోర్డుల అపరిమిత అధికారాన్ని కట్టడి చేయడానికి కేంద్రం వక్ఫ్ చట్టాన్ని సవరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన సవరణ బిల్లును ప్రభుత్వం గత ఏడాది పార్లమెంటులో ప్రవేశపెట్టింది. వక్ఫ్‌బోర్డులో మహిళలు, ఓబీసీ ముస్లింలు, షియా, బోహ్రా, తదితర ముస్లింలకు చోటు కల్పిస్తూ 1954నాటి వక్ఫ్ చట్టానికి మరోసారి సవరణలు తీసుకువస్తూ ప్రభుత్వం బిల్లును తీసుకువచ్చింది. ప్రతిపక్షాల అభ్యంతరాలతో బిల్లును జేపీసీకి నివేదించారు. దీనిపై అనేకసార్లు సమావేశం కావడంతో పాటు వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్న జేపీసీ ముసాయిదా బిల్లుకు 14 సవరణలతో ఆమోదం తెలిపింది. జేపీసీలోని ఎన్డీఏ సభ్యులు ప్రతిపాదించిన సవరణలకు ఆమోదం తెలిపిన కమిటీ ప్రతిపక్షాలు సూచించిన అన్ని మార్పులను తిరస్కరించడం విశేషం. ఈ నెల 31న తుది నివేదికను లోక్‌సభకు అందజేయనున్నట్లు జేపీసీ చైర్మన్ జగదంబికా పాల్ మీడియాకు తెలియజేశారు.ప్రస్తుతం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 30 వరకు వక్ఫ్ బోర్డులు ఉన్నాయి. రైల్వే, రక్షణ శాఖ తర్వాత దేశంలో ఎక్కువ భూములు వక్ఫ్‌బోర్డులకు ఉన్నాయని ప్రభుత్వం చెప్తోంది. 1.2 లక్షల కోట్ల విలువైన భూములు, ఆస్తులు వక్ఫ్‌బోర్డుల అధీనంలో ఉన్నాయి. దాదాపు 58 వేలకు పైగా వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని, 4.35 లక్షల ఆస్తుల గురించి సమాచారమే లేదని గతంలో సచార్ కమిటీ నివేదిక పేర్కొంది. వక్ఫ్ ఆస్తులను సక్రమంగా వినియోగించుకుంటే రూ. 2వేల కోట్ల ఆదాయం వస్తుందని, అయితే ఇప్పుడు రూ.200 కోట్ల ఆదాయం మాత్రమే వస్తోందని ప్రభుత్వం అంటోంది. దేశంలో ఏ ఇతర మతాలకు చెందిన మఠాలు, అఖారా, ట్రస్టులు, సొసైటీలకు లేని అపరిమిత అధికారాలను, స్వతంత్ర హోదాను వక్ఫ్ బోర్డులకు కట్టబెట్టారని కేంద్రం ప్రతిపాదిత బిల్లులో పేర్కొంది. అందుకే ఈ అధికారాలను కట్టడి చేయడంతో పాటు వక్ఫ్‌బోర్డుల నిర్వహణలో మరింత పారదర్శకతను తీసుకు రావడానికి ఈ బిల్లును తీసుకువస్తున్నట్లు కేంద్రం చెప్తోంది.

వక్ఫ్‌బోర్డులను సంస్కరించాల్సిన అవసరం ఉందని ముస్లింనేతలు కూడా అంగీకరిస్తున్నారు. అయితే ఆ పేరుతో మత స్వేచ్ఛకు భంగం కలిగించాలని చూస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇది క్రూరమైన బిల్లు అని, రాజ్యాంగంపై దాడి చేయడమేనని కాంగ్రెస్, టీఎంసీ, మజ్లిస్, ఎస్పీ, కమ్యూనిస్టు పార్టీలు కూడా ఆరోపిస్తున్నాయి. అయితే ఈ నెల 24న జరిగిన ప్యానెల్ చివరి సమావేశం రసాభాసగా ముగిసింది. జేపీసీ చైర్మన్ ఇష్టారీతిన అజెండాను మారుస్తున్నారంటూ కమిటీలోని విపక్ష సభ్యులు గొడవ చేయడంతో కమిటీలోని 10 మంది విపక్ష సభ్యులను ఒక రోజు సస్పెండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే చైర్మన్ వ్యవహరిస్తునారంటూ విపక్ష సభ్యులు ఆరోపిస్తున్నారు. మొదటినుంచీ జగదంబికా పాల్ తీరుపై జేపీసీలోని విపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. కాగా ఈ నెల చివర్లో ప్రారంభం కానున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తొలి సెషన్‌లోనే ఈ బిల్లుకు ఆమోదం పొందాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. పార్లమెంటు ఉభయ సభల్లో అధికార ఎన్డీఏకు మెజారిటీ ఉన్న నేపథ్యంలో అదేమీ పెద్ద కష్టం కాకపోవచ్చు.

మా లేఖ

ఆర్టీసీని ప్రభుత్వమే కాపాడాలి

రాష్ట్రంలో ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇవ్వడం బాధాకరం. ప్రభుత్వం ఏడాది కావస్తున్నా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించక పోవడం అన్యాయం. ఈ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఏడాది పూర్తి కావస్తున్నది. ఆనాడు ఇచ్చిన మాటను ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన ప్రధాన అంశాలలో 'ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం' ఒకటి. దానిని విజయవంతంగా అమలు చేస్తున్న ప్రభుత్వం.. ఈ సంస్థ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పట్టించుకోక పోవడం నిజంగా విచారకరం. ఆయా డిపోలలో కార్మికులకు కనీస సౌకర్యాలు సైతం కరువయ్యాయంటే ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థమవుతున్నది.

– ఈశాన్ శ్రీవాత్సవ, కొండాపూర్

కరువుభత్యం కావాలి

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కు కరువు భత్యం మంజూరు చేయడంలో చాలా జాప్యం చేస్తున్నది. ఇప్పటికే సుమారు నాలుగు డి.ఏ.లు పెండింగ్‌లో వున్నాయి. దీనివల్ల ఆయా ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం ప్రభుత్వ వ్యతిరేకతకు దారి తీసేలానూ ఉంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందుకు అనుగుణంగా కరువు భత్యం ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో వున్న అన్ని డి.ఏ.లను మంజూరు చేయాలని మనవి.

– కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా

అవినీతి కట్టడి అత్యవసరం

భారతదేశంలో పెచ్చుపెరిగిపోతున్న రాజకీయ, అధికారిక అవినీతిని కట్టడి చేయవలసిన అవసరం చాలా ఉంది. ఇందుకోసమే కేంద్రంలో చాలాకాలం కిందట ఏర్పడిన అవినీతి నిరోధక సంస్థ 'లోకపాల్'. తర్వాతి కాలంలో రాష్ట్రాలలో కూడా 'లోకాయుక్త' తన కార్యకలపాలను ప్రారంభించింది. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఈ రెండు సంస్థల పనితీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకుల్లో పెరుగుతున్న అవినీతిని కట్టడి చేయడానికి ఈ సంస్థలను తక్షణం బలోపేతం చేయాలి. తద్వార ప్రజల సంపదను కాపాడుకోవలసి ఉంది.

– సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట



ముత్యాల పలుకు

అంతరాత్మ తప్పు అని చెప్పినప్పుడు ఇతరుల మెప్పు కోసమో, తాత్కాలిక ప్రయోజనం కోసమో ఒకరికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం అనైతికం. ఎవరికైనా సహాయం చేస్తే మరిచిపోవాలి. ఇతరుల నుంచి సాయం పొందితే గుర్తుంచుకోవాలి. మానవుల ఆవేశాలు వేగంగా పరుగెత్తుతాయి. వాటిని అదుపులో పెట్టడానికి సహనం కావాలి.

– మహాత్మాగాంధీ

మన సామెతలు

- తిన మరిగిన కుక్క రేవు కాసిందట.
- డబ్బు ఇచ్చి చెప్పుతో కొట్టించుకున్నట్టు.
- చితికిన మనసు అతకదు.
- గొడ్డు బలిస్తే పాటుకి, మనిషి బలిస్తే కాటికి.
- కాసులున్నోడే రాజు.

దావోస్‌లో పెట్టుబడుల బొనాంజా!

బి.మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణలో పెట్టుబడుల కోసం దావోస్ వేదికను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా వినియోగించుకుంది. రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా పురోగతి సాధించాలంటే ఆర్థిక రంగం బలపడాలని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీ పెట్టుబడుల కోసం చేసిన కృషి దావోస్‌లో ఫలించింది. గతేడాది దావోస్‌లో రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించిన ప్రభుత్వం ఈ సారి రెట్టింపు స్థాయిని దాటి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టడం కాంగ్రెస్ పనితీరుకు, నిబద్ధతకు నిదర్శనం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు రాగా, కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించిందని చెప్పుకోవడానికి మేమెంతో గర్విస్తున్నాం.

ప్రపంచ ఆర్థిక వేదికైన దావోస్‌లో జరిగిన సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వచ్చాయి. రాష్ట్రంలో పెట్టుబడులను ఆహ్వానించడంతో పాటు యువతకు ఉపాధి కల్పించాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ రైజింగ్ 2050 విజన్' దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడుల ఊతమిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ పరిధిలో ఫ్యూచర్ సిటీతోపాటు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేస్తుండడంతో ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి చూపాయి. అంతేకాక రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరంలో మెట్రో రైలు విస్తరణ ప్రతిపాదనలు కూడా పెట్టుబడులకు వరంగా మారాయి.

క్యూ కట్టిన ప్రముఖ కంపెనీలు

ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించడంతో రాష్ట్రంలో పెట్టుబడుల కోసం దావోస్ సమావేశంలో తెలంగాణ పెవిలియన్ వద్ద ప్రసిద్ధ కంపెనీలు క్యూ కట్టాయి. ప్రముఖ ఐటీ, ఎనర్జీ, సోలార్, ఎయిర్ స్పేస్, మౌలిక సదుపాయాల కల్పన, ఫార్మా, హెల్త్ రంగాలకు చెందిన పలు కంపెనీలు పెట్టుబడులకు క్యూ కట్టాయి. దావోస్‌లో16 సంస్థలతో రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడుల కోసం ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడంతో 50 వేలకు పైగా ఉద్యోగాలు కూడా రావడమే కాక, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్‌కుకూడా బూమ్ వచ్చే అవకాశాలున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషితో దావోస్ వేదికగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ రూ.60 కోట్ల పెట్టుబడులతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసెస్ అండ్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. సన్ పెట్రోల్ కెమికల్స్ రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ముందుకు రావడంతో 7 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఎజిలిటి కంపెనీ రూ.400 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. ఇన్ఫోసిస్ రూ.750 కోట్ల పెట్టుబడులకు సమ్మతించడంతో 17 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. విప్రో కంపెనీ పెట్టుబడులతో మరో ఐదు వేల మందికి ఉపాధి రానుంది. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ కూడా రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపింది. ఇలా పలు ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడుల కోసం ముందుకు రావడం ప్రభుత్వం సాధించిన విజయంగా చెప్పుకోవచ్చు.

గత ఏడాది ఒప్పందాలకు కార్యరూపం

దావోస్‌లో పెట్టుబడులు ఆకర్షించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది మొదటిసారి కాదు. గతేడాది కూడా దావోస్ వేదికగా కాంగ్రెస్ సర్కార్ భారీగానే పెట్టుబడులు సాధించింది. పెట్టుబడులు తెచ్చినట్టు ప్రకటనలకే పరిమితం కాకుండా కంపెనీల స్థాపన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక నినాదమైన నిధులు, నియామకాలు, నీళ్ల ఆశయాలు రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయినా ఆశించిన మేరకు నెరవేరలేదు. నిధులు, నియామకాల ఆశయాలు అందుకోవడానికి రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు రావాల్సిన ఆవశ్యకత గుర్తించిన ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడంతో ఆ ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతేడాది దావోస్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో తెలంగాణకు రూ.40,233 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది వచ్చిన పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకొని చేతులు దులుపుకోకుండా, పరిశ్రమల ఏర్పాటుకు రేవంత్ సర్కార్ గట్టి పట్టుదలతో రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం కల్పించడంతో గతేడాది సమావేశంలో 14 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు కార్యరూపం దాలుస్తున్నాయి. ఈ కంపెనీలు 18 ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకురాగా, వాటిలో 17 పనులు ప్రారంభమై, వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో 10 ప్రాజెక్టుల పనులు వేగవంతంగా సాగుతూ ముగింపు దశలో ఉన్నాయి.

30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

రాష్ట్రంలో ఐటీ సంస్థలు, పరిశ్రమలను స్థాపించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం గ్రేటర్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు తోడుగా ఇప్పుడు 'ఫ్యూచర్ సిటీ' పేరుతో నాలుగో సిటీని తీర్చిదిద్దుతోంది. 30 వేల ఎకరాల్లో ఏర్పాటు కానున్న ఈ ఫ్యూచర్ సిటీలో రైతులు నష్టపోకుండా వారి సమ్మతితోనే భూములు సేకరించి, మెరుగైన పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతులు కోల్పోతున్న భూమి విలువకు సమానంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇవ్వాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించడంతో అన్నదాతలు కూడా ఆనందంగా ఉన్నారు.

ఫ్యూచర్ సిటీ కోసం మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో భూములను పరిశీలించిన ప్రభుత్వం 6 మండలాల్లో భూములు సేకరించి, ఇక్కడ ఐటీ అభివృద్ధితో పాటు యాపిల్ ఫోన్ విడిభాగాల పరిశ్రమ, ఎలక్ట్రిక్ ఈవీ బస్సుల తయారీ యూనిట్, టెక్స్‌టైల్ పరిశ్రమలకు ప్రాధాన్యతివ్వాలని నిర్ణయించింది. ఇక్కడ ప్రతిష్ఠాత్మకమైన విద్యా సంస్థలు, రెస్టారెంట్లు, వినోద కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు రేస్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, ట్రేడ్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది. గతంలో పరిశ్రమల కోసం భూములు తీసుకొని పనులు ప్రారంభించక కాలయాపన చేస్తున్న కంపెనీల నుండి ఆ స్థలాలను వెనక్కి తీసుకునేలా నియమ నిబంధనలు రూపొందించిన ప్రభుత్వం భూములు దుర్వినియో గం కాకుండా కఠిన చర్యలు తీసుకుంది.

పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణతో పాటు ఇతర అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రధానంగా ఫార్మా కంపెనీలతో కాలుష్య ముప్పు రాకుండా చర్యలు చేపట్టింది. ఫ్యూచర్ సిటీలో ఫార్మాకంపెనీలకు కాలుష్య రహిత హామీతోనే భూములను కేటాయించాలని నిర్ణయించడం స్వాగతించాల్సిన అంశం. కాలుష్యం లేకుండా పరిశోధన చేసే సంస్థలకు, బయటినుండి ముడి సరుకు తీసుకొచ్చి ఔషధాలు తయారు చేసే సంస్థలకే స్థలాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో భూములివ్వడానికి స్థానికులు సానుకూలంగా ముందుకొస్తున్నారు. ఇప్పటికే పలు నోటిఫికేషన్లతో 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుతో మరిన్ని ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే పట్టుదలతో ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో భూములు కోల్పోయిన వారితో పాటు స్థానికులకు ప్రాధాన్యతిచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణలో పెట్టుబడులు కాంగ్రెస్‌తోనే సాధ్యమని దావోస్ వేదికగా మరోసారి రుజువైంది. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చిన కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ పదేళ్ల పాలనకంటే కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన పెట్టుబడులు భారీగా ఉన్నాయని గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు సోపానాలుగా మారుతాయనే దృఢ సంకల్పంతో రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి వరుసగా దావోస్ వేదికను విజయవంతంగా వినియోగించుకొని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరిగెత్తించేందుకు కృషి చేస్తోంది.

–వ్యాసకర్త టీపీసీసీ అధ్యక్షులు

స్వాతంత్ర్యానికి పూర్వం రాజులకు తప్ప వెనుకబడిన వర్గాలకు ఎలాంటి అధికారాలు లేవనడం రాహుల్ అజ్ఞానానికి నిదర్శనం. మహారాజులు ప్రజలకోసం ఏం చేశారో తెలుసుకొని వ్యాఖ్యలు చేయాలి. నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం ఆయనకు అలవాటే. ఇప్పటికైనా వాటినుంచి బైటికి వచ్చి ప్రజల సమస్యలపై ఆలోచించాలి.

– జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర మంత్రి

కోటీశ్వరులు తీసుకున్న వేల కోట్ల రుణాలను కేంద్రం మాఫీ చేస్తోంది. వారికి అనుకూలంగా వ్యవహరిస్తోంది. దీంతో సాధారణ ప్రజలు అధిక పన్ను భారాన్ని మోయలేకపోతున్నారు. ధనవంతులకు రుణమాఫీ అనేది భారీ కుంభకోణం. దీనికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది. వారి రుణమాఫీని నిషేధిస్తూ దేశవ్యాప్తంగా చట్టాన్ని తీసుకురావాలి.

–అరవింద్ కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్

అవకాశం చేజారితే మళ్లీ రాదు

కాలశ్చ సక్యదభ్యేతి యం
నరం కాల కాఙ్క్షిణమ్
దుర్లభుః స పునస్తస్య
కాలః కర్మ చికీర్షతః।।
– కౌటిలీయం (5-6)

"కాలం కోసం వేచి ఉన్న మనిషికి అది జీవితంలో ఒకమారే లభిస్తుంది. లక్ష్యాన్ని సాధించాలనుకునే వారికి అవకాశం మరొకమారు లభించదు" అంటాడు ఆచార్య చాణక్య. కాలమంటే అవకాశం. కార్యాన్ని సాధించాలని తపించే నాయకుడు ఎదురైన ప్రతి అవకాశాన్నీ ఉపయోగించుకోవాలి. వచ్చిన అవకాశాన్ని వదులుకుంటే మరొక అవకాశం కోసం ఒక్కోసారి జీవితకాలం ఎదురుచూడాలి రావచ్చు. అవకాశం ఒకమారు తలుపు తడుతుంది. చైతన్యశీలియై తలుపులు తెరిస్తే వరిస్తుంది. సోమరియై తలుపులు తెరవకపోతే పక్కకు వెళుతుంది.

ఒక పబ్లిక్ రంగ సంస్థలో గుమాస్తాగా చేరిన చిరుద్యోగి ఒకరా సంస్థలో ఆర్థిక నిర్వహణాధికారిగా పదవీవిరమణ చేసారు. తన 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో 13 పదవీ ఉన్నతులు పొంది తర్వాతి తరానికి ఆదర్శప్రాయుడయ్యాడు. ఉన్నతాధికారుల వద్ద పని సంస్కృతిని నేర్చుకున్నాడు. అనుయాయులకు చేయూతనిచ్చి వారు నాయకత్వ లక్షణాలను పెంచుకునేందుకు ప్రేరణ నిచ్చాడు. దానికి అతనికి దోహదపడిన అంశాలలో ప్రథమమైంది, వచ్చిన ప్రతి అవకాశాన్నీ ఉపయోగించుకోవడం. అలాగే, విద్యార్థ తలను ఉన్నతీకరించుకోవడం, ఇచ్చిన ప్రతి బాధ్యతనూ నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహించడం, జవాబుదారీ తనానికి ప్రతిరూపంగా పనిచేయడం. నిరంతరం మారుతున్న సాంకేతిక మార్పులను అన్వయించుకుంటూ పని విధానాన్ని సులువు చేసుకోవడంలో కొత్త మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగడం, ముఖ్యంగా అప్పగించిన పని ప్రయోజనాన్ని అంతిమ ఫలితాన్నీ ముందుగా అవగాహన చేసుకోవడం, తన బృందానికి అవగాహన చేయించడం.. ఇలాంటి వాటివల్ల తాను విజయం సాధించడమేకాక సంస్థలో ఒక ఉత్తమ సంస్కృతిని ప్రవేశపెట్టిన వాడయ్యాడు. బాధ్యతను తీసుకున్న నాయకుడు తనను తాను నిరూపించుకోవాలి. ప్రతి సంస్థలో ఒక పని

సంస్కృతి ఉంటుంది. దానిని ఆధునీకరించాల్సిన అవసరం ఉందా? ఉంటే ముందుగా కార్య స్వరూప స్వభావాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలి. ఎదురయ్యే అడ్డంకులు, అవకాశాలపై స్పష్టమైన అవగాహన పెంచుకోవాలి. ఉదాత్తమైన లక్ష్యాన్ని సాధించాలనే నాయకుడు ఎంతటి శక్తివంతుడైనా అన్ని పనులను తానే నిర్వహించలేడు. తన కార్యసాధనలో సహాయపడేందుకు సమర్థవంతమైన బృందాలను ఏర్పరచడం, వాటిని ప్రభావవంతంగా పని చేయించడం అవసరం. ఆ ప్రక్రియలో అర్హత కలిగిన అనుచరులకు నాయకులుగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలి. తన బృందంలోని సభ్యుల బలాలు, బలహీనతలను గురించి సమగ్రమైన అవగాహనను కలిగి వుండాలి. తమ ముందున్న లక్ష్యం ఏమిటో, అందులో ఎదురయ్యే సమస్యలు ఎలాంటివో, దానిని సాధించడం ద్వారా సభ్యులకు కలిగే ఫలితం ఎలాంటిదో, సంస్థకు కలిగే లాభం ఎంతటిదో స్పష్టంగా చర్చించాలి. నిబద్ధత కలిగిన అనుయాయులను సమావేశ పరచి వారికి సమున్నతమైన సవాళ్ళను ఏర్పరచాలి. వాటిని అధిగమించే క్రమంలో సృజనాత్మక ఆలోచనలను చేయాలి. వాటిని ఆచరణలో పెట్టేందుకు మార్గాలను అన్వేషించడమూ అవసరం.

నాయకుడు సలహాలివ్వడం, మార్గదర్శనం చేయడం సమంజసమే కాని కార్యనిర్వహణ బాధ్యతను పూర్తిగా సహాయకులకే అప్పగించాలి. లక్ష్యం ఏమిటి, దాన్ని సాధించేందుకు మార్గాలు, వాటిలో ఉత్తమమైన దానిని ఎన్నుకొని దాని సాఫల్యతకు కాలావధి ఎంత, కనీస వనరులతో దానిని నిర్వహించడం ఎలా? సహచరుల నైపుణ్యాలు, అనుభవం ఎంతవరకు ఉపయుక్తమవుతాయి, పరిస్థితులను ఎలా ఎదుర్కోవడం వంటివన్నీ స్పష్టంగా చర్చించాలి. సంస్థలోని వివిధ విభాగాధిపతులతో బృందాన్ని ఏర్పరచి వారి అనుభవాలను ఉద్యోగులకు అందించాలి. ప్రతి రోజూ వివిధ విభాగాధిపతులతో ఆ రోజు పూర్తి చేయాల్సిన లక్ష్యాలను చర్చించి, సాయంత్రం వాటిని సమీక్షించుకో వాలి. దీనివల్ల కార్యస్వరూపంపై స్పష్టమైన, సమగ్రమైన అవగాహన కలగడమేకాక ఎక్కడ ఏ విధమైన ప్రతిష్ఠంభన ఏర్పడినా దానిని సరిచేసే అవకాశమూ ఉంటుంది. వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం ఏర్పడితే సరిచేసే అవకాశమూ కలుగుతుంది. అన్నింటికన్నా ముఖ్యంగా చేస్తున్న పనికి, దానికి పొందుతున్న ప్రతిఫలానికి మధ్య అంతరం తగ్గితే అది అసంతృప్తికి కారణమతుంది. ఆర్థిక మూలాలు బలపడితేనే సంస్థకు, పనిచేసే ఉద్యోగులకు ఉనికి, అభివృద్ధి ఉంటాయి. అంచనాలకు, యదార్థ స్థితికి మధ్య అంతరం అధికంగా ఉంటే నాయకత్వం బలహీనమైందనే భావించాల్సి వస్తుంది. ఉత్పత్తుల నాణ్యతను పెంచలేని సంస్థ వినియోగదారులను ఆకర్షించలేదు. విపణివీధిలో నిలదొక్కుకోలేదు. ప్రతి విభాగపు పనితీరుకు సంబంధించిన నివేదికను నాయకుడు పరిశీలిస్తేనే సరైన మార్గదర్శనం చేయగలుగుతాడు. మేధోమథన సమావేశాలను నిర్వహిస్తూ సంస్థ ఉన్నతికై సూచనలు, సలహాలను ఉద్యోగుల నుంచి ఆహ్వానించాలి. ఫలితంగా ప్రతి ఉద్యోగీ సంస్థ తనదనే భావనతో పనిచేస్తాడు.

వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం, సమర్థవంతమైన బృందాలను ఏర్పరచి వాటిని ప్రభావవంతంగా పనిచేయించుకోవడంలోనే నాయకుని ప్రతిభ వెలుగు చూస్తుంది. అలాంటి నాయకుని మార్గదర్శనంలో మరెందరో నాయకులు తయారవుతారు. సంస్థకూడా కల్పవృక్షంగా ఎదుగుతుంది.

– పాలకుర్తి రామమూర్తి

తొలి వార్తాపత్రిక 'బెంగాల్ గెజిట్'

పత్రికల సేవలకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం జనవరి 29న 'భారతీయ వార్తాపత్రికల దినోత్సవం' (ఇండియన్ న్యూస్ పేపర్స్ డే) జరుపుకుంటున్నాం. మన దేశంలో తొలిసారిగా జేమ్స్ ఆగస్టస్ హిక్కీ అనే ఐరిష్ వ్యక్తి నాయకత్వంలో 'హికీస్ బెంగాల్ గెజిట్' అనే వారపత్రిక కలకత్తా నుంచి 1780 జనవరి 29న వెలువడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొనే ప్రత్యేక దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ అయింది. ఆయన పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేరవేసేది. దాంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేసింది. హిక్కీ 1740లో ఐర్లాండ్‌లో జన్మించాడు. 1740లో స్కాటిష్ ప్రింటర్ అయిన విలియం ఫాడెన్ వద్ద అప్రెంటిస్‌షిప్ చేశాడు. న్యాయవాద వృత్తిని వదిలేసి అక్కడే సర్జన్‌గా ప్రాక్టీస్ చేసేవాడు. ఆ తర్వాత బెంగాల్ గెజిట్ ప్రచురణను ప్రారంభించాడు.

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, ప్రజాప్రతినిధులలో జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తగా నిలవడం వంటివి పత్రికల ప్రధాన బాధ్యతలుగా ప్రజాస్వామ్యవాదులు చెప్తారు. ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడడంలో పత్రికలు ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయనడంలో సందేహం లేదు. అవినీతి

సంపాదకీయం

వక్ఫ్ బిల్లుపై బుల్డోజర్

ప్రజాస్వామ్యంలో, పార్లమెంటరీ సంప్రదాయాలలో మోదీ నాయకత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎంత మాత్రం విశ్వాసం లేదని మరోసారి రుజువైంది. ప్రతిపక్షాల వాదన వినిపించుకునే అలవాటు బీజేపీకి ఎన్నడూ లేదు. వక్ఫ్ చట్టానికి సవరణల బిల్లును కూలంకశంగా పరిశీలించడానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీనైతే ఏర్పాటు చేశారు. కానీ అందులో ప్రతిపక్ష స్వరానికి ఇసుమంత విలువైనా లేకుండా పోయింది. ఈ కమిటీ నివేదిక ఖరారైంది. ప్రతిపక్షాల మాట వినే ప్రసక్తే లేదు కనక ఈ నివేదిక బుధవారం ఖరారై పోతుంది. ఆ నివేదిక ఆధారంగానే పార్లమెంటులో బిల్లుపై చర్చ జరుగుతుంది. సంయుక్త పార్లమెంటరీ కమిటీలోనే ప్రతిపక్షాల మాట వినిపించుకోనప్పుడు పార్లమెంటులో జరిగే చర్చలో ప్రతిపక్షాల అభిప్రాయం అరణ్య ఘోషగానే మిగిలిపోక తప్పదు. ఈ కమిటీలో అధికార పక్షం అంటే బీజేపీ, ఎన్.డి.ఎ. భాగస్వామ్య పక్షాలకు చెందినవారు 16 మంది ఉంటే ప్రతిపక్షానికి చెందిన వారు 10 మంది ఉన్నారు. మెజారిటీ నిర్ణయమే చెల్లుతుందన్నది ఎంత నిజమైనా ప్రత్యర్థుల మాట వినే సంస్కారం కూడా ఈ కమిటీలోని మెజారిటీ సభ్యులకు, దాని అధ్యక్షుడు జగదంబికా పాల్ కు లేకుండా పోయింది. కమిటీ సమావేశాలలో దాదాపు 500 సవరణలు వచ్చాయి. ఇందులో ముఖ్యం అనుకున్న 44 సవరణల మీద చర్చ జరిగింది. 32 సవరణలను, అదీ ఎన్.డి.ఎ. సభ్యులు ప్రతిపాదించిన సవరణలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతిపాదిత బిల్లులో "వక్ఫ్ బై యూజర్" అన్న మాట ఉంది. అంటే దీర్ఘ కాలికంగా మతపరమైన ప్రయోజనాలకు వినియోగించే ఆస్తులు అన్న అర్థం. దీనివల్ల తరతరాల నుంచి ఉన్న మతపరమైన నిర్మాణాలకు ముప్పు ఏర్పడుతుందన్న భయాందోళనలు వినిపించాయి. ఈ మాటలో స్వల్ప మార్పును మాత్రం అంగీకరించారు. అయితే వివాదంలో ఉన్న లేదా ప్రభుత్వ ఆవరణల్లో ఉన్న వాటిని మాత్రం మినహాయిస్తారు. సంయుక్త పార్లమెంటరీ కమిటీల ఏర్పాటులో ప్రతిపాదిత బిల్లుపై కూలంకశమైన చర్చ జరగడం మాత్రమే ప్రధాన ఉద్దేశం కాదు. ప్రతిపక్షాల వాదన కూడా వినిపించడానికి ఎక్కువ అవకాశం ఉండడం కూడా మరో లక్ష్యం. అయితే ఈ సంయుక్త పార్లమెంటరీ కమిటీలో ప్రతిపక్షాల మాటను చెవిన పెట్టిన ఆనవాళ్లే లేవు. కమిటీ ఆమోదించిన సవరణల్లో మరో ముఖ్యమైన సవరణ ప్రభుత్వానికి చెందిన ఆవరణల్లో ఉన్న వక్ఫ్ ఆస్తులపై వివాదం ఏర్పడితే ఇప్పటిదాకా జిల్లా కలెక్టర్లు విచారించే వారు. ఇప్పుడు అది ఉండదు. కలెక్టర్ కన్నా ఎక్కువ స్థాయిలో ఉండే అధికారులు విచారించే అవకాశం కల్పించారు. వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించాలన్న ప్రతిపాదన ఈ బిల్లులో ఉంది. దీనిని కమిటీలోని ముస్లిం సభ్యులు గట్టిగా వ్యతిరేకించినా మెజారిటీ నిర్ణయం కింద ఈ ప్రతిపాదనను ఆమోదించేశారు. వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరు ముస్లిమేతరులను నియమించాలన్నది బిల్లులో ఉన్న ప్రతిపాదన. అయితే ఎక్స్ అఫీషియో సభ్యులు కూడా ఉంటారు కనక ఆ ఖాతాలో మరో ఇద్దరు ముస్లిమేతరులను, అంటే నలుగురు ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డ్ సభ్యులుగా నియమించే అవకాశం ఉంటుంది. దీన్నిబట్టి ప్రభుత్వం వక్ఫ్ బిల్లును మత వ్యవహారమైన అంశంగా కాకుండా కేవలం ఆస్తులకు సంబంధించిన విషయంగా పరిగణిస్తోంది.

ఈ బిల్లులో ఉన్న 44 క్లాజులకు ప్రతిపక్ష సభ్యులు సవరణలు ప్రతిపాదించారు. 1995 నాటి చట్టానికి అనుగుణంగా ఉండడం కోసం 28 క్లాజులను తొలగించాలని కూడా ప్రతిపక్షాలు కోరాయి. ఆగాఖానీ ముస్లిల, దావూదీ బోహ్రా ముస్లింల ఆస్తులకోసం ప్రత్యేక వక్ఫ్ బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీనిని ప్రతిపక్షాలూ వ్యతిరేకించినా ఫలితం లేకపోయింది. ఈ బిల్లులోని 40వ క్లాజు ప్రకారం ముస్లింలు కాని వారు కూడా వక్ఫ్‌కు విరాళంగా ఆస్తులు ఇవ్వవచ్చు అని 1995నాటి చట్టంలో ఉంది. దీన్ని ప్రభుత్వం తొలగించాలనుకుంటోంది. దీన్ని తొలగించకుండా ప్రతిపక్ష సభ్యులందరూ ప్రతిపాదించిన సవరణలన్నీ వీగిపోయాయి. తమ వాదన వినిపించడానికి సరైన అవకాశం ఇవ్వలేదని ప్రతిపక్షానికి చెందిన 11 మంది సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీ అధ్యక్షుడు క్లాజుల వారీగా చర్చకు అవకాశం ఇవ్వలేదని కూడా ఈ ప్రకటనలో ఆరోపించారు. ఈ కమిటీ ఎదుట హాజరై తమ వాదనలు వినిపించిన వారిలో 95 శాతం మంది ఈ బిల్లును వ్యతిరేకించారు. ఆ వాదనలూ ఎన్.డి.ఎ.కు ఉన్న మెజారిటీ ముందు గాలికి కొట్టుకు పోయాయి. ఇంకా విచిత్రం ఏమిటంటే దిల్లీలోనూ, ఇతర చోట్ల సం యుక్త పార్లమెంటరీ కమిటీ సమావేశాల మినిట్స్‌ను కూడా సభ్యులకు అందించలేదు. కమిటీ అధ్యక్షుడు జగదంబికా పాల్ సమావేశాలను నిర్వహించిన తీరు విచిత్రంగా ఉంది. సవరణలు ప్రతిపాదించిన పేర్లు మాత్రం చెప్పి వారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఆ సవరణలను చదివి వినిపించి పనై అయిపోయిందనిపించారు. ఆ సవరణలను తానే ప్రతిపాదించారు. వీటిని ఎంతమంది వ్యతిరేకించారో, ఎందరు అనుకూలంగా ఉన్నారో ఆయనే ఏకపక్షంగా నిర్ణయించేశారు. సవరణలను తోసిపుచ్చినట్టు ప్రకటించేశారు. అందువల్ల మైనారిటీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడానికి ప్రతిపక్షాల సభ్యులు చేసిన ప్రయత్నాలు ఎందుకూ కొరగాకుండా పోయాయి. వక్ఫ్ చట్టం సవరించడానికి బిల్లును పరిశీలించడానికి గత ఏడాది ఆగస్టు 9న సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేశారు. 36 సార్లు ఈ కమిటీ సమావేశమైంది. దాదాపు 111 గంటలపాటు చర్చలు జరిగాయి. ఈ కమిటీ 25 వక్ఫ్ బోర్డుల ప్రతినిధులను సంప్రదించింది. 15 రాష్ట్రాల ప్రభుత్వాలతోనూ చర్చించింది. వక్ఫ్‌లతో సంబంధం ఉన్న వారు 92.28 లక్షల ఈ మెయిళ్లు ఈ కమిటీకి పంపించారు. అంటే ఈ బిల్లుపై ఆసక్తి ఎంత విస్తారంగా ఉదో తెలుసుకోవచ్చు. కానీ మెజారిటీ ఉన్న ఎన్.డి.ఎ. సభ్యుల మాటే సకల విషయాలలోనూ నెగ్గింది. దిల్లీ శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి కనక ముస్లిం ఓట్లను ఆకర్షించాలన్న ఆతృతతోనే ఆదరాబాదరా సిఫార్సులకు ఆమోదముద్ర వేయించారు. ఈ బిల్లును పార్లమెంటు ఆమోదిస్తే ఇందులో ఒక కేంద్ర మంత్రి, ముగ్గురు ఎంపీలు, ఇద్దరు ఇతరులు సభ్యులుగా ఉంటారు. వీరు ముస్లింలు కావాలన్న నియమేమీ లేదు. ఇతర మతాల వారిని వక్ఫ్ బోర్డుల్లో జొప్పించడానికే ఈ బిల్లులో ఈ అవకాశం కల్పించారు. ఇక మీదట ముస్లింలు మాత్రమే వక్ఫ్ బోర్డులకు విరాళాలివ్వాలి. అది కూడా అయిదేళ్ల నుంచి తాము ముస్లిం మతాచారాలను పాటిస్తున్నామని రుజువు చేసుకోవాలి. వెరసి తేలిందేమిటంటే తనకు ఉన్న మెజారిటీ ఆధారంగా ఏ విషయాన్ని అయినా బలవంతంగా ఆమోదింప చేసే అవకాశం ప్రభుత్వానికి దక్కింది. బుల్డోజర్ రాజకీయాలు ఇంతకన్నా భిన్నంగా ఎందుకు ఉంటాయిగనక!

వర్సిటీలపైనా కేంద్రం కన్ను

రమణయ్య జి

విద్యా రంగంపైన మరో దాడితో 2025వ సంవత్సరం ప్రారంభమైంది. మోదీ ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ద్వారా కొత్త నిబంధనల ముసాయిదా విడుదల చేసింది ('యూనివర్సిటీలు, కాలేజీలలో టీచర్లు, అకడమిక్ సిబ్బంది నియామకం ప్రమోషన్ ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణకు కనీస అర్హతలు' పేరిట). దేశంలోని ఉన్నత విద్యా సంస్థలపై అదుపు పెంచుకోవడంకోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమిది. యూజీసీ చెప్పే ప్రకారం దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 481 రాష్ట్రాల యూనివర్సిటీలు వున్నాయి. ఈ నిబంధనల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల యూనివర్సిటీలకు కూడా నియామకాలు చేసేందుకు, వాటి నిర్వహణ ఎలా వుండాలో సూచించే పేరుతో హక్కులను కబళించేస్తున్నది. దేశంలోని అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం ఎలా జరగాలో ఈ ముసాయిదా నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. వీసీల పరిశీలన, ఎంపిక కమిటీల ఏర్పాటు నిబంధనలను మార్చడాన్ని ఈ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి.

ప్రస్తుతం ఈ కమిటీలలో ముగ్గురు సభ్యులు-యూజీసీ ప్రతినిధి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనగా ఛాన్సలర్ ప్రతిపాదించిన సభ్యులు, యూనివర్సిటీ సిండికేట్-సెనేట్/ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతినిధి వుంటున్నారు. కొత్త ముసాయిదా చెబుతున్న మార్పులు కేంద్ర ప్రభుత్వానికి మొగ్గు చూపేవిగానూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ పాత్ర లేకుండా చేసేవిగానూ వున్నాయి. ఇది నియామకాలను కేంద్రం చేతుల్లో పెట్టడమే గాక బీజేపీ, ఆరెస్సెస్, వీహెచ్‌పీకి అనుకూలమైన వ్యక్తులను యూని వర్సిటీల వీసీలుగా రుద్దేందుకు ఉద్దేశించాయి. కేరళలో గవర్నర్ పరిశీలన, ఎంపిక కమిటీ సిఫార్సులను తోసిరాజని ఆరెస్సెస్ అనుకూల వ్యక్తిని వైస్ ఛాన్సలర్‌గా నియమించడం ఇప్పటికే మనం చూశాం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) భారతీయ విద్యావ్యవస్థ కేంద్రీకృతం, వ్యాపారాత్మకం చేయడానికి బాట వేసింది. విద్యా వ్యవస్థలో ప్రధమ భాగస్వాములైన అధ్యాపకులు, విద్యార్థులు సరైన రీతిలోనే దాన్ని వ్యతిరేకించారు. ఎన్ఈపీ విధాన నిర్దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ కొత్త నిబంధనల ముసాయిదా ముందుకు వచ్చింది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలపై ఉమ్మడి ఎజెండా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది. రాష్ట్రాల చేతుల్లోని ముఖ్యమైన స్థానాలన్నిటినీ వశపర్చుకోవడంలో భాగంగా సరైన అర్హతలు లేకున్నా హిందూత్వ భావజాలం గల వ్యక్తులను నియమించడం ప్రారంభించింది. తాను అధికారంలో లేని రాష్ట్రాలలో ఇందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నది. తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌తో పాటు కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం కూడా ఈ విధంగా గవర్నర్లు యూనివర్సిటీల నిర్వహణలో, నియంత్రణలో జోక్యం చేసుకోవడాన్ని ప్రతిఘటించింది. గవర్నర్లు సాగిస్తున్న ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు చట్టబద్ధమైన విలువ కల్పించేందుకే ఈ ముసాయిదా నిబంధనలు వచ్చాయి.

పాక్షిక ప్రయోజనాల కోసం గవర్నర్ల స్థానాన్ని విచ్చలవిడిగా ఉపయోగించుకోవడం జరుగుతున్నది. ప్రతిపక్షాలు పాలన చేస్తున్న చోట్ల ఆ ప్రభుత్వాల పాలన సజావుగా సాగకుండా వీరు ప్రతిబంధకాలవుతున్నారు. గవర్నర్లలో చాలా వరకూ కేంద్రంలోని పాలక పార్టీ ఏజంట్లే. తాజా నిబంధనల జారీలో కేంద్ర, రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించిన రెండు కమిషన్ల సిఫార్సులను అనుసరించింది లేదు. సహజంగానే ఇలాంటి సిఫార్సులు బీజేపీ ప్రభుత్వానికి మింగుడుపడేవి కావు. బీజేపీ సైద్ధాంతికంగా కూడా సమాఖ్య భావనకు వ్యతిరేకంగా కేంద్రీకరణ కోరుకుంటుంది. అందువల్లనే అది కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కమిషన్లు చేసిన సిఫార్సుల అమలు కోసం గవర్నర్ల అధికారాలు తగ్గించడంపై ఆసక్తి చూపించదు. ఈ ముసాయిదాలో అత్యంత కర్కోటకమైన భాగం ఏమంటే ఈ నిబంధనలు అమలు చేయని రాష్ట్రాలు లేదా మరే ఇతర వ్యవస్థలపై శిక్షా చర్యలు నిర్దేశించడం. అలాంటి సంస్థలను యూజీసీ పథకాల్లో పాలు పంచుకోకుండా బహిష్కరించాని ఈ ముసాయిదా చెబుతున్నది. యూజీసీ చట్టం కింద నిర్వహించే ఉన్నత విద్యాసంస్థల జాబితా నుంచి అలాంటి వాటిని తొలగించాలంటున్నది. క్లుప్తంగా చెప్పాలంటే తన ఆదేశాలకు లోబడి వుండాలని యూనివర్సిటీలకు యూజీసీ నిర్దేశిస్తున్న నిర్బంధ చర్యే ఇది. ప్రధానంగా వివిధ యూనివర్సిటీలకు నిధులు పంపిణీ చేసేందుకు మాత్రమే యూజీసీ ఉద్దేశించింది తప్ప వాటిపై పెత్తనం చేసేందుకు కాదు.

ఆ ముసాయిదాలో ఇంకా ముఖ్యమైన సిఫార్సులున్నాయి. అవి కూడా ఉన్నత విద్య, ఆరోగ్యానికి హాని కలిగించేవే. ఈ నిబంధనల ద్వారా యూజీసీ నాన్ అకడమిక్ వ్యక్తులను కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించడాన్ని చట్టబద్ధం చేసుకోవాలనుకుంటున్నది. గతంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వీసీలుగా నియమితులైన సందర్భాలు మనకు తెలుసు. ఇప్పుడీ నిబంధనలు పరిశ్రమలకు సంబంధించిన వారిని కూడా వీసీలుగా నియమించేందుకు అనుమతినిస్తున్నాయి. ఇది యూనివర్సిటీల అకడమిక్ స్వభావాన్ని దెబ్బతీసి వాటిని పరిశ్రమలకు, ప్రత్యేకించి ప్రైవేటు రంగానికి తోకలుగా మార్చేందుకు జరుపుతున్న దాడి ఇది. అంతేగాక దేశంలో స్థాపించిన ప్రైవేటు యూనివర్సిటీలకు అకడమిక్ వ్యక్తులనే వీసీలుగా నియమించాలనే చింత లేకుండా స్వేచ్ఛ కల్పించే చర్య. ఇది ప్రైవేటు యూనివర్సిటీల విద్యా ప్రమాణాల నాణ్యతపై మరింత రాజీకి దారితీస్తుంది. వివిధ యూనివర్సిటీలలో అధ్యాపక సిబ్బంది కూడా ఇప్పటికే ఈ నిబంధనలపై వ్యతిరేకత ప్రకటించారు. ఎందుకంటే వాటి వల్ల నియామకాల్లో నాణ్యత దెబ్బతినిపోతుంది. విద్యా సంబంధమైన ప్రమాణాలు నడలిపోవడం, యూనివర్సిటీల విద్యాప్రమాణాల నాణ్యత దెబ్బ తినడమేగాక పనిభారం పెంపు, తాత్కాలిక నియామకాల ప్రభావం పట్ల కూడా వారు విమర్శ చేశారు. ప్రజల సూచనల కోసం యూజీసీ విడుదల చేసిన ఈ నిబంధనల ముసాయిదా 30 రోజులు అందుబాటులో వుంటుంది. మన విద్యా వ్యవస్థ, దేశ భవిష్యత్తుపై ఆసక్తిగల వారందరూ ఈ నిబంధనలకు తమ వ్యతిరేకతను నమోదు చేయాలి. ఈ నిబంధనల ఉపసంహరణ కోసం విద్యార్థులు, అధ్యాపక వర్గాలు అన్ని ప్రజాస్వామిక శక్తులతో కలసి సమైక్యంగా పనిచేయాలి.

అఖిలభారత విద్యార్థి సమాఖ్య
శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ కార్యదర్శి

తెలుగు రాష్ట్రాలలో కుర్చీలాట



సురవరం సుధాకరరెడ్డి

తమతో జతగట్టిన ప్రాంతీయ పార్టీలను మింగెయ్యటం బీజేపీ వారికి అలవాటే. పంజాబ్‌లో అకాలీదళ్, హర్యానాలో దేవీలాల్ కుటుంబ పార్టీలు, తమిళనాడులో ఆల్ ఇండియా అన్నాడిఎంకె అలా విధ్వంసం అవుతున్న ప్రాంతీయ పార్టీలే. మహారాష్ట్రలో శివసేనను, నేషనలిస్ట్ కాంగ్రెసులను చీల్చి, చీలిన శివసేనకు తాత్కాలికంగా ముఖ్యమంత్రి పదవి ఇచ్చి, ఇప్పుడు మళ్లీ తామే అధికారంలోకి వచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు పార్టీల కూటమిలో ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడుతున్నట్లు కనపడుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలో బయటకు కనపడని అసంతృప్తి ముఖ్యంగా టీడీపీలో ఒక అంతర్లీన భయం కనపడుతోంది. అసాధారణమైన మెజారిటి సంపాదించిన కూటమిలో ఇంత త్వరగా ఈ సమస్యలు రావటం విచిత్రంగా ఉంది. జనసేన నాయకుడు పవన్‌కల్యాణ్, బీజేపీ దత్త కుమారుడిగా చెలామణి అౌతున్నాడు. పత్రికా ప్రకటనలు, ఉపన్యాసాలు 'సనాతన ధర్మం' తరఫున ఘాటైన దాడులు, ఉప ముఖ్యమంత్రిగా ప్రచార ఆర్భాటంతో కూడిన విధాన ప్రకటనలు, పార్టీ బలోపేతం చేసుకునేందుకు రిక్రూట్‌మెంటు కార్యక్రమాలు, టీడీపీ శాసనసభ్యులకు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. టీడీపీలో స్థానం దక్కని వారు జనసేన వైపు చూస్తున్నారు. బీజేపీ తన పార్టీని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నది. తమతో జతగట్టిన ప్రాంతీయ పార్టీలను మింగెయ్యటం బీజేపీ వారికి అలవాటే. పంజాబ్‌లో అకాలీదళ్, హర్యానాలో దేవీలాల్ కుటుంబ పార్టీలు, తమిళనాడులో ఆల్ ఇండియా అన్నాడిఎంకె అలా విధ్వంసం అవుతున్న ప్రాంతీయ పార్టీలే. మహారాష్ట్రలో శివసేనను, నేషనలిస్ట్ కాంగ్రెసులను చీల్చి, చీలిన శివసేనకు తాత్కాలికంగా ముఖ్యమంత్రి పదవి ఇచ్చి, ఇప్పుడు మళ్లీ తామే అధికారంలోకి వచ్చారు. పుదుచ్చేరిలో రంగసామి కాంగ్రెసును నామమాత్రం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబును దాదాపు రెండు నెలలు జైల్లో పెట్టి, టీడీపీ నాయకులను ఇబ్బందులు పెట్టడంతో, చంద్రబాబు దిక్కుతోచక పవన్‌కల్యాణ్ ఒత్తిడి మీద బీజేపీ నాయకత్వాన ఉన్న ఎన్.డి.ఎలో చేరాడు. చంద్రబాబు, నితీశ్‌కుమార్‌లాగ రాజకీయ అవకాశవాది. కాని ఆయన బీజేపీని నమ్మడు. బీజేపీ ఆయనను నమ్మదు. బీజేపీలో చేరడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమేనని ఆయనకు తెలుసు.

బూర్జువా రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలుండవని సామెత వుంది. జగన్ స్వయంకృతాపరాధంతోనే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడి అధికారాన్ని కైవసం చేసుకుంది. నలభై శాతం ఓట్లు

వచ్చిన పదకొండు సీట్లే గెలిచినందున ప్రస్తుతం ప్రకటనలకే పరిమితం. ఈ నేపథ్యంలో 'లోకేశ్'ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని టీడీపీ మంత్రులు, ఎంఎల్ఎల ప్రకటనతో జనసేన-టీడీపీ రాజకీయ చదరంగం ప్రారంభమైంది. పవన్‌కల్యాణ్ తదుపరి ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తు న్నాడన్న భయంతోనే టీడీపీ నాయకులు లోకేశ్‌ను ఉపముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్‌కు సమ ఉజ్జీగా నిలపెడదామని వారి ప్రయత్నం. ఇది జనసేనకు ఆగ్రహం కలిగిస్తున్నది. పవన్‌కల్యాణ్‌కు ఇంకా రాజకీయ పరిపక్వత వచ్చినట్లు లేదు. ఆయన సినిమా గ్లామర్ నిదానంగా తగ్గుతుంది. వీరాభిమానులు మిగులుతారు. కుల సమీకరణ ఆయనకు ప్రమాదకరం. ఇతర కులాల వ్యతిరేకత ముంచుతుంది. సందట్లో సడేమియాగా బీజేపీ జనసేనను కలిపేసుకొని, చంద్రబాబుకు చెక్ పెట్టవచ్చు. ఈలోగా వామపక్షాలు పెరిగిన విద్యుత్‌చార్జీల మీద పోరాటం ప్రారంభించడం మంచి పరిణామం. శాసనసభలో సీట్లు లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాటాలు వామపక్షాల విశ్వసనీయతను నిలబెడుతాయి.

తెలంగాణ: తెలంగాణలో మూడు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య యుద్ధం జరుగుతున్నది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు రాజకీయ పోరాటం చేస్తున్నా బీఆర్ఎస్ నుంచి మరికొన్ని ఫిరాయింపుల మీద ప్రధాన కేంద్రీకరణ పెట్టింది. ఫిరాయించిన పదిమంది శాసనసభ్యులకు చట్టబద్ధత కల్పించాలంటే మరికొన్ని ఫిరాయింపులు అవసరం. బీజేపీ బీఆర్ఎస్‌ను రాష్ట్రంలో బలహీనపరిస్తే, తాము ప్రధాన ప్రతిపక్షంగా, తర్వాత అధికారపార్టీగా మారవచ్చని ఆ పార్టీపైనే విమర్శలు, దాడులు ఎక్కుపెడుతోంది. బీఆర్ఎస్ రెండు పార్టీల దాడిని తట్టుకుంటూ ఆత్మరక్షణలో పడింది. అడపా దడపా బీజేపీ మీద విమర్శలు పెడుతున్నా కాంగ్రెస్ మీదే ప్రధాన పోరాటం చేస్తున్నది. పార్లమెంటు ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయి ఒక్క సీటు పొందలేకపోయినా కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు నిలబెట్టుకోలేదని ఎదురుదాడి చేస్తోంది. రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ చేయలేదని విమర్శలే కాక రైతుల ధర్నాలు, ఆందోళనలు సాగిస్తున్నది.కె.సి.ఆర్ ఇప్పటికీ నిశ్శబ్దాన్ని పాటిస్తూ కె.టి.ఆర్., హరీశ్‌రావులను రంగంలోకి పదిలిపెట్టాడు. కె.సి.ఆర్ నిశ్శబ్దత దిక్కుతోచక ఉన్నాడా, లేక వ్యూహాత్మక నిశ్శబ్దం పాటిస్తున్నాడా అర్థంకాక బీఆర్ఎస్ శ్రేణులు గందర గోళంలో ఉన్నా, ఇద్దరు రెండవ స్థాయి నాయకులు, కెటిఆర్, హరీశ్‌రావు ఎదురుదాడితో తమ శాసనసభ్యులను, క్యాడర్‌ను నిలబెట్టు కుంటున్నారు. బీఆర్ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు తప్పుడు డిజైన్‌లపైన, రేసింగ్ కార్ల విషయంలో జరిగిన అవినీతి సమస్యలపైన విచారణలు, కేసులు పెట్టడం ద్వారా బీఆర్ఎస్‌ను భయభ్రాంతులకు లోను చేయడానికి కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. కేటీఆర్ అరెస్టయితే బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. కాళేశ్వరం కేసు హరీశ్‌రావు మెడకు చుట్టుకోవచ్చు. కెటిఆర్ విమర్శలు ఉక్రోషంతో చేస్తున్నట్లు కనపడితే, హరీశ్ విమర్శలు కొంత మేరకు రాజకీయంగా వుంటున్నట్లు కనపడు తోంది.

శాసనసభ్యుల్లో కౌశిక్‌రెడ్డి దూకుడుగా వున్నాడు. మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వినోద్‌కుమార్ తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ ఎంఎల్ఎలు మరికొంతమంది ఫిరాయింపు లకు సిద్ధంగా వున్నా, స్థానికంగా వారి చేతిలో ఓడిపోయిన కాంగ్రెసు నేతలు, కార్యకర్తలు అభ్యంతరం పెడుతున్నారు. మరిన్ని ఫిరాయింపులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బలం చేకూరుస్తుంది. కాంగ్రెసులో ఇప్పటికే చేరిన దానం నాగేందర్, మహిపాల్‌రెడ్డి రెండు గుఱ్ఱాల మీద స్వారీ చేస్తున్నట్లు కనపడుతోంది. మహిపాల్‌రెడ్డి కార్యాలయం మీద ఒరిజినల్ కాంగ్రెసు వారు దాడి చేయడంతో కొత్తగా చేరేవారు ఆందోళనతో వుంటారు.

విదేశీ పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రుల వేట

స్విట్జర్లాండులోని దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పెట్టుబడుల కోసం, యావచ్ఛక్తితో ప్రయత్నం చేశారు. తెలంగాణకు లక్షా డబ్బయి ఎనిమిదివేల కోట్ల పెట్టుబడి వస్తే, ఏపీకి ఏమీ రాలేదంటున్నారు. అమెరికా, యూరోప్‌లో పారిశ్రామిక కార్మికులు, నిపుణత్వం ఉన్న కార్మికుల వేతనాలు ఎక్కువ. ట్రక్కు డ్రైవర్ల వేతనాలు డాక్టర్ల వేతనాల కంటే ఎక్కువ. మన దేశంలో వేతనాలు చాలా చవుక. ఉచితంగా పందల కోట్ల విలువైన భూములిచ్చి, విద్యుత్ సప్లయి చేసి, రోడ్లు వేసి, నీరిచ్చి, చవక లేబర్ ఇస్తే వారు పెట్టుబడులు పెట్టి, పదింతలు లాభం సంపాదించుకొని, కేంద్రం కక్ష కైఖరి వల్ల రాష్ట్రాలకు పెట్టుబడిలేక విదేశీ పెట్టుబడులకు వెళ్లామంటున్నారు. హైదరాబాదులో ఉన్న కార్పొరేట్ హాస్పటల్స్ మెజారిటీ విదేశీయుల చేతుల్లో ఉన్నాయి. ఆక్స్‌ఫామ్ అంచనా ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి గంటకు 3 కోట్ల డాలర్లు విదేశాలకు పోతున్నాయి. ఈ అంశం పునరాలోచించాలి.

సాయుధ పోరాట సేనానులు-1

ఆర్వీ రామారావ్

స్వాతంత్ర్యానంతరం 1951-52లో జరిగిన మొట్టమొదటి సార్వజనిక ఎన్నికల తరవాత 1952 ఏప్రిల్ 17న లోక్‌సభ మొట్టమొదటి సమావేశం జరిగింది. అప్పుడు పార్లమెంటు భవనంలోకి తొలి అడుగు పెట్టింది అప్పటి ప్రధానమంత్రి పండిత్ నెహ్రూ కాదు... సర్దార్ పటేలూ కాదు. ఆ ఎన్నికలలో అందరికన్నా ఎక్కువ ఓట్లు సంపాదించిన రావి నారాయణ రెడ్డి పార్లమెంటు భవనంలోకి అందరికన్నా ముందు అడుగు పెట్టారు. ఆయనకు నెహ్రూ కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇంకా ఓట్ల లెక్కింపు జరుగుతున్నప్పుడు నెహ్రూకు దేశంలో అందరికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని ప్రకటించేశారు కూడా. కానీ అప్పటికి ఇంకా రావి నారాయణ రెడ్డి పోటీ చేసిన నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు పూర్తి కాలేదు. తీరా లెక్కింపు పూర్తి అయ్యే సరికి రావి నారాయణ రెడ్డికి అందరికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి. అందువల్ల ఆయనకు పార్లమెంటులో మొట్ట మొదట అడుగుపెట్టే అవకాశం వచ్చింది.

బడా భూస్వామ్య కుటుంబంలో జన్మించిన రావి నారాయణ రెడ్డి తన కుటుంబ అవసరాలకోసం కొద్ది పాటి భూమి ఉంచుకుని వందలాది ఎకరాలు పేదలకు పంచిపెట్టారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఆయనే సేనాని అని చెప్పవలసిన అవసరం లేదు. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లా రెడ్డి, మఖ్దూం మొహియుద్దీన్ తెలంగాణా సాయుధ పోరాటానికి పిలుపు నిచ్చారు. ఆయన తెలంగాణ ప్రజలను జాగృతం చేసి సాయుధ పోరాటానికి ఎలా సమాయత్తం చేశారనేదే ఈ తరంవారు, భావి తరాలవారు గ్రహించవలసిన ప్రధానాంశం. 1930లో ఆంధ్ర మహాసభ ఏర్పడినప్పటి నుంచి ఆయనకు దానితో సంబంధం ఉంది. 1931లో దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభకు తన సహచరులైన కొంత మంది యువకులను తీసుకుని 90 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి వె